
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 30-07-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 | సంచిక : 211 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50


యాత్రను ప్రారంభిస్తున్న తమ్మినేని

కరెంటు లడాయి

మంత్రి కోమటిరెడ్డి, జగదీశ్‌రెడ్డి మధ్య మాటల యుద్ధం

హత్యలు, దొంగతనం కేసుల్లో
జగదీశ్‌రెడ్డి ముద్దాయి : వెంకట్‌రెడ్డి
నిరూపిస్తే ముక్కు నేలకు రాసి
రాజీనామా చేస్తా..
లేకుంటే సీఎం, కోమటిరెడ్డి చేస్తారా? : జగదీశ్‌రెడ్డి

- చెత్తగాళ్లు..చెత్తమాటలు అంటూ నోరుజారిన గుంతకండ్ల
- హౌజ్ కమిటీ వేయండి..నల్లగొండ ఎస్పీ నుంచి ఆధారాలు తెప్పించండి : వెంకట్‌రెడ్డి
- విచారణ కోరింది వాళ్లే..వద్దంటున్నది వాళ్లే
- విచారణ సాగితే వాళ్ల బండారం బట్టబయలు
- కొత్తజడ్జీని నియమిస్తాం : సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ వేదికగా 'పవర్' లొల్లి సోమవారమూ కొనసాగింది. సభకురాని వ్యక్తికి ప్రతిపక్షనేత పదవి ఎందుకు అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొదలు పెట్టగా... జగదీశ్‌రెడ్డి కౌంటర్..సీఎం జోక్యం..జగదీశ్‌రెడ్డిపై మంత్రి కోమటిరెడ్డి ఆరోపణలు, సవాళ్లు..జగదీశ్‌రెడ్డి ప్రతిసవాళ్లతో సభ హీటెక్కింది. శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి జోక్యం..సభ్యుల తీరుపై స్పీకర్ హెచ్చరికల వరకు దారి తీసింది. అంతిమంగా విద్యుత్‌పై వాడి వేడిగా చర్చ నడిచింది.


జగదీశ్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉండి మాట్లాడుతున్నట్టుంది : సీఎం రేవంత్‌రెడ్డి

జగదీశ్‌రెడ్డి చర్లపల్లి జైలులో ఉండి మాట్లాడుతున్నట్టు ఉందని సీఎం రేవంత్ రెడ్డి చురకలు అంటించారు. న్యాయ విచారణ చేయిస్తామని తాము అనలేదనీ, మంత్రి కోమటిరెడ్డి మాట్లాడితే.. సత్యహరి చంద్రుడి తర్వాత కేసీఆరే అన్నట్టుగా న్యాయవిచారణను కోరారని గుర్తుచేశారు. వాళ్లు విచారణ అడిగితే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని హైకోర్టును అడగ్గా.. రిటైర్డ్ జడ్జితో జరిపించాలని సూచించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో జస్టిస్(రిటైర్డ్) నరసింహారెడ్డి కమిషన్ వేశామని ...3లో

నేడు రెండో విడత రైతు రుణమాఫీ



రూ.లక్షన్నర రుణాలకు వర్తింపు
7 లక్షల మంది రైతుల ఖాతాల్లో, రూ.7 వేల కోట్లు జమ
అసెంబ్లీ ఆవరణలో ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
13లో



పద్మవ్యూహంలో దేశ ప్రజలు


అదానీ, అంబానీల కోసమే కేంద్రం
బడ్జెట్‌పై చర్చలో రాహుల్ గాంధీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని మధ్య తరగతి ప్రజల వెన్ను, ఛాతిపై కత్తి (కేంద్ర బడ్జెట్)తో మోడీ సర్కార్ పోటు వేసిందని ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ విమర్శించారు. ప్రధాని మోడీ ఛాతిపై ధరించే కమలం గుర్తుగా సూచించే, పద్మవ్యూహంలో దేశం చిక్కుకుందని అన్నారు. పద్మవ్యూహం లాంటి కమలం పార్టీ దేశంలో అధికారంలో ఉందని, అందుకే రైతులు భయపడుతున్నారని చెప్పారు. లోక్‌సభలో బడ్జెట్‌పై సోమవారం జరిగిన చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన అధికారాన్ని కాపాడుకోవడానికి మూడు రకాల బలగాలను ఉపయోగించి దేశంలో పద్మవ్యూహం నిర్మించిందని విమర్శించారు. కేంద్రం నిర్మించిన పద్మవ్యూహం ప్రజలకు హానికరంగా మారిందని, ఈ పద్మవ్యూహాన్ని తాము ఛేదించి ...5లో

ప్రజాసమస్యలకు పరిష్కారమేదీ?

2014 నుంచి ఏ ఒక్క హామీ నెరవేరలేదు :
సీపీఐ(ఎం) లోక్‌సభాపక్ష నేత కె రాధాకృష్ణన్
5లో..



సింగరేణిని రక్షించుకుందాం

ప్రయివేటీకరిస్తే బతుకులు ఆగం

కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే
అసెంబ్లీలో తీర్మానం పెట్టాలి
ఇక్కడి వాటిపై దృష్టి పెట్టకుండా
ఒడిశా గనులెందుకు?
ద్వంద్వ వైఖరి అవలంబిస్తే
బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు..

- అన్ని పార్టీలూ కలిసి జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేద్దాం
- రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా ఉంటే కేంద్రం ఏమీ చేయలేదు
- పయివేటీకరణకు వ్యతిరేకంగా పట్టువదలని పోరాటం చేద్దాం
సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- బెల్లంపల్లిలో సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర ప్రారంభం

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

తెలంగాణకు కొంగు బంగారమైన సింగరేణి గనులను ప్రయివేటీకరిస్తే లక్షలాది మంది బతుకులు ఆగమవుతాయని, మన పిల్లల భవిష్యత్ కూడా ప్రశ్నార్థకంగా మారుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. ప్రయివేటు చేతుల్లోకి వెళ్తే వాళ్ల ఇష్టం వచ్చినట్టు దోపిడీ చేస్తారని, దేశానికి.. కార్మిక వర్గాన్ని కాకుండా ఈ సంస్థపై ఆధారపడిన వారందరికీ తీవ్ర నష్టం వాటిల్లుతుందని తెలిపారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కోల్‌బెల్ట్ ఏరియాలో వారం రోజులపాటు సాగనున్న సింగరేణి పరిరక్షణ' బస్సు యాత్రను సోమవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో తమ్మినేని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కొన్ని బొగ్గు బ్లాకులు అమ్మేశారని, కాంగ్రెస్ వచ్చిన తర్వాత శ్రావణపల్లి బొగ్గు బ్లాకును వేలం పెట్టారని అన్నారు. స్వయంగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇద్దరూ కూర్చొని వేలంపాట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ముఖ్యమంత్రి మాత్రం గనులను ప్రయివేటీకరించడం లేదని చెబుతున్నారని, లోపల ఒకటి.. బయట ఒకటి మాట్లాడి కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంబిస్తే బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుందని హెచ్చరించారు. సింగరేణిలో 51శాతం వాటా రాష్ట్రానికి ఉంటే కేంద్రానికి 49శాతం ఉందని, అధిక వాటా కలిగిన రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయమే అమలు జరగాలని స్పష్టం చేశారు. సింగరేణిని కాపాడటంలో కాంగ్రెస్‌కు నిజంగా చిత్తశుద్ధి, నిజాయితీ ఉంటే అసెంబ్లీలో తీర్మానం పెట్టాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలు అనుకూలమైనప్పుడు తీర్మానం ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా అన్ని పార్టీలతో కలిసి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేద్దామని, ఎవరి రంగు ఏమిటో తేలిపోతుందని అన్నారు. బలమైన పోరాటం చేయకపోతే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దిగిరాదని, ఒత్తిడి తీసుకొస్తేనే వెనక్కి తగ్గుతుందని అన్నారు. మరోపక్క సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణలో ఉన్న గనులపై దృష్టి పెట్టకుండా ఒడిశా వెళ్లి గనులను అప్పగించాలని కోరడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి ...5లో

నేడు రామగుండంలో..
బెల్లంపల్లిలో ప్రారంభమైన సింగరేణి పరిరక్షణ బస్సు యాత్ర.. కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా గోలేటికి చేరుకుంది. అనంతరం మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాకు చేరుకుంటుంది. బుధవారం పెద్దపల్లి జిల్లా రామగుండం-1లో సాగుతుంది.

కేంద్రం అప్పు రూ. 185 లక్షల కోట్లు

దేశ జీడీపీలో 56.8 శాతం రుణాలే

కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి వెల్లడి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేంద్ర ప్రభుత్వం అప్పులు రూ.185.27 లక్షల కోట్లకు చేరుతుందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. సోమవారం లోక్‌సభలో ఒక ఎంపీ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. 2024-25లో కేంద్ర ప్రభుత్వం అప్పులు రూ.185.27 లక్షల కోట్లకు చేరుతుందని, ఇది దేశ జీడీపీలో 56.8 శాతమని తెలిపారు.

ఇదీ లెక్క...

సంవత్సరం	లక్షల కోట్లు (రూ)	జీడీపీ శాతం
2018-19	93.26	49.3
2019-20	105.07	52.3
2020-21	121.86	61.4
2021-22	138.66	58.8
2022-23	156.13	57.9
2023-24	171.78	58.2
2024-25	185.27	56.8



కమర్షియల్ ట్యాక్స్‌లో స్కాం కేసు
సీఐడీకి బదిలీ

- తెర వెనక సూత్రధారి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్

అధికారుల దర్యాప్తులో వెల్లడి

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్రంలో కమర్షియల్ ట్యాక్స్(వాణిజ్య పన్నులు)కు సంబంధించి వెలుగులోకి వచ్చిన భారీ ఇన్‌పుట్ సబ్సిడీ స్కాంపై దర్యాప్తు జరపాలని రాష్ట్ర సీఐడీకి ప్రభుత్వం సోమవారం రాత్రి కేసు బదిలీ చేసింది. ఈ స్కాంపై రెండువారాల క్రితం కమర్షియల్ ట్యాక్స్ అధికారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నగర నేర పరిశోధక విభాగం (సీసీఎస్) అధికారులు కేసును నమోదు చేసి విచారణను ప్రారంభించారు. ఒకటి కాదు, రెండుకాదు.. దాదాపు రూ.1400 కోట్ల మేర ఈ స్కాం చోటు చేసుకున్నదని దర్యాప్తు అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా, బేవరేజేస్ కార్పొరేషన్‌కు సంబంధించి రూ.1000 కోట్లు, వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించి రూ.400 కోట్ల మేరకు ఇన్‌పుట్ సబ్సిడీ స్కాం చోటు చేసుకున్నట్టు ఇంత వరకు దర్యాప్తు అధికారులు ప్రాథమికంగా తేల్చారు. ఈ ఇన్‌పుట్ సబ్సిడీని అక్రమంగా రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలకు చెందిన దాదాపు 75 కంపెనీలకు మంజూరు చేసినట్టు అధికారుల దృష్టికి వచ్చింది. ఈ విధంగా కేటాయింపులు జరపటంలో కమర్షియల్ ట్యాక్స్‌కు చెందిన కొందరు మాజీ అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ కీలక పాత్ర వహించినట్టు అధికారుల దర్యాప్తులో వెల్లడైనట్టు తెలుస్తున్నది.



వాణిజ్య పన్నుల శాఖ, ఐటీల మధ్య సాగాల్సిన పన్నుల వ్యవహారంలో వీరు జోక్యం చేసుకొని తమకంటూ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను, వాట్సాప్ గ్రూప్‌ను ఏర్పాటు చేసుకొని, దాని ద్వారా ఈ ఇన్‌పుట్ సబ్సిడీ స్కామ్‌కు తెరలేపినట్టు సీసీఎస్ అధికారుల దృష్టికి వచ్చింది. ముఖ్యంగా, ఇన్‌పుట్ సబ్సిడీని పొందిన 75 కంపెనీల వివరాలు వాణిజ్య పన్నుల శాఖకు చెందిన ఆన్‌లైన్ జాబితాలో కనిపించకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నట్టు కూడా దర్యాప్తులో బయట పడినట్టు తెలిసింది. ఈ వ్యవహారం పూర్తిగా సోమేశ్ కుమార్‌కు తెలిసే జరిగినట్టు సీసీఎస్ అధికారుల ప్రాథమిక విచారణలో బయటపడింది. దీంతో కమర్షియల్ ట్యాక్స్‌కు చెందిన అదనపు ...6లో



బిరా బిరా కృష్ణమ్మ..

'శ్రీశైలం' మూడు గేట్లు ఎత్తివేత
ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామ్
ప్రాజెక్టు వద్ద సందర్శకుల సందడి

నవతెలంగాణ- అచ్చంపేట/ ధరూరు/ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలతో కృష్ణానది పరివాహక ప్రాంత ప్రాజెక్టులు నీటితో కళకళలాడుతున్నాయి. ఆల్మట్టి డ్యాం నుంచి భారీగా జూరాలకు వరద చేరడంతో ప్రాజెక్టు 46 గేట్లు తెరుచుకోగా.. అక్కడి నుంచి శ్రీశైలానికి వరద పోటెత్తింది. దీంతో శ్రీశైలం మూడు ...5లో

జూరాల 46 గేట్లు ఎత్తివేత

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టులోకి ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాముల నుంచి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. ఇన్‌ఫ్లో 3 లక్షల 18వేల క్యూసెక్కులు నీరు వస్తోంది. దీంతో జూరాల ప్రాజెక్టులో 46గేట్లు ఎత్తి శ్రీశైలం జలాశయంలోకి వదిలినట్టు పీజేపీ అధికారులు తెలిపారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా 5 యూనిట్ల నుంచి 18వేల 268 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. జూరాల ప్రాజెక్టులు నీటమట్టం 318.516 అడుగులు ఉండగా, ప్రస్తుతం నీటి నిల్వ 316.770 అడుగుల వద్ద కొనసాగుతోంది.

అడకత్తెరలో పోకచెక్కలా...

మోడీ చేతిలో నితీశ్, చంద్రబాబు | ప్రభుత్వ ఖజానాకు భారీ గండి అంటూ లీకులు

ఎన్డీఏ సర్కార్‌లో కీలకపాత్ర పోషిస్తున్న చంద్రబాబు, నితీశ్ పరిస్థితి అడ కత్తెరలో పోక చెక్కలా తయారైంది. ఇద్దరూ మోడీ ఎలా ఆడమంటే అలా నటించక తప్పని పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్రానికి హెూదా అంటూ నితీశ్ వేసిన పాచిక పారలేదు. ఆయన ఉన్నట్టుండి వెనక్కి తగ్గారు. దీని వెనుక బీహార్ సీఎం సన్నిహితుడిని అరెస్టు నుంచి కాపాడటానికే అన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మరోవైపు చంద్రబాబు పరిస్థితి కూడా సేమ్ టు సేమ్. లోక్‌సభ, ఏపీ అసెంబ్లీ ఎన్నికల ముందు దాకా చంద్రబాబు 52 రోజులపైగా జైల్లోనే ఉన్నారు. జీఎస్టీ కేసుల నుంచి మరెన్నో కేసుల్లో హైకోర్టు నుంచి సుప్రీంకోర్టు మెట్లు ఎక్కక తప్పలేదు. ఇపుడు ఏపీకీ సీఎం అయినా..ఎన్డీఏలో కీలక భాగస్వామి అయినా కూడా దేహి అని ప్రాధేయపడకతప్పని పరిస్థితని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

ఏపీ, బీహార్ రాష్ట్రాలకు హోదా బదులు ప్యాకేజీ
ప్యాకేజీ కూడా తిరిగి కట్టాల్సిందే..

న్యూఢిల్లీ : అటు బీహార్, ఇటు ఆంధ్రప్రదేశ్‌ను మోడీ రిమోట్ కంట్రోల్ చేస్తోంది. అక్కడి ప్రతిపక్షాల నుంచి ఎదురవుతున్న ప్రశ్నలకు వారిద్దరూ సమాధానం చెప్పలేని పరిస్థితి. కనీసం ఢిల్లీలోనైనా తమకు కావాల్సిన దానిపై నిలదీద్దామంటే.. మోడీ, అమిత్‌షాకు ఎక్కడ కోపం వస్తుందోననే భయం లోలోన ముచ్చెమటలు పట్టిస్తోందన్న చర్చ నడుస్తోంది. అందుకే నిర్మలమ్మ బడ్జెట్‌లో ఈ రెండు రాష్ట్రాలకు వేల కోట్లు ఇచ్చామని చెప్పుకుంటుంటే.. వాస్తవం అది కాదని తెలిసీ విస్మయానికి గురవ్వటం మినహా నితీశ్, చంద్రబాబు నోరువిప్పలేని పరిస్థితి.



కేంద్రం అంటున్నదేంటీ..?

ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక ప్యాకేజీ కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఖజానాకు రూ.20 వేల కోట్ల నుంచి రూ.30 వేల కోట్ల వరకూ నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్యాకేజీలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు ...6లో



వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో
మదురో హ్యాట్రిక్

51.2 శాతం ఓట్లతో తిరుగులేని ఆధిక్యత
అభినందించిన లాటిన్ అమెరికా దేశాల నేతలు
ఎన్నికల ఫలితాలపై ప్రధాన ప్రతిపక్షం యాగీ
6లో..

అక్రమంగా
బేస్‌మెంట్‌లో కోచింగ్

మరణాలకు' నెల ముందే..
ఎంసీడీకి యూపీఎస్సీ అభ్యర్థి ఫిర్యాదు
ఐదుగురి అరెస్ట్.. అధికారిపై ఎంసీడీ వేటు
నరకంలో జీవిస్తున్నాం : సీజేఐకి సివిల్స్ విద్యార్థి లేఖ


13లో

2న ప్రమోషన్ టీచర్లతో
సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

ఎల్బీ స్టేడియంలో 30 వేల మందితో నిర్వహణ
ఏర్పాట్లపై సీఎస్ శాంతికుమారి టెలికాన్ఫరెన్స్


3లో

31న బాధ్యతలు స్వీకరించనున్న
గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

రాధాకృష్ణన్‌ను కలిసిన సీఎం


5లో..

ఆ సమాచారం కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి

- సీఎస్‌కు కేటీఆర్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు తెలంగాణ చరిత్రను, రాష్ట్ర ముఖ్య సమాచారాన్ని వెబ్‌సైట్లు, డిజిటల్ ప్లాట్ ఫామ్‌ల నుంచి తీసేస్తున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని కాపాడేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని కోరారు. గతంలో ఇదే అంశంపై సీఎస్‌కు లేఖ రాసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. వెంటనే చర్యలు తీసుకోకుంటే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మాజీ సీఎం కేసీఆర్‌పై కోపంతో ప్రభుత్వం ఈ తొలగింపు చేస్తున్నదని విమర్శించారు. ప్రభుత్వం తొలగించిన సమాచారమంతా తెలంగాణ చరిత్రలో అంతర్భాగమని తెలిపారు. ఈ చరిత్రను, ముఖ్యమైన సమాచారాన్ని అంతా భవిష్యత్ తరాలకు అందించేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డాక్టర్ కదిరే కృష్ణపై అక్రమ కేసు ఎత్తేయాలి

- కేవీపీఎస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వెంకటేశ్వర స్వామి ఆలయంలో సంస్కృతంలో చెప్పే సుప్రభాతాన్ని తెలుగులో అనువదించి అర్థం చెప్పినందుకు డాక్టర్ కదిరే కృష్ణపై అక్రమంగా కేసు నమోదు చేయటం అప్రజాస్వామిక చర్య అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవీపీఎస్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జాన్‌వెస్లీ, టి స్కైలాబ్‌బాబు విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మూడు నెల్ల కింద జరిగిన ఆ విషయాన్ని ఇప్పుడు దాన్ని వక్రీకరించి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో చీకోటి ప్రవీణ్ అనే వ్యక్తి ఫిర్యాదు చేశారని తెలిపారు. 299 సెక్షన్ క్రింద అక్రమ కేసు నమోదు చేశారని పేర్కొన్నారు.

ఈ కేసును వెంటనే ఎత్తేయాలని డిమాండ్ చేశారు. సంస్కృతంలోని అన్ని పదాలను తెలుగులోకి అనువదించి చెబితే మంచిదనీ, వాటిలో ఉన్న అర్థమేంటో ఫిర్యాదు చేసిన వ్యక్తయినా ప్రజలందరికీ వివరించగలరా? అని ప్రశ్నించారు. మనోభావాల పేరిట పరుషపదజాలంతో బావోద్వేషాలను రెచ్చగొట్టే చర్యలకు పూనుకోవటం సరికాదని సూచించారు. భావ ప్రకటన స్వేచ్ఛను కాలరాయటమేనని తెలిపారు. మనోభావాల ముసుగులో మతోన్మాద దుశ్చర్యలు మానుకోవాలని సూచించారు.

రేపు కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం

- రైతులకు ఎస్‌కేఎం పిలుపు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రైతులను, వ్యవసాయరంగాన్ని పూర్తిగా విస్మరించిన కేంద్ర బడ్జెట్ ప్రతులను బుధవారం (జూలై 31న) దహనం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) రైతులకు పిలుపునిచ్చింది. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు పూనుకున్నదని తెలిపింది. రైతు వ్యతిరేకంగా ఉన్న ఈ బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేసింది. అందుకు నిరసనంగా కేంద్ర బడ్జెట్ ప్రతులను జిల్లా, మండల కేంద్రాల్లో దహనం చేయాలని కోరింది. ఈమేరకు సోమవారం సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్లు టి.సాగర్, పశ్యపద్మ, పి.ప్రభాకర్, మండల వెంకన్న, మామిడాల భిక్షపతి, పద్దారపు రమేష్, జక్కుల వెంకటయ్య, కొండల్, ఆర్. వెంకట్ రాములు, ఎస్ బాల మల్లేశ్, వి.రామకృష్ణ సంయుక్త ప్రకటన విడుదల చేశారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చేందుకు ఈ బడ్జెట్ పూనుకోలేదని పేర్కొన్నారు. ఎరువులకు ఇస్తున్న సబ్సిడీలో కోత పెట్టేందుకు పూనుకున్నదని తెలిపారు. స్వామినాథన్ కమిటీ సిఫారసుల ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి 50 శాతం కలిపి మద్దతు ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. పంటల కొనుగోలుకు చట్టబద్ధత కల్పించలేదనీ, ఎరువుల సబ్సిడీకి కోత విధించిందని విమర్శించారు. బడ్జెట్‌లో రుణమాఫీ ప్రస్తావనే తీసుకురాలేదనీ, సహకార రంగాన్ని బడా కార్పొరేట్లకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తు న్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆహార సబ్సిడీ, వడ్డీమాఫీకి, వ్యవసాయ పరిశోధనలకు, పెరిగిన బడ్జెట్‌కనుగుణంగా కూడా నిధులు పెంచలేదని తెలిపారు.

వడ్డీమాఫీ పథకానికి (2022-23)లో రూ.23వేల కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.22,600 కోట్లు మాత్రమే కేటాయించిందని విమర్శించారు. రీసెర్చ్ కోసం 2022-23లో రూ.1836 కోట్లు ఖర్చు చేస్తే, ఇప్పుడు రూ.1200 కోట్లు మాత్రమే కేటాయించారని తెలిపారు. రీసెర్చ్ మొత్తాన్ని బడా కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంటల బీమా పథకంలో కూడా నిధులు కోత పెట్టారని విమర్శించారు. ప్రధానమంత్రి ఫసల్‌బీమా పథకాన్ని బీమా కంపెనీలకు కాకుండా రైతాంగానికి ఉపయోగపడేలా మార్చాలన్న రైతుల డిమాండ్ నెరవేర్చే ప్రయత్నం చేయలేదని పేర్కొన్నారు. రైతులకు పింఛన్ ఇవ్వాలన్న డిమాండ్‌ను కూడా నెరవేర్చలేదనీ, ఉపాధిహామీ చట్టానికి కోతలు పెట్టిందని విమర్శించారు. పాలమూరు, రంగారెడ్డితో సహా ఏ ఒక్క సాగునీటి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వలేదనీ, తెలంగాణ రాష్ట్రం నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఇక్కడి నుంచి ఎన్నికైన ఎనిమిది మంది పార్లమెంట్ సభ్యులు కేంద్రంపై ఒత్తిడి చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

సినారె జ్ఞాపకాలను భవిష్యత్ తరాలకు అందిస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- సి.నారాయణరెడ్డి 93వ జయంతోత్సవాలు



నవతెలంగాణ-కల్చరల్

తెలుగు జాతి కీర్తిని జాతీయస్థాయిలో నిలిపిన సి. నారాయణరెడ్డి (సినారె) జ్ఞాపకాలు రాబోయే తరాలకు స్ఫూర్తినిచ్చేలా పదిలపరచి అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సహచర మంత్రులతో చర్చించి సినారె కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించడంతో పాటు ఒక విద్యా సంస్థకు అయన పేరు పెట్టే ఆలోచన చేస్తామని ప్రకటించారు. గత ప్రభుత్వం చేసిన హామీలు నెరవేర్చేందుకు ఈ ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ప్రధాన వేదికపై సుశీల నారాయణ రెడ్డి ట్రస్ట్ నిర్వహణలో విఖ్యాత కవి డాక్టర్ సి. నారాయణ రెడ్డి 93వ జయంతి ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వంభర సినారె జాతీయ సాహిత్య పురస్కారాన్ని ప్రఖ్యాత తమిళ రచయిత్రి శివ శంకరికి ట్రస్ట్ పక్షాన రూ. ఐదు లక్షల నగదు, జ్ఞాపిక, ప్రశంసాపత్రం సీఎం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేటి వ్యాపార యుగంలో కళలు, సాహిత్యం పట్ల ఆసక్తి తగ్గుతోందని అన్నారు. ప్రభుత్వం సంస్కృతిని పెంపొందించే కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్నట్టు చెప్పారు. సినారె ప్రసంగాలు గ్రంథ రూపంలో వెలువరిస్తే ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. అంతకు ముందు నటుడు మురళీ మోహన్ చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ నంది అవార్డు స్థానంలో గద్దర్ పేరున సినీ, టీవీ అవార్డ్స్ ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని, కానీ చిత్ర పరిశ్రమకు చెందిన వారెవరూ దీనిపై ముందుకు రాలేదని చెప్పారు. అనంతరం సినారె రాసిన సమన్వయం కవితా సంపుటిని ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. పురస్కార గ్రహీత శివశంకరి ధన్యవాదాలు తెలుపుతూ మాట్లాడారు.. సినారె సాహిత్యం ఒక ప్రాంతానికి పరిమితం కాలేదని, మానవీయత అయన అక్షరం అని అన్నారు. రచయిత కాలువలాగా నిచ్చలంగా ఉండరాదని, నది లాగా ప్రవాహ సిద్ధంగా ఉండాలని.. అది సినారె కవితా లక్షణమని తెలిపారు. ట్రస్ట్ కార్యదర్శి డాక్టర్ చెన్నయ్య స్వాగత వ్యాఖ్యలలో గత ప్రభుత్వం సినారే జ్ఞాపకార్థం ప్రకటించిన హామీలు ఒక్కటీ కార్యరూపం దాల్చలేదని తెలిపారు. పత్తిపాక మోహన్ వ్యాఖ్యానం సాహిత్య భరితంగా సాగింది. కార్యక్రమంలో ముందుగా అనుపమ కైలాష్ బృందం సినారె రచించిన కర్పూర వసంత రాయలు గేయ కావ్యాన్ని నృత్యరూపకంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెం నరేంద్ర రెడ్డి, గాదే శ్రీనివాస్, కేవి వరప్రసాద్ రెడ్డి, నటుడు మురళీ మోహన్, సినారె మనవడు లయ చరణ్ రెడ్డి, మనవరాలు మనస్విని రెడ్డి, మునిమనువరాలు వరెన్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు బడుల్లో తగ్గుతున్న విద్యార్థులు

- గతేడాది కంటే 2.44 లక్షల మంది తగ్గుదల
- ప్రయివేటు స్కూళ్లలో 3.87 లక్షలు మంది పెరుగుదల



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతున్నది. 2023-24 విద్యాసంవత్సరంలో రాష్ట్రంలో 40,975 పాఠశాలలున్నాయి. వాటిలో 60,42,060 మంది విద్యార్థులు చదివారు. ఇందులో 30,143 ప్రభుత్వ పాఠశాలల్లో 26,36,630 (43.64 శాతం) మంది విద్యార్థులు, 10,832 ప్రయివేటు స్కూళ్లలో 34,05,430 (56.36 శాతం) మంది విద్యార్థులు విద్యనభ్యసించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కంటే ప్రయివేటు స్కూళ్లలో 7,66,800 (12.72 శాతం) మంది పిల్లలు అధికంగా చదివారు. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో 30,78,189 మంది విద్యనభ్యసించారు. 2022-23 విద్యాసంవత్సరంలో 28,80,809 మంది చదివారు. అంటే 2021-22 కంటే 2022-23లో ప్రభుత్వ పాఠశాలల్లో 1,97,380 మంది విద్యార్థులు తగ్గడం గమనార్హం. 2022-23 కంటే 2023-24లో 2,44,179 మంది తగ్గిపోయారు. సర్కారు బడుల్లో ఏటా విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. అయితే కరోనా కారణంగా 2021-22 విద్యాసంవత్సరంలో ప్రయివేటు పాఠశాలల్లో కంటే ప్రభుత్వ బడుల్లోనే ఎక్కువ మంది విద్యార్థులు చదివారు. అప్పుడు ప్రభుత్వ స్కూళ్లలో 30,78,189 మంది చదివితే, ప్రయివేటు బడుల్లో 28,67,895 మంది చదివారు. అంటే ప్రయివేటు స్కూళ్లలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో 2,10,295 మంది విద్యార్థులు అధికంగా విద్యనభ్యసించారు. కరోనా ప్రభావం తగ్గిన తర్వాత ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతున్నది. 2021-22 విద్యాసంవత్సరంలో ప్రయివేటు బడుల్లో 28,67,895 మంది చదివితే, 2022-23 విద్యాసంవత్సరంలో 30,17,877 మంది చదివారు. అంటే 1,49,982 మంది విద్యార్థులు పెరిగారు. 2023-24 విద్యాసంవత్సరంలో 34,05,430 మంది చదివారు. 2022-23 విద్యాసంవత్సరంలో కంటే గత విద్యాసంవత్సరంలో ఏకంగా 3,87,553 మంది విద్యార్థులు పెరగడం గమనార్హం. రాష్ట్రంలో విద్యార్థుల నమోదు పెరుగుతున్నది. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఏటా తగ్గుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రస్తుత విద్యాసంవత్సరం (2024-25)లో ఒకటో తరగతిలో 70 వేల మంది విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు.

ఉన్నత పాఠశాలల్లో అంతరం ఎక్కువ

రాష్ట్రంలో 2023-24 విదాసంవత్సరంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 20,003 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 8,15,505 మంది చదివారు. 536 ప్రయివేటు స్కూళ్లలో 59,143 మంది విద్యనభ్యసించారు. ఇక్కడ ప్రయివేటు స్కూళ్ల కంటే ప్రభుత్వ పాఠశాలల్లోనే 7,56,362 మంది అధికంగా చదివారు. 3,356 ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో 2,33,312 మంది చదివితే, 4,126 ప్రయివేటు బడుల్లో 5,35,347 మంది విద్యనభ్యసించారు. ఇక్కడ ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రయివేటు బడుల్లో 3,02,035 మంది అధికంగా చదివారు. 6,784 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 15,87,813 మంది చదవగా, 6,170 ప్రయివేటు స్కూళ్లలో 28,10,940 విద్యనభ్యసించారు. ఇక్కడ ప్రభుత్వ బడుల్లో కంటే ప్రయివేటు స్కూళ్లలో 12,23,127 మంది అధికంగా చదవడం గమనార్హం. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువ మంది చదివితే, ప్రయివేటు ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీప్రైమరీ తరగతులు లేకపోవడం, ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఒక పాఠశాల, ఉన్నత తరగతులకు మరో పాఠశాలకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రయివేటు స్కూళ్లలో అయితే ప్రీప్రైమరీలో చేరితే పదో తరగతి వరకు ఒకే పాఠశాలలో చదివే అవకాశముంటుంది. మధ్యలో మారాల్సిన అవసరం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ వెసులుబాటు లేదు.

ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి

- తెలంగాణ గిరిజన సంఘం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ గిరిజన సంఘం(టీజీఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం ధర్మానాయక్, ఆర్ శ్రీరాంనాయక్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజన సంఘం ఆధ్వర్యంలో వచ్చే నెల తొమ్మిది నుంచి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా గిరిజన హక్కుల దినోత్సవాలు జరపనున్నట్టు తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ప్రకారం ఆగస్టు 9న ప్రపంచ గిరిజన హక్కుల దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని గుర్తు చేశారు. ఆదివాసి గిరిజన తెగల హక్కులను రక్షించడం, స్వయంపాలన, జీవన విధానం, సంస్కృతి,ఆచార వ్యవహారాలను గౌరవించడం, గిరిజనుల అభివృద్ధి, భాషల గుర్తింపు, విద్య, ఆరోగ్యం వంటి లక్ష్యాలను సాధించే దిశగా పాలక ప్రభుత్వాలు షిచేయాలని ఐక్యరాజ్యసమితి పిలుపునిచ్చిందని తెలిపారు. ప్రపంచ హక్కుల దినోత్సవం సందర్భంగా ఆదివాసి గిరిజన తెగలు తమ హక్కుల సాధన కోసం నినదించాలని ఐక్యరాజ్యసమితి 1994 లో చేసిన తీర్మానంలో పేర్కొన్నదని తెలిపారు. దేశంతో పాటు 90 దేశాలు ఐక్యరాజ్యసమితి తీర్మానం పై సంతకాలు చేశాయని గుర్తు చేశారు. అంతటి ప్రాధాన్యత కలిగిన రోజును కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించకపోవటమేంటని ప్రశ్నించారు. ప్రజా ప్రభుత్వం అని చెప్పుకుంటున్న రేవంత్‌రెడ్డి సర్కార్ వచ్చే నెల 9న ప్రపంచ హక్కుల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకొచ్చిన నాటి నుండి గతంలో ఎన్నడూ లేని విధంగా ఆదివాసి గిరిజన తెగలు సవాళ్లనెదుర్కొంటున్నాయని తెలిపారు. ఉమ్మడి సామూహిక జీవన విధానం, సంస్కృతి, ఆచారాలు, ఆహారపలవాట్లపై తీవ్రమైన దాడి జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే రాజ్యాంగంలోని గిరిజనుల హక్కులు, చట్టాలను కాలరాస్తోందని విమర్శించారు. గిరిజన ప్రాంతాల్లో విలువైన ఖనిజ సంపదను కార్పోరేట్లకు కట్టబెట్టేందుకు 2023లో నూతన అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని తీసుకొచ్చిందని గుర్తు చేశారు. దీంతో కోట్లాదిమంది ఆదివాసి గిరిజనులు బలవంతంగా అడవుల నుండి గెంటివేయబడతారని తెలిపారు.

నానక్‌రాంగూడలో భూసేకరణ రద్దు : హైకోర్టు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం నానక్‌రాంగూడలో సర్వే నెంబర్ 49, 48లోని 14 ఎకరాల భూమిని సేకరించిన తీరును హైకోర్టు తప్పుపట్టింది. ఇద్దరు రైతులకు చెందిన సుమారు 14 ఎకరాలకు సంబంధించి అప్పటి ఉమ్మడి ఏపీలో వెలువడిన ల్యాండ్ ఎక్విషన్ అవార్డు, రిజిస్ట్రేషన్, లీజ్ డీడ్‌లను రద్దు చేసింది. భూసేకరణ చట్ట ప్రకారం పిటిషనర్లకు పరిహారం చెల్లించాలనీ, అందుకు ముందు పిటిషనర్ల అభ్యంతరాలు పరిగణనలోకి తీసుకుని చట్ట ప్రకారం వ్యవహరించాలని తీర్పు వెల్లడించింది. ఈ మేరకు తిరిగి భూసేకరణ చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అనుమతిచ్చింది. తమ భూమిని అప్పటి ఏపీఐఐసీ ద్వారా ప్రభుత్వం సేకరించి ఎమ్మార్‌కు, ట్రాన్స్‌కోకు చేసిన లీజు రిజిస్ట్రేషన్, లీజు ఇవ్వడం అన్యాయమంటూ సదానందం, ప్రతాపరెడ్డి వేసిన పిటిషన్లను అనుమతిస్తూ జస్టిస్ ఎస్ నంద సోమవారం తీర్పు చెప్పారు. భూమి ప్రాథమిక హక్కు కాబోదనీ, అయితే మానవ హక్కని సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తు చేశారు.

చట్టప్రకారం భూమిని సేకరించాలి

సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు 18 కిలోమీటర్ల రాజీవ్ రహదారి ఎలివేటెడ్ కారిడార్ ప్రాజెక్ట్ అమలు ప్రక్రియ చట్ట ప్రకారం జరగాలని హైకోర్టు తీర్పు చెప్పింది. రాష్ట్ర, జాతీయ రహదారుల్లో భాగంగా ప్యారడైజ్ నుంచి శామీర్‌పేట వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి మార్చి ఒకటిన హెచ్ఎండీఏకి కేంద్రం ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరుతూ సికింద్రాబాద్ క్లబ్ వేసిన పిటిషన్‌పై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాజీవ్ రహదారిపై పారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ వరకు 18 కిలోమీటర్ల పొడవుతో నిర్మాణం చేయబోయే ఎలివేటెడ్ కారిడార్ కోసం భూసేకరణ ప్రక్రియ చట్ట ప్రకారం ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. సికింద్రాబాద్ క్లబ్‌కు నోటీసులు జారీ చేసి అభ్యంతరాలు స్వీకరించాలంది. ఈ మేరకు మెట్రో డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ)ని ఆదేశించింది. హైదరాబాద్‌కు స్టేట్ హైవే-1లో భాగంగా ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణ పనుల కోసం హెచ్ఎండీఏకు అనుమతులు మంజూరు చేస్తూ ఈ ఏడాది మార్చి ఒకటిన రక్షణ శాఖ జారీ చేసిన ఉత్తర్వులను సికింద్రాబాద్ క్లబ్ తరఫున కార్యదర్శి శ్రీగోగిరెడ్డి హైకోర్టులో సవాల్ చేశారు. దీనిని జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి సోమవారం విచారించారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఏరియా పికెట్ ప్రాంతంలో క్లబ్ 1888లో 22 ఎకరాల్లో ఏర్పాటు జరిగిందనీ, ఇది పూర్తిగా ప్రయివేట్ ఆస్తి అనీ, దీనిపై కంటోన్మెంట్, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధం లేదని సీనియర్ అడ్వకేట్ సునీల్ బీ గను చెప్పారు. తమ స్థలంలో ఫ్లైఓవర్, అండర్ గ్రౌండ్ రోడ్డు వంటివి నిర్మాణం చేయాలంటే భూసేకరణ చట్టం అమలు జరగాలన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాది నరసింహగౌడ్ వాదిస్తూ విపరీతమైన ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం రాజీవ్ రహదారిని ఆరు లేన్లుగా ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనకు రక్షణ శాఖ నుంచి అనుమతి లభించిందనీ, రూ.2,332 కోట్లను కూడా ఇచ్చిందని చెప్పారు.



చివరి ఆయకట్టు వరకూ నీరందిస్తాం

- సీఎంపై హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదు
- త్వరలో 'ఇరిగేషన్' అవినీతిని బయటపెడుతాం
- ఒక్క ఇంటికీ చేరని కాళేశ్వరం నీరు
- పోలీసు వ్యవస్థను భ్రష్టు పట్టించిన కేసీఆర్
- పవర్ ప్రాజెక్టుల పేరుతో రూ.వేల కోట్లు దుర్వినియోగం
- అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

చివరి ఆయకట్టు వరకూ సాగు నీరిచ్చే బాధ్యత తమ ప్రభుత్వానిది అని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మాట్లాడారు. మిడ్ మానేరుకు నీరు వస్తుందని, రైతుల పట్ల తమకు చిత్తశుద్ధి ఉందని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు ప్రమాదాన్ని ఎన్‌డీఎస్‌ఏ ముందుగానే హెచ్చరించినా వినకుండా పనులు చేపట్టారన్నారు. నేడు అదే మేడిగడ్డ పగుళ్లకు కాంగ్రెస్ కారణమని బీఆర్ఎస్ నాయకులు సోయి లేకుండా మాట్లాడుతున్నారని, ఇది ప్రజలను డైవర్ట్ చేసి ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డ్యాములకు మూడేండ్లకే పగుళ్లు వస్తున్నాయంటే సిగ్గు పడాలన్నారు. కేసీఆర్, కేటీఆర్‌లాగా తమ పార్టీలో ఇంజినీర్లు లేరన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులకు పర్రెలు పారినా ఏ ప్రతిపక్ష నాయకుడూ, మీడియా అక్కడికి వెళ్లకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ ఫోర్సుతో బందోబస్తు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం మారగానే కేటీఆర్ సహా, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పిక్నిక్‌కు వెళ్లి వచ్చినట్టుగా పగుళ్లను పరిశీలించి వస్తున్నారని విమర్శించారు. మిడ్‌మానేరుకు ఒక్క టీఎంసీ, ఎల్లంపల్లికి ప్రతి ఏడాదీ 70 టీఎంసీల నీరు వచ్చి చేరుతుందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేస్తామని కేంద్రంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డిపై సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికాదన్నారు.

అబద్దాలకు కేరాఫ్ హరీశ్‌రావు : ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

బీఆర్ఎస్ వారు చేసిన దోపిడీ కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్‌రెడ్డిపై అబాండాలు వేస్తున్నారని, అబద్దాలకు సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కేరాఫ్ అడ్రస్సు అని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. చిట్‌చాట్‌లో హరీశ్‌రావు ఏది పడితే అది మాట్లాడుతున్నారని, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి రిలేషన్‌షిప్ గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ వారికి లేదన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో అమాయకులు బలిదానాలు చేసుకున్నారు కానీ, కేసీఆర్ కుటుంబంలో ఒక్కరూ ఆ సాహసం చేయలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యుత్‌పై చేసిన వేల కోట్ల అవినీతిని సీఎం రేవంత్‌రెడ్డి అంకెలతో సహా చెప్పారని, త్వరలో ఇరిగేషన్‌లో జరిగిన అవినీతి లెక్కలను కూడా బయటపెడుతామని అన్నారు.

కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల వల్లే తెలంగాణకు నీరు
ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే తెలంగాణ ప్రజలకు నీరందుతున్నదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు నీరందించడమే సీఎం రేవంత్‌రెడ్డి లక్ష్యం అన్నారు. భూపాలపల్లి జిల్లాలో రూ.లక్ష కోట్లు ఖర్చు చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి ఒక్క ఇంటికీ నీళ్లు రాని దౌర్భాగ్య స్థితి తీసుకొచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ వారి అడుగులకు మడుగులొత్తె ప్రభాకర్‌రావును ట్రాన్స్‌కోకు సీఎండీగా నియమించి దోపిడీ చేశారన్నారు. ఇంకా మాటల గారడీతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టలేరన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యం
ఎమ్మెల్యే నాగరాజు

గడిచిన పదేండ్లలో పోలీసు వ్యవస్థను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో టాస్క్‌ఫోర్స్, ఎస్ఓటీ సహాయంతో పోలీసు వ్యవస్థను గత ప్రభుత్వం భ్రష్టు పట్టించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏండ్ల తరబడి అధికారులను బదిలీ చేయలేదన్నారు. పోలీసు వ్యవస్థ ఎప్పుడూ ప్రజల సంరక్షణకు పాటుపడుతుందన్నారు. ఎమ్మెల్యే అక్బరుద్దీన్ పోలీసుల మనోభావాలు దెబ్బతినేలా సభలో మాట్లాడటం సరికాదన్నారు. గతంలో అక్బరుద్దీన్‌పై దుండగులు కాల్పులు జరిపితే ఆయనను కాపాడింది పోలీసులే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అక్బరుద్దీన్ పోలీసు వ్యవస్థకు సూచనలు, సలహాలు ఇవ్వాలి కానీ, దుమ్మెత్తిపోయొద్దు అని హితవు పలికారు. పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీయొద్దన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ స్టేషన్లను ఏటీఎంలుగా వాడుకుంటే, తమ ప్రభుత్వం పోలీసు అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చిందన్నారు. తెలంగాణ పోలీసులు దేశానికే దిక్సూచి అన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే నల్లగొండలో కులదురహంకార హత్య, అడ్వకేట్ దంపతుల హత్య, డాక్టర్‌పై లైంగికదాడి లాంటి ఘటనలు చాలా జరిగాయన్నారు.

పవర్ ప్రాజెక్టుల పేరుతో రూ.వేల కోట్లు దుర్వినియోగం
ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

పవర్ ప్రాజెక్టుల పేరుతో గత ప్రభుత్వం రూ.వేల కోట్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. 2017 నుంచి ఇప్పటి వరకు యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తి కాకపోవడానికి బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణం అన్నారు. 133 కేవీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటు చేయకపోవడంతోనే భువనగిరి నియోజకవర్గంలో విద్యుత్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పారు. విద్యుత్ కొనుగోళ్లపై చర్చ సందర్భంగా సభను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించారని, ఆ సమయంలో సీఎం కలుగజేసుకుని మాట్లాడటం తప్పేమీ కాదని అన్నారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టడానికి కారణమైన కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి గురించి తప్పుడు వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. డీపీఆర్ చేయకుండా, పర్యావరణ అనుమతుల్లేకుండానే బీఆర్ఎస్ ప్రభుత్వం 50శాతం ప్రాజెక్టులను నిర్మించినట్టు తెలిపారు. ప్రపంచంలో ఏ బ్యారేజీ ఐదు మీటర్లకు మించి ఎత్తు ఉండదనీ, బీఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వరాన్ని 12 మీటర్ల ఎత్తు కట్టి ప్రాజెక్టు పగుళ్లకు కారణమైందని ఆరోపించారు. అడ్డగోలుగా ప్రాజెక్టుల డిజైన్లు చేశారని, బ్యారేజీ రూల్స్ మొత్తం అతిక్రమించి కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారని చెప్పారు. వర్టికల్ గేట్లు కాకుండా, రేడియల్ గేట్లతో ప్రాజెక్టును నిర్మించారని, తప్పు చేసినందుకు బీఆర్ఎస్ వారు తెలంగాణ ప్రజల్ని క్షమాపణలు అడగాలని డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ కాళేశ్వరం ప్రాజెక్టులో నీరు నింపొద్దని చెబుతుంటే, నీరు నింపి రైతులకు అందివ్వాలని బీఆర్ఎస్ నాయకులు ఎలా మాట్లాడతారని ప్రశ్నించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సభను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

సింగరేణి, విద్యుత్‌ను కలిపి చూడాలి



కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

విద్యుత్‌పై వేసిన విచారణ కమిషన్‌లో సింగరేణిని కూడా చేర్చాలంటూ తాను గతంలోనే చెప్పానని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు గుర్తు చేశారు. సోమవారం శాసన సభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యుత్‌ను, సింగరేణిని కలిపి చూడాలన్నారు. సబ్‌క్రిటికల్, సూపర్ క్రిటికల్ పద్ధతుల్లో చాలా తేడా ఉందన్నారు. ఇందుకు సంబంధించి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి చెప్పింది ఏమీ అర్థం కాలేదన్నారు. విద్యుత్ రంగంలో పనిచేస్తున్న కార్మికులు చాలా అన్యాయమైన జీవితాలు గడుపుతున్నారన్నారు. ఆర్టిజన్ కార్మికులు సుమారు 22వేల మంది ఉన్నారని చెప్పారు. జీతాలు పెంచండి అన్నందుకు గత ప్రభుత్వం 13 మందిని సస్పెన్షన్‌కు గురి చేసిందని చెప్పారు. వందల మందిని బదిలీ చేసిందని తెలిపారు. పదేండ్లు ఒకే వ్యక్తి సింగరేణికి సీఎండీగా ఉండటం వల్ల నష్టం జరిగిందన్నారు. దీని వెనుక ప్రభుత్వ ప్రమేయం ఉందని చెప్పారు.

కరెంటు లడాయి

(మొదటిపేజీ తరువాయి)

గుర్తుచేశారు. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపించకుండా దాన్ని రద్దు చేయాలని హైకోర్టు మెట్లెక్కారని విమర్శించారు. వారి వాదనలను హైకోర్టు తిరస్కరించంగా సుప్రీం కోర్టును బీఆర్ఎస్ ఆశ్రయించిందన్నారు. విచారణ కొనసాగాల్సిందేననీ, కమిషన్ చైర్మెన్ తీరుపై అభ్యంతరాలున్న నేపథ్యంలో కొత్తవారిని నియమించాలని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందన్నారు. సోమవారం సాయంత్రంలోగా కమిషన్‌కు కొత్త చైర్మెన్‌ను నియమిస్తామని చెప్పారు. హైదరాబాద్ నగరానికి పెట్టుబడులను విరివిగా తీసుకురావడానికి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందించడానికి చర్యలు మొదలుపెట్టిందన్నారు. ప్రాజెక్టులున్న ప్రాంతానికే విద్యుత్ పోతుందన్న నిబంధనలతో మధ్యప్రదేశ్ ప్రభుత్వంలో గతంలో పడిన ఇబ్బందుల నేపథ్యంలో తెలంగాణ ఎంపీలంతా జరుగబోతున్న నష్టాన్ని జైపాల్‌రెడ్డి వద్ద ప్రస్తావించారన్నారు. దీంతో ఆయన అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, యూపీఏ-2 చైర్‌పర్సన్ సోనియాగాంధీలను ఒప్పించి తెలంగాణకు 53.46 శాతం విద్యుత్ దక్కేలా కృషి చేశారని చెప్పారు. ఇక్కడ సభలో పొంకనాలు కొడుతున్నవాళ్లెవ్వరూ ఏం చేయలేదన్నారు. 2014-15లో సభను తప్పుదోవపట్టించేలా కేసీఆర్ మాట్లాడితే తాను ప్రశ్నించాననీ, దీంతో మార్షల్స్‌తో బలవంతంగా బయటకు పంపారని గుర్తుచేశారు. రాష్ట్రంలో 5600 మెగావాట్ల సోలార్ పవర్‌ను సృష్టించామని జగదీశ్‌రెడ్డి చెబుతున్నదంతా అబద్ధమన్నారు.



ప్రభుత్వం తయారు చేసిన సోలార్ పవర్ ఒక మెగావాట్ మాత్రమేనని కుండలు బద్దలుకొట్టి చెప్పారు. పవర్‌ప్లాంట్ల నిర్మాణాన్ని గంపగుత్తగా బెల్ సంస్థకు ఇచ్చారన్నారు. ఆ సంస్థకు ఇచ్చి సివిల్ కాంట్రాక్టులన్నింటినీ అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తన అనుయాయులకు కట్టబెట్టిందనీ, దాంట్లో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆరోపించారు. 18 శాతం లెస్‌కు ప్లాంటు నిర్మాణం జరిగే అవకాశమున్నా బెల్ సంస్థకు కాంట్రాక్టు ఇవ్వడం వెనుక మతలబు ఏంటని ప్రశ్నించారు. ఆ కాంట్రాక్టు వెనుక 8 వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని చెప్పారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో విద్యుత్ తయారీ చేయాలనే నిబంధనలకు పాతరేసి ఇండియన్ బుల్స్ సంస్థ ఇచ్చిన సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడారని విమర్శించారు. దీనివల్ల ప్రజాధనం వృథా అయిందన్నారు.

భద్రాద్రి ప్లాంటును కట్టాల్సిన చోట కట్టకపోవడం వల్ల ఇప్పుడు 16 మంది ఉన్నతాధికారులు జైలుకు పోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణంపై విద్యుత్ కమిషన్ వేశామని మరోమారు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభ్యులు ఎక్కడ తమ బాగోతం బయట పడుతుందో అన్న భయంతోనే అబద్ధపు ప్రచారాలు, సభను పక్కదోవ పట్టించడాలు చేస్తున్నారని విమర్శించారు. ఏదేమైనా విచారణ ఎదుర్కోవాల్సిందేనన్నారు. అతిగా మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి గురించి తమ మంత్రి వెంకట్‌రెడ్డి అన్నీ చెబుతారన్నారు.

పొద్దుగాల 4:30కు బుక్కులిచ్చారు..ఏం చర్చించాలి : జగదీశ్‌రెడ్డి

బీఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ..పద్దులపై చర్చ పెట్టి ఉదయం 4:30 గంటల వరకు బుక్కులను ఇవ్వకపోవడం దారుణమని విమర్శించారు. ఈ అంశంపై జగదీశ్‌రెడ్డితో గొంతుకలిపి హరీశ్‌రావు పదేపదే ప్రస్తావించారు. మంత్రి

హౌజ్ కమిటీ వేయండి... నిజం తేల్చండి : వెంకట్‌రెడ్డి

తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని మంత్రి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. దీనిపై నిజం తేల్చేందుకు హౌజ్ కమిటీ వేయాలని స్పీకర్‌ను కోరారు. నల్లగొండ ఎస్పీ నుంచి వివరాలు తెప్పించాలని విన్నవించారు. తన మాటలు వాస్తవం కాదని తేలితే మంత్రి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రతిసవాల్ విసిరారు. సూర్యాపేటలో జగదీశ్‌రెడ్డి జీవితంలో మళ్లీ గెలువబోరన్నారు.

రెచ్చగొట్టే ప్రసంగాలొద్దు : స్పీకర్ ప్రసాద్‌కుమార్



సభ్యులు రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దనీ, సభను పక్కదోవ పట్టించొద్దని స్పీకర్ ప్రసాద్‌కుమార్ సూచించారు. పద్దులపై సమగ్రంగా చర్చించాలని సూచించారు. వెంకట్‌రెడ్డి వాడిన పదజాలాన్ని సభ రికార్డుల నుంచి తొలగించాలనీ, ఆ తర్వాతే సబ్జెక్టుపై మాట్లాడుతానని జగదీశ్‌రెడ్డి పట్టుబట్టారు. సభలో తాము మాట్లాడేది చూపించడంలేదనీ, పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారని ఆరోపించారు. దీంతో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ..స్పీకర్‌ను అగౌరవపరిచేలా మాట్లాడొద్దని సూచించారు. జగదీశ్‌రెడ్డి వెంటనే లేచి ఇలా కూడా నోర్లు నొక్కేస్తారా? ఇట్ల కూడా భయపెడుతారా? అంటూ మాట్లాడారు. ఎవ్వరినీ భయపెట్టాల్సిన అవసరం లేదనీ, సబ్జెక్టుపైన మాట్లాడాలని సూచించారు. అనంతరం జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ ..కాంగ్రెస్‌వాళ్లే తనపై మూడు హత్యాకేసులు పెట్టారనీ, మూడింట్లోనూ నిర్దోషిగా తేలానని చెప్పారు. పెట్రోల్‌బంక్‌లో దొంగతనం, దొంగ మద్యం అమ్మిన కేసుల్లో తాను ఉన్నట్టు నిరూపిస్తే రాజీనామా చేస్తానని చెప్పారు. రికార్డుల నుంచి కోమటిరెడ్డి వ్యాఖ్యలను తొలగించాలని పట్టుబట్టారు. అదే సమయంలో కొందరు బీఆర్ఎస్ సభ్యులు స్పీకర్ పోడియం వద్దకెళ్లారు. దీనిపై స్పీకర్ ప్రసాద్‌కుమార్ అభ్యంతరం వ్యక్తం చేశారు. తనపైనే ఇలా మాట్లాడితే ఎలా అని చురకలు అంటించారు. రికార్డులను చూసి తీసేయాలా? వద్దా? అనేదాన్ని పరిశీలిస్తామనీ, విద్యుత్‌పై చర్చ జరపాలని సూచించారు.

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు జోక్యం చేసుకుంటూ..హరీశ్‌రావు అలా మాట్లాడటం తగదని సూచించారు. సభను బుల్డోజ్ చేసే ప్రయత్నం చేస్తున్నారని తప్పుబట్టారు. తామేమీ అలా చేయట్లేదనీ, అన్నమాటమీద కట్టుబడి ఉన్నామని జగదీశ్‌రెడ్డి చెప్పారు. సభ నుంచి శనివారం రాత్రి చివరి అటెండర్ వెళ్లే దాకా ఉన్నాననీ, బుక్కులు మాత్రం రాలేదని తెలిపారు. సభకు తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీధర్‌బాబు మరోమారు జోక్యం చేసుకుంటూ 'బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం చేశారో తప్పులు ఎంచుకుంటూ కూర్చుందామా? విద్యుత్‌పై చర్చకొనసాగిద్దామా?' అని సీరియస్ అయ్యారు. దీంతో జగదీశ్‌రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగించారు. తెలంగాణలో ఇండ్ల మీద నుంచి విద్యుత్ లైన్లు లేకుండా చేశామని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మాటల్ని తప్పుబట్టారు. పదేండ్ల కాలంలో విద్యుత్, సోలార్ ప్లాంట్ల విస్తరణ జరిగిన తీరును అంకెలతో వివరించారు. బెల్ సంస్థకు విద్యుత్ పరికరాల తయారీని ఇవ్వడాన్ని ఎలా తప్పుబడుతారని ప్రశ్నించారు. ఆ సంస్థ చైర్మెన్ ఏమైనా లంచాలు తీసుకుని ఇస్తారా? అని నిలదీశారు. చత్తీస్‌గఢ్ నుంచి తమ ప్రభుత్వం మూడు రూపాయల తొంభై పైసలకు యూనిట్ విద్యుత్‌ను కొనుగోలు చేస్తే ప్రస్తుత ప్రభుత్వం రూ.5.60 పైసలకు కొనుగోలు చేస్తున్న తీరును వివరించారు. అన్ని పవర్‌ప్లాంట్ల నిర్మాణాలను బెల్ సంస్థకు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతిస్తామని ప్రకటించారు.

హత్యకేసులు..దొంగతనం కేసుల్లో జగదీశ్‌రెడ్డి : మంత్రి వెంకట్‌రెడ్డి

పలు హత్య కేసుల్లో మాజీ మంత్రి జి.జగదీశ్వర్‌రెడ్డి ఏ2, ఏ3, ఏ6, ఏ7గా ఉన్నారనీ, పెంట్రోల్ బంకు నుంచి రూ.1.80 లక్షలను ఎత్తుకెళ్లారని ఆరోపించారు. అందుకే ఆయన నల్లగొండ జిల్లా నుంచి ఏడాది పాటు బహిష్కరణకు గురయ్యారన్నారు. ఎన్టీఆర్ ప్రభుత్వ హయాంలో కర్నాటక నుంచి దొంగతనంగా మద్యం తీసుకొచ్చి అమ్మిన కేసు ఇంకా మిర్యాలగూడ కోర్టులో నడుస్తున్నదని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ హత్యకేసులోనూ అస్తం ఉందని ఆరోపించారు.

నిరూపిస్తే ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తా: జగదీశ్‌రెడ్డి

వ్యక్తిగత విమర్శలేంటి అధ్యక్షా? అని బీఆర్ఎస్ సభ్యులు జగదీశ్‌రెడ్డి ప్రశ్నించారు. తనపై మంత్రి చేసిన ఆరోపణల్లో ఒక్కటి నిరూపణ చేసినా తన చైర్ నుంచి స్పీకర్ చైర్ వరకు ముక్కు నేలకు రాసుకుంట వెళ్లి రాజీనామా చేస్తాననీ, లేనిపక్షంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు. చెత్తగాళ్ల చెత్త మాటలు మాట్లాడారనీ, వాటిని రికార్డుల నుంచి తొలగించాలని స్పీకర్‌ను కోరారు. జగదీశ్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.

సభకు రాని వ్యక్తికి ప్రతిపక్షనేత పదవి ఎందుకు? : రాజగోపాల్‌రెడ్డి



అసెంబ్లీలో విద్యుత్‌పై చర్చను కాంగ్రెస్ సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రారంభించారు. విద్యుత్ రంగాన్ని గత ప్రభుత్వం అప్పుల్లోకి నెట్టిందనీ, ఆగమాగం చేసిందని విమర్శించారు. అలా కావడానికి నిర్ణయాలు తీసుకున్న వ్యక్తి ఇప్పుడు సభలో లేరని దెప్పిపొడిచారు. సభకు ఎందుకు రావడం లేదని ప్రశ్నిస్తే..ఆయనతో మాట్లాడే స్థాయి తమది కాదని బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడటం సరిగాదన్నారు. సభకే రానివారికి ప్రతిపక్ష నేత పదవి ఎందుకు అని ప్రశ్నించారు. కేసీఆర్ సభకు వచ్చి విద్యుత్‌పై చర్చించేలా చూడాలని సభను కోరారు. విలువైన సూచనలు చేస్తే స్వీకరించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. విద్యుత్‌రంగాన్ని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం యత్నిస్తున్నదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఒప్పుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిపై జగదీశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సభలో, బయటా ఎందుకంత ఒత్తిడికి గురవుతున్నారని నిలదీశారు. రాజకీయ లబ్ది కోసం సభను వాడుకోవద్దని సూచించారు. భద్రాద్రి, యాద్రాద్రి పవర్‌ప్లాంట్ల నిర్మాణంలో జరిగిన లోపాలను, అవినీతిని ఎత్తిచూపారు. బెల్ నుంచి సబ్ కాంట్రాక్టులను తమ అనుయాయులకే బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టబెట్టిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడే నాటికే 2960 మెగావాట్ల విద్యుత్‌కు సంబంధించిన పనులు ప్రారంభమయ్యా యని గుర్తుచేశారు. రాష్ట్ర విభజన చట్టంలో తెలంగాణకు అవసరాల దృష్ట్యా 53.89 శాతాన్ని యూపీఏ-2 ప్రభుత్వం కేటాయించిందని చెప్పారు. పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ పాలన అస్తవ్యస్తంగా సాగిందనీ, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు, చివరకు ఐఏఎస్ ఆఫీసర్లతోనూ సీఎం కాళ్లు మొక్కించుకోవడం బాధాకరమన్నారు. తనను కాంట్రాక్టర్ అని బీఆర్ఎస్ సభ్యులు అనటాన్ని తప్పుబట్టారు. కాంట్రాక్టులు, పదవుల కోసమే అయితే గత ప్రభుత్వంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లో చేరినప్పుడే తానూ వెళ్లేవాడినని చెప్పారు. తాను ప్రజల కోసమే కొట్లాడననీ, తన విషయంలో ధర్మమే గెలిచిందని చెప్పారు. 'సభలో ఏం నడుస్తుంది సార్..ఏం మాట్లాడుతున్నార్ సార్..రాజగోపాల్‌రెడ్డీ పోయి రేవంత్‌రెడ్డి కాళ్ల పట్టుకో..నీవే కదా పొట్టోడు అన్నది...' అంటూ బీఆర్ఎస్ సభ్యులు రన్నింగ్ కామెంట్ చేసినా రాజగోపాల్‌రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగించారు. గత ప్రభుత్వంలో తమను కూర్చోబెట్టి గంటలు గంటలు మాట్లాడితే విన్నామనీ, తమకు మైకులు కూడా ఇవ్వలేదని గుర్తుచేశారు. ఇలా సభ్యులు వ్యవహరించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పాలనలో 16లక్షల మంది పిల్లలు
చదువుకు దూరం

- బీసీ, దళిత, మైనార్టీల అభివృద్ధికి ప్రాధాన్యతనివ్వాలి
- కొత్త న్యాయ చట్టాలకు మేమూ వ్యతిరేకం
- శాంతిభద్రతల రక్షణలో పోలీసులు విఫలం : ఎంఐఎం నేత అక్బరుద్దీన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్



బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో 16 లక్షల మంది పిల్లలు చదువులకు దూరమయ్యారని ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల డ్రాపౌట్స్‌పై గత ప్రభుత్వం కేంద్రీకరించలేదని విమర్శించారు. విద్యను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. దళిత, మైనార్టీ కార్పొరేషన్లను తీవ్ర నిర్లక్ష్యం చేసిందనీ, ఆయా బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించినా, వాటిని ఖర్చు చేయలేదని వాపోయారు. ఈ నేపథ్యంలో ఆయా వర్గాలు ఎలా అభివృద్ధి చెందుతాయని ప్రశ్నించారు. పేదలకు ఉచితంగా చదువు చెప్పే సంస్థలను అనుమతుల పేరుతో వేధింపులకు గురిచేయడం సరైందికాదన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త క్రిమినల్ న్యాయ చట్టాలకు తాము వ్యతిరేకమనీ, వాటిని వెనక్కి తీసుకోవాలని శాసనసభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయనీ, వాటిని రక్షించడంలో పోలీసులు విఫలమవుతున్నారని తెలిపారు. పట్టపగలే హత్యలు, లైంగిక దాడులు జరుగుతున్నాయని చెప్పారు. సోమవారం శాసనసభలో బడ్జెట్ పద్దులపై ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో నీటి కాలుష్యంతో విరేచనాలు, వాంతులు కావడంతోపాటు కిడ్నీలు దెబ్బతింటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. పాత బస్తీలో ప్రభుత్వ ఆస్పత్రులు నిర్మించాలని కోరారు. దేశ, విదేశాల పర్యాటకులను ఆకర్షిస్తున్న చార్మినార్ వద్ద కనీసం టాయిలెట్లు లేకపోవడం బాధాకరమన్నారు. అక్కడ పార్కింగ్ స్థలాన్ని చూపించామనీ, అందుకు నిధులు కేటాయించాలని కోరారు. గంజాయి, డ్రగ్స్, గుట్కా, సారా వంటి మత్తు పదార్థాలతో యువత నిర్వీర్యమవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వాటిని ఎవరూ సరఫరా చేస్తున్నారో పోలీసులకు తెలుసన్నారు. వారు తల్చుకుంటే ఒక రోజులో వాటిని అరికట్టగలరనీ, కానీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ పేరు మార్చాలని సూచించారు. పాత బస్తీలో రహదారుల నిర్మాణం కోసం రూ. 200 కోట్లను, రహదారుల విస్తరణ కోసం రూ. 300 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. పాత నగరంలో విద్యుత్ బిల్లులు చెల్లించడం లేదంటూ దుష్ప్రచారం చేస్తున్నారనీ, అలాంటి సంఘటనలు ఒక్కటైనా చూపించగలరా? అని సవాల్ విసిరారు. కరెంట్ బిల్లుల వసూళ్ల బాధ్యతను అదానీకి అప్పగించడమేంటని ఈసందర్భంగా ఆయన ప్రశ్నించారు.

ఆ ప్రాజెక్టులకు లిఫ్టులు ఏర్పాటు చేయాలి
ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ ఠాగూర్

పత్తిపాక, పాలకుర్తి, ఎల్లంపల్లి ఎత్తిపోతల పథకాలకు లిఫ్టులు బిగించాలని కాంగ్రెస్ సభ్యులు మక్కాన్‌సింగ్ ఠాగూర్ కోరారు. రామగుండం పవర్ ప్లాంట్ నిర్మాణానికి అనుమతి ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం, డిప్యూటీ సీఎంలకు ఆయన ధన్యావాదాలు తెలిపారు. సింగరేణి ప్రాంతాల్లో ఓపెన్ కాస్ట్ మైనింగ్ జరగనివ్వబోనంటూ చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ఆయనే వాటికి అనుమతులు ఇచ్చారని విమర్శించారు.

బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాయాలపై విచారణ
నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్

అన్ని జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం ఇచ్చిన జీవోపై విచారణ జరపాలని కాంగ్రెస్ సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఆయా ఆఫీసులు రియల్ ఎస్టేట్ కేంద్రాలు మారిపోయాయన్నారు. వరంగల్ జిల్లాలో ఒక చోట అనుమతి తీసుకుని, మరోచోట కార్యాలయం నిర్మించారని తెలిపారు. అది కూడా పార్క్ స్థలంలో నిర్మించారని ఆరోపించారు. దానికి ఎలాంటి అనుమతులు లేవన్నారు. కరెంట్ మీటర్‌పై వినియోగదారుడి పేరు, తండ్రి పేరు బీఆర్ఎస్ అని ఉందని ఎద్దేవా చేశారు.

ఎప్పటిలోగా ప్రక్షాళన చేస్తారు
కేపీ వివేకానంద



రాష్ట్ర ప్రభుత్వం మూసీ ప్రక్షాళనకు బడ్జెట్‌లో నిధులు కేటాయించిందనీ, అయితే దాన్ని ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పాలని బీఆర్ఎస్ సభ్యులు కేపీ వివేకానంద ప్రశ్నించారు. మున్సిపల్ కార్పొరేషన్లను ప్రభుత్వం కేంద్రీకృతం చేసేందుకు ప్రయత్నిస్తోందనీ దాన్ని వికేంద్రీకరించాలని సూచించారు. హైదరాబాద్ అభివృద్ధి కోసం పదివేల కోట్ల రూపాయలు ఏ మూలకు సరిపోవన్నారు.

2030 నాటికి వందశాతం అక్షరాస్యత

- రాష్ట్రప్రభుత్వ లక్ష్యం : తెలంగాణ సామాజిక, ఆర్థిక నివేదిక

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో 2030 నాటికి వందశాతం అక్షరాస్యత సాధించాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. దీన్ని తెలంగాణ సామాజిక, ఆర్థిక నివేదిక-2024లో వెల్లడించింది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్ఎఫ్‌హెచ్ఎస్) 2019-20 గణాంకాల ప్రకారం రాష్ట్రంలో ప్రస్తుతం 73.4 శాతం అక్షరాస్యత నమోదైంది. ఇందులో పురుషులు 82 శాతం, మహిళలు 64.8 శాతం అక్షరాస్యులుగా ఉన్నారు. పురుషులు, మహిళలకు మధ్య అక్షరాస్యత నమోదులో ఉన్న తేడాను తగ్గించనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అందుకోసం చర్యలు చేపట్టనున్నట్టు తెలిపింది. 2011 జనాభా లెక్కల ప్రకారం జాతీయ అక్షరాస్యత సగటు 74.04 శాతం నమోదైంది. కేరళ 93.91 శాతంతో ప్రథమ స్థానంలో నిలవగా, బీహార్ 63.82 శాతంతో చివరి స్థానంలో నిలిచింది. 2014లాణలో 73.4 శాతం అక్షరాస్యత నమోదైంది. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 2021లో జనగణన చేయలేదు. అప్పుడు కరోనా కారణంగా వాయిదా పడింది. కానీ కరోనా సమస్య ప్రస్తుతం లేకపోయినా కేంద్ర ప్రభుత్వం జనగణనకు సిద్ధపడకపోవడం గమనార్హం. దీంతో జాతీయ స్థాయిలో, రాష్ట్రాల్లో జనాభాతోపాటు అక్షరాస్యత, ఇతర వివరాలు వెల్లడించలేదు. 2014 నుంచి తొమ్మిదిన్నరేండ్లపాటు బీఆర్ఎస్ అధికారంలో ఉన్నా రాష్ట్రంలో అక్షరాస్యతను పెంచేందుకు ప్రత్యేక చర్యలేవీ చేపట్టలేదన్న విమర్శలున్నాయి. విద్యాభివృద్ధితోపాటు అక్షరాస్యత పెంపుపైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించాలని విద్యావేత్తలు సూచిస్తున్నారు.

2న ప్రమోషన్ టీచర్లతో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

(మొదటిపేజీ తరువాయి)

ఎస్సీ డెవలప్‌మెంట్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, రోడ్లు భవనాల శాఖ కార్యదర్శి హరిచందన, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంతరావు తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంత పెద్ద సంఖ్యలో రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు ప్రభుత్వం పదోన్నతులు కల్పించిందని వివరించారు. ఈ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరితో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేరుగా మాట్లాడేందుకు వచ్చేనెల రెండున ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని వివరించారు. ఎల్బీ స్టేడియంలో దాదాపు 30 వేల మందికి రెయిన్ ప్రూఫ్ టెంటు సౌకర్యం కల్పించాలనీ, వివిధ జిల్లాల నుంచి వచ్చే ఉపాధ్యాయులకు తగిన పార్కింగ్ ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆమె ఆదేశించారు. సమావేశ ప్రాంగణంలో కావాల్సిన మంచినీరు పారిశుధ్యం తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు.

విజయవంతం చేయాలి : పీఆర్టీయూటీఎస్

పదోన్నతి పొందిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించే సమావేశానికి వేలాదిగా వచ్చి విజయవంతం చేయాలని పీఆర్టీయూటీఎస్ అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు కోరారు దశాబ్ద కాలంగా ఎదురుచూసిన పదోన్నతుల ప్రక్రియను పూర్తి చేసినందున ప్రభుత్వానికి కృతజ్ఞత తెలపాల్సిన అవసరముందని తెలిపారు.

కేటీఆర్ సీఎంగావాలె.. నేను హోం మినిస్టర్‌గావాలె...

- మాజీ మంత్రి మల్లారెడ్డి
- జగదీశ్‌రెడ్డికి శంషాబాద్‌లో 80 ఎకరాలు : మంత్రి కోమటిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనసభ సమావేశాల సందర్భంగా సోమవారం అసెంబ్లీ లాబీల్లో పలువురు నేతలు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా సంభాషించారు. తమ నేతలను పొగుడుతూ, ఇతర పార్టీల నాయకులపై వారు సెటైర్లు విసురుతూ నవ్వుల పువ్వులు పూయించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలిసి అసెంబ్లీకి వచ్చిన మాజీ మంత్రి మల్లారెడ్డిని కదిలించిన పాత్రికేయులు...'మొన్న కాళేశ్వరం వెళ్లినప్పుడు ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు కదా..? దేవుణ్ని ఏం కోరుకున్నారేంటి...? అని అడగ్గా... 'వచ్చేసారి బీఆర్ఎస్ గెలవాలి, కేటీఆర్ సీఎంగావాలె.. నేను హోం మినిష్టర్ గావాల్నెనని కోరుకున్నా..' అని మల్లారెడ్డి సమాధానం చెప్పటంతో జర్నలిస్టులు ఘొల్లుమన్నారు. వెంటనే జోక్యం చేసుకున్న కేటీఆర్...'మల్లన్నా.. నువ్వురా, సభ ప్రారంభమవుతోంది, లోపలికి పోదాం...' అంటూ అక్కడి నుంచి నిష్క్రమించారు. విద్యుత్‌రంగంపై సభలో వాడివేడి చర్చ జరిగిన దరమిలా... అదే వేడితో లాబీల్లోకొచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని ఉద్దేశించి పలు వ్యాఖ్యలు చేశారు. 'జగదీశ్‌రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే పెద్ద దొంగ. తెలంగాణ ఉద్యమ సమయంలో నా దగ్గర నుంచి రూ.10 వేలు, రూ.20 వేలు తీసుకునేవాడు. అలాంటిది ఇప్పుడు వేల కోట్లు సంపాదించాడు. శంషాబాద్ దగ్గర ఆయనకు 80 ఎకరాల భూమి ఉంది. ఎకరా రూ.30 కోట్లు పలుకుతోంది. ఆయనపై ఉన్న కేసులన్నీ త్వరలోనే బయటపెడతా...' అని ఘాటుగా హెచ్చరించారు.

ప్రశ్నోత్తరాలు లేకుండానే సభ

శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రశ్నోత్తరాలు లేకుండానే కొనసాగుతున్నాయి. ఈనెల 25న పద్దును ప్రతిపాదించిన తర్వాత ఈనెల 27కి సభ వాయిదా పడింది. ఆరోజుతోపాటు సోమవారం కూడా ప్రశ్నోత్తరాలను రద్దు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పద్దులపై చర్చను ప్రారంభించారు. క్వశ్చర్ అవర్ లేకపోవటంతో కీలకమైన ప్రజా సమస్యలపై చర్చించేందుకు అవకాశం లేకుండా పోతోందని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

సంపాదకీయం

నిజమే! అదే కీలకాంశం

శనివారం జరిగిన నిటిఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి 'దేశంలో ప్రగతి సాధనలో పేదరిక నిర్మూలన అత్యంత కీలకాంశం' అని పునరుద్ఘాటించారు. నిజమే అందులో మరో మాటకు తావే లేదు కానీ, దారిద్ర్యాన్ని పారదోలడమంటే ప్రజలకు కూడు, గూడుతోపాటు నాణ్యమైన విద్య, వైద్యం అందరికీ అందుబాటులోకి రావడం. వీటన్నింటిలో ఇప్పటికీ మనవి నేలచూపులే. 2013-23 మధ్య పాతికకోట్ల మంది దుర్భర దారిద్ర్యంలోంచి బయట పడ్డారనే లెక్కలను నిటి ఆయోగ్ గత అక్టోబర్‌లో వల్లెవేసింది. జనాభాలో పేదల సంఖ్య ఐదు శాతం కంటే తగ్గిందని జబ్బలు చరుచుకుంది. అదే నిజమైతే, మరి 81 కోట్ల మందికి ప్రభుత్వమే ఉచిత రేషన్ ఎందుకు అందించాల్సి వస్తోంది? మోడీ ప్రభుత్వ ప్రకటనలకు, క్షేత్రస్థాయి పరిస్థితులకు పొంతన లేదు కాబట్టే గతేడాది ప్రపంచ ఆకలి సూచీలో 125 దేశాల్లో మనకు 111వ స్థానం దక్కింది. ఆ నివేదికపై కేంద్రం ఎన్ని కారాలూ మిరియాలు నూరినా ఆకలి, పౌష్టికాహారంపై పోరాటంలో 25 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు విఫలమైనట్టు ఇదే నిటిఆయోగ్ గతం లోనే కుండ బద్దలుకొట్టింది. ఏదో రేషన్‌షాపుపై మోడీ సార్ ఫొటో లేదన్న కారణంగా అక్కడ రేషన్ సరఫరా ఆపేసి పేదల కడుపుమాడ్చిన ఈ ప్రభుత్వం 'పేదరిక నిర్మూలన' గురించి మాట్లాడటం 'దెయ్యాలు వేదాలు వల్లించినట్టు'గానే ఉంది.

> 'అభివృద్ధి చెందిన రాష్ట్రాలు అభివృద్ధి చెందిన దేశాన్ని తయారు చేస్తాయి' అన్న మోడీ మాటలైయితే మొన్నటి బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎందుకు అధిక మొత్తంలో నిధులు కేటాయించారు? తెలంగాణ కడుపెందుకు మాడ్చారు? మిగతా రాష్ట్రాలకు ఎందుకు ఆస్థాయిలో కేటాయింపులు జరగలేదు. అందరినీ సమానంగా చూడాల్సిన కేంద్రప్రభుత్వ చూపులోనే వంకరతనం ఉంటే 'పేదరిక నిర్మూలన' అనే కల కల్లగానే మిగిలిపోతుంది కదా.



మనది యువశక్తితో నిండిన దేశమని, దేశ యువతను నైపుణ్యాలు కలిగిన మానవ వనరులుగా మార్చాల్సిన అవసరముందని ప్రధాని చెప్పారు. నైపుణ్యాలు, పరిశోధనలు, సరికొత్త ఆవిష్కరణలు, ఉద్యోగాలకు అవసరమైన పరిజ్ఞానం ఇప్పుడు చాలా అవసరమన్నారు. అన్ని రాష్ట్రాల సమిష్టికృషితో వికసిత్ భారత్-2047 సాధించగలమని తెలిపారు.దీనికి అడ్డుపడుతోందెవరు? దేశంలో ప్రతినెలా 13లక్షల మంది కొత్తగా ఉద్యోగాల కోసం క్యూ కడుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఒక్కో పోస్టుకు వేల సంఖ్యల్లో నిరుద్యోగులు పోటీ పడుతున్నారు. మొన్నటి ముంబై ఘటనే అందుకు నిదర్శనం. ఇది పెరుగుతున్న నిరుద్యోగభారతాన్ని ప్రతిబింబిస్తోంది. చదివిన చదువుకు ఉద్యోగం లభించక కూటికోసం ఏ చిన్నపనికైనా నిరుద్యోగులు సిద్ధపడటం గమనార్హం. ఈ యువతే రేపటి భారతావనికి సకల సంపదని గొప్పలు పోతూ మరోవైపు ఉపాధి కల్పనకు తూట్లు పొడవడం బాధాకరం.

'అభివద్ధి చెందిన రాష్ట్రాలు అభివద్ధి చెందిన దేశాన్ని తయారు చేస్తాయి' అన్న మోడీ మాటలైయితే మొన్నటి బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎందుకు అధిక మొత్తంలో నిధులు కేటాయించారు? తెలంగాణ కడుపెందుకు మాడ్చారు? మిగతా రాష్ట్రాలకు ఎందుకు ఆస్థాయిలో కేటాయింపులు జరగలేదు. అందరిని సమానంగా చూడాల్సిన కేంద్రప్రభుత్వ చూపులోనే వంకరతనం ఉంటే 'పేదరిక నిర్మూలన' అనే కల కల్లగానే మిగిలిపోతుంది కదా. ప్రజారోగ్య పరిరక్షణ వంటివాటికి ప్రాధాన్యమిస్తూ జనజీవన ప్రమాణాలను మెరుగుపరచడం పాలకుల కర్తవ్యంగా రాజ్యాంగం నిర్దేశిస్తోంది. కానీ, నింగిని తాకుతున్న నిత్యావసరాల ధరల ధాటికి సమతుల ఆహారం అందని ద్రాక్షగానే మిగిలిపోతుంది. ఐదేండ్లలోపు చిన్నారుల్లో 35శాతానికి పైగా గిడసబారిపోయారని ఐదో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే స్పష్టం చేసింది. 2022-23లో పన్నెండున్నర లక్షల చిన్నారులు బడికి దూరమయ్యారన్న దైన్యాన్ని అధికారిక నివేదికలు కండ్లకు కడుతున్నాయి. సత్యాలను, వాస్తవాలను కప్పిపుచ్చటమే పాలకుల లక్షణంగా కనబడు తున్నది. అయితే సత్యాలు బయటికి రాకమానవు. వందేండ్లలో ఒకసారి వచ్చే మహమ్మారిని ఓడించామని గొప్పలు చెప్పుకున్న ప్రధాని ప్రభుత్వాసుపత్రుల్లో మగ్యమైన కనీస వసతుల గురించి ఒక్కమాటైనా మాట్లాడలేదు. ఖరీదైన ప్రయివేటు వైద్యం దెబ్బకు ఏటా ఆరుకోట్ల కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయన్న వాస్తవాన్ని వివిధ అధ్యయనాలు తేటతెల్లం చేస్తుంటే జనారోగ్యానికి భరోసాగా నిలవాల్సిన ప్రధాని ఆ ఊసే ఎత్తలేదు.

నేటికీ సగానికిపైగా మన జనాభాకు వ్యవసాయమే జీవనాధారం. తడిసిమోపెడవుతున్న పెట్టుబడి ఖర్చులకు తోడు సరైన మద్దతు ధరలు దక్కక అన్నదాతలెందరో ఉరికొయ్యలకు వేలాడుతున్నారు. నైపుణ్యాల లేమితో యువతీ యువకులు చాలామంది ఉద్యోగాల వేటలో విఫలమవు తున్నారు. ఈ సమస్యలేవీ తీరకుండా ఆర్థిక వ్యవస్థ ఎన్ని లక్షల కోట్ల రూపాయల స్థాయికి ఎగబాకితే ప్రయోజన మేంటి? అభివద్ధి అంటే ఆర్థికంగానే కాదు, సామాజికంగానూ ముందడుగు వేయడం! కుల, మత, లింగపరమైన వివక్షలకు అడ్డుకట్ట వేయకపోతే మనం ఎన్నటికీ అభివద్ధి చెందిన దేశం కాలేం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆ విషయాన్ని గుర్తెరిగిననాడే మానవాభివద్ధిలో వెనకబడిన దేశసమగ్ర వికాసం వేగవంతమవుతుంది.

2024-25 బడ్జెట్- భయపెడుతున్న మొండితనం



ప్రభాత్ పట్నాయక్

ఒక పక్కన భారీ నిరుద్యోగం ప్రజల్ని, ప్రత్యేకించి దేశంలోని యువతను పీడిస్తోంది. అదిగాక ఆహార వస్తువుల ధరల్లో పెద్దఎత్తున ద్రవ్యోల్బణం విడవకుండా వెన్నాడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్యం గతంలో ఎన్నడూ మనం చూడనంత తీవ్రస్థాయిలో ఉంది. వీటన్నింటికీ తోడు చిన్న ఉత్పత్తుల రంగంలో సంక్షోభం నెలకొంది. ఇక ఆదాయాల్లో, సంపదలో వ్యత్యాసాలు ఎంత తీవ్రస్థాయికి చేరుకున్నాయంటే మొత్తం ప్రపంచమంతా దాని గురించి మాట్లాడుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రవేశపెట్టే బడ్జెట్ తక్షణం జరూరుగా చేపట్టవలసిన చర్యలను ప్రతిపాదిస్తుందని, ఈ సమస్యలను ఎదుర్కోడానికి కొంత గుండె ధైర్యాన్ని ప్రదర్శిస్తుందని ఎవరైనా ఆశిస్తారు. కాని జులై 23న పార్లమెంటులో ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఇవేమీ కనిపించవు. మొత్తంగా స్థూల డిమాండ్‌ను పెంచడానికి వీలుగా ప్రభుత్వ వ్యయాన్ని బాగా పెంచి తద్వారా నిరుద్యోగాన్ని కొంత మేరకు తగ్గించే ప్రతిపాదన గాని, లేదా ప్రత్యేకంగా ఉద్యోగాల కల్పనకు దారి తీసే పథకాలు గాని ఏవీ లేవు. విద్య, వైద్య రంగాలకు జిడిపిలో తగు మోతాదులో కేటాయింపులు పెంచలేదు. సంక్షేమ పథకాలకు కేటాయింపులు పెంచలేదు సరికదా, తగ్గించారు. పోనీ, ఆర్థిక వనరుల కొరత కారణంగా ఇలా చేయవలసి వచ్చిందా అంటే అటువంటిదేమీ లేదు. మొత్తంగా ప్రభుత్వం వైపు నుండి ఒక ప్రయత్నమే ఏదీ లేకుండా పోయింది.

గత సంవత్సరాలలో ఏ వ్యూహాన్ని అనుసరిస్తూ వచ్చారో ఇప్పుడూ అదే అనుసరించారు. ఆ వ్యూహం ఏమంటే: అదనపు ఆర్థిక వనరులను సమీకరించడానికి ఎటువంటి ప్రయత్నాలూ చేయకపోవడం, పన్నులు ద్వారా వచ్చే ఆదాయం కాకుండా ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాన్ని (ఇందులో ఎక్కువ భాగం రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా కు వచ్చే లాభాలు ఉంటాయి) పెట్టుబడి వ్యయాన్ని పెంచడానికి కొంత వరకు ఉపయోగించడం, (ముఖ్యంగా మౌలిక వసతుల కల్పన రంగంలో) కొన్ని పద్దుల కింద సంక్షేమ వ్యయం గనుక పెరిగితే తక్కిన పద్దుల కింద సంక్షేమ వ్యయానికి కోత పెట్టడం, బడా పెట్టుబడి దారులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారంగా బడ్జెట్‌లో వారికి కేటాయింపులు పెంచడం.

> ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటో ఉపాధి హామీ పథకానికి చేసిన కేటాయింపులు చూస్తే తెలుస్తుంది. దానికి రు.86.000 కోట్లు మాత్రమే కేటాయించారు. గతేడాది కూడా ఇదే మొత్తాన్ని కేటాయించారు. పెరిగిన ధరలతో పోల్చినప్పుడు వాస్తవంగా కేటాయింపులు తగ్గాయన్నమాట. ఆ ఉపాధి పనులకు డిమాండ్ పెరిగితే అప్పుడు అదనంగా కేటాయిస్తామని ఎప్పుడూ చెప్పేదే ఇప్పుడు కూడా ప్రభుత్వం చెప్తుంది. కాని ఉపాధి పనులకు వేతనాలు వెంటనే చెల్లించకపోతే ఆ పనులకు అదనపు డిమాండ్ ఎలా పెరుగుతుంది? బడ్జెట్‌లో తక్కువగా కేటాయించినప్పుడు సకాలంలో వేతనాలు చెల్లించడం ఏవిధంగా సాధ్యపడుతుంది?

వీటన్నింటినీ నేను వరుసగా వివరిస్తాను. 2023-24 బడ్జెట్ (సవరించిన అంచనాలు)తో పోల్చితే 2024-25 బడ్జెట్ (బడ్జెట్ అంచనాలు)లో రాష్ట్రాలకు బదలాయించే భాగంతో సహా మొత్తం ప్రభుత్వ వ్యయం 7.35 శాతం పెరుగుతుందని ప్రతిపాదించారు. అంటే జిడిపిలో కేంద్ర ప్రభుత్వ వ్యయం వాటా తగ్గుతుందన్నమాట. ఇప్పుడు ఉపాధి అవకాశాలను పెంచడానికి ప్రభుత్వ వ్యయాన్ని బాగా పెంచాలి. కాని దానికి పూర్తి వ్యతిరేక దిశలో ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించారు. ఈ వికృత చర్యకు కారణం ఆర్థిక వనరుల కొరత ఉండడం ఎంత మాత్రమూ కాదు. వాస్తవానికి జిడిపితో పోల్చినప్పుడు పన్ను నిష్పత్తి 2021-22లో 11.5 శాతం, 2023-24లో 11.7 శాతం, ఇప్పుడు 2024-25లో 11.8 శాతంగా ఉంది. అంటే పన్నుల ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలనే ప్రయత్నం ఈ ప్రభుత్వం వైపు నుండి ఏ మాత్రమూ లేదు. ఇక పన్నుల ద్వారా కాకుండా ఇతరత్రా వచ్చే ఆదాయం 2023-24తో పోల్చితే 2024-25లో 36 శాతం పెరుగుదల నమోదు చేస్తుందని అంచనా వేశారు. అందులో డివిడెండ్ల ద్వారా, లాభాల ద్వారా (ముఖ్యంగా రిజర్వు బ్యాంకు లాభాల ద్వారా) లభించేది 70 శాతం పెరుగుదల నమోదు చేయనుంది.

ఇక ఖర్చు వైపు చూద్దాం. ప్రభుత్వ వ్యయం మొత్తంగా 7.35 శాతం మాత్రమే పెరుగుతుంది. అందులో పెట్టుబడి వ్యయంలో (దీనిలో రాష్ట్రాలకు ప్రాజెక్టు పెట్టుబడుల నిమిత్తం బదలాయించేది కూడా ఉంటుంది) మాత్రం 17 శాతం వృద్ధి ఉండనుంది. ఇది పైకి చూడడానికి మంచి పరిణామంగానే కనిపిస్తుంది. కాని, ఈ ప్రాజెక్టులు శ్రామిక ప్రజల జీవితాల మీద ఎటువంటి ప్రభావాన్నీ చూపించలేవు. పైగా దానిలో విదేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులు, సేవల నిమిత్తం విదేశాలకు తరలిపోయే భాగం ఎక్కువగా ఉంటుంది. అందుచేత దేశీయంగా ఉద్యోగాలను కల్పించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. పైగా, పెట్టుబడి వ్యయం పెరిగినందున, తక్కిన ప్రభుత్వ వ్యయం బాగా తగ్గిపోతుంది. దాని ఫలితంగా దేశీయంగా డిమాండ్ తగ్గుతుంది. అది నిరుద్యోగాన్ని మరింత పెంచుతుంది.

తన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి నిరుద్యోగాన్ని గురించి ప్రస్తావించారు. కాని అందుకు సూచించిన పరిష్కారం చూస్తే ఆమెకు ఉన్న అవగాహనా రాహిత్యం బైటపడుతుంది. ఉద్యోగాల కల్పనకోసం ఆమె మూడు పథకాలను ప్రతిపాదించారు. ఈ పథకాల ద్వారా ఉద్యోగులకు, యజమానులకు సొమ్మును చెల్లిస్తారు. కొత్త ఉద్యోగాల కల్పనను ప్రోత్సహించేందుకు ఈ చెల్లింపులు చేస్తారు. ప్రధానంగా ఈ స్కీములు సంఘటిత రంగానికి వర్తిస్తాయి. అందులో ఉద్యోగులకు చెల్లింపుల కోసం కేటాయించి నప్పటికీ, ఆ మేరకు యజమానులు ఉద్యోగుల వేతనాలను తగ్గించే అవకాశం ఉంది. ఆ విధంగా యజమానులు ప్రయోజనం పొందుతారు. ఇది కాకుండా నైపుణ్యం పెంపొందిం చేందుకు ఒక పథకాన్ని ఆమె ప్రతిపాదించారు. దాని వలన కొత్త ఉద్యోగాలు లభిస్తాయని ఆమె చెప్పుకొచ్చారు.

ఈ నిధుల కేటాయింపు పథకం వెనుక ఉన్న అంతస్సూత్రం ఏమంటే ఉద్యోగులకు చెల్లించే వేతనాలు తక్కువగా ఉంటే ఎక్కువ ఉద్యోగాలు ఏర్పడతాయి అని. ఇది బూర్జువా ఆర్థికశాస్త్రానికి అత్యంత ఇష్టమైన సూత్రం. కాని అది ఎంతమాత్రమూ సరైనది కాదు. యజమానులు చెల్లించవలసిన జీతాల వాటా తగ్గితే ఆ తగ్గిన మొత్తాన్ని యజమానులు తమ జేబులో వేసుకుంటారే తప్ప కొత్త ఉద్యోగాలను కల్పించరు. నైపుణ్యాన్ని కల్పించే పథకాల వలన కొత్త ఉద్యోగాలు వస్తాయన్నదీ ఆ బూర్జువా ఆర్థిక వేత్తల సిద్ధాంతమే. దాని ప్రకారం, మార్కెట్‌లో స్థూల డిమాండ్ ఎప్పుడూ ఒకే తీరుగా ఉంటుంది. ఉన్న ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాలు ఉన్నవారు లేకుంటే అప్పుడు ఉద్యోగాలు నిండవు. ఉన్న నిరుద్యోగులకు సరిపడా ఉద్యోగాలైతే ఉంటాయి కాని, వారికి తగిన నైపుణ్యం లేనందువల్లే ఆ ఉద్యోగాలు నిండడం లేదు. - ఇదీ ఆ సిద్ధాంతం.



ఈ రెండు సిద్ధాంతాలూ పూర్తిగా తప్పు. సరుకులను ఉత్పత్తి చేసిన మేరకు వాటికి డిమాండ్ ఎప్పుడూ ఉండనే వుంటుంది అన్నదే ఆ సిద్ధాంతం (దీనినే సే సూత్రం అంటారు). ఈ వాదనను మార్క్స్ పూర్తిగా వ్యతిరేకించాడు. మళ్ళీ 75 సంవత్సరాల తర్వాత కీన్స్ కూడా ఈ సూత్రాన్ని వ్యతిరేకించాడు. అంతదాకా ఈ సే సూత్రాన్ని చాలా బలంగా నమ్ముతూ వచ్చారు. ఎఫ్‌డి రూజ్‌వెల్ట్ కన్నా ముందు అమెరికా అధ్యక్షుడిగా పని చేసిన హెర్బర్ట్ హూవర్ మహా మాంద్యం కాలంలో వేతనాలను తగ్గిస్తే దానివలన అదనపు ఉద్యోగాలు కలుగుతాయని నమ్మి ఆ పనికి పూనుకున్నాడు. ఐతే కొత్త ఉద్యోగాలు ఏవీ ఏర్పడలేదు. ఇప్పుడు మోడీ ప్రభుత్వం చేస్తున్న ఆలోచనలు వంద సంవత్సరాల క్రితపు ఆ ఆలోచనలను దాటి ముందుకు పోలేకపోతున్నాయి. నిరుద్యోగాన్ని పరిష్కరించడంలో విఫలమైన ఆ ఆలోచనలనే పట్టుకుని వేలాడుతున్నాయి.

> ఈ నిధుల కేటాయింపు పథకం వెనుక ఉన్న అంతస్సూత్రం ఏమంటే ఉద్యోగులకు చెల్లించే వేతనాలు తక్కువగా ఉంటే ఎక్కువ ఉద్యోగాలు ఏర్పడతాయి అని. ఇది బూర్జువా ఆర్థికశాస్త్రానికి అత్యంత ఇష్టమైన సూత్రం. కాని అది ఎంతమాత్రమూ సరైనది కాదు. యజమానులు చెల్లించవలసిన జీతాల వాటా తగ్గితే ఆ తగ్గిన మొత్తాన్ని యజమానులు తమ జేబులో వేసుకుంటారే తప్ప కొత్త ఉద్యోగాలను కల్పించరు. నైపుణ్యాన్ని కల్పించే పథకాల వలన కొత్త ఉద్యోగాలు వస్తాయన్నదీ ఆ బూర్జువా ఆర్థిక వేత్తల సిద్ధాంతమే. దాని ప్రకారం, మార్కెట్‌లో స్థూల డిమాండ్ ఎప్పుడూ ఒకే తీరుగా ఉంటుంది. ఉన్న ఉద్యోగాలకు సరిపోయే నైపుణ్యాలు ఉన్నవారు లేకుంటే అప్పుడు ఉద్యోగాలు నిండవు. ఉన్న నిరుద్యోగులకు సరిపడా ఉద్యోగాలైతే ఉంటాయి కాని, వారికి తగిన నైపుణ్యం లేనందువల్లే ఆ ఉద్యోగాలు నిండడం లేదు. - ఇదీ ఆ సిద్ధాంతం.

ఆర్థిక వ్యవస్థను పుంజుకునేలా చేయడానికి పెట్టుబడిదారులకు ధనాన్ని బదలాయించడం నిష్ప్రయోజనం అని అధికారిక ప్రకటనలలో అరుదుగా వస్తుంది. ఆర్థిక సర్వే అటువంటి ఒక అరుదైన సందర్భం. ఆ సర్వే కూడా పెట్టుబడిదారులు తమకు ధనం బదలాయింపు జరిగినా, దానిని ఎందుకు పెట్టుబడిగా పెట్టడం లేదు అన్ని ప్రశ్నించదు. అలా పెట్టుబడి పెట్టడానికి ఆర్థికంగా పరిస్థితులు బాగానే ఉన్నా, వాళ్లు పెట్టుబడులు పెట్టకపోవడం కేవలం వారి నైతిక వైఫల్యం మాత్రమేనని భావిస్తుంది. తమకు ఎక్కువగా లాభాలు వచ్చాయి కాబట్టి వాళ్లు ఎక్కువగా పెట్టుబడులు మళ్లీ పెడతారు అనుకోవడం తప్పు. మార్కెట్‌లో డిమాండ్ పెరగకుండా ఉండిపోతే వాళ్లు పెట్టిన అదనపు పెట్టుబడి వలన ఏమి ఉపయోగం? అటువంటి సందర్భాలలో పెట్టుబడిదారులు తమ వద్ద నున్న ధనాన్ని పెట్టుబడి పెట్టడానికి కాకుండా రియల్ ఎస్టేట్ కొనడానికో, షేర్లు కొనడానికో ఖర్చు చేస్తారు. తద్వారా మరింత లాభాన్ని పొందవచ్చునని భావిస్తారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు పూర్తిగా డొల్ల విధానాలు. వాటిని ఐఎంఎఫ్. ప్రపంచబ్యాంకు పదే పదే ప్రచారం చేస్తున్నాయి కనుక వీళ్ల ఇక్కడ వాటిని అమలు చేసేస్తున్నారు.

ప్రభుత్వం ఉద్దేశ్యం ఏమిటో ఉపాధి హామీ పథకానికి చేసిన కేటాయింపులు చూస్తే తెలుస్తుంది. దానికి రు.86.000 కోట్లు మాత్రమే కేటాయించారు. గతేడాది కూడా ఇదే మొత్తాన్ని కేటాయించారు. పెరిగిన ధరలతో పోల్చినప్పుడు వాస్తవంగా కేటాయింపులు తగ్గాయన్నమాట. ఆ ఉపాధి పనులకు డిమాండ్ పెరిగితే అప్పుడు అదనంగా కేటాయిస్తామని ఎప్పుడూ చెప్పేదే ఇప్పుడు కూడా ప్రభుత్వం చెప్తుంది. కాని ఉపాధి పనులకు వేతనాలు వెంటనే చెల్లించకపోతే ఆ పనులకు అదనపు డిమాండ్ ఎలా పెరుగుతుంది? బడ్జెట్‌లో తక్కువగా కేటాయించినప్పుడు సకాలంలో వేతనాలు చెల్లించడం ఏవిధంగా సాధ్యపడుతుంది? పైగా గతేడాది చాలామందిని ఉపాధిహామీ పథకం పరిధి నుండి మినహాయించారు (పశ్చిమ బెంగాల్‌లో మాదిరిగా). అందువలన ఉపాధి హామీ పథకానికి చేసిన వ్యయం గతేడాది బాగా తగ్గిపోయింది. ఈ ఏడాది కూడా ఇదే జరుగుతుంది. ఇది క్షమించరాని నేరం.

ఇక వృద్ధులకు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్లను చూస్తే గతేడాది ఎంత కేటాయించారో ఈ ఏడాదీ అదే మొత్తాన్ని కేటాయించారు. అసలు ఈ పథకాల కింద ఇచ్చే మొత్తమే చాలా తక్కువ. పైగా కేటాయింపులు పెంచలేదు. అంటే ధరల పెరుగుదలను లెక్కలోకి తీసుకుంటే వాస్తవ కేటాయింపులు తగ్గినట్టే. ఇక విద్య కు కేటాయింపుల్లో 7.8 శాతం పెరుగుదల చూపారు. వైద్యానికి దాదాపు ఎటువంటి పెరుగుదలా లేదు. జిడిపితో పోల్చినప్పుడు ఈ రెండు రంగాలకూ తగు విధంగా పెరుగుదల ఉండాలి. కాని అలా చేయలేదు. అంటే సాపేక్షంగా కేటాయింపులు తగ్గిపోయినట్టే. నిజానికి ఈ రెండు రంగాలలోనూ గతేడాది చేసిన కేటాయింపుల మేరకు కూడా ఖర్చు చేయలేదు. ఇది తీవ్రంగా పరిగణించవలసిన విషయం. కాని గతేడాది ఖర్చు కాలేదు అన్న సాకు చూపించి ఈ ఏడాది కేటాయింపుల్లోనే కోతలు పెట్టడం జరిగింది.

2023-24లో ఆహార సబ్సిడీ కింద రు.2.12 లక్షల కోట్లు కేటాయించారు. ఈ ఖర్చు 2024-25లో రు.2.05 లక్షల కోట్లకు తగ్గిపోయింది. ఇంకోపక్క రైతులకు ప్రకటించిన మద్దతు ధరలు చాలా హీనంగా ఉంటున్నాయి. అంటే ఆ రైతులు తాము మద్దతు ధరలను కోల్పోతూ మరోపక్క ఆహార సబ్సిడీ భారాన్ని కొంతవరకూ మోస్తున్నారన్నమాట. ఇక ఆంధ్ర, బీహార్ ప్రభుత్వాలకు చేసే బదలాయింపులు ఎక్కువగా ఉన్నందువలన ఆ మేరకు తక్కిన రాష్ట్రాల మీద ఆ భారం పడుతుందన్నమాట.

ఈ దేశ ప్రజానీకం ఎదుర్కొంటున్న తీవ్ర తక్షణ సమస్యల గురించి ఈ ప్రభుత్వానికి ఏమీ పట్టడం లేదని ఈ బడ్జెట్ బట్టి అర్థం అవుతుంది. ఈ దేశ ఆర్థిక స్థితి అంతా బాగానే ఉన్నట్టు, తక్షణమే స్పందించి పరిష్కరించవలసిన సమస్యలేవీ లేనే లేనట్టు ఎన్డీయే ప్రభుత్వం నటిస్తోంది. ఈ మొండితనం ఆశ్చర్యం కలిగిస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)

వెలుగు శిశువుల్ని ప్రసవించే
సిరుల సింగరేణి
గర్భమిప్పుడు వేలానికి
బడుగు జీవుల్ని బతికించే
అమ్మ 'బొగ్గు బాయి'
ఇప్పుడు అమ్మకానికి

పొరలు పొరలుగా
బారులు తీరి
పుడమి ఒరలలో....బాకులై
చీకటి తెరలను చీల్చే బొగ్గు
బ్లాకులు
ఇప్పుడు కార్పొరేట్
నోటికి కేకులు

తెలంగాణ మెడ
మాగాణంలో
ధగ ధగ మెరిసే నల్లని
మణిహారం
మార్కెట్ మాయా లోకానికి
కానున్నది చక్కని ఫలహారం

అమ్మ 'బొగ్గుబాయి'కి మరణం లేదని..!

బొగ్గుట్టల వనాలలో
జీతం జీవితం
ఆత్మ గౌరవ జీవనం
ఇక కలే
జరగని కథే తరగని వ్యథే

సోదరా....! గద్దలు
వాలుతున్నయ్
కార్పోరేటు బుద్దులు
చెబుతున్నయ్
పాలక బలిపీఠంపై అమ్మ
'బొగ్గుబాయి' ని
వేలం పాటల కత్తులతో
కుత్తుక కోస్తున్నయ్

కోటి మంది కడుపులు
నింపే అమ్మ
ఇప్పుడు.....చావు కోరల్లో
కూరుకుపోతోంది
రా...రణం చేసి......
రుణం తీర్చుకుందాం.
అమ్మ బొగ్గుబాయికి
మరణం లేదని
అమర సమర శంఖం
పూరిద్దాం

(సీపీఐ(ఎం) చేపట్టిన "సింగరేణి పరిరక్షణ యాత్ర"కు సంఘీభావంగా..)

-బండారు రమేష్

విషవలయంగా సోషల్ మీడియా..!



హిమబిందు
8639437504

నేటి ఆధునిక సమాజానికి అందివచ్చిన అద్భుత సాంకేతిక సాధనం సోషల్ మీడియా. యూట్యూబ్, ట్విట్టర్, ఫేస్బుక్, ఇన్‌స్టాగ్రాం, వాట్సప్ ఇలా ఒకటీ రెండూ కాదు, లెక్కకు మించిన ప్లాట్‌ఫామ్స్ అందుబాటులోకొచ్చాయి. ఫలితంగా ఇంటి విషయాల నుండి ప్రపంచ రాజకీయాల వరకు అన్నీ క్షణాల్లోనే మనకు అందుబాటులో ఉంటున్నాయి. అయితే సోషల్ మీడియాలోని మంచినే ఎంచుకుంటే అదో అవకాశాల సింహద్వారం. కానీ చెడును ఎంచుకుంటే మాత్రం అది విషవలయం. ఇప్పుడు ఆ మంచిచెడుల విచక్షణ లోపించడమే ఆందోళక రంగా మారింది. ఇతరుల జీవితాలపై విచక్షణ లేని విశ్లేషణలు, అర్థంపర్థం లేని వ్యాఖ్యానాలు చేసే ప్రబుద్ధులు కొందరైతే.. ఎవరికి వారు తమ ఆనం దాన్ని పంచుకున్నా దానికి విపరీతార్థాలు తీసి, అసభ్యకరమైన కామెంట్లు చేసే నీచులు మరికొం దరు. ఇది ప్రస్తుతం ఓ ధోరణిగా ప్రబలిపోవడం, మనుషుల్లో ఒక విపరీతంగా మారిన పర్వర్షన్ని సోషల్ మీడియా వేదికగా మారిపోవడం మన కళ్లముందరి విషాదం.

ఇటీవల ఓ ప్రబుద్ధుడు ఓ తండ్రీకూతుళ్ల వీడియోపై తన సోషల్ హ్యాండిల్లో చేసిన వికృత చేష్టలు తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఇంతకీ ఆ వీడియోలో ఏముందంటే... తండ్రి తన ప్యాంటు బెల్టు తీస్తుండగా కూతురు భయపడుతూ దూరంగా పోతుంది. చివరికి అతను బెల్టును ఊయలగా మార్చడం, ఆ పాప ఆనందంగా అందులో కూర్చుని ఊగడంతో ఆ వీడియో ముగుస్తుంది. కేవలం నిమిషం నిడివిగల ఆ వీడియోలో తండ్రి బెల్టు విప్పడంలో ఏదో ఊహించి, అనుచితమైన, అసభ్యకరమైన వ్యాఖ్యలకు దిగజారాడా నీచుడు. తండ్రీకూతుళ్ల బంధాన్ని కూడా ఒక సెక్సువల్ యాక్టివిటీ కింద ట్రీట్ చేసిన ఆ మూర్ఖుడిపై అనేక విమర్శలు వెల్లువెత్తడం, కొందరు ప్రముఖులు సైతం స్పందించడంతో ఎట్టకేలకు జైలుపాలయ్యాడు. కానీ ఇటువంటి నీచులు మన చుట్టూ వేలు లక్షల్లో తయారై ఉన్నారే..! వారిని నియంత్రించడమెలా?

ఇలాంటివి మన చుట్టూ రోజుకి కొన్ని వేలల్లోనే అంటే అతిశయోక్తి కాదేమో. సాధారణంగా తమ జీవితంలో ఏం జరుగుతున్నదనే దానికన్నా పక్కవాడి జీవితంలో ఏం జరుగుతోందో తెలుసుకోవాలనే కుతూహలం మనుషుల్లో ఎక్కువ. ముఖ్యంగా సెలబ్రిటీలు, అందులోనూ సినీతారల పట్ల ఈ ఆసక్తి మరీ ఎక్కువ. ఈ బలహీనతను ఆసరా చేసుకుని ప్రముఖుల జీవితాలపై ఇంటర్వ్యూలు ఇస్తూ, వీడియోలు చేస్తూ తమ ఉదరపోషణ, వృత్తి మనుగడ కొనసాగిస్తున్న "పెద్దమనుషులు" తక్కువేమీలేరు. యూట్యూబ్ ఛానళ్ల పుణ్యమాని ఇలాంటి వాళ్లు ఇటీవల పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చారు. సీనియర్ జర్నలిస్టుల ముసుగులో వీరుచేసే హడావుడి అంతా ఇంతా కాదు. సినీతారలు పెళ్లి చేసుకుని విడిపోవడానికి గల కారణాలేంటో ఆసక్తిగొలిపేలా వివరిస్తారు. హీరోలకూ హీరోయిన్లకూ మధ్య సంబంధాలను అంటగడుతూ దగ్గరుండి చూసినట్టే చెపుతారు. ఈ కోవకే చెందిన ఓ "పెద్దమనిషి" సీనియర్ జర్నలిస్ట్ అనే పేరుతో ఓ యూట్యూబ్ ఛానెల్‌తో కలిసి ఓ వీడియో చేశారు. అందులో ఓ స్టార్ హీరో మాజీ భార్యపై చాలా అనుచితంగా మాట్లాడారు. దానికి ఆమె ఇలా స్పందించింది...

"అంకుల్...మీరు నా పేరు స్మరిస్తూ, నా గురించి మాట్లాడుతూ కొంత డబ్బు సంపాదిస్తున్నందుకు సంతోషిస్తున్నాను. కానీ మీరు ఆ డబ్బు మీ స్వంత ప్రతిభతో అనుభవంతో ఆదర్శవంతంగా సంపాదిస్తే బాగుండేది. కానీ మీరు అలాంటి కష్టమేదీ లేకుండా, కేవలం ఒక కుర్చీలో కూర్చుని సినీనటుల గురించి చర్చలు చేస్తూ, కబుర్లు చెబుతూ సంపాదిస్తున్నారు. ఇంత వయసొచ్చినా మీ స్థాయి ఇలా ఉందంటే నాకు జాలేస్తోంది. నేనెప్పుడూ మిమ్మల్ని కలవలేదు. నేనెవరో కూడా మీకు తెలియదు. అయినా మీరు నా గురించి ఇంటర్వ్యూలు చేస్తూనే ఉన్నారు. సమాజానికి ఏం చెప్పదలుచుకున్నారు. అంకుల్... దయచేసి మీకు భూమి మీద మిగిలివున్న సమయాన్నైనా సద్వినియోగం చేయండి." అని హితవు పలికారు.

దీన్నిబట్టి అర్థమవుతున్నదేమిటి? వీరికి నిజానిజాలతో సంబంధమే లేదు. అవి ఆయా కుటుంబాలను క్షోభకు గురిచేస్తాయన్న బాధ అంతకంటేలేదు. కేవలం పుకార్లను ఆధారం చేసుకుని కథనాలను అల్లేస్తారు. అదేంటో.. ఆయా ఛానళ్ల యాజమాన్యాలు కూడా ఇవేవీ పట్టించుకోవు. వాళ్లకి కావాల్సింది వ్యూసూ న్యూసే తప్ప అందులో నిజమెంత అబద్ధమెంత అనేదానితో పనేలేదు. ఇటీవల సినిమా ప్రమోషన్‌లో భాగంగా చేసిన ఫేక్ వీడియోని ఆధారం చేసుకుని.. ఓ లేడీ కమెడియన్ పట్ల కూడా తన ఇంటర్వ్యూలో అనుచిత వ్యాఖ్యలు చేసిన "సీనియర్ జర్నలిస్ట్" ఉదంతం చర్చనీయాంశమైంది. చివరికి ఆమె నుండి అతను తీవ్ర హెచ్చరికను ఎదుర్కోవాల్సి వచ్చింది.



> ఇక సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రవచనకారులది మరో ప్రహసనం. ఇది మరీ ప్రమాదం. వీరైతే స్త్రీలు ఎలాంటి బట్టలు వేసుకోవాలి? ఎలా వేసుకోవాలి? జుట్టు ఎంత పెంచుకోవాలి? ఎలా ముడి వేసుకోవాలి? చివరికి సామాజిక, ఆర్థిక వ్యవహారాలలో ఎలా ప్రవర్తించాలో కూడా నిర్దేశిస్తారు. ఈ వ్యాఖ్యానాలకు మద్దతుగా పురాణాలను వల్లిస్తారు. ఒకవైపు స్త్రీని శక్తి రూపమంటూనే మరోవైపు స్త్రీ పురుషుడికి లంగి బతకాలంటారు. "పవిత్ర" పురాణాలు చెప్పే నోటితోనే పైటకొంగుల ముచ్చట్లు చెబుతారు. ఆశ్చర్యమేమిటంటే ఈ "చాదస్తపు మాటలు" విని ఈసడించుకోవాల్సిన జనాలు ఇప్పుడు వాటినే చాటంత చెవులేసుకొని వింటున్నారు. వీళ్ల వెలుగుబాటు రాజకీయ శూన్యంలో జరగటం లేదని, గత పదేండ్లుగా ఈ దేశంలో తిరిగి పునాదులు వేసుకుంటున్న ఓ భావజాల వ్యాప్తిలో భాగంగా జరుగుతున్నదని గమనిస్తే తప్ప దీని ప్రమాద తీవ్రత బోధపడదు.

మనచుట్టూ ఇలాంటి ఉదంతాలు ఎన్నో..! వాటి వెనుక ఆవేదనలు ఇంకెన్నో...! వేదనలు ఎందుకంటే, ఈ ప్రబుద్ధులు ఇవేవీ తమ ఇంట్లో కూర్చొని గుసుక్కోవడం లేదు. పబ్లిక్‌ప్లేస్లో కూర్చొని ఇతరుల జీవితాలను చర్చిస్తున్నారు. వ్యక్తిగత గోప్యతను భగ్నం చేస్తున్నారు. బతుకుల్ని బజారులో పెట్టి వారి జీవించే హక్కుపైనే దాడి చేస్తున్నారు. ఈ దాడులకు ప్రధానంగా మహిళలే బాధితులు కావడం ఇక్కడ గమనించాల్సిన అంశం. ఇలాంటి వారివల్ల సమాజానికి ఏ ప్రయోజనమూ లేకపోగా మన అభిప్రాయాలకీ, ఆలోచనలకీ, అభిరుచులకీ ఏకాంతమే లేకుండా పోతోంది. ఇదివరకు మనం ఉత్తరం రాస్తే ఎవరికి రాశామో వాళ్లకు మాత్రమే అది చేరేది. కానీ ఇవాళ సామాజిక మాధ్యమాల్లో ఆ పరిస్థితి లేదు. ఎవరైనా ఒక ఈమెయిల్లో గానీ, ఫోనులోగానీ, ప్రయివేట్ మెసేంజర్లో గానీ ఎవరితోనైనా తమ ఆలోచనల్ని పంచుకుంటే, అది పూర్తిగా వారి ప్రయివేట్ వ్యవహారం. కానీ అది కూడా ఎవరో రికార్డు చేసి పబ్లిక్‌లోకి వైరల్ చేస్తారు. ఎవరికివాళ్లు ఇతరుల జీవితాలపై తమవైన తీర్పులు ప్రకటిస్తుంటారు. ఎవరూ అడక్కుండానే అభిప్రాయాల్ని గుమ్మరిస్తారు. మనుషుల ఉద్వేగాలతో చెలగాట మాడుతుంటారు. వాటిని చూసి మరికొందరు బాధతో, కోపంతో, అశాంతితో, ఆవేశంతో అల్లాడిపోతుంటారు. తమ ఏకాంతాన్ని, ఆనందాన్ని, ఆలోచనల్ని భగ్నం చేసుకొని చింతిల్లుతారు. ఈ క్రమాన తమకు తెలియకుండానే డిప్రెషన్‌కు గురై అల్లాడేవా ఒందరో..!

ఇక సోషల్ మీడియాలో ఆధ్యాత్మిక ప్రవచనకారులది మరో ప్రహసనం. ఇది మరీ ప్రమాదం. వీరైతే స్త్రీలు ఎలాంటి బట్టలు వేసుకోవాలి? ఎలా వేసుకోవాలి? జుట్టు ఎంత పెంచుకోవాలి? ఎలా ముడి వేసుకోవాలి? చివరికి సామాజిక, ఆర్థిక వ్యవహారాలలో ఎలా ప్రవర్తించాలో కూడా నిర్దేశిస్తారు. ఈ వ్యాఖ్యానాలకు మద్దతుగా పురాణాలను వల్లిస్తారు. ఒకవైపు స్త్రీని శక్తి రూపమంటూనే మరోవైపు స్త్రీ పురుషుడికి లంగి బతకాలంటారు. "పవిత్ర" పురాణాలు చెప్పే నోటితోనే పైటకొంగుల ముచ్చట్లు చెబుతారు. ఆశ్చర్యమేమిటంటే ఈ "చాదస్తపు మాటలు" విని ఈసడించుకోవాల్సిన జనాలు ఇప్పుడు వాటినే చాటంత చెవులేసుకొని వింటున్నారు. వీళ్ల వెలుగుబాటు రాజకీయ శూన్యంలో జరగటం లేదని, గత పదేండ్లుగా ఈ దేశంలో తిరిగి పునాదులు వేసుకుంటున్న ఓ భావజాల వ్యాప్తిలో భాగంగా జరుగుతున్నదని గమనిస్తే తప్ప దీని ప్రమాద తీవ్రత బోధపడదు.

ఈ గాలి ఇప్పుడు తెలుగు నేల మీద కూడా వీస్తుంటే ఈ ప్రవచనకారుల స్వరం మరింత పెరుగుతోంది. వేల ఏండ్లుగా సమాజాన్ని అణిచివేయడానికి వాడుకున్న భావజాలాన్ని "కొత్త సీసాలో పాత మత్తు"గా ఆధ్యాత్మికత పేరిట సామాజిక వేదికల నుండి ప్రవచిస్తున్నారు. ఆశ్చర్యంగా అణిచివేత, దోపిడీ, పీడనకు గురవుతున్న వర్గాల ప్రజలే వీరికి భజనపరులుగా మారుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. ఈ ప్రవచనకారుల పనంతా మతం మత్తును సుతిమెత్తగా నరనరానికి ఎక్కించడం, సాంప్రదాయం పేరిట కట్టుబాట్లతో మనిషి స్వేచ్ఛను, సమాజ పురోగతిని అడ్డుకోవడమే. ఇంకా చెప్పాలంటే హిందూత్వ ఫాసిజానికి భావజాలరంగాన్ని సిద్ధం చెయ్యడమే. వీరు రూపంలో ఒక్కో విధంగా కనిపిస్తున్నప్పటికి, సారంలో అంతా ఆధ్యాత్మికత ముసుగులో ఆధిపత్యాన్ని నిర్మాణం చేసి, దానిని నిత్య జీవితంలో భాగం చేసేవాళ్లే. పురాణాలనే చరిత్ర చేయడం, దాని ద్వారానే మంచి, చెడులను నిర్మాణం చేయడం వీరి ఉపదేశాల అంతస్సారం. నీతి, నిజాయితీ, సత్యం, ధర్మం పుక్కిటి అన్నీ పురాణాల ఆధారంగానే నిర్ణయిస్తారు. జాగ్రత్తగా గమనిస్తే తప్ప దీని వెనుక రాజకీయాలేమిటో అర్థం కావు.

సామాజిక మాధ్యమం వేదికగా మార్కెట్ శక్తులు, మతోన్మాద శక్తులు కలిసి మనిషి ఏకాంతంలోకి చొచ్చుకు వచ్చిన పర్యవసనమిది. 'అసలు నేనేమిటి? నాకు ఏం కావాలి? నా దు:ఖం, బాధ, ఆనందం, విషాదం వేటితో ముడిపడివున్నాయి' అని ఎప్పుడైనా ఆలోచిస్తున్నామా? అందుకు అవకాశమే లేకుండా మన సమయం కబ్జాకు గురవుతోంది. అనవసరాలను అవసరాలుగా భ్రమింపజేసి మనిషి సర్వశక్తుల్ని హరించే మహామాయమేయ వ్యూహాల్లో మనుషులు చిక్కుపడుతున్నారు. ఇప్పుడు ఈ ఉచ్చును ఛేదించడమే సమాజం ముందున్న సవాలు.

ప్రజాసమస్యలకు పరిష్కారమేదీ?

- 2014 నుంచి ఏ ఒక్క హామీ నెరవేరలేదు : సీపీఐ(ఎం) లోక్‌సభాపక్ష నేత కె రాధాకృష్ణన్

న్యూఢిల్లీ : రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గిన కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో దేశం, ప్రజలు ఎదుర్కొంటున్న ఉమ్మడి సమస్యల పరిష్కారానికి ఎలాంటి ప్రతిపాదన చేయలేదని సీపీఐ(ఎం) లోక్‌సభా పక్ష నేత కె రాధాకృష్ణన్ విమర్శించారు. లోక్‌సభలో కేంద్ర బడ్జెట్‌పై సోమవారం జరిగిన చర్చలో సీపీఐ(ఎం) తరఫున ఆయన మాట్లాడారు. 2014 నుంచి బీజేపీ ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి ఎన్నికల్లో బీజేపీకి గట్టిగా బుద్ధిచెప్పారని పేర్కొన్నారు. ప్రధాని మోడీ 400 సీట్లకు పైగా ఇవ్వాలని కోరినా, ప్రజలు బీజేపీని 240 సీట్లకే పరిమితం చేశారని అన్నారు. మెజారిటీ కోల్పోయినా బీజేపీ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు. కొన్ని రాష్ట్రాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వగా, మెజారిటీ రాష్ట్రాలను పట్టించుకోలేదని అన్నారు. బడ్జెట్‌లో కేరళ రాష్ట్రం కనిపించడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం రూ.24 వేల కోట్ల ఆర్థిక ప్యాకేజీ ఇవ్వాలని నివేదిక సమర్పించినా నయాపైసా మంజూరు చేయలేదని విమర్శించారు. అనేక రంగాల్లో విజయాలు సాధిస్తోన్న కేరళకు కేంద్ర ప్రభుత్వం శిక్షలు వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశ జనాభాలో నాలుగింట ఒక వంతు మంది షెడ్యూల్డ్ కులాలకు చెందినవారని, దయనీయంగా మిగిలిపోయిన వారి జీవితాలను మెరుగుపరిచేందుకు ఎలాంటి నిర్మాణాత్మక ప్రణాళికను బడ్జెట్‌లో చేర్చలేదని విమర్శించారు. పేదరికం, అసమానతలు, వివక్షలకు సంబంధించిన సూచీలలో భారతదేశం స్థానం దయనీయంగా ఉందని ఆయన ఎత్తి చూపారు.

పంచాయతీ ఎన్నికలపై సర్కార్ ఫోకస్

- కలెక్టర్లకు సీఎస్ కీలక ఆదేశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామ పంచాయతీ ఎన్నికలను వీలైనంత తొందరగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వ సన్నాహాలు చేస్తోంది. సర్కార్ సూచనల మేరకు ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు వేగం పెంచారు. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు తగిన చర్యలు చేపట్టాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలోనే ఆగస్ట్ 2, 3 తేదీల్లో ప్రతి జిల్లా నుంచి ఐదుగురికి ఎన్నికల నిర్వహణపై ఈసీ శిక్షణ ఇవ్వనుంది. ఈ ఏడాది జనవరిలో గ్రామ పంచాయతీల పదవీ కాలం ముగిసిన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై క్లారిటీ లేకపోవడంతో ప్రభుత్వం వాటి ఎన్నికలు నిర్వహించకుండా స్పెషల్ ఆఫీసర్లను నియమించింది. ప్రస్తుతం గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలనే నడుస్తోంది. దీంతో వీలైనంత తొందరగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. పాత బీసీ రిజర్వేషన్ల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారా? రాష్ట్రంలోని బీసీ ఓటర్లను లెక్కించి కమిషన్ ఇచ్చే నివేదికగా ఆధారంగా ఎన్నికలు నిర్వహిస్తారా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. వివిధ వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఎటూ తేల్చుకోలేక పోతున్నదని సమాచారం.

ఎస్సారెస్పీలో 20 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

నవతెలంగాణ-బాల్కొండ

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలో నీటి ప్రవాహం పెరిగింది. దాంతో ఎస్సారెస్పీ ప్రాజెక్టు నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. ప్రాజెక్టులోకి 20,100 క్యూసెక్కుల ఇన్ ఫ్లో కొనసాగుతున్నట్టు అధికారులు సోమవారం తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 (80.5 టీఎంసీ) అడుగులు కాగా.. ప్రస్తుతం 1075.7 అడుగుల (33.857 టీఎంసీ)నీరు నిల్వ ఉంది. 644 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లో.. అందులో సరస్వతి కాలువ ద్వారా 10 క్యూసెక్కులు, ఎవప్రోరేషన్ 403 క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కుల నీరు వదులుతున్నట్టు అధికారులు తెలిపారు. కాగా నిజాంసాగర్ ప్రాజెక్టుకు స్వలంగా 460 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను ప్రస్తుతం 3.777 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్టు అధికారులు తెలిపారు.

31న బాధ్యతలు స్వీకరించనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

- సీపీ రాధాకృష్ణన్‌ను కలిసిన సీఎం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ నూతన గవర్నర్‌గా నియమితులైన జిష్ణుదేవ్ వర్మ బుధవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. త్రిపురకు చెందిన జిష్ణుదేవ్ వర్మ(66) రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. 1957 ఆగస్టు 15న జన్మించిన ఆయన 2018-2023 మధ్య త్రిపుర ఉపముఖ్యమంత్రిగా పనిచేశారు.

మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులైన సీపీ రాధాకష్ణన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. సోమవారం ఉదయం రాజ్‌భవన్‌కు వెళ్లిన ఆయన ముందుగా గవర్నర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం కాసేపు ఆయనతో ముచ్చటించారు. జార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తున్న సీపీ రాధాకృష్ణన్ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆయన్ను తాజాగా కేంద్ర ప్రభుత్వం మహారాష్ట్ర గవర్నర్‌గా నియమించిన సంగతి తెలిసిందే.

క్యాబినెట్‌లో ప్రాధాన్యమివ్వాలి

- సీఎంకు మాదిగ ఎమ్మెల్యేల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

క్యాబినెట్‌లో తమకు ప్రాధాన్యతనివ్వాలని మాదిగ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం హైదరాబాద్‌లో వారు ముఖ్యమంత్రిని కలిశారు. వారి విజ్ఞప్తికి సీఎం సానుకూలంగా స్పందించారు. ఢిల్లీ వెళ్లి సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కలవాలని సూచించారు. సీఎంను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు శామ్యూల్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం, లక్ష్మీకాంతరావు, అడ్లూరి లక్ష్మణ్ ఉన్నారు.

'మానుకోట'లో వికసించని 'విద్య'

అక్రమ నియామకాలు, డిప్యూటేషన్ల రగడ

- వివాదాస్పదంగా డీఈఓ పనితీరు
- పోరాటాలకు ఉపాధ్యాయ సంఘాలు సిద్ధం
- ఆగస్టు 3న టీఎస్ యూటీఎఫ్ ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

అన్ని రంగాల్లో వెనుకబడిన మహబూబాబాద్ జిల్లాలో విద్యారంగం పనితీరు, ఆ శాఖ అధికారుల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. గిరిజనులు అత్యధికంగా ఉండి అక్షరశాతం తక్కువ ఉన్న మహబూబాబాద్ జిల్లాను అగ్రస్థానంలో నిలపడంలో విద్యాశాఖ అధికారులు విఫలమవుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల నిర్వహించిన పదోన్నతులు, బదిలీల్లో, డీసీఈబీ నియామకాల్లో, అక్రమ డిప్యుటేషన్ వ్యవహారంలో, ప్రయివేట్ పాఠశాలల నిర్వహణలో, పుస్తకాల అమ్మకాల్లో.. ఇలా ప్రతి విషయంలో.. డీఈవో పనితీరుపై ఉపాధ్యాయ, విద్యార్థి సంఘాలు సైతం విమర్శలు గుప్పిస్తున్నాయి.

మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా 18 మండలాలు ఉండగా ఒక్క పూర్తిస్థాయి ఎంఈఓ కూడా లేదు. ముగ్గురు ప్రధానోపాధ్యాయులు ఇన్‌చార్జి ఎంఈఓలుగా కొనసాగుతున్నారు. ఇందులో పూల్ చందు.. ఏడు మండలాలకు, శ్రీదేవి.. ఐదు మండలాలకు, గుగులోతు రాము.. 6 మండలాలకు ఇన్‌చార్జి ఎంఈఓలుగా కొనసాగుతున్నారు. వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులను అక్రమంగా డీఈఓ కార్యాలయంలో డిప్యూటేషన్‌పై నియమించడం వివాదాస్పదంగా మారుతోంది. ఇటీవల నియమించిన డీసీఈబీ కమిటీల్లోనూ అవకతవకలు జరిగినట్టు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు. కేసముద్రం మండలం బెరువాడ గ్రామంలో యూపీఎస్ పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న ఉపాధ్యాయుడిని డిప్యూటేషన్‌పై తీసుకొచ్చి డీఈఓ కార్యాలయంలో నియమించడం కూడా వివాదస్పదమైంది. ఇలా నియమించడం పూర్తి విరుద్ధమని ఉపాధ్యాయులు అంటున్నారు. ఆయన డిప్యుటేషన్ రద్దు చేసి పాఠశాలకు పంపించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయినా డీఈవో పట్టించుకోకుండా ఆయనకే డీసీఈబీ బాధ్యతలు అప్పగించడం గమనార్హం. అంతేకాదు, అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రయివేటు పాఠశాలలను కట్టడి చేయడంలోనూ డీఈఓ వైఫల్యం చెందారని, అక్రమంగా పుస్తకాలను అమ్ముతున్నట్టు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి.

జిల్లాలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించే వార్షిక పరీక్షలకు సంబంధించి పరీక్ష ఫీజులు సుమారు రూ.25లక్షల వరకు ఉంటాయని అంచనా. ఈ డబ్బులను డీసీఈబీ ఆధ్వర్యంలోని కమిటీ సభ్యులు విద్యార్థులకు పరీక్షా పత్రాలు తయారుచేసి ముద్రించి పంపిణీ చేయాల్సి ఉంటుంది. ఈ ఆర్థిక వ్యవహారాన్ని తన కంట్రోల్లో ఉంచుకోవడం కోసమే డీఈవో తనకు అనుకూలమైన వ్యక్తిని డీసీఈబీ కమిటీలో నియమించుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రధానంగా ఈ కమిటీలో ఒక కార్యదర్శి, ఒక అసిస్టెంట్ కార్యదర్శితో పాటు ఆరుగురు ప్రధానోపాధ్యాయులు ఉండాలి. పీజీహెచ్‌ఎంను సెక్రెటరీగా నియమించాల్సి ఉంటుంది. అసిస్టెంట్ సెక్రెటరీగా ఎస్జీటీని లేదా స్కూల్ అసిస్టెంట్‌ను నియమించాల్సి ఉంటుంది. అసిస్టెంట్ సెక్రెటరీ నియామకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సంబంధిత నోటిఫికేషన్ జారీ చేసి ఆ తర్వాత నియామకం చేపట్టాలి. కానీ, అవేమీ పట్టించుకోకుండా డీఈవో తనకు నచ్చిన వారిని ఎంపిక చేసుకున్నట్టు ఆరోపణలొస్తున్నాయి.

ఎంఈఓలు లేక కొరవడిన పర్యవేక్షణ

జిల్లాలో పూర్తిస్థాయి ఎంఈవోలు లేకపోవడంతో ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాల పర్యవేక్షణ సరిగ్గా జరగడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి రైలు, బస్సులపై ఆధారపడి రాకపోకలు సాగిస్తున్న ఉపాధ్యాయులు.. సమయపాలన పాటించడం లేదని సమాచారం. ఈ పరిస్థితిని మార్చాలంటే నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. ఎంఈఓలు ప్రతిరోజూ పాఠశాలను తనిఖీలు చేయాలి. కానీ పూర్తిస్థాయి ఎంఈఓలు లేకపోవడంతో పర్యవేక్షణ లేకుండా పోతోంది. కాగా జిల్లాలో ఎంఈవోలుగా బాధ్యతలు వహిస్తున్న ప్రధానోపాధ్యాయులూ బదిలీ అయ్యారు. ఎంఈఓ పూల్ చందు ఖమ్మం జిల్లాకు, ఎంఈఓ శ్రీదేవి, గుగులోత్ రాము.. ఇద్దరూ వరంగల్ జిల్లాకు పదోన్నతుల్లో బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం వారు అక్కడ ఉపాధ్యాయులుగా, మహబూబాబాద్ జిల్లాలో ఎంఈఓలుగా కొనసాగుతున్నారు. వారు బదిలీ అయినా కొత్తగా ఎంఈఓలకు ఇన్‌చార్జి ఇవ్వలేదు. ఒక్కొక్క మండలానికి ఒక్కరోజు కూడా సమయం కేటాయించలేని పరిస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో పాఠశాల నిర్వహణ బాధ్యతలు ఎలా అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. కరోనా కంటే ముందు ఉపాధ్యాయులకు పాఠశాలలో బయోమెట్రిక్ అమలు చేశారు. కరోనా సమయంలో బయోమెట్రిక్ తొలగించగా.. ఇప్పటివరకు దాన్ని పునరుద్ధరించలేదు. అంతేకాక ఉపాధ్యాయులు తరగతి గదిలో సెల్‌ఫోన్ ఉపయోగించొద్దనే నిబంధనా అమలు కావడం లేదని విద్యార్థులు పేర్కొంటున్నారు. అలాగే ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీలు, పదోన్నతుల్లో ఎస్సీ మహిళా ఉపాధ్యాయులకు రావాల్సిన రోస్టర్ పాయింట్లను పాటించకపోవడంతో ఎనిమిది మంది మహిళా ఉపాధ్యాయులు పదోన్నతులు కోల్పోయారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోరాటం చేసి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం వారికి పదోన్నతి లభించింది. డీఈఓ పర్యవేక్షణలో జరగాల్సిన పదోన్నతుల నియామకాల్లో అవకతవకలు జరిగి ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురయ్యారు. ఇలా అనేక రంగాల్లో డీఈవో వైఫల్యం కనిపిస్తుంది. వీటిన్నింటిపై టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యవర్గం డీఈఓకు నోటీసు కూడా ఇచ్చింది. జిల్లా కలెక్టర్‌కు కూడా వినతిపత్రం అందజేశారు. అయినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆగస్టు 3న డీఈవో కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నారు. డిప్యూటేషన్ రద్దు చేయకపోతే భవిష్యత్తు కార్యాచరణ ఇంకా తీవ్రంగా ఉంటుందని ఉపాధ్యాయ సంఘాలు పేర్కొంటున్నాయి.

డీఈఓను విధులనుంచి తొలగించాలి : టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ

విద్యాశాఖలో కేంద్ర బిందువైన డీఈఓను విధుల నుంచి తొలగించాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఆగస్టు 3న ధర్నా చేయనున్నాం. స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతుల ప్రక్రియ పూర్తయిన తర్వాత అవసరం ఉన్న చోట ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలి. జిల్లాలో ఖాళీగా ఉన్న మండల విద్యాశాఖ అధికారుల పోస్టులు భర్తీ చేయాలి. జిల్లా విద్యాకార్యాలయంలో కొనసాగుతున్న డిప్యూటేషన్ రద్దు చేయాలి. ప్రమోషన్ బదిలీల్లో జరిగిన తప్పులను సరిదిద్ది బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.

ప్రభుత్వ భూములకు రక్షణేది..?





కబ్జాదారులతో రెవెన్యూ అధికారుల కుమ్మక్కు

- ప్రభుత్వ భూముల కబ్జాలపై స్థానికుల ఫిర్యాదు
- నిషేధిత జాబితాలో ఉన్న రిజిస్ట్రేషన్లు
- పట్టించుకోని రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వ భూములకు రక్షణ కరువైంది. 'చేను కంచే మేసిన' చందంగా అధికారులే కబ్జారాయుళ్లకు వత్తాసు పలుకుతున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే సర్కారు భూములను అప్పనంగా అక్రమార్కులకు అప్పగిస్తుండటంతో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోయింది. రంగారెడ్డి జిల్లాలో భూముల ధరలు రెట్టింపు స్థాయిలో పెరగడంతో.. ఈ ప్రాంత భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. ఖాళీ స్థలం, ప్రభుత్వ జాగా.. ఎక్కడ కనిపిస్తే అక్కడ వ్యాపారులు వాలిపోతున్నారు. దీనికి రెవెన్యూ అధికారులు సైతం వంత పాడుతుండటంతో జిల్లాలో సర్కారు భూములు కనుమరుగవుతున్నాయి. ఉన్నతాధికారులు సైతం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం శంకరపురం గ్రామంలోని సర్వే నెంబర్ 24లో సుమారు 50 ఎకరాల లావణీ పట్టా ప్రభుత్వ భూమి ఉంది. ఈ 24 సర్వే నెంబర్‌లోని 20 ఎకరాలకు సంబంధించి 10 దళిత కుటుంబాలకు లావణీ పట్టాలు ఉండటంతో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. కాగా, ఈ భూములపై రియల్ ఎస్టేట్ వ్యాపారుల కన్ను పడింది. దాంతో తమ దగ్గర ఉన్న ప్రభుత్వ భూమి లావణీ పట్టాలను ప్రభుత్వం తీసుకుంటుందని బెదిరించి నమ్మబలికి వారికి ఎంతో కొంత ఇచ్చి కొనుగోలు చేశారు. 20 ఎకరాల ప్రభుత్వ భూమికి యథేచ్ఛగా ప్రహరీ గోడ నిర్మించి ప్లాట్లు చేశారు. దానికి వెళ్లడానికి రోడ్డు కూడా ప్రభుత్వ భూమి నుంచి వేశారు. చుట్టుపక్కలున్న రైతులు తమ పొలాల నుంచి రోడ్డు వేయొద్దని వేడుకున్నా.. వారిని పట్టించుకోకుండా రోడ్డు నిర్మాణం చేసి విద్యుత్ స్తంభాలు కూడా వేశారు.

ఇటీవల శంషాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓ రైతు ఆత్మహత్యాయత్నం చేశాడు. మండల పరిధిలోని శంకరపూర్ గ్రామానికి చెందిన చెన్నకేశవ కమలమ్మ లక్ష్మయ్య దంపతులకు ఘాన్సిమియగూడ రెవెన్యూ పరిధిలో 8 ఎకరాల భూమి ఉంది. వారికి గతంలో పాస్ పుస్తకాలు కూడా ఉండటంతో ధరణిలో నమోదైంది. 2023 నవంబర్ ఐదవ తేదీ వరకు ధరణిలో కూడా వారి పేరు చూపించింది.. అనంతరం ఆరో తేదీన రెవెన్యూ అధికారులు తమ భూమి ధరణిలో లేకుండా డిలీట్ చేశారని దంపతులు ఆరోపించారు. ఇలా రెవెన్యూ అధికారులే రియల్ ఎస్టేట్ వ్యాపారులతో అంటకాగుతుండటంతో 'తమను అడిగే నాథుడే లేడు' అనే విధంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఉన్నారు. గతంలో నిషేధిత జాబితాలో ఉన్న శంకరపురం భూములను రిజిస్ట్రేషన్లు చేయడంతో.. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అడ్డూ అదుపు లేకుండా పోయింది.

50 ఏండ్ల కింద గ్రామానికి చెందిన దళితులకు మరి కొంతమంది పేదవారికి లావణి పట్టా సర్టిఫికెట్లు ఇచ్చిందని అందులో వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నామని ఆ గ్రామ రైతులు తెలిపారు. కానీ కొన్ని రోజుల కింద కొందరు వచ్చి కొంతమంది రైతులను బెదిరించారని, తాము భూములు అమ్మకుంటే ప్రభుత్వం తిరిగి తీసుకుంటుందని బెదిరించారని తెలిపారు. కాగా, వారికి ఎంతో కొంత డబ్బు ముట్టజెప్పి భూములను కబ్జా చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ అధికారులకు చెప్పినా పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు తెలిపారు. అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు చెప్పినా ఏమాత్రం పట్టించుకోలేదని వాపోతున్నారు.

ప్రభుత్వ భూమి నుంచి రోడ్డు వేసి వెంచర్ చేస్తున్నారని వారిని అడిగితే, అధికారులతో, పోలీసులతో బెదిరిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. సామాన్యులు ప్రభుత్వ భూముల్లో గుడిసె వేసుకుంటేనే రెవెన్యూ అధికారులు వెళ్లి కూల్చివేస్తారు. కానీ కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమిస్తే అక్కడ కన్నెత్తైనా చూడకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఈ నిబంధనలు పేదవారికేనా.. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వర్తించవా.. అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

సింగరేణిని రక్షించుకుందాం...

(మొదటిపేజీ తరువాయి)

వైఖరి మార్చుకోవాలని, రాష్ట్రం గట్టిగా మాట్లాడితే కేంద్రం కూడా ఏమీ చేయలేదని అన్నారు. సింగరేణి పరిరక్షణకు ప్రజలు, కార్మికులంతా కలిసి పట్టువదలని పోరాటం చేయాలని, ఈ పోరాటంలో ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.

రిజర్వేషన్లు అమలు కావు

సింగరేణిని పరిరక్షించుకోవడానికి కేంద్ర ప్రభుత్వానికి గట్టి నిరసన తెలపాలని తమ్మినేని స్పష్టం చేశారు. సింగరేణితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు రూ.వేల కోట్ల ఆదాయం వస్తోందని చెప్పారు. మొత్తం 900కోట్ల టన్నుల బొగ్గులో ఇప్పటి వరకు 175కోట్ల టన్నులు మాత్రమే వెలికి తీశారని తెలిపారు. మిగతాది వెలికి తీయడానికి కనీసం 200 ఏండ్లు పడుతుందని అన్నారు. రాష్ట్రంలోని అపార ఖనిజ వనరులను ప్రయివేటుకు అప్పగిస్తే ధరలు పెరుగుతాయని, ఉద్యోగాలు తొలగిస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు అనేవీ ఉండకుండా పోతాయని స్పష్టం చేశారు. ప్రజల జీవనాధారాన్ని దెబ్బతీసే చర్యలను తీవ్రంగా ప్రతిఘటించాలని, ఈ పరిరక్షణ పోరాటంలో రాజకీయ, ప్రజాసంఘాలతో పాటు వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ.. సింగరేణి అనేక మందికి ఉద్యోగాలు, ఉపాధి కల్పిస్తోందని, తెలంగాణ వచ్చిన తర్వాత బొగ్గు బావులు కూడా లేకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయివేటుకు అప్పగిస్తే రాబోవు తరాలు తీవ్రంగా నష్టపోతాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సింగరేణిని అదానీకి కట్టబెట్టేందుకు యత్నిస్తోందని ఆరోపించారు.

బస్సు యాత్ర ప్రారంభంలో యాత్ర బృందం నాయకులు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, పైళ్ల ఆశయ్య, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మంద నర్సింహారావు, రాజారావు, నాగరాజు గోపాల్, సీపీఐ(ఎం) మంచిర్యాల జిల్లా కార్యదర్శి సంకె రవి, ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి కూశన రాజన్న, నాయకులు అశోక్, ప్రకాష్, ముంజం శ్రీనివాస్ పాల్గొన్నారు.

బిరా బిరా కృష్ణమ్మ..

(మొదటిపేజీ తరువాయి)

గేట్లు ఎత్తి దిగువన సాగర్‌కు నీటిని వదిలారు. దీంతో కృష్ణమ్మ సాగర్‌కు పరుగులు పెడుతూ ప్రవహిస్తోంది. శ్రీశైలం గేట్లు ఎత్తడంతో సందర్శకుల తాకిడి పెరిగి ఘాట్ రోడ్డులో భారీగా ట్రాఫిక్ జామై వాహనాలు నిలిచిపోయాయి. వాస్తవానికి మంగళవారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మంత్రులు, ఎమ్మెల్యేలు కలిసి శ్రీశైలం ప్రాజెక్టు గేట్లు ఎత్తుతారని ప్రచారం జరిగింది. కానీ ఎగువ నుంచి భారీగా వరద వస్తుండటంతో సోమవారమే అధికారులు గేట్లను ఎత్తారు.

పద్మవ్యూహంలో దేశ ప్రజలు

(మొదటిపేజీ తరువాయి)

తీరుతామని అన్నారు. కేంద్ర పద్మవ్యూహంలోని మూడు రకాల బలగాల్లో ఒకటి ఆర్థిక బలగమని, ఇది అదానీ, అంబానీ చేతుల్లో ఉన్నదని అన్నారు. రెండో బలగం కేంద్ర దర్యాప్తు సంస్థలని చెప్పారు. ఈడీ, సీబీఐ, ఐటీలను ఉపయోగించి ప్రభుత్వం ప్రతిపక్షాలపై కక్ష సాధిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడో బలగం రాజకీయ పార్టీలని రాహుల్‌గాంధీ అన్నారు. తన అధికార పీఠానికి ప్రమాదం రాకుండా సంకీర్ణంలోని ప్రధాన మిత్రపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు అధిక నిధులు ఇస్తోందని అన్నారు. ఇలా ప్రభుత్వం తన సొంత అవసరాల కోసం పెట్టుబడుదారులకు వంతపాడటం, కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం, కొన్ని ప్రాంతాలపై పక్షపాతం చూపించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. నాడు పద్మవ్యూహంలో ఆరుగురు అభిమన్యుడిని హత్య చేశారని, ఇప్పుడు కూడా ప్రధానంగా ఆరుగురు పద్మవ్యూహంలో భాగస్వాములయ్యారని చెప్పారు. వారు ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, బడా వ్యాపార వేత్తలు ముఖేష్ అంబానీ, గౌతమ్ అదానీ అని చెప్పారు. శివుడి భారత దేశంలో పద్మవ్యూహం పనిచేయదని, మహారాష్ట్రలో అదే జరిగిందని అన్నారు. ప్రజలకు హాని చేసేలా, ప్రజాస్వామ్య విరుద్ధంగా కేంద్రం నిర్మించిన పద్మవ్యూహాన్ని తాము ఛేదించి చూపిస్తామని రాహుల్ గాంధీ అన్నారు.

అదానీ, అంబానీల కోసమే కేంద్ర ప్రభుత్వం

కేంద్రంలోని ప్రభుత్వం అదానీ, అంబానీల కోసమే ఉందంటూ రాహుల్ ఆగ్రహించారు. ఒక్క నిరుద్యోగికీ ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితి ఉందని విమర్శించారు. ఒకవైపు పేపర్ లీక్, మరోవైపు నిరుద్యోగ చక్రబంధంలో దేశం ఉందని, ఇంటర్న్‌షిప్ వల్ల యువతకు ఒరిగేదేమీ లేదని పేర్కొన్నారు. కాళ్లు విరగ్గొట్టి, మీద బ్లాంకెట్ వేసినట్లు ఉందంటూ తూర్పారపట్టారు. అగ్నివీర్‌ల పెన్షన్‌కు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, మధ్యతరగతిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం మద్దతు ధర ఇవ్వాలని రైతులు చాలాకాలం నుంచి అడుగుతున్నారని, కాని బడ్జెట్‌లో దాని ప్రస్తావనే లేదని నిప్పులు చెరిగారు. తాము కనీస మద్దతు ధర చట్టం చేస్తామని, దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని అన్నారు.

బడుగు,బలహీన వర్గాలపై వివక్ష

బడ్జెట్ హల్వా వేడుకలో బడుగు, బలహీన వర్గాలకు చెందిన అధికారులపై వివక్ష చూపించారని రాహుల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వేడుకలో పాల్గొన్న 20 మంది అధికారుల్లో ఇద్దరే దేశంలోని 95 శాతం ప్రజానీకానికి చెందినవారుగా ఉన్నారని చెప్పారు. వారిలో ఒకరు మైనారిటీ, మరొకరు ఓబీసీ తరగతికి చెందిన వారని అన్నారు. ఆ ఇద్దరూ హల్వా వేడుక పోస్టర్లో వెనుక భాగాన ఉన్నారని, వారిని ముందుకు రానివ్వలేదని అంటూ కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఉన్న హల్వా వేడుక ఫొటోను చూపిస్తూ వ్యాఖ్యానించారు. 2024 బడ్జెట్ మధ్య తరగతి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. 'బీజేపీ ప్రభుత్వం మధ్యతరగతికి ద్రోహం చేసింది. ఇండెకేషన్ ప్రయోజనాలను తొలగించి, మధ్యతరగతి ప్రజలకు వెన్నుపోటు పొడిచింది' అని వ్యాఖ్యానించారు. బీజేపీ ప్రభుత్వం నిర్మించిన పద్మవ్యూహంలో రైతులు, విద్యార్థులు, మధ్యతరగతి వారు, సమాజంలోని ఇతర వర్గాలు చిక్కుకుని ఉన్నారని అన్నారు. దీర్ఘకాలిక లాభాలపై పన్ను విధించడంతో.. మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోని అన్ని తరగతులనూ బీజేపీ భయపెడుతోందని విమర్శించారు. కేంద్ర మంత్రులతో పాటు నేతలు సైతం భయపెడుతున్నారని, దేశవ్యాప్తంగా భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. ట్యాక్స్ టెర్రరిజంతో వ్యవస్థ ఆగమవుతోందని విమర్శించారు. పలు రకాల ట్యాక్స్‌ల పేర్లతో ప్రజలను దోచుకుంటోందని ఆరోపించారు.

రాహుల్ ప్రసంగానికి అడ్డు తగిలిన బీజేపీ ఎంపీలు



రాహుల్ ప్రసంగిస్తున్న సమయంలో బీజేపీ ఎంపీలు అడ్డుతగిలారు. ప్రతి ఐదు నిమిషాలకోసారి రాహుల్ ప్రసంగం సాగకుండా బీజేపీ ఎంపీలు గొడవ చేసి అడ్డుతగిలేవారు. ఆయన ప్రసంగాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అప్పుడు స్పీకరు ఓంబిర్లా కలగజేసుకుని అభ్యంతరం తెలిపారు. ఒకరు ప్రసంగిస్తున్నప్పుడు ఇలా అడ్డుతగలడం సబబు కాదని.. సభా మర్యాదలను పాటించాలని కోరారు. అదానీ, అంబానీ అని పేర్లు లేవనెత్తడాన్ని బీజేపీ ఎంపీలు, స్పీకర్ ఓంబిర్లా అడ్డుకున్నారు. సభలో లేనివారి పేర్లు ప్రస్తావించొద్దని స్పీకర్ అన్నారు. దీంతో రాహుల్ గాంధీ ఎ1, ఎ2 అని సంబోధిస్తానని బదులిచ్చారు. రాహుల్ గాంధీ ప్రసంగం ఆసాంతం బీజేపీ ఎంపీలు బ్రేకులు వేశారు. దీంతో కాంగ్రెస్‌తోపాటు ప్రతిపక్ష ఎంపీలు స్పీకర్‌ను ప్రశ్నించారు. ఇదేమి న్యాయమని, ప్రతిపక్షనేత మాట్లాడితే అడ్డుతగులుతున్నారని, అదే ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా మాట్లాడినప్పుడు మీరు ఇలా చెప్తారా? అని స్పీకర్‌ను ప్రశ్నించారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని హరేరామ హరే కృష్ణకు ఇవ్వొద్దు

- కార్మికుల్ని యధావిధిగా కొనసాగించాలి : సీఎం రేవంత్‌రెడ్డికి సీఐటీయూ లేఖ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్‌కు ఇచ్చే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్(సీఐటీయూ అనుబంధం) కోరింది. ఈ మేరకు సోమవారం సీఎం రేవంత్‌రెడ్డికి ఆ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.స్వప్న, ఎస్వీ.రమ లేఖను మెయిల్ ద్వారా పంపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 27న ఆ ఫౌండేషన్ ప్రతినిధులతో చర్చలు జరిపి వారికి భోజన నిర్వహణను ఇచ్చే ప్రతిపాదనలు చేశారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ప్రతిపాదన వల్ల రాష్ట్రంలోని 54,202 మంది మధ్యాహ్న భోజన కార్మికులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఈ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని కోరారు. అరకొర గౌరవవేతనం ఇస్తున్నా..సకాలంలో బిల్లులు రాకున్నా అప్పులు చేసి మరీ కార్మికులు పిల్లలను నాణ్యమైన, వేడివేడి ఆహారాన్ని వండి పెడుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడో ఉదయం వండి వాహనాల్లో తీసుకొచ్చే ఆహారంలో నాణ్యత లోపిస్తుందనీ, పిల్లలకు చేరే సమయానికి పాచిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యానికే తూట్లు పడుతాయని హెచ్చరించారు. స్వచ్ఛంధ సంస్థలకు ఇచ్చిన దగ్గర భోజన నిర్వహణ అధ్వానంగా ఉందని గతంలో కాగ్ నివేదిక రిపోర్టు ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆఫౌండేషన్‌కు ఇచ్చే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని విన్నవించారు. మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే బిల్లులను వెంటనే విడుదల చేయాలనీ, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు.

బడ్జెట్‌లో వ్యవ'సాయం' ఏది?

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 23న పార్లమెంటుకు సమర్పించిన కేంద్ర బడ్జెట్‌పై అన్నదాతలు, వ్యవసాయ నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పూర్తిగా అన్యాయం జరిగిందని వారు మండిపడ్డారు. వ్యవసాయ సంక్షోభంతో విలవిలలాడుతున్న తమకు బడ్జెట్ ఉపశమనం కలిగిస్తుందని ఆశించామని, కానీ చివరికి నిరాశే ఎదురైందని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవాల నుండి మోడీ ప్రభుత్వం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు. గ్రామీణ సమాజ అవసరాలను పూర్తిగా విస్మరించింది. ముఖ్యంగా దశాబ్దం క్రితం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కింది. రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించాల్సింది పోయి నిర్లక్ష్యం ప్రదర్శించడమే కాకుండా చిన్నచూపు చూస్తోంది.



న్యూఢిల్లీ : వ్యవసాయ, ఆహార, వాణిజ్య విధాన నిపుణుడు దేవేందర్ శర్మ చండీఘర్‌లో మీడియాతో ముచ్చటిస్తూ ఓ అవకాశాన్ని కోల్పోయామని వ్యాఖ్యానించారు. 'అన్ని పంటల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తే కేంద్ర బడ్జెట్ ఉద్దేశం స్పష్టమై ఉండేది. అంతేకాదు...రైతులు సంతోషించే వారు. అయితే ఈ బడ్జెట్‌లో నిర్దిష్ట హామీ ఏదీ లభించలేదు. రైతులను పూర్తిగా నిరాశపరచింది' అని తెలిపారు.

వ్యవసాయంపై చిన్నచూపు



బడ్జెట్ ప్రారంభంలోనే దేశానికి వ్యవసాయం అత్యంత ముఖ్యమైనదని తెలిపారు. ఈ ఏడాది వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు రూ.1.52 లక్షల కోట్లు కేటాయిస్తున్నామని గొప్పగా చెప్పారు. ఇది గత బడ్జెట్‌లో కేటాయించిన మొత్తం కంటే 0.25 లక్షల కోట్లు ఎక్కువ. పెంపుదల గణనీయంగానే ఉన్నట్లు కన్పిస్తున్నప్పటికీ మొత్తం బడ్జెట్‌లో ఈ కేటాయింపు కేవలం 3.15 శాతం మాత్రమే. ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయాన్ని చిన్నచూపు చూస్తోందని దీనినిబట్టి అర్థమవుతోంది. వ్యవసాయానికి బడ్జెట్ కేటాయింపులు క్రమేపీ తగ్గిపోవడం ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక వైఖరిని బయటపెడుతోందని, ఇటీవలి ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు తిరస్కరించినా ప్రభుత్వం పాఠాలు నేర్చుకోలేదని ఆశ-కిసాన్ స్వరాజ్ కలెక్టివ్ సంస్థ సహ కన్వీనర్ కిరణ్ విస్సా తెలిపారు. 2019-20 బడ్జెట్‌లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు 5.44 శాతం కేటాయింపులు జరిపితే ఇప్పుడది 3.15 శాతానికి పడిపోయిందని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఇది అద్దం పడుతోందని చెప్పారు. దేశ జనాభాలో 58 శాతంగా ఉన్న రైతు కుటుంబాల కోసం బడ్జెట్‌లో కేటాయించింది ఇంతేనని ఆయన ఎత్తిచూపారు.

ఆ డిమాండ్‌పై స్పందన ఏది?

వ్యవసాయోత్పత్తుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పిస్తానని 2021లో మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చింది. అప్పటి నుండి ప్రభుత్వం మూడు వార్షిక బడ్జెట్లు ప్రవేశపెట్టింది. సమగ్ర ఉత్పత్తి వ్యయానికి (సీ2) యాభై శాతం మార్జిన్ కలిపి కనీస మద్దతు ధరను నిర్ణయించాలని అన్నదాతలు ఎన్నో సంవత్సరాల నుండి డిమాండ్ చేస్తున్నారు. అయితే ఇందుకు హామీ ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైంది. దేశవ్యాప్తంగా ఒకే విధానాన్ని అమలు చేస్తోంది. 'ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ప్రభుత్వం కొన్ని పాఠాలు నేర్చుకుంటుందని భావించాను. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం క్వింటాలు ధాన్యానికి రూ.3,100 కనీస మద్దతు ధర ఇస్తోంది. కనీసం దీనినైనా దేశంలోని ఇతర ప్రాంతాలకు వర్తింపజేసి ఉండాల్సింది. ఇది రైతులు డిమాండ్ చేస్తున్న దాని కంటే అధికం. ఈ ధర ఇచ్చి ఉంటే ప్రస్తుత సీజన్‌లో రైతులు అధిక విస్తీర్ణంలో వరి పంట వేసే వారు' అని దేవేందర్ శర్మ తెలిపారు.


కనీస మద్దతు ధరల విధానాన్ని రూపొందించేందుకు ప్రభుత్వం ఇష్టపడడం లేదని, ఇది రైతన్నల ఆందోళనను అవమానించడమే అవుతుందని రైతుల హక్కుల కోసం పోరాడుతున్న న్యాయవాది కవిత కురుగంటి చెప్పారు. రైతులు కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం రైతు సంక్షేమాన్ని విస్మరించడం ప్రభుత్వానికి అలవాటుగా మారిందని అన్నదాతలు మండిపడుతున్నారు.

కార్పొరేట్ సంస్థలకే మేలు

ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే వంగడాలను అభివృద్ధి చేసేందుకు అవసరమైన వ్యవసాయ పరిశోధనలకు బడ్జెట్ ప్రాధాన్యత ఇచ్చిన మాట నిజమే. అయితే ఇందుకోసం ప్రైవేటు రంగాన్ని ఆహ్వానించడమే ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ నిర్ణయంపై రాకేష్ తికాయత్ వంటి రైతు నాయకులు పెదవి విరిచారు. వాతావరణ మార్పుల పేరుతో వ్యవసాయ పరిశోధనల కోసం కార్పొరేట్ రంగానికి నిధులు అందజేయడం విదేశీ లాబీ గ్రూపులు, బడా కార్పొరేట్ సంస్థలకు ప్రయోజనం కలిగించడమే కాకుండా రైతుల ప్రయోజనాలకు హాని కలిగిస్తుందని తికాయత్ హెచ్చరించారు. సరైన ధరలు లభించినప్పుడే రైతులు లబ్ది పొందుతారని ఆయన చెప్పారు. భారత వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) ఇప్పటికే బడా బహుళజాతి వ్యాపార సంస్థలతో అవగాహనా ఒప్పందాలు (ఎంఓయూలు) కుదుర్చుకుంది. ఇలాంటి చర్యల కారణంగా ఐసీఏఆర్ వంటి సంస్థల లక్ష్యం దెబ్బతింటుందని రైతు సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. పైగా ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే రకాలను అభివృద్ధి చేయడం జన్యుపరంగా అభివృద్ధి చేసిన వంగడాల ఉత్పత్తికి దారితీస్తుందని, అది రైతులకు కాకుండా కార్పొరేట్ సంస్థలకే ప్రయోజనం చేకూరుస్తుందని ఆ సంఘాలు స్పష్టం చేశాయి.

- మొత్తం పద్దులో విదిల్చింది 3.15 శాతం మాత్రమే
- నానాటికీ తగ్గిపోతున్న కేటాయింపులు
- ఎంఎస్‌పీలకు చట్టబద్ధత ఊసే లేదు
- ప్రకృతి వ్యవసాయానికి లభించని చేయూత
- 'ప్రయివేటు' పరిశోధనలకు నిధులు

మాటలు ఘనం...కేటాయింపులు స్వల్పం



ఇక ప్రకృతి వ్యవసాయంపై బడ్జెట్‌లో ఎన్నో గొప్ప మాటలు చెప్పారు. అయితే అవసరమైన కేటాయింపులు మాత్రం జరపలేదు. ప్రకృతి వ్యవసాయానికి సంబంధించిన జాతీయ మిషన్‌కు 2023-24 బడ్జెట్‌లో రూ.459 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో ఇచ్చింది రూ.365 కోట్లు మాత్రమే. గత సంవత్సరపు సవరించిన అంచనాలు కూడా కేటాయింపులుగా కేవలం రూ.100 కోట్లను మాత్రమే చూపాయి. ప్రధాని అజెండాలో అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశానికి బడ్జెట్‌లో ఏ మాత్రం కేటాయింపులు జరుపుతున్నారో దీనిని బట్టి అర్థమవుతోంది. పైగా కోటి మంది రైతులపై ప్రభావం చూపే ప్రకృతి వ్యవసాయ పథకానికి 'నమో డ్రోన్ దీదీ' అని పేరు పెట్టారు. దీనికింద పదిహేను వేల స్వయం సహాయక మహిళా పైలట్లకు శిక్షణ ఇస్తారట. ఇందుకోసం బడ్జెట్‌లో రూ.500 కోట్లు కేటాయించారు.

ఆత్మహత్యల నివారణకు చర్యలేవి?

దేశంలో రైతులు, వ్యవసాయ కార్మికుల ఆత్మహత్యలు ఏటా పెరుగుతూనే ఉన్నాయి. ప్రతి గంటకూ ఓ అన్నదాత లేదా వ్యవసాయ కార్మికుడు బలవన్మరణానికి పాల్పడుతున్నాడని తాజా ఎన్‌సీఆర్‌బీ డేటా చెబుతోంది. 2022లో వ్యవసాయ రంగంలో 11.290 ఆత్మహత్యల కేసులు నమోదయ్యాయి. అయినా కేంద్రానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. ఏదేమైనా వ్యవసాయ రంగంలో అర్థవంతమైన సంస్కరణలు చేపట్టే అవకాశాన్ని బడ్జెట్ కోల్పోయింది. బడ్జెట్ బాగానే ఉన్నట్లు కేవలం కాగితాల పైన మాత్రమే కన్పిస్తోంది. కానీ రైతుల కన్నీళ్లను అది ఏ మాత్రం తుడవలేకపోయింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టాల్సింది ఆర్థిక మంత్రి కాదని, వ్యవసాయ మంత్రి అని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. ఆ రోజు ఎప్పుడొస్తుందో ?



ఘనంగా ఘటాల ఊరేగింపు

- అక్కన్న మాదన్న దేవాలయం వద్ద ప్రారంభం
- వారం రోజులపాటు బోనం సమర్పించాలి : రంగంలో భవిష్యవాణి అనురాధ
- ముగిసిన బోనాల ఉత్సవాలు

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

పాతబస్తీలో బోనాల ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఘటాల ఊరేగింపు కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీలో ఉన్న ప్రముఖ దేవాలయాల నుంచి అన్ని ఘట్టాలు భారీ శకటాల ఊరేగింపు.. వివిధ వేషధారణలతో పోతురాజుల వీరంగాలతో డప్పు వాయిద్యాలతో రాగా పాతబస్తీలోని రోడ్లన్నీ శోభాయమానంగా మారాయి. అక్కన్న మాదన్న దేవాలయం ఘటం సాయంత్రం 5 గంటలకు ఏనుగు అంబారిపై బయలుదేరింది. ఈ ఘటాన్ని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి, సౌత్ జోన్ డీసీపీ స్నేహమెహ్రా, అడిషనల్ డీసీపీ మహమ్మద్ జహంగీర్ ఘటానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం బేల మాతేశ్వరి ముత్యాలమ్మ ఘటానికి ఆలయ కమిటీ చైర్మెన్ పొట్టేలు సదానంద్, యాదవ్, ప్రధాన కార్యదర్శి హోటల్ శ్రీనివాస్ యాదవ్, పొటెల్ రాము యాదవ్, పొట్టేలు కృష్ణ యాదవ్ ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారి ఆలయ అధికారిక పోతరాజు సాయంత్రం 4 గంటలకు అమ్మవారిని దర్శించుకొని బయలుదేరారు

వారం రోజులపాటు బోనం సమర్పించాలి : రంగంలో అనురాధ

లాల్ దర్వాజా సింహవాణి మహంకాళి ఆలయం వద్ద సాయంత్రం రంగం కార్యక్రమం నిర్వహించారు. దేవాలయ ప్రధాన కార్యదర్శుల సమక్షంలో అనురాధ డప్పు వాయిద్యాల మధ్య వచ్చి భవిష్యవాణిని తెలియజేశారు. ఆమె పలుకుతూ.. "నా భక్తులు అందరూ వారం రోజులపాటు నాకు బోనం సమర్పించాలి. సకాలంలో వర్షాలు బాగా కురుస్తాయి. ప్రజలకు ఎలాంటి వ్యాధులైనా వస్తుంటాయి.. పోతూ ఉంటాయి. వాటిని నేను చూసుకుంటాను. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉంటారు. బోనాల పండుగతో నేను సంతోషంగా ఉన్నా" అని సెలవిచ్చారు.

భారీ బందోబస్తు

ఘటాల ఊరేగింపులో ఎలాంటి అసౌకర్యం కలగకుండా రోడ్డుకు రెండు వైపులా మున్సిపల్ అధికారులు తాగునీటి వసతి, ఉచిత వైద్య వసతి కల్పించారు. రాపిడ్ యాక్షన్ ఫోర్స్, బీఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఉమెన్ పోలీస్‌తో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామని సౌత్ జోన్ డీసీపీ స్నేహ మెహ్రా తెలిపారు. బోనాల ఉత్సవాలు ఘటాల ఊరేగింపుతో ముగిశాయని ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీ చైర్మెన్ గాజుల అంజయ్య తెలియజేశారు.



వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో మదురో హ్యాట్రిక్ విజయం

కారకస్: వెనిజులా అధ్యక్ష ఎన్నికల్లో వామపక్షవాది నికోలస్ మదురో ముచ్చటగా మూడోసారి తిరుగులేని విజయం సాధించారు. జాతీయ ఎన్నికల సంఘం (సిఎన్ఇ) అధ్యక్షుడు ఎల్విస్ అమోరసా సోమవారం ఎన్నికల ఫలితాలను వెల్లడిస్తూ, మదురో 51.2 శాతం ఓట్లతో విజయం సాధించారని అధికారికంగా ప్రకటించారు. పచ్చి మితవాది, ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థి అయిన ఎడ్మండ్ గొంజాలెజ్ 44 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. మొత్తం 2.1 కోట్ల మంది అర్హులైన ఓటర్లకు గాను 1.1 కోట్ల మంది అంటే 59 శాతం మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. చెల్లుబాటు అయిన ఓట్లలో లెఫ్ట్ పార్టీలతో కూడిన గ్రేట్ పేట్రియాటిక్ పోల్ కూటమి అభ్యర్థి మదురోకు 51, 50,000 ఓట్లు రాగా, మితవాదశక్తులతో కూడిన ప్రతిపక్ష యూనిటీ డెమొక్రటిక్ ప్లాట్‌ఫామ్ అభ్యర్థి గొంజాలెజ్‌కు 44,45,978 ఓట్లు లభించాయి. అధ్యక్ష ఎన్నికల బరిలో నిలిచిన మిగతా ఎనిమిది మంది అభ్యర్థులు పెద్దగా పోటీ ఇవ్వకుండానే నిష్క్రమించారు. ఈ ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నామని ప్రతిపక్ష అభ్యర్థులు రూసో, జోస్ బ్రిటో ప్రకటించారు. ప్రధాన ప్రతిపక్ష అభ్యర్థి గొంజాలెజ్ మాత్రం ఫలితాలను అంగీకరించడం లేదన్నారు. పశ్చిమ దేశాలు, వాటి అధీనంలోని ప్రచార బాకాలు కూడా గొంజాలెజ్‌కు వత్తాసు పలికాయి. గొంజాలెజ్ మీడియాతో మాట్లాడుతూ, తనకు 70 శాతం, మదురోకు 30 శాతం ఓట్లు వచ్చాయని చెప్పుకున్నారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన వెంటనే అధ్యక్ష భవనమైన మిరా ఫ్లోర్స్ ప్యాలెస్ వద్ద ప్రజలు పెద్దయెత్తున గుమికూడి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. మదురో డెబ్బయ్యో జన్మదినం కూడా ఇదే రోజు కావడంతో వారు మిఠాయిలు పంచుకుంటూ కేరింతలు కొట్టారు. బొలివేరియన్ విప్లవం వర్ధిల్లాలంటూ నినదించారు. లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల నేతలు మదురోను అభినందించాయి. ఇది వెనిజులా ప్రజల విజయమని క్యూబా అధ్యక్షుడు డియాజ్ కానెల్ అభివర్ణించారు. బొలీవియా, హోండూరస్ తదితర దేశాల నేతలు ఇదొక చారిత్రాత్మక విజయమని పేర్కొన్నారు.

మూడవ సారి అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం మదురో మాట్లాడుతూ, దేశంలో శాంతి, సుస్థిరత, దేశ సార్వభౌమత్వ పరిరక్షణను వెనిజులా ప్రజలు కోరుకుంటున్నారనడానికి ఈ విజయం ఒక తార్కాణమని అన్నారు.

కమర్షియల్ ట్యాక్స్‌లో స్కాం కేసు సీఐడీకి బదిలీ

(మొదటిపేజీ తరువాయి)

కమిషనర్, ఐటీ కంపెనీకి చెందిన శోభన్‌బాబు అనే నిపుణుడితో పాటు మాజీ సీఎస్ సోమేశ్వర్‌రావులను కలిపి దాదాపు ఆరుగురిపై సీసీఎస్ పోలీసులు కేసులను నమోదు చేసినట్టు సమాచారం. కాగా, ఇన్‌పుట్ సబ్సిడీలు పొందిన కంపెనీలు తెలంగాణతో పాటు ఆంధ్ర, తమిళనాడు, బీహార్, హర్యానా, ఢిల్లీ తదితర రాష్ట్రాల్లో ఉన్నట్టుగా గుర్తించారు. ఈ స్కాం రాష్ట్ర ఎల్లలు దాటి ఉండటంతో కేసు దర్యాప్తులో విస్తృత ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో దర్యాప్తు బాధ్యతలను సీఐడీకి అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు సీఐడీలోని ఎకనామిక్స్ అఫెన్స్ వింగ్ (ఆర్థిక నేరాల దర్యాప్తు విభాగం)కు అప్పగించినట్టు సమాచారం. ఈ స్కాంపై అసెంబ్లీలో కూడా ప్రభుత్వం ప్రకటన చేయనున్నదని తెలిసింది.

సీఎంను కలిసిన విద్వత్ సభ ప్రతినిధులు

- పండుగల జాబితా అందజేత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ విద్వత్ సభ ఆధ్వర్యంలో పంచాంగకర్తలు, సిద్ధాంతులు ధర్మశాస్త్రాలకు అనుగుణంగా చర్చించి, నిర్ణయించి, ఆమోదించిన విశ్వావసునామ సంవత్సరం 2025-26 పండుగల జాబితాను సీఎం రేవంత్ రెడ్డికి సంబంధిత ప్రతినిధులు అందజేశారు. సోమవారం అసెంబ్లీలో గల ముఖ్యమంత్రి కార్యాలయంలో వారు సీఎంను కలిశారు. వారికి ఏ అవసరమొచ్చినా తీర్చాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా దేవాదాయశాఖను ఆదేశించారు. అనంతరం విద్వత్ సభ బాధ్యులు జూబ్లీహిల్స్‌లో దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను కలిసి జాబితాను అందజేశారు. ఎలాంటి అనిశ్చితి లేకుండా పండుగల జాబితాను రూపొందించినందుకు ఆమె వారిని అభినందించారు.

ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో సినారె కీర్తి శిఖరం

- కొండా సురేఖ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఆధునిక తెలుగు సాహిత్య రంగంలో డాక్టర్ సి. నారాయణ రెడ్డి (సింగిరెడ్డి నారాయణ రెడ్డి) కీర్తి శిఖరం లాంటి వారని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కొనియాడారు. సినారె 93వ జయంతి (జూలై 29) సందర్భంగా తెలుగు సాహిత్య రంగానికి ఆయన అందించిన సేవలను ఆమె స్మరించుకున్నారు. రెండువైపులా పదును కలిగిన కత్తిలా కవిత్వంలో అగ్ని రగిలించగల, అమృతం కురిపించగల సాహితీ యోధుడిగా సినారె కీర్తి గడించారని శ్లాఘించారు.

అడకత్తెరలో పోకచెక్కలా...

(మొదటిపేజీ తరువాయి)

పత్రిక తెలిపింది. 'డిమాండ్ మేరకు ప్రత్యేక సాయం-రాష్ట్రాలకు బదిలీ' అనే పద్దు కింద ఎక్కువ కేటాయింపులు జరిపారు. మధ్యంతర బడ్జెట్‌లో ఈ పద్దుకు కేటాయించింది కేవలం రూ.4,000 కోట్లు మాత్రమే. అయితే పూర్తి బడ్జెట్‌లో దానికి ఐదు రెట్లు...అంటే రూ.20,000 కోట్లు కేటాయించారు. మిత్రపక్షాలను సంతృప్తి పరిచేందుకే ఆర్థిక ప్యాకేజీలో భాగంగా ఆ రాష్ట్రాలకు భారీగా కేటాయింపులు జరిపారని అర్థమవుతోంది.

పైసలిచ్చి..తిరిగి కట్టమంటూ..

అపరచాణక్యుడని భావించే చంద్రబాబుకు కేంద్రంలోని బీజేపీ చుక్కలు చూపిస్తోంది. నిర్మలమ్మ బడ్జెట్‌లో ఏపీకి ఇచ్చిన ప్యాకేజీతో అంతా ఆహా ఓహో అనుకున్నారు. అమరావతి, పోలవరం భారమంతా మాదేనంటూ కేంద్రం తెగ ప్రచారం చేసుకుంది. కానీ వాస్తవం మరోలా ఉంది. ఇచ్చిన పైసలు తిరిగి కట్టాల్సి ఉంటుందని కేంద్రం మెలిక పెట్టడంతో.. చంద్రబాబుకు దిమ్మతిరిగింది. అసలే ఏపీ ఆర్థిక కష్టాల్లో ఉన్నదని, ఆదుకోవాలని ఢిల్లీలో మోడీ మొదలుకుని నిర్మలమ్మ దాకా కేంద్రమంత్రుల్ని ఏపీ సీఎం కలిశారు. గతంలో అమరావతికి మట్టి, గంగా జలం తెచ్చిన ప్రధాని..ఆ తర్వాత జగన్ సర్కార్‌కు అండగా నిలిచారు. రాజధానిని ఇష్టమొచ్చినట్టు మార్చేసుకునే హక్కు మీదే అంటూ కేంద్రం జగన్ భుజం తట్టింది. ఇపుడు ఇదంతా గత చరిత్ర. కేంద్రం ప్యాకేజీ ఇస్తే చాలు అనే పరిస్థితి చంద్రబాబుది. అయితే మోడీ సర్కార్ మాత్రం అలా పైసలిచ్చి.. ఇలా తిరిగి కట్టమంటూ లింకు పెట్టడంతో ఏం చేయాలో ఏపీ సీఎంకు పాలుపోవటంలేదు. చచ్చినోడి పెండ్లికి వచ్చిందే కట్నం అన్న తీరులో ముందు ఖజానాలో పైసలు పడితే.. తిరిగి కట్టే విషయం తర్వాత చూసు కుందామన్న ధోరణి ఏపీ సర్కార్‌లో వ్యక్తమవుతోంది. అటు మింగలేక..ఇటు కక్కలేక సన్నిహితులతో చంద్రబాబు తన గోడు చెప్పుకుంటున్నట్టు టీడీపీ వర్గాల్లో వినిపిస్తోంది.

సీఎం రేవంత్‌ను కలిసిన రైల్వే సీఈ సుబ్రమణ్యన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని రైల్వేశాఖ చీఫ్ ఇంజినీర్ సుబ్రమణ్యన్ సోమవారం అసెంబ్లీలో కలిశారు. వికారాబాద్-కృష్ణా రైల్వేలైన్ రూట్ మ్యాప్‌ను సీఎంకు ఆయన వివరించారు. ప్రాజెక్ట్ నిర్మాణానికి సంబంధించి ఈ సందర్భంగా రేవంత్ ఆయనకు పలు సూచనలు చేశారు. రూ.3,500 కోట్లతో నిర్మిస్తున్న145కి.మీ నిడివి గల ఈ రైల్వేలైన్ పూర్తయితే వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ ప్రాంతాలకు రవాణా పరంగా ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ఈ భేటీలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డితో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కారును ఢీ కొన్న ట్రక్కు.. ఇద్దరు మృతి

- సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలో ఘటన



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఓ టవేరా కారును ట్రక్కు అతివేగంతో ఢీకొట్టడంతో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందారు. పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటన సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలంలోని హుసేల్లి వద్ద సోమవారం తెల్లవారుజామున జరిగింది. హద్నూర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నాటకలోని బీదర్‌కు చెందిన సిరాజోద్దీన్ (23), షాయిరా బేగం(40), ముఖీమ్, నయీమ్, శాహిదా బేగం, అమన్, షేక్ అబ్బుస్, తబు బేగం.. హైదరాబాద్‌లోని బంధువుల ఇంట్లో ఓ వేడుకకు హాజరై తిరిగి బీదర్‌కు టవేరా కారులో బయల్దేరారు. ఈ క్రమంలో న్యాల్కల్ మండలంలోని హుసేల్లి గ్రామ శివారుకు రాగానే.. బీదర్ నుంచి వస్తున్న ఓ ట్రక్కు అతివేగంగా వచ్చి టవేరాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో టవేరాలో ఉన్న సిరాజోద్దీన్, షాయిరా బేగం అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన వారికి తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు బీదర్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న జహీరాబాద్ రూరల్ సీఐ హనుమంతు.. ఘటనా స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు. మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ట్రక్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్టు సీఐ తెలిపారు.

సీతారామ ప్రాజెక్టును పాత ప్రతిపాదన ప్రకారమే అమలు చేయాలి

- ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలి
- పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ చేయాలి : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య



నవతెలంగాణ-బయ్యారం

పాత ప్రతిపాదన ప్రకారమే సీతారామ ఎత్తిపోతల పథకం అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా బయ్యారం ఉక్కు పరిశ్రమ నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య అన్నారు. సోమవారం మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలోని కోదండరామయ్య ఫంక్షన్ హాల్‌లో సీపీఐ(ఎం) విస్తృత స్థాయి సమావేశాన్ని నాయకులు గునిగంటి రాజన్న అధ్యక్షతన నిర్వహించగా, ఆయన పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన ఫలితాలు రాకుండా చుక్కెదురైందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సబ్సిడీలు ఎత్తివేసి కార్పొరేట్ శక్తులను పెంచి పోషిస్తుందన్నారు. ఈ నేపథ్యంలో వామపక్ష పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా ప్రచారం, పోరాటాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఉన్నదని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపూర్ణంగా లేదని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి రాబోయే రోజుల్లో విస్తృతంగా ఉద్యమాలు చేయాల్సి ఉందని అన్నారు. గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు పాత నమూనా ప్రకారం ఇల్లందు నియో జకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే విధంగా టేకులపల్లి మండలం రోళ్ళపాడు వద్ద 2016-2-16న నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేశారని గుర్తుచేశారు. కానీ నేటి వరకు ఒక తట్ట కూడా మట్టి తీయలేదని, డిజైన్ మార్చి ఇల్లందు నియోజకవర్గానికి అన్యాయం చేస్తూ సత్తుపల్లి, వైరా ప్రాంతాలకు లబ్ది చేకూరేలా నిర్మాణం సాగిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే పాత డిజైన్ ప్రకారమే రోళ్ళపాడు ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ఇల్లందు నియోజకవర్గానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బయ్యారం పెద్ద చెరువును బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌గా చేసి, కాలువలకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలని కోరారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా బంగారంపై తీసుకున్న రుణాలు కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు సూర్నపాక సోమయ్య, అలవాల వీరయ్య, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు తదితరులు పాల్గొన్నారు.

కూటమి బచావో బడ్జెట్

- కేంద్ర బడ్జెట్‌లో మహిళలను విస్మరించారు : ఐద్వా జాతీయ నాయకురాలు టి.జ్యోతి



నవతెలంగాణ - కరీంనగర్

కేంద్రంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మహిళల్ని విస్మరించారని, అది బేటీ బచావో బడ్జెట్ కాదు.. కూటమి బచావో బడ్జెట్ అని ఐద్వా జాతీయ నాయకులు టి.జ్యోతి అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కోతిరాంపూర్‌లోని ముకుందలాల్ మిశ్రా భవన్‌లో నాలుగు రోజులు జరిగిన ఐద్వా రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో టి.జ్యోతి మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ.. తన ఎన్డీఏ కూటమి కుర్చీ బచావో అనే విధంగా అనుయాయులకు బడ్జెట్‌లో నిధులు కేటాయిం చుకున్నారని విమర్శించారు. మహిళల అభ్యున్నతికి, ఉద్యోగ కల్పనకు, కుటీర పరిశ్రమల కు నిధులు కేటాయించలేదన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందని, వేధింపులు, అఘాయిత్యాలు ఎక్కువవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని అరికట్టాల్సిన ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మహిళలపై వేధింపులు అధికంగా ఉన్నాయని, ఒక పక్క బేటీ బచావో అంటున్న ప్రధాని మోడీ.. మణిపూర్ ఘటనలో మహిళలను వివస్త్రలను చేసి ఊరేగింపు చేసినా ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. దేశానికి బంగారు పతకాలు అందించిన మహిళా రెజ్లర్లను బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ సింగ్ లైంగికంగా వేధించారని, వారు పోరాటం చేసినా సదరు ఎంపీపై మోడీ చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. హత్రాస్, కథువా, ఉన్నావ్ లాంటి ఘటనల్లో దుండగులకు బీజేపీ నాయకులే కొమ్ము కాసేలా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో గృహలక్ష్మి, ఆరు గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మహిళా గ్రూపులకు రూ.20లక్షలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, అర్హత ఉన్న వారికి రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని అన్నారు. వెంటనే అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంటి నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేసిన ప్రతినిధులకు, ప్రజానీకానికి, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్.అరుణజ్యోతి, ఉపాధ్యక్షులు కెఎన్.ఆశాలత, మాచర్ల భారతి, సహాయ కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఎన్.రత్నమాల, కె.గీతారాణి, మద్దెల వినోద, నాగలక్ష్మి, అనురాధ, శశికళ, అహల్య, కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి, ఉపాధ్యక్షులు ద్యావా అన్నపూర్ణ, రోజారాణి, దేవేంద్ర, రజిత తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి దాటినా కొనసాగిన అసెంబ్లీ

- అరోపణలు, విమర్శలు
- అధికార, ప్రతిపక్షాల వాగ్వాదం
- 18 పద్దులపై చర్చోపచర్చలు
- ఒక్కో పద్దుపై ఒక్కో సభ్యుడు
- గల్ఫ్, విద్య, ఉచిత బస్సులపై రగడ
- 119 ఎమ్మెల్యేలకుగాను సభలో ఉన్నది 40 లోపే

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



రాష్ట్ర శాసనసభ సోమవారం అర్ధరాత్రి దాకా జరిగింది. దాదాపు 18 పద్దులపై సభలో చర్చోపచర్చలు జరిగాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ, సీపీఐ శాసనసభాపక్ష నేతలతోపాటు సభ్యులు చురుగ్గా చర్చల్లో పాల్గొన్నారు. విద్యాశాఖ, మహిళలకు ఉచిత, బస్సు ప్రయాణం, గల్ఫ్ సమస్యలపై సభ్యులు సుదీర్ఘంగా మాట్లాడారు. మొత్తం 119 సభ్యులకుగాను కేవలం 32 నుంచి 40 మంది సభ్యులు మాత్రమే అర్ధరాత్రి దాకా సభలో ఉన్నారు. మిగతా వారంతా సాయంత్ర ఆరు గంటలకు ముందే వెళ్లిపోయారు. అర్ధరాత్రి వరకు మహిళా సభ్యుల్లో మంత్రి సీతక్క, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి మినహా మరేవరూ లేరు. అధికారపక్షం నుంచి మంత్రులు శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, పొన్నం ప్రభాకర్‌గౌడ్, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ్మ ఉండగా, ప్రతిపక్షం నుంచి హరీశ్‌రావు, కేటీఆర్, వివేకానంద్‌గౌడ్, కూనంనేని సాంబశివరావు, పాయల్‌శంకర్, మహేశ్వర్‌రెడ్డితోపాటు ఎంఐఎం ఎమ్మెల్యేలు ఉన్నారు. సోమవారం మొత్తం 18 పద్దులకుగాను దాదాపు అన్నింటిపై చర్చ జరిగింది. రాత్రి 8.15 నిమిషాలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సభ విచ్చేశారు. దాదాపు 40 నిమిషాలు సభలో ఉన్నారు. మంత్రి శ్రీధర్‌బాబుతో కాసేపు ముచ్చటించి వెళ్లిపోయారు. సీఎం వచ్చిన సమయంలో గల్ఫ్ బాధితుల సమస్యలపై ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి ఉద్వేగభరితంగా మాట్లాడారు.కోడంగల్‌కు మాదిరిగానే ఆర్మూర్‌కు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గల్ఫ్ బాధితులను ఆదుకోవాలని కోరారు.

ఆటోడ్రైవర్లపై...

ఆటోడ్రైవర్ల సంక్షేమం గురించి కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టినా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపించారు. దీనికి విభేదించిన పంచాయతీరాజ్ మంత్రి సీతక్క స్పందిస్తూ బీఆర్ఎస్ నేతలు ఓ వైపు బస్సులు పెంచాలంటూనే మరోవైపు ఆటో డ్రైవర్లపై మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే రాజకీయం పనికిరాదని హితవు పలికారు. ఈ క్రమంలో మంత్రి సీతక్కకు ఏమీ తెలియదనీ, నాలెడ్జ్ లేదన్న కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలు సభలో దుమారం రేపాయి. తనకు కౌశిక్‌రెడ్డిలో దురాలోచనలు, దురహంకారమైన నాలెడ్జ్ లేదనీ, గెలిపించకపోతే సచ్చిపోతా ఎన్నికల ప్రచారంలో చెప్పలేని కౌంటర్ ఇచ్చారు. మహిళా మంత్రిపై కౌశిక్‌రెడ్డి చేసి వ్యాఖ్యలు తగవనీ, క్షమాపణ చెప్పాలని శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కౌశిక్‌రెడి యుద్ధానికి వచ్చినట్టుగా ఉందన్న స్పీకర్ బి ప్రసాద్‌కుమార్, మహిళా మంత్రిని అలా అనడం తగదని చెప్పారు. తనకు వేరే ఉద్దేశం లేదనీ, మంత్రి సీతక్కపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని కౌశిక్‌రెడ్డి చెప్పారు.



వివిధ రకాల పద్దులపై సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు. జీఎస్టీ పన్నులు,అక్రమాలపై ఆది శ్రీనివాస్, నిరుద్యోగంపై డాక్టర్ జె రామచంద్రనాయక్ మాట్లాడారు. రామారావు పవార్, పాయల్‌శంకర్, శంకరయ్య, కేఆర్ నారాయణ్, వంశీకృష్ణ, యేన్నం శ్రీనివాసరెడ్డి చర్చలో పాల్గొన్నారు. సీపీఐ సభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ అసంఘటిత రంగంలోని లక్షలాది మంది సమస్యలకు బడ్జెట్‌లో పరిష్కారం చూపలేదన్నారు. వారందరిని దృష్టిలో పెట్టుకుని కేటాయింపులు చేసుంటే వచ్చే 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉండేదని వ్యాఖ్యానించారు. శ్రమను గుర్తించకపోతే ఎన్ని బడ్జెట్లు వచ్చినా ప్రయోజనం లేదని అభిప్రాయడ్డారు.

శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే..:సబిత



అసెంబ్లీలో హోంశాఖ, విద్యాశాఖ పద్దులపై ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి ప్రసంగించారు. దేశంలోనే తెలంగాణ పోలీసులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. శాంతిభద్రతలు అదుపులో ఉంటేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పాలనలో మతసామరస్యానికి ప్రతీకగా తెలంగాణ నిలిచిందన్నారు. ఐదు వేల నుంచి 15 వేల వాహనాలను పోలీసులకు ఇచ్చి ఆ వ్యవస్థను బలోపేతం చేశామన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. దాదాపు రూ. 69 వేల కోట్లు ఖర్చుపెట్టినట్టు వివరించారు. 90 శాతం కేసులు సీసీ కెమెరాలతో పోలీసు లు చేధిస్తున్నారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఆరు వేల స్కూళ్లు మూతపడ్డాయని చెప్పడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చాక ఆ స్కూళ్లను ఓపెన్ చేశారా ? అని ప్రశ్నించారు. చేయక పోతే ఎందుకు చేయలేదని అడిగారు. విద్యాశాఖకు 15 శాతం నిధులు ఇస్తామని చెప్పి, 7.3 శాతం మాత్రమే కేటాయించారని అన్నారు. 24 వేల టీచర్ ఉద్యోగాలతో మెగా డిఎస్సీ ఎందుకు వేయలేదని ప్రశ్నించారు. దాదాపు గంటన్నరపాటు అనర్గళంగా ప్రసంగించిన సబితాఇంద్రారెడ్డి పలువురు సభ్యులు అభినందించడం సభలో కనిపించింది.

నేటి నుంచి రూ.లక్షన్నర రుణమాఫీ

మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

నేటి నుంచి రూ.ఒక లక్ష నుంచి రూ.ఒకటిన్నర లక్షల వరకున్న రైతులకు రుణమాఫీ అమలు చేయనున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమాన్ని వీక్షించేందుకు వీడియో కాన్ఫరెన్స్ ఉన్న రైతు వేదికల్లో ప్రత్యక్ష ప్రసారానికి ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. రైతులు తమ సందేహాలను అధికారులు, బ్యాంకర్లతో అడిగి తీర్చుకోవచ్చని చెప్పారు. రానున్న నెలలో రూ.2 లక్షల వరకు కూడా మాఫీ చేస్తామని తెలిపారు. అన్ని పంటలకు మద్దతు ధర కల్పించేందుకు తమ ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానములో ముందుకెళ్తుందని తెలియచేశారు.

ఫార్మాసిటీ రద్దు నిర్ణయం భేష్

- 'రంగారెడ్డి'లో భూములు అమ్మి...ఎవరి ప్రయోజనాల కోసం ఖర్చుచేశారు :అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రంగారెడ్డి జిల్లాలో భూముల్ని విషపూరితం చేస్తూ ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రద్దు చేయడాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీలో బడ్జెట్ పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం రంగారెడ్డి జిల్లాలో ఇష్టం వచ్చినట్టు భూముల్ని అమ్మి, అభివృద్ధిని విస్మరించిందని విమర్శించారు. ఇక్కడ అమ్మిన భూముల డబ్బుల్ని ఎక్కడకు తరలించారో లెక్క తేల్చాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థల్ని నిర్వీర్యం చేశారని అన్నారు. చెరువుల్లో రోడ్లు వేశారనీ, ఇష్టం వచ్చినట్టు ప్రజాధనాన్ని లూటీ చేశారని ఆరోపించారు. ఫార్మాసిటీలోని 20 వేల ఎకరాల్లో టౌన్‌షిప్‌లు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఏవైనా నిర్ణయాలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలే తప్ప, స్వలాభాపేక్షలతో ఉండకూడదనీ, గత ప్రభుత్వ నిర్ణయాలన్నీ ఇలాగే జరిగాయని అన్నారు.



బీహార్‌లో 65 శాతం రిజర్వేషన్ల రద్దుపై మధ్యంతర స్టేకు సుప్రీం నో

న్యూఢిల్లీ : బీహార్‌లో ప్రభుత్వ ఉద్యోగాలు, సంస్థల్లో ఎస్‌టిలు, ఎస్‌సిలు, బిసిలు, ఇబిసిలకు 65 శాతం వరకూ రిజర్వేషన్లను రద్దు చేస్తూ పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై మధ్యంతర స్టే విధించేందుకు సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. అయితే హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ బీహార్ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్‌ను విచారించడానికి ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ముగ్గురు జడ్జిలతో కూడిన ధర్మాసనం అంగీకరించింది. సెప్టెంబర్‌లో విచారణ జరుపుతామని తెలిపింది. బీహార్ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు. రాష్ట్ర రిజర్వేషన్ చట్టానికి ప్రభుత్వం చేసిన సవరణలను పాట్నా హైకోర్టు పక్కన పెట్టిందని విమర్శించారు. ఈ చట్టం ఆధారంగానే ఇప్పుడు అనేక ప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. అయితే ఈ దశలో తాము జోక్యం చేసుకోలేమని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ తెలిపారు.

ప్రభుత్వ ఉద్యోగాలు, సంస్థల్లో రిజర్వేషన్లను 50 శాతం నుంచి 65 శాతం వరకూ పెంచుతూ బీహార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని జూన్ 20న ఇచ్చిన తీర్పులో పాట్నా హైకోర్టు రద్దు చేసింది. మెరిట్ కోసం కేవలం 35 శాతం ఉంచడాన్ని రాజ్యాంగం ప్రకారం పౌరులకు లభించిన సమాన అవకాశాల హక్కును ఉల్లంఘించడమేనని హైకోర్టు పేర్కొంది. బీహార్ రిజర్వేషన్ చట్టంతో పాటు మరికొన్ని చట్టాలకు నితీష్‌కుమార్ ప్రభుత్వం చేసిన సవరణలను హైకోర్టు కొట్టివేసింది. ఈ సవరణలు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,16లను ఉల్లంఘించడమేనని విమర్శించింది. ఈ విధంగా పాట్నా హైకోర్టు ఇచ్చిన తీర్పును నితీష్‌కుమార్ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బగా నిపుణులు పేర్కొన్నారు.

సుప్రీంలో పెండింగ్ కేసులు

- 2023లో 60 వేల నుంచి 80 వేలకు
- ఐదేండ్లలో 35 శాతం పెరుగుదల

న్యూఢిల్లీ : గత ఐదేండ్లలో సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుల సంఖ్య 35 శాతం పెరిగాయి... 2019లో 59,859 నుంచి 2023 చివరి వరకు 80,765కి పెరిగాయి. ఈ విషయాన్ని న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటుకు తెలిపారు. ఈ సమాచారం ప్రకారం.. గత ఐదేండ్లలో పెండింగ్‌లో ఉన్న కేసులు 20,900కి పైగా పెరిగాయి. దేశవ్యాప్తంగా ఉన్న 23 హైకోర్టులలో, 2019లో 46.8 లక్షల కేసుల పెండింగులో ఉండగా, 2023లో 62 లక్షలకు పైగా పెరిగాయి. దీనితో 15 లక్షలకు పైగా కేసులు పెరిగి 33 శాతం పెరుగుదలను నమోదు చేశాయి.



పోస్టల్ ఉద్యోగుల సేవలు ఆదర్శవంతం

వారి సహకారంతోనే రూ.543 కోట్లకు పెరిగిన సర్కిల్ ఆదాయం

రాష్ట్రస్థాయి ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవంలో చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పోస్టల్ ఉద్యోగుల సేవలు ఆదర్శవంతమైనవని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ డాక్టర్ పీవీఎస్ రెడ్డి అన్నారు. వారి సహకారంతోనే తెలంగాణ సర్కిల్ ఆదాయం 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ. 543 కోట్లకు పెరిగిందని ప్రసంసించారు. ఈ ఆర్థికోన్నతికి సర్కిల్ పరిధిలోని 6,267 పోస్టాఫీసుల్లో పనిచేస్తున్న 15,086 మంది అధికారులు, ఉద్యోగులు కారణమని చెప్పారు. సోమవారంనాడిక్కడి ఆబిడ్స్‌లోని డాక్ సదన్‌లోఉద్యోగుల రాష్ట్రస్థాయి ఎక్స్‌లెన్స్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. దీనికాయన ముఖ్యఅతిథిగా హాజరై 98 మంది పోస్టల్ ఉద్యోగులకు ప్రతిభ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం పోస్టల్ విభాగం అనేక సేవల్ని అందిస్తున్నదనీ, ఉద్యోగులు అంకితభావం, చిత్తశుద్ధితో పనిచేస్తూ మన్ననలు పొందుతున్నారని చెప్పారు. తెలంగాణ పోస్టల్ సర్కిల్‌కు జాతీయ స్థాయిలో వివిధ విభాగాల్లో 97 అవార్డులు వచ్చాయని తెలిపారు. ఆధార్, బట్వాడా, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, పాస్‌పోర్ట్ వంటి పలు విభాగాల్లో పోస్టల్ శాఖ ప్రజలకు సేవలు అందిస్తున్నదని వివరించారు. కార్యక్రమంలో హెడ్‌క్వార్టర్ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ టీఎమ్ శ్రీలత, హైదరాబాద్ రీజియన్ పోస్ట్‌మాస్టర్ జనరల్ సుమితాఅయోధ్య, డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్ (హెడ్‌క్వార్టర్స్) బీ ఆర్ముగం, డైరెక్టర్ ఆఫ్ అకౌంట్స్ (పోస్టల్) యూ సాయిపల్లవి తదితరులు పాల్గొన్నారు.

రూ.40 వేల కోట్ల బిల్లులు బకాయి

- ఆసరా పింఛన్లు రెండు నెలలు... ఉద్యోగులకు మూడు డీఏలు పెండింగ్ పెట్టింది మీరే : బీఆర్ఎస్‌పై ఆర్థికమంత్రి భట్టి ఫైర్
- ప్రస్తుతం రూ.50 లక్షలలోపు పెండింగ్ బిల్లుల్నే చెల్లిస్తున్నాం





అర్ధరాత్రి 1.45 గంటల తర్వాతా కొనసాగుతున్న అసెంబ్లీ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అసెంబ్లీలో అర్ధరాత్రి 12.35 గంటలకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్‌శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చలకు సమాధానం ఇవ్వడం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు చేసిన ఆరోపణలను తిప్పికొట్టారు. తనకు రావల్సిన ప్రచారాన్ని సీఎం రేవంత్‌రెడ్డి తన్నుకుపోతున్నారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. ఇలాంటి చీప్ పబ్లిసిటీ కోసం పాకులాడొద్దంటూ ప్రతిపక్షానికి చురకలంటించారు. కరెంటుపై జరిగిన చర్చకూ ఆయన సమాధానాలు చెప్పారు. భద్రాద్రి, యాదాద్రి థర్మల్ కేంద్రాల నిర్మాణంపైనా మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో అసలు ప్రారంభమే కాని విద్యుత్‌ప్లాంట్ల నుంచి కరెంటు వచ్చినట్టు ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశారు. వేల కోట్లు అప్పులు చేసి వ్యవస్థల్ని అవస్థలపాలు చేశారని చెప్పారు. పిట్‌హెడ్ ప్లాంట్ల నిర్మాణంపైనా వివరణ ఇచ్చారు. యాదాద్రి థర్మల్ కేంద్రానికి ఫ్లయ్ యాష్ బయటకు వెళ్లాలంటే చిన్న గ్రామాల మధ్య నుంచి లారీలు వెళ్తాయనీ, దానివల్ల ఆ ఊర్లు బూడిదతో నిండిపోతాయని చెప్పారు. విద్యుత్‌శాఖకు ఎనిమిదిన్నరేండ్లు మంత్రిగా ఉన్న జగదీశ్‌రెడ్డి రూ.35వేల కోట్ల పవర్ ప్రాజెక్ట్‌ను సొంత జిల్లాలో పెట్టుకొని కనీసం కాంట్రాక్టర్లు ఎవరో కూడా తెలీదనడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే ఈ ప్రాజెక్టుపై కనీసం రివ్యూ కూడా చేయలేదని అర్థమవుతుందన్నారు. ఎంఐఎం శాసనసభాపక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీతో పాటు ఇతర సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలు చెప్పారు. బ్రాహ్మణ పరిషత్‌కు 2023-24లో రూ. 27 కోట్లుమాత్రమే ఖర్చు చేశారనీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించామనీ, ఆ మొత్తం ఖర్చు చేస్తామన్నారు. గ్రూప్-1లో 1:100 అభ్యర్థులను పిలవడానికి అభ్యంతరం లేదన్నారు. అయితే నోటిఫికేషన్ ఇచ్చే నాటికి నెంబర్ మెన్షన్ చేశారనీ, ఎవరైనా కోర్టుకు వెళ్తే, అభ్యర్థులు నష్టపోతారని భావించే ప్రభుత్వం నోటిఫికేషన్‌లో ఉన్నట్టే 1:50 ప్రకారమే పిలవాలని నిర్ణయించిందన్నారు. రూ.50 లక్షల లోపు ఉన్న బిల్లుల్ని ప్రస్తుతం క్లియర్ చేస్తున్నామన్నారు. త్వరలో కోటి రూపాయల బిల్లులు క్లియర్ చేస్తామని చెప్పారు. "మీరు వెళ్తూ వెళ్తూ రూ.40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టి పోయారు. మీరు సక్రమంగా చెల్లించి ఉంటే ఈ ఇబ్బంది వచ్చి ఉండేకాదు" అంటూ బీఆర్ఎస్ సభ్యుల్ని ఉద్దేశించి అన్నారు. గత ప్రభుత్వం ఆసరా పింఛన్ల లబ్దిదారులకు రెండు నెలలు పెండింగ్ పెట్టిపోయిందనీ, అది అలాగే కొనసాగుతుందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక పింఛన్ల పెండింగ్‌లో పెట్టలేదన్నారు. అలాగే ఉద్యోగులకు మూడు డిఏలు పెండింగ్ పెట్టి వెళ్లారనీ, దానిపై త్వరలోనే వారికి తీపి కబురు చెప్తామన్నారు. పార్మాసిటీని రద్దు చేస్తే, ఆ భూముల్ని రైతులకు ఎప్పటిలోపు తిరిగి ఇస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కే తారకరామారావు అడిగారు. మూసీ రివర్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ విలువ ఎంత అని ప్రశ్నించారు. దీనిపై సీఎం సహా అధికారులు ఒక్కొక్కరు ఒక్కోరకంగా మాట్లాడుతున్నారని చెప్పారు. దీనిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమాధానం చెప్పారు. ముచ్చెర్ల ఫార్మాసిటీ భూముల సేకరణ సందర్భంగా కాలుష్యం లేని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని రైతులు అడిగారనీ, అది ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్‌కు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. రాత్రి 1.45 తర్వాత కూడా అసెంబ్లీ కొనసాగుతుంది. బిల్లుల్ని సభ ఆమోదించాలని మంత్రులు కోరుతున్నారు.

వెనుకబడిన జిల్లాల నిధులు రూ.350 కోట్లు పెండింగ్

- కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి

న్యూఢిల్లీ :ఆంధ్రప్రదేశ్‌కు ఇంకా రూ.350 కోట్లు వెనుకబడిన జిల్లాల నిధులు పెండింగ్ ఉందని కేంద్ర ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. లోక్‌సభలో టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, జేడీయూ ఎంపి దినేష్ చంద్ర యాదవ్ అడిగిన వేర్వేరు ప్రశ్నలకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

వైజాగ్ మెట్రో సీఎంపీని అప్‌డేట్ చేయాలని అభ్యర్థన

వైజాగ్ మెట్రో సమగ్ర మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ)ని అప్‌డేట్ చేయమని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించిందని కేంద్ర పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తెలిపారు.

రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. ప్రాథమిక పరిశీలన తరువాత, ప్రాజెక్ట్ మదింపు కోసం ముందుగా అవసరమైన ప్రతిపాదనతో పాటు సమర్పించిన 2018 సమగ్ర మొబిలిటీ ప్లాన్ (సిఎంపి)ని అప్‌డేట్ చేయమని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అభ్యర్థించిందని అన్నారు.

ఆదర్శంగా ఉండాల్సిన సభా నాయకుడు

అబద్ధాలు మాట్లాడితే ఎలా?

- పాలకపక్షం ఇరుకున పడ్డప్పుడల్లా సభను పక్కదోవ పట్టిస్తున్న సీఎం
- ఆయనపై సభా హక్కుల నోటీసిస్తాం :మీడియాతో ఇష్టాగోష్టిలో మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



పాలకపక్షం ఆత్మరక్షణలో పడ్డప్పుడల్లా సీఎం రేవంత్ రెడ్డి తప్పుడు, సత్య దూరమైన అంశాలను లేవనెత్తుతూ సభను పక్కదోవ పట్టిస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సోమవారం అసెంబ్లీ లాబీల్లో ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఆదర్శంగా ఉండాల్సిన సభా నాయకుడు అబద్ధాలు మాట్లాడుతున్నారని తెలిపారు. ఆయనపై సభా హక్కుల నోటీసు ఇస్తామని తెలిపారు. గత సమావేశాల్లో మేడిగడ్డ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్టు సాధ్యం కాదని రిటైర్డ్ ఇంజినీర్లు నివేదిక ఇచ్చినా కేసీఆర్ పట్టించుకోలేదంటూ రేవంత్ అబద్ధమాడారని విమర్శించారు. రిటైర్డ్ ఇంజినీర్ల వాదన వేరేలాగా ఉంటే సీఎం మరోలా చెప్పి సభను తప్పుదోవ పట్టించారని తెలిపారు. ప్రస్తుత సమావేశాల్లో విద్యుత్ మీటర్లపై కూడా తప్పుడు పత్రంతో సీఎం సభను తప్పుదోవ పట్టించారనీ, తనకు కావాల్సిన వాక్యం చదివి మిగతా పదాలు వదిలేశారని ఆరోపించారు. ఈ అంశంపై తాము ఇప్పటికే వాయిదా తీర్మానం ఇచ్చినట్టు తెలిపారు.

వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టేందుకు మాజీ సీఎం కేసీఆర్ ఒప్పుకోలేదని తాను చెబితే ఉదయ్ స్కీం ఒప్పందం చదివి వ్యవసాయ మీటర్లకు ఒప్పుకున్నట్టు సీఎం భ్రమింపజేశారని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి క్యాబినెట్‌లో ఉన్న తాము పోతిరెడ్డిపాడు జీవో రాకముందే ఆ పదవుల నుంచి వైదొలిగితే, అందుకు భిన్నంగా పదవుల కోసం పెదవులు మూసుకున్నామని రేవంత్ తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పారు. నాడు తాము రాజీనామా చేయడానికి పోతిరెడ్డిపాడుతో పాటు అనేక అంశాలు కారణమని గుర్తుచేశారు.

పదవుల కోసం పెదవులు మూసుకున్న రేవంత్ రెడ్డి తానేదో తెలంగాణ ఛాంపియన్ అయినట్టు మాట్లాడుతుంటే అందరూ నవ్వుకుంటున్నారని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రకటన వెనక్కి పోతే తాము నాడు రాజీనామా చేస్తే, రేవంత్ కనీసం డూప్లికేట్ రాజీనామా కూడా చేయలేదని విమర్శించారు. టీడీపీ నేతలు రాజీనామా చేయలేదనే కారణంతోనే ఆనాడు బలిదానాలు జరిగాయని తెలిపారు. ఆనాటి అమరుల లేఖలు చూస్తే బలిదానాలకు కారణం ఎవరో తెలుస్తుందన్నారు. కేసీఆర్‌లాగా రాజీనామాలు చేసిన చరిత్ర తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడైనా ఉందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ దీక్ష తోనే తెలంగాణ ప్రకటన వచ్చిందని మరోసారి ఉద్ఘాటించారు. 14 ఏండ్ల తెలంగాణ ఉద్యమంలో రేవంత్ తెలంగాణ కోసం ఏనాడు పని చేయలేదనీ, ప్రత్యేక రాష్ట్రం రాకుంటే ఆయన చంద్రబాబుతోనే ఉండేవారన్నారు. రేవంత్ రెడ్డికి పీసీసీ అధ్యక్ష పదవి, సీఎం పదవి తెలంగాణ ఫలితం, కేసీఆర్ పుణ్యమేనని హరీశ్ రావు అన్నారు. ఎల్ఆర్ఎస్‌పై కాంగ్రెస్‌ది ద్వంద్వవైఖరి అని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా కోమటి రెడ్డి ,భట్టి ,ఉత్తమ్ ఎల్ఆర్ఎస్‌ను ఫీజులు లేకుండా చేయాలని డిమాండ్ చేసినట్టు గుర్తుచేశారు.

తెలంగాణ కోసం కేసీఆర్ 36 పార్టీలను ఒప్పించారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి ఒక్క పార్టీనైనా ఒప్పించారా? అని ప్రశ్నించారు. అలాంటి జైపాల్ రెడ్డిని పెద్ద తెలంగాణవాది అనీ, తాను చిన్న తెలంగాణవాది అని రేవంత్ చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ వస్తుందన్న వాతావరణం ఏర్పడిన తర్వాతే రేవంత్ రెడ్డి తెలంగాణకు అనుకూలంగా మాట్లాడారని తెలిపారు. బీఆర్ఎస్ ఓడిపోగానే పనైపోయినట్టుగా ఆయన మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో కాంగ్రెస్‌ను ఓడించాం. ఆ పార్టీ పనైపోయిందా? ఎంపీ ఎన్నికల్లో 18 రాష్ట్రాల్లో ఖాతా తెరవని కాంగ్రెస్ పని అయిపోయిందా? అని ప్రశ్నించారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయండి

అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



రాష్ట్ర బడ్జెట్‌లో గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ సంక్షేమానికి సంబంధించిన ప్రస్తావనే లేదని సోమవారం బడ్జెట్ పద్దులపై జరిగిన చర్చ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆక్షేపించారు. భవన నిర్మాణ కార్మికుల తరహాలోనే వారికి కూడా ప్రత్యేకంగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు. ముచ్చర్లలో ఫార్మాసిటీ ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని రద్దు చేయడంపై పునరాలోచన చేయాలని కోరారు. ఫార్మా కంపెనీల ఏర్పాటుకు ఏ గ్రామ పంచాయతీలు అంగీకరించవనీ, అత్యంత శ్రమకోర్చి భూమిని సేకరిస్తే, దాన్ని పక్కతోవ పట్టించడం సరికాదన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలని కోరారు.

మోటార్లకు మీటర్లు పెడితే తప్పేంటి?

బీజేపీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



మోటార్లకు మీటర్లు పెడితే తప్పేంటని బీజేపీ ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట్రామిరెడ్డి ప్రశ్నించారు. సోమవారం శాసన సభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టాలని చెప్పటంలోని ఉద్దేశాన్ని కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరిస్తున్నాయని అన్నారు. అవి పెట్టకపోవటం వల్లే డిస్కంలకు నష్టాలొస్తున్నాయని చెప్పారు. ఉచిత కరెంటు ఇవ్వాలనుకుంటే ఆ మీటర్లు ఆటంకం కాదని చెప్పారు.

రైతులకు విద్యుత్ పరికరాలు, అవసరాలు తీర్చటంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అధికార, ప్రతిపక్ష సభ్యులు అవినీతిపై విమర్శలు చేసుకుంటున్నారనీ, అక్రమాలపై శాసన సభ కమిటీ ద్వారా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సీనియర్ సభ్యులను చూసి కొత్త వాళ్లు నేర్చుకునేలా ఉండాలన్నారు. రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని కోరితే ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు తప్ప, ఎలక్ట్రిక్ డిపోలు ఏర్పాటు చేయలేదని చెప్పారు. ప్రభుత్వ స్థలమా?, ప్రయివేట్ స్థలమా? అని ఆలోచించకుండా విద్యుత్ లైన్లు వేశారన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను రేవంత్ ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. విద్యుత్ సంస్థల్లో పనిచేసే కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



ఎస్ఈఆర్సీల అనుభవాలు పంచుకోవాలి

సీఈఆర్సీ చైర్మెన్ జిష్ణుబారువా

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

విద్యుత్ సంస్కరణలు, చట్టాలు, అమల్లో ఎదురవుతున్న అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉన్నదని సెంట్రల్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ (సీఈఆర్సీ) చైర్మెన్ జిష్ణు బారువా అన్నారు. రాష్ట్రాల విద్యుత్ నియంత్రణ మండళ్ల (ఎస్ఈఆర్సీ) ఫోరమ్ ఆఫ్ రెగ్యులేటర్స్ (ఎఫ్ఓఆర్) 92వ సమావేశం సోమవారంనాడిక్కడి ఓ ప్రయివేటు రిసార్ట్‌లో ఆయన అధ్యక్షతన జరిగింది. దేశంలోని పలు రాష్ట్రాల ఈఆర్సీల చైర్మెన్లు దీనిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విద్యుత్ నియంత్రణ సంస్థల మధ్య అనుభవాన్ని పంచుకోవడానికి, నిబంధనలను సమన్వయం చేసుకోవడానికి ఇలాంటి సమావేశాలు ఉపయోగపడతాయని చెప్పారు. ఈ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఎస్ఈఆర్సీ)కి ఆయన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమానికి ప్రారంభోపన్యాసం చేసిన టీజీఎస్ఈఆర్సీ చైర్మెన్ తన్నీరు శ్రీరంగారావు మాట్లాడుతూ చట్టాలు, ఎదురవుతున్న సవాళ్లు, పరిష్కారాలను ప్రస్తావించారు. ఇలాంటి సమావేశాలు దేశంలోని విద్యుత్ రంగంపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయని అభిప్రాయపడ్డారు. అంతిమంగా ఎస్ఈఆర్సీల నిర్ణయాలు వినియోగదారులకే ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. ఈ సందర్భంగా సమావేశంలో మోడల్ సప్లయ్ కోడ్‌పై చర్చించారు. పలు రాష్ట్రాల ఈఆర్సీల్లో ఎదురైన అనుభవాలను పంచుకున్నారు. వినియోగదారులు, కాంట్రాక్టర్లు, ఉత్పత్తిదారులు, పునరుత్పాదక ఇంధన వనరుల ప్రోత్సాహం వంటి పలు అంశాలపై చర్చ జరిగింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
మంగళవారం జూలై 30, 2024 www.navatelangana.com

కాలనీ పచ్చదనానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

నవతెలంగాణ-హాయత్ నగర్



కాలనీ పచ్చదనం కోసం కాలనీలో నివాసముంటున్న ప్రతి ఒక్కరూ పాటు పడాలని, మన కాలనీ ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకునేలా ఉండాలని మన్సూ రాబాద్ డివిజన్ పరిధిలోని శివ గంగ కాలనీ అధ్యక్షుడు తొంట బాబు సూచించారు. సోమవారం కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ పచ్చదనం పర్యావరణానికి మూల ధనం అని హితువు పలికారు. అయన వెంట ఉపాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, స్వామి, ధనుంజయ, దిగ్విజయ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, రమేష్, కష్ణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

కోలాట నృత్యాలు.. పాల్గొన్న చేవెళ్ల ఎంపీ

నవతెలంగాణ-చంపాపేట్



సైదాబాద్ ప్రాంతంలో బోనాల పండుగ వేడుకల్లో భాగంగా ఫలారం బండి ఊరేగింపు కార్యక్ర మం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజ లు నిర్వహించారు. మహిళల కోలాటం నృత్యాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకు న్నాయి. మరోవైపు పోతురాజుల డాన్స్ చూసిన భక్తులు మైమరిచిపోయారు. అనంతరం చేవెళ్ల ఎంపీకి పలువురు పూలు మాలలు వేసి మెమొంటో అందజేస్తూ, శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త కాపు అరుణ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బోనాల పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

- సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-చంపాపేట్



తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే బోనాల ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. యాకూత్ పురా నియోజకవర్గం శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం, హరి బౌలి శాలిబండ పాతబస్తీ అమ్మవారి ఘట్టాలు ఊరే గింపులో ఆయన పాల్గొన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పీస్ కమిటీ సభ్యులందరికీ సీపీ ప్రత్యేకంగా బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీకగా నిలుస్తా యన్నారు. అక్కన్న మాదన్న ఆలయానికి రావాలంటే చాలా సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బోనా లను స్టేట్ ఫెస్టివల్‌గా గుర్తించారన్నారు. గోల్కొండ లాల్ దర్వాజా రెండు ఆలయాలు 400 సంవత్సరం కింద ఏర్పడ్డా యన్నారు, గోల్కొండలో తనిషా కుతుబ్షా పరిపాలనలో మంత్రివర్గంలో అక్కన్న మాదన్న మింత్రీ కమాండర్‌లో ఫైనాన్స్‌గా ఉండేవారని తెలిపారు. ప్రజలందరికీ పోలీస్ డిపార్ట్మెంట్ సహకారాలు ఉంటాయన్నారు. జీహెచ్‌ఎంసీ, వాటర్ వర్క్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది భారీ ఎత్తున ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. రూపవతి ఏనుగును అందంగా తీర్చిదిద్ది ఘట్టాల ఊరేగింపు శాంతియుతంగా జరుపుకుంటుండడం ప్రజలందరికీ అభినం దనీయమన్నారు. కార్యక్రమంలో పోలీస్ అధికారులను కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డీసీపీ, ట్రాఫిక్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎంఆర్ఎఫ్ ఉపయోగకరం

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్తా

నవతెలంగాణ-నాగోల్



నిరుపేదల ఆరోగ్య పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. బీ. యన్ రెడ్డి నగర్ డివిజన్ సాయిరాం కాలనీకి చెందిన హన్య శ్రీకి రూ. 60 వేలు, మునుగోడు నియోజకవర్గానికి చెందిన లక్ష్మమ్మకు రూ. 16 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు లు మంజూరు కాగా వాటిపి సోమవారం నాగోలు డివిజన్ లోని కోపరేట్ కాలనీలో గల ఆయన క్యాంపు కార్యాలయం లో బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభు త్వ మొదటి కర్తవ్యం అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యం లోని ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళ్తూ ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సదుపాయాలు మెరుగు పరిచి నాణ్యమైన వైద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు.

హలో కార్మిక.. చలో అసెంబ్లీ ..

- ఏఐటీయూసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసింగ్ నాయక్

నవతెలంగాణ-పెద్దఅంబర్‌పేట



మున్సిపాలిటీ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలనే ప్రధాన ఉదేశ్యంతో మంగళవారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి చేయాలని నిర్ణయించామని ఏఐటీయూసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర్ హరిసిం గ్ నాయక్ అన్నారు. పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పారిశు ధ్య కార్మికులతో సోమవారం ఆయన మాట్లాడారు. ఫేస్ రికాగ్నేషన్ హాజరు, వీక్లీ ఆఫ్‌లు లేకపోవడం మొదలగు సమస్యలతో మున్సిపాలిటీ సిబ్బంది ఇబ్బందుల్లో ఉన్నారని, ఔట్ సోర్స్ విధానం ఏజెన్సీ ద్వారా జీతభత్యాలు చెల్లించటం వల్ల పనికి తగ్గ వేతనం దక్కటం లేదని,కార్మికులు చనిపోతే రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని పలు డిమాండ్ల సాధనకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీ, జీహెచ్‌ఎంసీ సిబ్బంది ఈ నెల 30న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, సీపీఐ పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మున్సిపాలిటీ సఫాయి కార్మికులు పాల్గొన్నారు.

చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



- ఏఐటీయూసీ రంగారెడ్డి కార్యవర్గ సభ్యులు

నవతెలంగాణ-హాయత్ నగర్

మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కరం కోసం నిర్వ హించనున్న చలో అసెంబ్లీ కార్యక్రమాన్నివిజయవంతం చేయాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు సక నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు హయత్ నగర్ మం డల నిర్మాణ బాధ్యులు కామ్రేడ్ సామిడి శేఖర్ రెడ్డి మాట్లా డుతూ పారిశుధ్య కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ వాళ్ల వేతనాలు సకాలంలో చెల్లించాలని, పర్మినెంట్ అయ్యేంతవరకు రూ. 26వేలు ఇవ్వాలని, వారంలో ఆరు రోజుల పని విధానం ఎత్తివేయాలని, వారంతపు సెలవు కచ్చితంగా కొనసాగిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ హయత్ నగర్ మండల అధ్యక్షులు గోల్కొండ నాగరాజు, మధు, జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు టి.లక్ష్మమ్మ, కమల మ్మ, వెంకట్, జయమ్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.

శ్రీ విజయ దుర్గా దేవి బోనాల తొట్టెల ఊరేగింపు

నవతెలంగాణ-చంపాపేట్



చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ కాలనీ పరిధిలో శ్రీ విజయ దుర్గా దేవి అమ్మవారి తొట్టెల ఊరేగింపు వేడు కలు ఘనంగా జరిగాయి. యువత ఉత్సాహపూరిత వాతావ రణం మధ్య నత్యాలు చూపరుల దష్టిని ఆకట్టుకున్నది. డప్పు వాయిద్యాల హోరులో జై మాతాజీకి జై, బోనాల అమ్మ వారికి జేజేలు, జైలు అంటూ నినాదాలు వీధుల్లో హోరె త్తాయి, పోతరాజులు వీరంగం ప్రత్యేక ఆకర్షణ.. తొట్టెలను చూసేందుకు భక్తులు ఎంతో ఆసక్తి చూపారు. శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ చైర్మెన్ డాక్టర్ రంగారెడ్డి, అధ్యక్షులు రమేష్ రెడ్డి ఉపాధ్యక్షులు వెంకట్, శంకర్, బద్రి రావు, శ్రీనివాస్ యశ్వంత్, దామోదర్ రాంరెడ్డి,ట్రెజరర్ యాదగిరి రెడ్డి, జనరల్ సెక్రెటరీ రత్నమా చారి, పద్మ చారి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ వాసుల భద్రతకు కెమెరాలు తప్పనిసరి



- ఏసీపీ కాశిరెడ్డి

నవతెలంగాణ-హాయత్ నగర్

కాలనీ వాసుల భద్రత కోసం స్వచ్ఛందంగా సీసీ కెమెరా ల ఏర్పాటు చేసుకోవాలని వనస్థలిపురం ఏసీపీ పల్లె కాశీ రెడ్డి అన్నారు. స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డితో కలిసి సీసీ కెమెరాల ప్రారంభోత్సవంలో ఏసీపీ పాల్గొన్నారు. తదన ంతరం వారు మాట్లాడుతూ సీసీ కెమెరాల ఏర్పాటు చేసు కున్న కాలనీ వాసులకి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా నేరస్తులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తున్నాయని, అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడానికి, దొంగతనాలను, ప్రమాదాలను, వాస్తవ పరిస్థితులను, నూతన టెక్నాలజీ విధానం ద్వారా తెలుసుకునేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని తెలిపారు. ఒక్కో సీసీ కెమెరా 100 మంది సిబ్బంది నేత్రాలతో సమానమన్నారు. కాలనీలో ఎలాంటి అసాంఘిక, అవాంఛనీయ ఘటనలు జరిగినా వెంటనే 100కు డైల్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో హయత్ నగర్ సీఐ రామ క్రిష్ణ, బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, డివిజన్ అధ్యక్షులు ఉగాది ఎల్లప్ప, ప్రధాన కార్యదర్శి గోవింద చారి,నాయకులు గంగని శ్రీను, శక్తి సింగ్, సాయి కిరణ్, శివాజీ,కాలనీ గౌరవ అధ్యక్షులు గోపాల్ రావు,అధ్యక్షులు అశ్విని భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కంటికి కునుకు లేకుండా చేస్తున్న

దోమల బెడద..









నవతెలంగాణ-నాగోల్

ఇటీవల కురుస్తున్న వర్షాలకు నాగోల్ డివి జన్‌లో దోమలు బెడద పెరిగి కంటికి లేకుండా చేస్తున్నాయని డివిజన్ ప్రజలు వాపోతున్నారు. రోజుల తరబడి కురుస్తున్న ముసురు వర్షాలకు పలు కాలనీలలో రోడ్లపై డ్రయినేజీ మురికి నీరు ప్రవహించడం పట్ల బురద పేరుకు పోయింది. దీంతో విపరీతమైన ఈగలు, దోమలు పుట్టుకొస్తూ తీవ్ర అనారోగ్యాలతో గురి చేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. శివారు ప్రాంతమైన నాగోల్ డివిజన్ మూసి నది పరివాహక ప్రాంతంలో ఉండడంతో దోమ ల బెడద మరింత తీవ్ర రూపం దాలుస్తోంది. మూసీ నదికి పరిసరాల్లో ఉన్న న్యూ నాగోల్, మమతా నగర్, బీకే రెడ్డి నగర్, నాగోల్ గ్రామం, వెంకటరెడ్డి నగర్, రాజలక్ష్మి నగర్ కాలనీలతోపాటు బండ్లగూడ, నాగోల్ చెరువుల పరిసర ప్రాంతాల కాలనీలలో కూడా సాయం కాలం అయ్యిందంటే తేనెటీగలను మరిపించే లా గుంపులు గుంపులుగా దోమలు సంచరిస్తూ తీవ్ర ఇబ్బందుల గురి చేస్తున్నాయని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. డివిజన్‌లో ఒకవైపు మూసి నది పరివాహక ప్రాంతం, రెండు చెరువులు, ఖాళీ స్థలాలు అధికంగా ఉండడంతో పాటు కొందరు వారి ఇండ్లలో మిగిలిపోయిన ఆహార పదార్థాలు, కుళ్ళిన కూరగాయలు పండ్లను బాధ్యతారహితం గా సంచులలో నింపుకొని డివిజన్‌లోని రోడ్లపై ఎక్కడపడితే అక్కడే పారవేయడంతో విపరీ తమైన దోమలు పుట్టుకొస్తున్నాయని పలువురంటున్నారు. పుట్టగొడుగుల్లా పుట్టుకొ స్తున్న దోమల బారిన పడి తాము అనారోగ్యాల గురికావాల్సి వస్తున్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

డివిజన్‌లో దోమలు విజృంభిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని డివిజన్ ప్రజలు అంటున్నారు. రాత్రి వేళలో విద్యుత్ సరఫరా నిలిచి పోయి ందంటే దోమలతో ఆ రాత్రి తమకు జాగరణనే అని స్థానికులు చెప్పుకొచ్చారు. దోమల నివారణ చర్యలు చేపట్టకపోతే దోమల ఉధతి మరింత పెరిగి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా లాంటి వ్యాధుల బారిన పడే ప్రమాదం లేకపోలేదని డివిజన్ ప్రజలు ఆందోళన చెందు తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు డివిజన్‌లో పారిశు ధ్యం లోపించకుండా, ఎక్కడపడితే అక్కడ చెత్త ను వేయకుండా అరికట్టాలని.. అదేవిధం గా దోమల బెడద ఉన్న ప్రాంతాలను గుర్తించి నివా రణ చర్యలు చేపట్టి తమ ఆరోగ్యాలను కాపా డాలని నాగోల్ డివిజన్ ప్రజలు కోరుతు న్నారు.

దోమల వ్యాప్తిపై ఏంటమాలజీ ఏఈ రవీందర్ రెడ్డిని వివరణ కోరగా.. నాగోలు డివిజన్‌లో దోమల నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని అందులో భాగంగానే ప్రతి 13 రోజులకు ఒకమారు ఫాగింగ్ చేస్తున్నా మని తెలిపారు. ఏంటమాలజీ ఆక్టివిటీస్ ప్రోగ్రామ్ లో భాగంగా హయత్ నగర్ సర్కిల్ నందు ప్రతి డివిజన్‌లో 6 టీం లు ఉన్నాయని తెలిపారు. టీంలో ఏంటమాలజీ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది, యూసీడీ సిబ్బంది, ఆశ వర్కర్ పాల్గొంటున్నారని ఆయన అన్నారు. డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు వీరు ప్రతి కాలనీలో దోమల ద్వారా వ్యాపించే సీజినల్ వ్యాధులు (డెంగీ, మలేరియా, చీకున్ గున్య) గురించి అవగాహనా కల్పించాలని తెలిపారు. దీనిలో భాగంగా ప్రతి ఇంటిలో దోమలు పెరిగే ప్రదేశాలు పూల కుండీలు, కూలర్స్, టైర్, ప్లాస్టిక్ డబ్బాలు, రోలు, సిమెంట్ తొట్టిలు మొదలైనటువంటి నీరు నిలువ వుండే వాటి గురించి అవగాహనా కల్పించి దోమల లార్వాను నిర్మూలిస్తున్నట్టు రవీందర్ రెడ్డి వివరించారు. అదేవిధంగా నీటిలో పెరిగే తోక పురుగులే దోమ పిల్లలని.. దోమలు నీటి పైనా గుడ్లు పెడతాయని గుడ్లు తోక పురుగు లుగా మారతూ తోక పురుగులు దోమలుగా మారుతయని వివరించారు. దోమల జీవితకా లం 28-30 రోజులే అని చెప్పారు. దోమలు వాటి జీవితకాలంలో 3000 గుడ్లు పెడతాయ న్నారు. ఇంటిలో, ఇంటి పరిసరాల నీటి నిల్వలలో పెరిగే దోమలే చాలా ప్రమాదకం మని అందుకోసం ప్రతి ఇంట్లో, ఇంటి పరిస రాలలో నీటి నిలువలు లేకుండా చేసి దోమలు పెరగకుండా చూసుకోవాలని సూచించారు. వారంలో ఒక రోజు డ్రై డే గా పాటించి, నీరు నిలువ ఉన్న పాత్రాలను శుభ్రంగా కడిగాల న్నారు. అదేవిధంగా దోమతెరలు, దోమలను పారదోలే రసాయనాలను వాడాలని తెలిపారు. నాగోలు డివిజన్‌లో దోమల బెడద ఉన్న ప్రాం తాలను గుర్తిస్తామని, తమ సిబ్బంది సకాలంలో చేరుకోకపోయినా తమ దష్టికి తెస్తే తప్పకుండా దోమలను అరికట్టేందుకు చర్యలు చేపడతా మని రవీందర్ రెడ్డి తెలిపారు.

రాష్ట్ర గట్కా చాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-బడంగ్‌పేట్



యువతకు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు వినోదం ధైర్యం కలుగుతుందని బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ గుర్రం గూడ గ్రామంలోని సంజీవని పార్కులో గట్కా అసోసి యేషన్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేలో ఇండియాలో భాగంగా మొదటి రాష్ట్ర గట్కా ఛాంపియన్షిప్ పోటీలను అందెల శ్రీరాములు యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పోటీలో పాల్గొన్న వారందరినీ ఆయన అభినందించారు. అలాగే ప్రతి తల్లిదండ్రులూ వారి పిల్లలకు ఇలాంటి శిక్షణ ఇప్పించాలని, దీని ద్వారా మానసికంగా, శారీరకంగా పిల్లలు దఢంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా ఈ గట్కా పోటీల్లో బాలికలు పాల్గొనడం ఎంతో హర్షించ దగ్గ విషయమన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో అమ్మాయిలకు సెల్ఫ్ డిఫెన్స్ అనేది చాలా ముఖ్యమని అందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని గట్కా అసోసియేషన్ వారికి తెలిపారు. అనంతరం గట్కా అసోసియేషన్ సభ్యులు శ్రీరాములు యాదవ్‌ను పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ దడిగ శంకర్, కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి, నాయకులు జక్కిడి మధుసూదన్ రెడ్డి, కొండ హేమంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మారుతి రెడ్డి, రావుల శివ, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ-బడంగ్‌పేట్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైనట్టు ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.మద్దిలేటి ఆరోపించారు. సోమవారం బడంగ్ పేట్ మున్సిపల్ సర్కిల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం బాలాపూర్ మండల ఏఐటీయూసీ మండల కార్యదర్శి మారపోయిన నరేందర్ అధ్యక్షతన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏం.మద్దిలేటి హాజరై మాట్లాడుతూ బడంగ్ పేట్, మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లు, జల్ పల్లి మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను గుర్తించడం లేద ని మండిపడ్డారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక రూపాల్లో ప్రభుత్వానికి విజ్ఞప్తులు ఇచ్చినప్పటికీ పట్టించు కోలేదని అవేదన వ్యక్తం చేశారు. ఏండ్ల తరబడి గ్రామ పంచాయతీ నుండి పనిచేస్తున్న కార్మికులను తక్షణమే పర్మెంటు చేయాలని, లేనియెడల రూ.26వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదే విధంగా ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని వారికి సెలవులు కల్పిం చాలని, చనిపోయిన కార్మికులకు ఇన్సూరెన్స్‌లో రూ.20 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, ఇండ్లు లేని కార్మికులకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యల పరిష్కారానికి మంగళవారం చేపట్టే చలో ఇందిరాపార్క్ కార్యక్రమంలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్మిక సంఘం నాయకులు ప్రవీణ్ బాల్ రాజ్, యాదయ్య ప్రమీల, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న అందెల శ్రీరాములు యాదవ్

నవతెలంగాణ-బడంగ్ పేట్



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని నాదర్ గుల్ లోని వివిధ డివిజన్లలో ఫలారం బండి, తొట్టెల ఊరేగింపులో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదా యాలకు ప్రతి రూపంగా ప్రజలు బోనాల పండుగ ఉత్స వాలను ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. యువత ఎంతో ఉత్సాహంగా జరుపు ఈ ఫలహారం బండి, తొట్టెలు ఉత్సవాలు నిర్వహించటం హర్ష నీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, బీజేపీ సీనియర్ నాయకులు ఏనుగు రామ్ రెడ్డి, సహకార బ్యాంకు డైరె క్టర్ తోట ప్రతాపరెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామ కృష్ణారెడ్డి, జిల్లా యువ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, సీనియర్ నాయకులు మంత్రి మహేష్,నాయకులు నర్సింగ్ యాదవ్, వంక మదు, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన తొట్టెల ఊరేగింపు సంబరాలు



నవతెలంగాణ-చంపాపేట్


కుర్మగూడ డివిజన్ మాదన్నపేట్ పరిధిలోని బోనాల ఉత్సవాలలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని దేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకు న్నానని తెలియజేశారు. అనంతరం భాగ్యనగర్ జిల్లా, మాదన్నపేట్ వాసుల ఆహ్వానం మేరకు పోచమ్మ తల్లిని దర్శనం చేసుకున్నారు శ్రీరాములు యాదవ్‌కు ఆలయ కమిటీ చైర్మెన్ టి. సుధీర్, సభ్యులు నాయకులతో కలిసి మెమెంటో అందజేస్తూ పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

నలుగురు ఆటో దొంగలు అరెస్ట్..

6 ఆటోలు స్వాధీనం..

నవతెలంగాణ-హాయత్ నగర్

ఆటోలను దొంగిలించిన నలుగురు వ్యక్తులను హాయత్ నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ సోమవారం మీడియాకు నిందితుల వివరాలు వెల్లడించారు. భువనగిరి జిల్లా సంస్థానారాయణపూర్ కొర్ర తండ గ్రామానికి చెందిన కొర్ర కిషన్ నాయక్ ప్రస్తుతం హాయత్ నగర్ లోని సాయి బాబా ఆలయం ఆవరణలో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతా నికి చెందిన సభావత్ లచు నాయక్ ప్రస్తుతం హాయత్ నగర్ లోని బంజారా కాలనీలో నివాసం ఉంటున్నాడు. భువనగిరి జిల్లా సంస్థానారాయణ పురం మర్రిబావి తండాకు చెందిన సభావత్ కిషన్ నాయక్ ప్రస్తుతం సింగరేణి కాలనీ సైదాబాద్ లో నివాసం ఉంటున్నాడు. అదే ప్రాంతానికి చెందిన కాట్రోతు బాలు నాయక్ ప్రస్తుతం బంజారా కాలనీలో నివాసం ఉంటున్నాడు. వారంతా కలిసి ఆటోలను దొంగిలించే వారు. ఫిర్యాదు స్వీకరించిన హాయత్ నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా నిందితులు దొరికారు. విచారణలో అసలు విషయం ఒప్పుకున్నారు. వారి వద్ద నుండి 6 ఆటోలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్టు ఇన్‌స్పెక్టర్ వెల్లడించారు.



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న మామిడిపల్లి గ్రామంలో బొడ్రాయి పండుగ ఉత్సవాలలో టీపీసీసీ కార్యదర్శి ఎల్మేటి అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే బడంగ్ పేట్‌లో మైసమ్మ, పోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, గట్టు బాలకష్ణ, శ్రీనివాస మహారాజు, విజయ్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, భాస్కర్, వంగేటి మధుసూదన్ రెడ్డి, అచ్చన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్ పేట్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com

ఎన్ఎన్‌సీ యూత్ ఆధ్వర్యంలో తొట్టెల ఊరేగింపు

● పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ కాలనీ, ఎంఆర్ఆర్ కాలనీ, ద్వారకాపురి కాలనీ, శ్రీలక్ష్మీ నరసింహ స్వామి కాలనీ, మీనాక్షి నగర్ కాలనీలో పోచమ్మ గుడి దగ్గర ఎన్ఎన్‌సీ యూత్ ఆధ్వర్యంలో చేపట్టిన తొట్టెల ఊరేగింపు ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. డీజే డాన్సులు, పోతురాజుల నృత్యాలు చూపరులను ఆటకుట్టుకున్నాయి. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకుడు మహేష్ గౌడ్, శంకర్, పంతులు సిద్ధు, అర్జున్, ఎన్ఎన్‌సీ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

చెట్టును ఢీ కొన్న కారు

● ఒకరి మృతి, నలుగురికి తీవ్ర గాయాలు



నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

కారు అదుపుతప్పి చెట్టుకు ఢీ కొట్టిన ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన శామీర్‌పేట మండలంలోని జినోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..నగరంలోని ఆర్‌సి పురంకు చెందిన రాజేశ్వర్‌రావు (64) కుటుంబ సభ్యులతో కలిసి సాంట్రో కారులో కొమరవెల్లి దేవాలయానికి వెళ్ళి తిరిగి వస్తుండగా సోమవారం ఉదయం 8గంటలకు శామీర్‌పేట మండలం తుర్కపల్లి రెవెన్యూ పరిధిలోని అచ్చాయిపల్లి చెక్ పోస్టు సమీపంలోకి రాగానే కారు రోడ్డుకు ఎడమ వైపున చెట్టును బలంగా ఢీ కొట్టింది. కారును డ్రైవ్ చేస్తున్న రాజేశ్వర్ రావు తో పాటు అతడి భార్య విజయ లక్ష్మి, కొడుకు ప్రవీణ్, కూతురు ప్రవళిక, అల్లుడు ప్రవీణ్‌కు బలమైన గాయాలయ్యాయి. వారందరినీ ఓజోన్ హాస్పిటల్‌లో చేర్పించేందుకు తరలిస్తుండగా రాజేశ్వర్‌రావు మార్గ మధ్యలోనే మృతిచెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరం



● కాంగ్రెస్ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్

నవతెలంగాణ-జవహర్ నగర్

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 7వ డివిజన్ బీజేఆర్‌నగర్ కాలనీకి చెందిన పలువురికి డివిజన్ నాయకులు మెట్టు వెంకన్న ఆధ్వర్యంలో వజ్రేష్ యాదవ్ తన నివాసంలో చెక్కులను అందజేశారు. కార్తీక్‌కు రూ.60వేలు, సునీత రూ.52,500, సత్తమ్మకు రూ.49వేలు, గంగాధర్‌కు రూ.18వేలు విలువ చేసే సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం అందజేశారు.

బాలిక బ్రెయిన్ డెడ్..అవయవాలు దానం



దీపిక (ఫైల్)

నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణానికి చెందిన కూర శ్రీనివాస్, సరిత దంపతులకు ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు ఉన్నాడు. రెండో కూతురు కూర దీపిక(16) నగరంలోని ఓ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ నెల 22న వాంతులు, ఫిట్స్ రావడంతో ఇంట్లోనే కుప్పకూలింది. వెంటనే కుటుంబ సభ్యులు నగరంలోని యశోద ఆస్పత్రిలో చేర్పించారు. బాలికను పరీక్షించిన వైద్యులు బ్రెయిన్ డెడ్ అయ్యిందని ఈనెల 25న తెలిపారు. దీంతో బాలిక తల్లిదండ్రులు పుట్టెడు దుఖంలోనూ బాలిక అవయవాలు దానం చేశారు. తన కూతురు మరణించినా పది మందికి ప్రాణదానం చేసిన బాలిక తల్లిదండ్రులను పలువురు సోషల్ మీడియా వేదికగా అభినందిస్తున్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-బోడుప్పల్

మోతుకూరు మండల పరిధిలోని ఆరెగూడేం గ్రామానికి చెందిన దేవర శ్రీశైలం మూడు నెలల క్రితం గుండెపోటుతో మరణించాడు. దీంతో ఆయన కుటుంబం ఆర్థిక పరిస్థితితులు బాగలేక ఆయన పిల్లలు చదువు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న చండీశ్వర కుర్మ సంఘం నాయకులు జోగు సోమయ్య, నోముల శ్రీనివాస్, మద్దూరి యాదగిరి ఆధ్వర్యంలో మృతుడి భార్య దేవర మమతకు రూ.41 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదరికంతో పిల్లలు చదువుకు దూరం కాకుడదని ఉన్నత చదువుల కోసం ఆర్థిక సాయం చేశామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో తమ సహకారం ఉంటుందని తెలిపారు. దాతలు, రాజకీయ నాయకులు మానవత దృకృథంతో పిల్లలను చదివించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, మనోజ్, రాజు, ఐలయ్య గోవింద్, కృష్ణమూర్తి, సాగర్, తదితరులున్నారు.

కిడ్నీ సమస్యతో యువకుడి మృతి



ఉదయ్ (ఫైల్)

నవతెలంగాణ-మేడ్చల్

కిడ్నీ సమస్యతో బాధపడుతూ రాజబొల్లారం గ్రామ పంచాయతీ ఉద్యోగి మృతి చెందిన సంఘటన పూడూరులో సోమవారం చోటు చేసుకుంది. స్థానికు లు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పూడూరు గ్రామానికి చెందిన ఉదయ్(28) రాజబొల్లారం గ్రామ పంచాయతీలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సమస్యకు చికిత్స తీసుకుంటున్నాడు. కాగా పరిస్థితి విషమించడంతో సోమవారం సూరారంలోని మల్లారెడ్డి ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ రఘు, మాజీ ఉప సర్పంచ్ యాటవెళ్లి గోపాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు పుట్నాల శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రవీందర్ రెడ్డి, సిబ్బంది, పలువురు గ్రామస్తులు మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

నేడు డయల్ యువర్ డీఎం : డిపో మేనేజర్



నవతెలంగాణ-బోడుప్పల్

ఆర్టీసీ చెంగిచెర్ల డిపో పరిధిలోని ప్రయాణికుల సమస్యల పరిష్కారానికి గాను డయల్ యువర్ డిపో మేనేజర్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే. కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో సోమవారం ఆమె మాట్లాడుతూ.. చెంగిచెర్ల డిపో పరిధిలో నడుస్తున్న ఆయా రూట్లలోని ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మంగళవారం సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు డిపో మేనేజర్ సెల్ నెంబర్ 7893088433 కు కాల్ చేయాలని కోరారు.

హకీంపేట డిపోలో డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-అల్వాల్

హకీంపేట ఆర్టీసీ డిపో పరిధిలో మంగళవారం డయల్ యువర్ డీఎం ప్రోగ్రాం మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల వరకు నిర్వహించనున్నట్టు డిపో మేనేజర్ భవ భూపతి సోమవారం తెలిపారు. డిపో పరిధిలోని శామీర్‌పేట, అల్వాల్ మండలాలతో పాటు కంటోన్మెంట్ ప్రాంతానికి సంబంధించి బొల్లారం పరిసర ప్రాంతాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీసు సేవలకు సంబంధించి 9959226144కు కాల్ చేసి ఫిర్యాదులు చేయాలని సూచించారు.

ఆవు, లేగ దూడలపై వీధి కుక్కల దాడి



నవతెలంగాణ-మేడ్చల్

ఆవు, లేగ దూడలపై వీధి కుక్కలు దాడి చేసిన ఘటన గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీకి చెందిన నరేందర్‌రెడ్డి అనే వ్యక్తికి చెందిన ఆవు,మూడు నెలల దూడ రోజు వారిగా గడ్డి మేయడానికి వెళ్లాయి. అటువైపుగా వచ్చిన పదుల సంఖ్యలో ఉన్న వీధి కుక్కలు ఒక్కసారిగా ఆవు, దూడపై చెవులు,గొంతు కొరికి తీవ్రంగా దాడి చేశాయి. కాగా ఇటీవలే 7వ వార్డు బాసిరేగడిలోని ఇద్దరి మహిళలపై సైతం వీధి కుక్కలు దాడి చేసినట్టుగా స్థానికులు తెలిపారు. మున్సిపాలిటీలో రోజురోజుకు వీధి కుక్కల దాడులు పెరుగుతున్నాయని వాపోయారు. వాటిని అరికట్టి గుండ్లపోచంపల్లి మున్సిపల్ ప్రజలను కాపా డాలని పలువురు కోరుతున్నారు. వీధి కుక్కల దాడులతో చిన్నపిల్లలు ఇంట్లో నుండి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మేల్కొని కుక్కల దాడుల నుంచి ప్రజలను కాపాడాలని చిన్నారుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

విజిబుల్ పోలీసింగ్‌కు ప్రాధాన్యం

● శాంతి భద్రతల పరిరక్షణలో మహిళా పోలీసుల భాగస్వామ్యం పెంచేందుకు ప్రత్యేక చర్యలు

● రాచకొండ సీపీ సుధీర్‌బాబు





నవతెలంగాణ-సిటీబ్యూరో

రాచకొండ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీపీ సుధీర్ బాబు కమిషనరేట్ పరిధిలో లివిజిబుల్ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇస్తూ నూతన పంథాలో శాంతి భద్రతల పరిరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. పోలీసులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తించాలని పదేపదే సూచిస్తుంటారు. ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువయ్యేలా, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా పని చేయాలని ఎప్పటికప్పుడు అధికారులకు దిశానిర్దేశం చేస్తుంటారు. రాచకొండ పరిధిలో శాంతి భద్రత పర్యవేక్షణలో తీసుకుంటున్న చర్యలపై సీపీ వివరించారు.

ప్రజల వద్దకే పోలీస్

సమాజంలో పోలీసులంటే కటువుగా ఉంటారనే భావన కొంత మందిలో ఉండేది. అయితే రాచకొండ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సీపీ సుధీర్‌బాబు అనతి కాలంలోనే పలు మార్పులను తీసుకొచ్చారు. ముఖ్యంగా ప్రజల వద్దకే పోలీసు అనే చందంగా సేవలను అందిస్తున్నామన్నారు. శాంతి భద్రత విషయంలో రాజీపడకుండా నిరంతరం అన్ని చర్యలు తీసుకుంటున్నారు. మహిళల భద్రత విషయంలో నిర్లక్ష్యం లేకుండా వెంటనే స్పందిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో సాంకేతికత వినియోగంతో పాటు విజిబుల్ పోలీసింగ్ అత్యంత కీలకం పాత్ర పోషిస్తుందని, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 'విజుబుల్ పోలీసింగ్, సత్వర స్పందన, సాంకేతికత వినియోగం' ఈ మూడింటికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అందుకే రాచకొండలో నేరతీవ్రత క్రమంగా తగ్గుతోందని కమిషనర్ సుధీర్ బాబు అంటున్నారు.



వ్యవస్థీకృత నేరాలను కూకటివేళ్లతో అణిచివేత

రాచకొండ కమిషనరేట్ పరిధిలో వ్యవస్థీకృత నేరాలను కూకటివేళ్లతో అణిచివేసేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా మాదకద్రవ్యాల సరఫరా, వినియోగం, కల్తీదందాలు, బ్రోతల్ హౌజ్‌లు, గ్యాంబ్లింగ్, భూ కబ్జాలకు పాల్పడేవారితోపాటు పాత నేరస్తులు, అంతర్రాష్ట్ర ముఠాల ఆగడాలు, ఆర్గనైజ్ క్రైంలను నియంత్రించేందుకు సీపీ ప్రత్యేక దృష్టి సారించారు.

ఉదయం, సాయంత్రం సైకిల్‌తో పెట్రోలింగ్

చిన్నచిన్న గల్లీలో కొందరు యువకులు గ్యాంగ్‌లుగా కూర్చొని రాత్రి సమయాల్లో మద్యం సేవించడం, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నా బయటకు రావడం లేదు. అసలు అక్కడ ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటి తరుణంలో రాహదారులు, కాలనీలేకాకుండా చిన్నచిన్న బస్తీలు, గల్లీల్లో సైతం నేరాలను అరికట్టేవిధంగా సైకిల్‌పై పెట్రోలింగ్‌కు సీపీ ఆదేశించారు. ప్రతీ ఏరియాలోనూ బ్లూకోల్ట్స్, పెట్రోకార్‌తోపాటు సైకిల్ పెట్రోలింగ్‌ను బలోపేతం చేశారు. గతంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసిన అనుభవంతో రాచకొండ పరిధిలోని అన్ని ప్రాంతాల మీద సంపూర్ణ అవగాహన ఉంది. ఈ సందర్భంగా సీపీ ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. బాధితుల వద్దకు వీలైనంత తక్కువ సమయంలో పోలీసులు చేరుకునేలా సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పోలీసు సిబ్బంది అన్ని ఏరియాల్లో, ప్రతి వీధిలోనూ పెట్రోలింగ్ చేయాలని ఆదేశాలు జారీ చేశామని ఈ సందర్భంగా సీపీ తెలిపారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్‌తో పాటు సైకిళ్ళ ద్వారా పెట్రోలింగ్ చేయడంతో క్షేత్రస్థాయిలో నేరాలను అరికట్టువచ్చన్నారు. ఇప్పటికే కమిషనరేట్ పరిధిలోని ప్రతీ పోలీసు స్టేషన్‌కు 3-5 సైకిళ్లను పంపిణీ చేశామని, శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళల్లో స్థానిక ఠాణా సిబ్బంది ఆయా ప్రాంతాల్లో సైకిళ్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

శాంతి భద్రత పరిరక్షణలో మహిళా పోలీసుల భాగస్వామ్యం..

రాచకొండ కమిషనరేట్ పరిధిలో అధిక సంఖ్యలో మహిళా సిబ్బంది పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వ చొరవతో, మహిళలు కూడా అధిక సంఖ్యలో పోలీసు శాఖలో చేరుతున్నారని సీపీ తెలిపారు. ప్రతి రిక్రూట్మెంట్ లోను ఉత్సాహంగా పాల్గొంటున్నారని కమిషనర్ తెలిపారు. రాచకొండ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రత్యేక షి టీమ్స్ ద్వారా సమాజంలో స్త్రీలకు ఎదురయ్యే వేధింపుల నుండి రక్షణ కల్పిస్తున్నామని మరియు మహిళలు, చిన్నారులు, వద్ధుల పట్ల నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంలో మహిళా పోలీసుల భాగస్వామ్యాన్ని మరింత పెంచామన్నారు. క్షేత్ర స్థాయిలో విధుల నిర్వహణలో మహిళా సిబ్బందికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. మహిళా సిబ్బంది కూడా ఉత్సాహంగా బ్లూ కోల్ట్స్, పెట్రోల్ కార్ విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

డ్రగ్స్‌పై ఉక్కుపాదం.... ప్రజలకు సత్వర న్యాయం..

ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు అహర్నిశలూ పని చేస్తున్నామని, ప్రజా సమస్యలు త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తామని సీపీ తెలిపారు. డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం మీద ఉక్కుపాదం మోపుతామని, డ్రగ్స్ సరఫరా చేసే పలు అంతర్రాష్ట్ర ముఠాలను అరెస్టు చేసి కఠిన చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసినట్టు వివరించారు. యువత మత్తు పదార్థాల బారిన పడకుండా పలు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, ప్రజలలో సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. రాచకొంద పరిధిలో నేరాలను అరికట్టడం కోసం అందరితో కలిసికట్టుగా పనిచేస్తామని, పోలీస్ సిబ్బంది సంక్షేమంపై కూడా దష్టిసారిస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యంతోపాటు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి నేరాలను అదుపు చేయాలని పిలుపునిచ్చారు.

బోనాల ఉత్సవాలు ఐక్యతకు ప్రతీక

● కార్పొరేటర్ రావుల శేషగిరి

● ఉమాదేవినగర్‌లో ఘనంగా బోనాల వేడుకలు, ఫలహారం బండి ఊరేగింపు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఆషాడమాస బోనాల ఉత్సవాలు ఐక్యతకు ప్రతీక అని,తెలంగాణ ప్రజలు ఎంతో ఇష్టదైవంగా భావించే పండగ ఈ బోనాల వేడుకలని గాజులరామారం డివిజన్ కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. బోనాల పండగ పురస్కరించుకొని డివిజన్ పరిధి ఉమాదేవినగర్‌లోని శ్రీశ్రీశ్రీ పోచమ్మ, ఎల్లమ్మ తల్లి ఆలయంలో స్థానిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు, ఫలహారం బండి ఊరేగింపు వేడుకలకు ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ హిందువులకు అత్యంత పవిత్రవంతంగా ఈ వేడుకలను ఎంతో భక్తి శ్రద్ధలతో అమ్మవారి ఆలయాలను అలంకరించి మహిళలు నెత్తిన బోనం ఎత్తుకొని దేవతామూర్తులకు మొక్కులు చెల్లించుకుంటారన్నారు. పోతరాజుల విన్యాసాలు శివ సత్తుల లయబద్ధమైన ఆటలతో అడుగడుగున అమ్మవారి ఆలయాల్లో కొనసాగింది. భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించుకునే బోనాలు వేడుకలను సోదర భావంతో శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని సూచించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు డి.విజయ రామి రెడ్డి, అడ్వకేట్ ఎస్.కమలాకర్, సీనియర్ పెద్దబాల్ అంజన్ గౌడ్, సంఘ సేవకులు ఉప్పల రమేష్ గుప్తా, ఉషోదయ కాలనీ అధ్యక్షులు పీరారెడ్డి అమ్మవార్లను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం, ఆలయ కమిటీ సభ్యులు పి.సమ్మయ్య యాదవ్, కే.కరుణాకర్ రాజు కృష్ణమూర్తి గుప్తా, పి.రాములు గౌడ్, అశోక్ చారి, బాజారావు, నగేష్, కండక్టర్ శంకర్, రాము, యూత్ సభ్యులు శ్రీనివాస్ యాదవ్, మోక్లా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పటేల్ కుంట పార్క్ నిర్వహణను గాలికొదిలేసిన జీహెచ్ఎంసీ అధికారులు



● ఊడి పోయి నేలకొరిగిన ఓపెన్ జిమ్ పరికరాలు

● మరమ్మతులు చేయించాలన్న కార్పొరేటర్ ఆదేశాలు బేఖాతర్

● క్రమంగా ఓపెన్ జిమ్ పరికరాల నిర్వహణ చేపట్టాలని కోరుతున్న వాకర్స్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి సర్కిల్ పరిధి, వివేకానంద నగర్ డివిజన్ లోని పటేల్ కుంట (హుడా) పార్క్‌లో స్థానిక ఎమ్మెల్యే అరెకేపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావులు ప్రజల సౌకర్యార్థం ఓపెన్ జిమ్ ప్రారంభించారు. అయితే జిమ్ పరికరాల నిర్వహణ చూడాల్సిన అధికారులు మాత్రం వాటి నిర్వహణ గాలి కొదిలేసి, పరికరాలు ఊగి ఊగి ఊడి వినియోగదారులు కింద పడిపోయి గాయాల పాలయ్యేదాక చేశారు. ఓపెన్ జిమ్ పరికరాలు పూర్తిగా విరిగిపోయి కింద పడిపోయే వరకు పట్టించుకోని జీహెచ్ఎంసీ అధికారులు.. పార్క్ పరిసర ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆరోగ్య పరిరక్షణకై, ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా వాకింగ్, యోగా లతో పాటు, ఓపెన్ జిమ్‌లో వ్యాయామం చేసుకోవడానికి, పిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషుల వందల సంఖ్యలో పార్క్‌కు వచ్చి వ్యాయామం చేసుకుంటూ ఉంటారు. ఈ క్రమంలో ఓపెన్ జిమ్‌లోని ఓ వ్యాయామ పరికరాలు, మరమ్మత్తుకు నోచుకోక నెలలు గడుస్తుంది. దీని పై పలువురు ఫిర్యాదు చేసినప్పటికీ పెడ చెవిన పెట్టిన అధికారులు, మరమ్మత్తు చేయకపోవడంతో.. అందులోని ఓ వ్యాయామ పరికరం పూర్తిగా ఊడి పోయి నేలకొరిగింది.

ఓపెన్ జిమ్ నిర్వహణ గాలి కొదిలేయడంతో పరికరాలతో వ్యాయామం చేయాలంటే ప్రజలు భయపడుతున్నారు. గత నెలలో పార్క్‌లో పెండింగ్ పనుల అభివృద్ధికై కార్పొరేటర్ రోజా దేవి, అధికారులతో కలిసి పర్యటించారు. పార్క్‌లో ఉన్న పెండింగ్ పనులను, ఓపెన్ జిమ్ పరికరాల మరమ్మతులు చేయించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, మరమ్మతులు చేయకపోవడంతో.. సోమవారం ఓపెన్ జిమ్ పరికరం ఊడి పోయి నేలకొరిగింది. కాబట్టి ఇకనైనా హుడా పార్క్‌లో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, జిమ్ పరికరాల మరమ్మత్తులు పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వాకర్స్, కోరుతున్నారు.



కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కార్మికులకు అన్యాయం జరిగితే సహించబోమని, వారి న్యాయమైన హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతానని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ అన్నారు. ఉపాధి కోల్పోయిన కార్మికులకు కంపెనీ యజమాన్యం నుంచి శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిసింగ్ పరిహారం ఇప్పించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని దుండిగల్ మున్సిపల్ పరిధిలోనీ ఇండస్ట్రీ ఏరియా 'మాస్క్ ఎంటర్ ప్రైజెస్' కంపెనీలో నవీన్ కుమార్ రెడ్డి, రవి, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాలుగా పని పనిచేస్తున్నారు. యజ మాన్యం వారిద్దరిని చెప్పకుండా డ్యూటీలో నుంచి తీసివేసింది. కార్మికులకు రావలసిన వేతనం ఇవ్వకుండా... నిర్లక్ష్యం చేస్తూ వెళ్లినప్పుడల్లా ఉత్త చేతులతోనే పంపించింది. కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే తమకు న్యాయం చేస్తారో అని తోటి కార్మికుల ద్వారా తెలుసుకొని..రవి సింగ్ ఆఫీస్‌కు వచ్చి వారికి జరిగిన అన్యాయం గురించి చెప్పుకున్నారు. వెంటనే స్పందించిన రవిసింగ్ హుటాహుటిన, మాస్క్ ఎంటర్ ప్రైజెస్, కంపెనీ దగ్గరికి వెళ్లి యజమాన్యంతో కార్మికులకు రావలసిన వేతనం గురించి పలుమార్లు చర్చించారు. కార్మికుల ఇద్దరికీ రావాల్సిన వేతనం నవీన్ కుమార్ రెడ్డికి రూ.1,14,000 వేలు, రవికి రూ .48,000 వేలను ఇప్పించడం జరిగింది. తమకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి సింగ్‌కు వారు, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి పోలీసుల సైకిల్ సవారీ

● ప్రజలతో మమేకం కావడమే లక్ష్యం

● మేడిపల్లి సీఐ అర్.గోవింద్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

నిత్యం ప్రజలతో మమేకమై ప్రజలకు రక్షణ కల్పించడమే పోలీసుల లక్ష్యమని మేడిపల్లి సీఐ ఆర్.గోవింద్ రెడ్డి అన్నారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు అదేశాల మేరకు ప్రజలతో పూర్తి స్థాయిలో మమేకం కావడానికి సైకిల్ పై గస్తీ తిరగాలనే ఆదేశాల మేరకు సీఐ ఆధ్వర్యంలో సోమవారం మేడిపల్లి పోలీసులు సైకిల్‌పై గస్తీ తిరిగారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సైకిల్‌పై గస్తీ కాయడం వలన ఎక్కువ సేపు తిరగడానికి వీలుంటుందని, అదే సమయంలో శారీరక వ్యాయామం కూడా ఉంటుందని తెలిపారు.

పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం



● సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో బండి రమేష్, జీవీఆర్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ఓ వరం బండి రమేష్, జీవీఆర్, అని అన్నారు. కూకట్‌పల్లి నియోజక వర్గానికి చెందిన కొత్తగొల్ల రమేష్ కిడ్నీ స్టోన్ సర్జరీ ఏంగిల్ విల్స్ హాస్పిటల్స్ జరిగింది. మూసాపేటలో, కూకట్‌పల్లి నియోజక వర్గం, కూకట్‌పల్లి డివిజన్ నివాసి, 74 సంవత్సరాల వయసు గల వేశ్నో సోహన్ దాస్‌కు పక్షవాతం రావడంతో.. కూకట్‌పల్లిలోని రాందేవ్ హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్నారు. చికిత్స అనంతరం కొత్తగొల్ల రమేష్, సోహన్ దాస్ కుమారుడు రాము కూకట్‌పల్లిలోని గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కార్యాలయంలో జీవీఆర్‌ను కలిసి, వారి సమస్యల్ని వివరించారు. కూకట్‌పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ద్వారా, ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు జీవీఆర్ చేయించారు. బండి రమేష్ సహకారంతో కొత్తగొల్ల రమేష్‌కు రూ.30 వేలు , సోహన్ దాస్‌కు రూ. 12 వేలు మంజూరు అయ్యాయి. సంబందిత చెక్కులను జీవీఆర్ కార్యాలయంలో, బండి రమేష్ చేతుల మీదుగా.. జీవీఆర్‌తో కలిసి కొత్తగోల్ల రమేష్, వేశ్నో రాములకు చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, కూకట్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మేకల రమేష్, ఫణి కుమార్, వాసు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బండి రమేష్ గొట్టుముక్కల వెంకటేశ్వర రావులు కృతజ్ఞతలు తెలియజేశారు.

కక్షలతో ఇరువర్గాల పరస్పర దాడులు

నవతెలంగాణ-హైదరాబాద్ డెస్క్

పరస్పర కక్షలతో ఇరువర్గాలు కత్తితో దాడి చేసుకున్న ఘటన శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆద్రాస్‌పల్లి గ్రామంలో ఆదివారం రాత్రి సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... మూడుచింతలపల్లి మండల పరిధిలోని ఆద్రాస్ పల్లి గ్రామంలో జీడి మహేష్ అతడి బామ్మర్ది జూపల్లి మహేష్, జూపల్లి నాగరాజు, జీడి మల్లేష్, జీడి నరసింహ, జీడి బాబులు పరస్పర కక్షలతో గొడవపడి కత్తితో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో జీడి నరసింహ చేతికి గాయాలయ్యాయి. అలాగే జీడీ మహేష్‌కు చాతి భాగంలో, జూపల్లి మహేష్‌కు మొహంపై గాయాలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



చార్మినార్ ముత్యాలమ్మ ఆలయం వద్ద   నవతెలంగాణ చాంద్రాయణగుట్ట

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com



నల్లకుంట డివిజన్ నరసింహ బస్తీలో ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాలలో భాగంగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ సీనియర్ నాయకులు ధనుంజయ, జీవన్ గౌడ్, తదితర నాయకులు

నవతెలంగాణ-అంబర్‌పేట

'గొర్రెల కాపరులకు ఎన్సీడీసీ లోన్ల బకాయిలను మాఫీ చేయాలి'

- గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల కాపరులకు ఇచ్చిన ఎన్సీడీసీ లోన్ల బకాయిలను మాఫీ చేయాలని గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్ డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీహరి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్‌లో కచ్చితంగా గొల్ల కురుమలకు అవకాశం కల్పించాలని, రాష్ట్ర, జిల్లా నామినేటెడ్ పదవుల్లో జనాభా ప్రాతిపదికన అవకాశం కల్పించాలని, రూ.10 వేల కోట్లతో యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గొర్రెల కాపరులకు జీవాల మేత, వైద్యం, షెడ్లు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాలని, జీవాలకు, జీవాల కాపరులకు పూర్తి ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, గొర్రెలు, మేకలకు ఇతర జీవాల వల్ల కలిగే ప్రాణ హానీలకు ప్రభుత్వమే తగిన నష్టపరిహారం చెల్లించాలని, ఆగస్టు 2వ తేదీలోగా యాదవులు, కురుమలకు ఎలాంటి అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తారో, గొర్రెల కాపరులకు రూ.2 లక్షల నగదు బదిలీ ఎప్పటిలోగా అందిసారో శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో సీఎం ఎ.రేవంత్ రెడ్డి తెలియపరచాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టి ప్రజాస్వామ్య యుతంగా కార్యక్రమాలు చేపడతామని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఎండగడతామని, ఈ ఆగస్టు 15వ తేదీలోగా ప్రభుత్వం స్పందించకపోతే నగరంలో 'మంద బాట' కార్యక్రమాలను చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, ఉపాధ్యక్షులు గుండబోయిన అయోధ్య యాదవ్, కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పాత్కుల వెంకటేష్ యాదవ్, పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సలేంద్ర రాములు యాదవ్, మెదక్ జిల్లా అధ్యక్షులు వి.దేవరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

- 31న చలో - హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి : ఏఐటీయూసీ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

గౌరవ ముఖ్యమంత్రి.. హరే రామ హరే కృష్ణ సంస్థ ప్రతినిధులతో చర్చించి, సెంట్రలైజ్డ్ కిచెన్ విధానంతో కొడం గల్ ప్రాంతంలో పైలెట్ ప్రాజెక్టుగా విధ్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తామని చెప్పడం వల్ల, రాష్ట్రంలో పాఠశాల వంట కార్మికుల జీవితాలపై దెబ్బ కొట్టేందుకు సిద్ధమైనట్లుగా ఉందని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూని యన్ (ఏఐటీయుసీ అనుబంధ), రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ ఓ ప్రకటనలో మండిపడ్డారు. 22 సంవత్సరాలుగా ఈ పథకం ద్వారా వంటలు చేస్తూ, విద్యార్థులకు స్వంత డబ్బులు పెట్టి, పాఠశాలలో వంటలు చేస్తూ, వంట బిల్లులు వచ్చినప్పుడు తీసుకుని, నాణ్యమైన భోజనం అందిస్తూ, అనేక ప్రభుత్వాలు వచ్చినా ప్రయి వేటించకుండా చూస్తూ, కార్మికులకు న్యాయం చేయాలని చూశారు. కానీ ఏరి కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం కార్మికులకు పెంచుతామన్న వేతనాల విషయంలో ఆలోచించ కుండా, హరేరామ హరేకృష్ణ ఫౌండేషన్ ద్వారా వంటలు చేయడానికి ప్రయత్నించడం చాలా అన్యాయమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఈ విషయంపై వెంటనే స్పందించి, రాష్ట్రంలో ఉన్న 54000, వంట కార్మికులు, వారి కుటుంబాలను ,రోడ్డు న పడకుండా పునరాలోచన చేయాలని కోరారు. పాఠశాల వంట కార్మికులు చేసిన అనేక పోరాటాలలో ప్రస్తుతం ఉన్న మంత్రులు, స్వయంగా రేవంత్ రెడ్డి కూడా పాల్గొని సంఘీభావం తెలపడమేకాకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే రాష్ట్రంలో ఒక్క వంట కార్మికులకి అన్యాయం చేయం ఎవ్వరినీ తొలగించకుండా జీవో కూడా తీసుకు వస్తామని చెప్పి, వేతనం కూడా రూ.10వేలు అందిస్తామని చెప్పారు. ఆ విషయాన్ని మరిచిపోకూడదన్నారు. అన్నివర్గాలకు అన్యాయం చేస్తేనే గత ప్రభుత్వం కూలిపోయిందన్నారు. ఈ విషయం పై వంట కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు, ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

'అకారణంగా దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి'



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బోనాల ఉత్సవాల సందర్భంగా ముస్లింజంగ్ పూల్ వంతెన వద్ద ఉన్న చారిత్రాత్మక భూలక్ష్మీ దేవాలయం చైర్మెన్ వై.బాబుగురు ఆధ్వర్యంలో అమ్మవారి ఘటాన్ని ఊరేగింపు సందర్భంగా షాహినాథ్ గంజ్ ఎస్సై రాజేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ నరేశ్ చౌహాన్లు తనపై ఆకారణంగా లాఠీలతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారని వారిపై విచారణ చేపట్టి నగర పోలీసు కమిషనర్ శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బాబుగురు తెలిపారు. సోమవారం ఆలయం వద్ద వై బాబుగురు, కార్పొరేటర్ లాల్ సింగ్, బీజేపీ నాయకులు గోవింద్ రాఠీ, శ్రీరాం వ్యాస్, జిఘ్నేశ్ జోషి, మాజీ కార్పొరేటర్ మెట్టు వైకుంఠంలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా బాబుగురు మాట్లాడుతూ.. 1972 నుంచి బోనాల ఉత్సవాల సందర్భంగా అమ్మవారి ఊరేగిం పునకు అధికారికంగా పోలీసు పర్మిషన్‌తో నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సోమవారం అర్ధరాత్రి ప్రాంతంలో ఊరేగింపు కొనసాగుతుండగా షాహినాథంజ్ పోలీస్ స్టేషన్ ఎస్సై రాజేశ్వర్ రెడ్డి, కానిస్టేబుల్ నరేశ్ చౌహాన్లు ఊరేగిం పును నిలుపుదల చేసి తనతో వాగ్వివాదానికి దిగారని ఆరోపించారు. అంతటితో ఆగకుండా తనపై లాఠీలతో కాళ్ళు, చేతులకు గాయాలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశా రు. ఈ విషయమై నగర పోలీసు కమిషనర్, రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

వృద్ధురాలిని అనాథాశ్రమానికి తరలింపు



నవతెలంగాణ-ముషీరాబాద్

బాగోగులు చూసుకోవడానికి ఎవరూ లేని అనాథ వృద్ధు రాలిని అనాథాశ్రమానికి తరలించిన చిక్కడపల్లి పోలీసులు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సీతయ్య తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్ నుంచి వలస వచ్చి హిమాయత్ నగర్ ఫెయిర్ వ్యూ ప్లాజా దగ్గరలో నివాసముండే సుమారు 70 సంవత్సరాల వయసుగల వృద్ధురాలైన ఎరమల్లి బాలమ్మ అనే మహిళకు అనే స్త్రీ బాగోగులు చూసు కోవడానికి కుటుంబీకులు, సన్నిహితులు గాని ఎవరూ లేక పోవడంతో ఆమె రోజువారి మనుగడ గురించి తీవ్ర ఆందోళన చెందుతున్న విషయం తెలుసుకున్న చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ ఏరుకొండ సీతయ్య పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి భోజనం చేయించి ఆమె వివరాలు అడిగి తెలుసుకొనగా ఆమెకు కొడుకులు పిల్లలు ఎవరూ లేరని అలాగే ఆమె భర్త మరణించడంతో ఒంటరిగా బయట జీవిస్తూ ఉందని చెప్పడంతో ఆమెకు పాదరక్షలు ఇప్పించి ఘట్కేసర్‌లో గల లహరి ఓల్డ్ ఏజ్ హోమ్ కు తరలించారు.

'ప్రభుత్వ ఆమోదిత కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80 శాతం రాయితీ'

- రాష్ట్ర వ్యాప్తంగా ఆన్‌లైన్ దరఖాస్తులకు ఆహ్వానం
- నేషనల్ సిల్క్ అకాడమీ కో-ఆర్డినేటర్ సాయి శ్రీమన్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

భారత ప్రభుత్వ ఆమోదిత కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులకు 80 శాతం రాయితీతో ఆన్ లైన్ శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నేషనల్ సిల్క్ అకాడమీ హైదరాబాద్ కో-ఆర్డినేటర్ సాయి శ్రీమన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ ప్రోగ్రామ్ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోందన్నారు.కంప్యూటర్ సాఫ్ట్ వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చునని, డిప్లొమా ఇన్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొమా ఇన్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ప్రోగ్రాం ఇన్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ లతో పాటు 100కి పైగా లేటెస్ట్ సాఫ్ట్ వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, బిజినెస్ అనలిటిక్స్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్‌ఫోర్స్, జావా, ఒరాకిల్, కంప్యూటర్ ఫోరెన్సిక్స్, ప్రోగ్రామింగ్, డీప్ లెర్నింగ్, ఏడబ్ల్యూఎస్ సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బీ, గేమ్ డెవలపింగ్, బిజినెస్ ఇంటెలిజెన్స్, మినిటాబ్, లైనక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, ఎజైల్, నెట్వర్క్, సెక్యూరిటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వెబ్ డిజైన్, సోషల్ మీడియా మార్కెంగ్, డిజిటల్ మార్కెటింగ్ లాంటి తదితర 100కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కోర్సులు ఉన్నాయని తెలిపారు.ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో శిక్షణ అందించబడుతుందని, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారని, విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందుకుంటారన్నారు.కోర్సు వ్యవధి 2 నెలల నుండి ఆరు నెలలు వరకు ఉంటుందని, వివిధ సాఫ్ట్ వేర్ సబ్జెక్టుతో ఇన్ డెప్త్ నాల్డెజ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తుందని, ఈ ప్రోగ్రామ్ ప్రత్యేకత వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఓబీసీ, మైనార్టీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు, మాజీ సైనికులు వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80 శాతం ఫీజు తగ్గింపునకు అర్హులన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు www.nationalskillacademy.in లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చునని, మరిన్ని వివరాలకు 9505800050, 9505800047 ఫోన్ నెంబర్లలో సంప్రదించగలరని ఆయన కోరారు.

ప్రమాదకరంగా ప్రచార ఫ్లెక్సీలు

- మూలమలుపు వద్ద వెలిసిన భారీ హోర్డింగ్‌లు
- ఫ్లెక్సీలతో సామాన్య ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు
- భక్తి తక్కువ.. ప్రచార ఆర్భాటాలు ఎక్కువ
- కనీసం కన్నెత్తి చూడని జీహెచ్ఎంసీ అధికారులు









నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో ఏదైనా పండగ వచ్చిందంటే చాలు ప్రజాప్రతినిధులు లీడర్లు తమ ఇష్టానుసారంగా నిలువెత్తు ఫ్లెక్సీలు హోర్డింగులతో రోడ్లు బస్తీలు మూల మలుపు ప్రధాన రహదారులు అంటూ ఏదీ చూడకుండా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. తాము చేసే హంగు ఆర్భాటాలను ప్రజలకు నాయకు లకు తెలియజేయాలని ఉత్సాహంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు కానీ వాటి వల్ల వచ్చే ప్రమాదాలు పసిగట్టలేకపోతున్నారు. మూల మలుపుల వద్ద ఏర్పాటు చేస్తున్న భారీ ఫ్లెక్సీలతో వచ్చి పోయే వాహనాలు కనిపించక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కొన్ని చోట్ల గాలి వర్షానికి ఫ్లెక్సీలు తెగిపోయి వేలాడడంతో వాహనదారులకు ప్రాణ సంకటనగా మారుతున్నాయి. ఇవి కేవలం పండగ రోజు మాత్రమే అనుకుంటే పొరపడినట్టే పండగలు ముగిసి వారాలు గడిచిన కనీసం అటువైపు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారు చూడారు. జీహెచ్ఎంసీ అధికారులు కనీసం పట్టించుకోరు.

ప్రధాన రహదారులపై భారీ ఫ్లెక్సీలతో ఇక్కట్లు

నియోజకవర్గంలో చిన్న పెద్ద పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్క నాయకుడు తమ ఉనికి చాటుకోవడానికి కొంతమంది భక్తితో భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నం చేస్తుంటారు. కొన్నిచోట్ల ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన కేవలం నామ మాత్రమే అవి ఎక్కువ సంఖ్యలో ప్రమాదకరంగానే ఫ్లెక్సీలు హోర్డింగులు దర్శనమిస్తున్నాయి. నియోజకవర్గంలో భారీ స్టీల్ బ్రిడ్జి కింద ఆర్టీసీ క్రాస్ రోడ్ ప్రాంతంలో మూలమలుపుల వద్ద భారీగా పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ ఫ్లెక్సీల వలన మూలమలుపు కావడంతో ద్విచక్ర వాహనదారులు కార్లు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్నిసార్లు భారీ ఫ్లెక్సీల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రజా సమస్య లు పరిష్కరించాల్సిన ప్రజాప్రతినిధులు నాయకులు ఆ సమస్యలను పరిష్కరించకపోగా పండగ శుభాకాంక్షలు తెలుపుతూ సామాన్య ప్రజలకు నానా ఇబ్బందులు తెచ్చి పెడుతు న్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఎప్పటిక ప్పుడు ప్రమాదకరంగా ఉన్న ఫ్లెక్సీలు హోర్డిం గ్‌లను తొలగించాల్సింది పోయి కనీసం అటు వైపు కన్నెత్తి చూడకపోవడంతో నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఏదైనా సమస్య వస్తే ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లి ఆ సమస్య పరిష్కారానికి విన్నవించుకుంటారు ప్రజలు ఇక్కడ సమస్య ప్రజాప్రతినిధులు ఇవ్వ డంతో ఎవరికి చెప్పాలో తెలియక సామాన్య ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు.

అలాగే రాంనగర్ చౌరస్తాలో భారీ లైట్ సెట్టింగ్ ఏర్పాటు చేశారు. అయితే ఏర్పాటు చేస్తున్నప్పుడు కేవలం క్రేన్ ఉపయోగించారు. ఇతర జాగ్రత్తలు వహించకపోవడంతో ఏర్పాటు సమయంలో, లేదా ఆ తర్వాత అది కూలితే పరిస్థితి ఏంటని పలువురు వాహనదారులు ప్రశ్నిస్తున్నారు.

భక్తి తక్కువ.. ప్రచార ఆర్భాటాలు ఎక్కువ..

బోనాల పండుగ వచ్చిందంటే చాలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు చేస్తూ బోనాలు సమర్పించుకుంటారు. సామాన్య ప్రజలు అదే ప్రజాప్రతినిధులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ ఆర్భాటాలను చూపిస్తుం టారు. అమ్మవారి భక్తి దేవుడెరుగు వారి ప్రచార ఆర్భాటాలతోనే సమస్య అమ్మవారి ఫలహారం బండ్ల ఊరేగింపులో భారీ స్థాయిలో లైటింగ్ లు భారీ వాహనాలతో ప్రధాన రహదారులను పూర్తిగా మూసివేస్తారు. దీని ద్వారా గంటల తరబడి సామాన్య ప్రజలు ట్రాఫిక్‌లో ఇరుకో వాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో కూడా జనం రోడ్లపై కిక్కిరిసి ఉండడంతో వాహనాలు కదలలేని పరిస్థిత దీనిపై పోలీసులు చొరవ తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఊరేగింపులు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఖాళీ ప్రదేశాల్లో ఫ్లెక్సీలు హోర్డింగులు ఏర్పాటు చేయాలి. వాహనదారులకు ఇబ్బందులు లేకుండా కాస్త జాగ్రత్తగా రోడ్డుకు మధ్యలో కాకుండా పక్కన ఏర్పాటు చేసుకోవాలి. సాధ్యమైనంత తక్కువ మోతాదులో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకొని తమ అభిమాన నాయకులకు శుభాకాంక్షలు తెలుపుకోవాలి. ప్రకృతి పరమైన అందాలతో వెల్కమ్ బోర్డులు ఏర్పాటు చేయాలి. జనాభా ఎక్కువగా ప్రయాణించు రహదారులలో వాహనదారులకు ఇబ్బందులు లేకుండా పోలీసులు చొరవ తీసుకోవాలి. హంగు ఆర్భాటాలతో కాకుండా భక్తిశ్రద్ధలతో అమ్మవారి పూజలు నిర్వహించి తెలంగాణ సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబింబించే విధంగా పండగలు నిర్వహించాలి

ఉద్యోగులకు సమన్యాయం జరిగే విధంగా బదిలీలు చేపట్టాలి

- తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్



నవతెలంగాణ-ముషీరాబాద్

వ్యవసాయ రంగ ఉద్యోగులకు సమన్యాయం జరిగే విధంగా బదిలీలు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైద్యనాథ్ ప్రధాన కార్యదర్శి కృపాకర్ అన్నారు. సోమవారం తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ మాట్లాడుతూ. దీర్ఘకాలికంగా వేచి చూస్తున్నటువంటి ఉద్యోగుల బదిలీలను వెంటనే చేపట్టాలని జీవో ఎంఎస్ నెంబర్ 80 ప్రకారం నిష్పక్షపాతంగా బదిలీలు చేపట్టాలని కోరారు. దీర్ఘకాలికంగా మండలాల్లో పని చేస్తూ బదిలీల కోసం మండల వ్యవసాయ అధికారులు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎదురుచూస్తున్నారని అందరికీ ఆమోదయోగ్యంగా ఉండే విధంగా బదిలీలు నిర్వహించాలని ఉద్యోగం చేస్తున్న భార్యాభర్తలకు, వికలాంగులకు, దీర్ఘకాలికంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగులకు, పదవీ విరమణకు దగ్గర్లో ఉన్న ఉద్యోగులకు, దీర్ఘకాలికంగా ఒకే చోట పని చేస్తున్న ఉద్యోగులకు సమన్యాయం జరిగే విధంగా బదిలీలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టబడిన రుణమాఫీ రైతు భరోసా రైతు భీమా పంటల నమోదు వంటి ప్రాధాన్య కార్యక్రమాలను రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు కష్టపడి రైతులకు సేవ చేస్తున్నారని బదిలీలు చేపట్టినట్లయితే ఇంకా ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా రైతులకు మరింత సేవ చేసే విధంగా వ్యవసాయ శాఖ ద్వారా అధికారులు మరింత సేవలను అందించే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ కృపాకర్ రెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలకు చెందిన జిల్లా అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి ముఖేశ్ గౌడ్



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి, అనునిత్యం ప్రజా సంక్షేమం కోరిన నేత దివంగత మాజీ మంత్రి ఎం.ముఖేశ్ గౌడ్ నేడు మన మధ్య లేకపోవడం అత్యంత బాధకరమైన విషయమని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు గౌడ్, మాగంటి గోపినాథ్, కాలేరు వెంకటేశ్ అన్నారు. సోమవారం నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ముఖేశ్ గౌడ్ తనయుడు ఎం.విక్రమ్ గౌడ్ ఆధ్వర్యంలో ముకేశ్ గౌడ్ 5వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులతో పాటు ఎమ్మెల్యేలు రాజాసింగ్ ముక్యాన్ సింగ్ ఠాకూర్ సింగ్, ప్రకాశ్ గౌడ్, ఎమ్మెల్సీ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హనుమంత్ రావు, విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫెరోజ్ ఖాన్లతో పాటు పార్టీలకతీతంగా ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు హజరై ముఖేశ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎగ్జిబిషన్ మైదానంలో ప్రవేశం ద్వారా నుంచి సభా వేదిక వరకు రెండు వైపుల కార్పొరేటర్ స్థాయి నుంచి ఉమ్మడి రాష్ట్రకు రెండుసార్లు మంత్రిగా రాష్ట్ర ప్రజలకు అందించిన సేవ కార్యక్రమాలు, ముఖ్యమంత్రు లు, రాష్ట్రపతులు, ప్రధానమంత్రులతో దిగిన చిత్రాలను ఏర్పాటు చేయడంతో కార్యక్రమానికి హజరైన ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

బోనాల పండుగ మత సామరస్యానికి ప్రతీక

- గోషామహల్ సమగ్రాభివృద్ధి కన్వీనర్ పి.నాగేశ్వర్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

బోనాల పండుగ మత సామరస్యానికి, ప్రజల మధ్య స్నేహబావాన్ని పెంపొందించేందుకు తోడ్పడుతున్నదని గోషామహల్ నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కన్వీనర్ పి.నాగేశ్వర్ అన్నారు. హైదరబాద్ ప్రజలు ఘనంగా జరుపుకునేది బోనాల పండుగని ఆయన చెప్పారు. జుమెరత్ బజార్, దేవినగర్ బస్తీ కమిటీ నాయకులను మర్యాద పూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రమను నమ్ముకొని బ్రతికే సాధారణ కార్మికులకు కొనుగోలు శక్తి తగ్గిపోయిందని, బస్తీ ప్రజలకు ఎదురయ్యే ఇతర సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాల వైపు మళ్లించాలని బస్తీ పెద్దలకు సూచించారు. అనంతరం దేవి నగర్ పోచమ్మ గుడి బస్తీ కమిటి నాయకులు కే.రాజు, దానం శేఖర్, సతీష్, శ్రీనివాస్ తదితరులు పి.నాగేశ్వర్‌కు శాలువా కప్పి అభినందించారు.

మతసామరస్యాన్ని చాటిన మజ్లీస్ పార్టీ వేదిక..



నవతెలంగాణ-ధూల్‌పేట్

పాతబస్తీలో నిర్వహించిన సామూహిక ఘటాల ఊరేగింపులో మజిలీస్ పార్టీ వేదిక ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటారు. ఘటాల ఊరేగింపులు పురస్కరించుకొని మక్కా మసీదు సమీపంలో మజిలీస్ పార్టీ కార్పొరేటర్ మహమ్మద్ గౌస్, సున్నం రాజమోహన్ ఆధ్వర్యంలో వేసిన స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. లాల్ దర్వాజా మీదగా చారిత్రాత్మక చార్మినార్‌కు వచ్చి ఘటాలకు ఈ వేదిక నుండి పూలతో స్వాగతం పలికి వేలాది మంది భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మజిలీస్ నాయకులు సాయిల్, అభిషేక్ రాజ్ , సక్సేనా మల్లేష్, దినేష్ , తదితరులు పాల్గొన్నారు.



ఆషాఢ మాసం బోనాల సందర్భంగా అంబర్‌పేట మహంకాళి దేవాలయం అమ్మవారికి ప్రవీణ్ ముదిరాజ్ కే.పీ.ఎం ఆధ్వర్యంలో పలహారం బండి తొట్టెల సమర్పించారు. అనంతరం నగర్ కాలనీ నుండి ఊరేగింపు ప్రారంభమై మహంకాళి దేవాలయం వరకు పోతురాజుల విన్యాసాలతో కొనసాగింది. అతిథులుగా బీసీ విద్యార్థి విభాగం నాయకులు రాజశేఖర్ గంగాపుత్ర, బీజేపీ అంబర్‌పేట అసెంబ్లీ జైంట్ కన్వీనర్ మైలారం రాజు భాస్కర్ గౌడ్, తిరుపతి గుప్తా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ ప్రజలందరినీ చల్లగా చూడాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రంజిత్, ప్రణీత్, పవన్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట



అంబర్‌పేట డివిజన్ పరిధిలోని ప్రేమనగర్ పరిధిలో గల శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం ఆషాఢ బోనాల జాతరను పురస్కరించుకొని ఈసందర్భంగా అక్కడకి విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న బీసీ విద్యార్థి విభాగం నాయకుడు రాజశేఖర్ గంగాపుత్ర. ఈ సందర్భంగా రాజశేఖర్ గంగపుత్ర మాట్లాడుతూ అమ్మవారు తెలంగాణ రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచాలని పంటలు బాగా పండించి రైతులకు అండగా ఉండాలని విద్య ఆరోగ్యం, అలాగే పది సంవత్సరాల నుంచి లేకుండా ఉన్న పేద ప్రజలకు కొత్త రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మైలారం రాజు, ప్రభాకర్ గౌడ్, భాస్కర్ గౌడ్, టీరప్ప,సతీష్, మహేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com

నేడు డయల్ యువర్ ఆర్ఎం

నవతెలంగాణ-కంటోన్మెంట్

రోడ్డు రవాణా సంస్థ సికింద్రాబాద్ రీజియన్ మంగళవారం డయల్ యువర్ ఆర్ఎం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు రీజియన్ అధికారులు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం మూడు నుండి నాలుగు గంటలకు జరిగే ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మను గడకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సలహాలు, అనే అంశంపై నిర్వహిస్తున్నట్టు చెప్పారు. చరవాణి (ఫోన్) ద్వారా అడిగే ప్రశ్నలకు ప్రాంతీయ అధికారి సికింద్రాబాద్ రీజియన్.. ఖుస్రోషా ఖాన్ సమాధానాలిస్తారన్నారు. అలాగే ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ సికింద్రాబాద్ రీజియన్ అధికారులు సమాధానం ఇస్తారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగించుకోవాలని, అలాగే వారి విలువైన సూచనలు సలహాలు ఫోన్ నెంబర్ 9959900808 లేదా డిప్యూటీ ఆర్ఎంఓ ఎస్డీ ఫోన్ నెంబర్లు 9959226248 ,9959226142 లకు సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు



నవతెలంగాణ-దుండిగల్

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కార్యాలయంలో 19వ డివిజన్ బీఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ నందిగామ మహేష్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై... రాము, కళ్యాణ్, రాకేష్, మహేష్ వారి బృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సర్కారు విధానాలే ఆర్టీసీలో అవలంభించడం అన్యాయం

- కార్మికులను హింసించడం మానుకోవాలి.. పాత విధానాలకు స్వస్తి చెప్పండి
- ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో వెల్ఫేర్ కమిటీలు ఏర్పాటు చేయాలి
- ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూయూ-ఐఎన్‌టీయూసీ ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ సయ్యద్ మహమూద్



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేసీఆర్ సర్కారు టీజీఎస్ఆర్టీసీలో అవలభించిన విధానాలను.. ప్రస్తుతం తమ ప్రభుత్వంలోనూ అమలు చేస్తూ.. కార్మికులకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని, యూనియన్లను పునరుద్ధరించకుండా వారి హక్కులను హరించే విధంగా నిర్ణయాలు తీసుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ యూ-ఐఎన్‌టీయూసీ ఇన్‌చార్జి జనరల్ సెక్రటరీ సయ్యద్ మహమూద్ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఏ సంస్థలో లేని పద్ధతిని టీజీఎస్ ఆర్టీసీలో పెట్టి కార్మిక వ్యతిరేక విధానాలను మేనేజ్‌మెంట్ అవలభిస్తుందని విమర్శించారు. వెల్ఫేర్ కమిటీలను అడ్డుపెట్టుకొని కార్మికులతో 16, 17 గంటలు డ్యూటీలు చేయించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడ లేని పద్ధతులను టీజీఎస్ఆర్టీసీలో పెడుతున్నారని, కాంగ్రెస్ పార్టీని గెలిపించిన కార్మికులను తీవ్రంగా అన్యాయం చేస్తూ.. చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. మిగతా ఆర్టీసీ కార్మికులకు వెంటనే బాండు డబ్బులు చెల్లించాలని, ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఆర్టీసీలో గుర్తింపు సంఘం ఎన్నికలు పెట్టాలని, సంస్థ సంక్షేమానికి.. ఉనికికీ ఇది అత్యవసరమని చెప్పారు. ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ యూ-ఐఎన్‌టీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో వెల్ఫేర్ కమిటీలు ఏర్పాటు చేయాలని సయ్యద్ మహ మూద్ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ అభివృద్ధికి తోడ్పడుతూ.. గత ప్రభుత్వ విధానాలకు స్వస్తి చెప్పాలని ఆయన హితవు పలికారు. లేనిపక్షంలో కోర్టును ఆశ్రయించి ప్రత్యక్ష చర్యలకు పిలుపు ఇస్తామని సయ్యద్ మహమూద్ హెచ్చరించారు.

సన్మార్గంలో నడిపే ఉత్తములు ఉపాధ్యాయులు

- ప్రముఖ కవి,పుడమి రత్న అవార్డు గ్రహీత,చేయూత ఫౌండేషన్ చైర్మెన్ వాకిటి రామిరెడ్డి
- ఘనంగా పైళ్ళ అశోక్ రెడ్డి పదవి విరమణ వీడ్కోలు



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

సమాజంలో ప్రతి ఒక్కరిని సన్మార్గంలో నడిపించే గొప్ప ఉత్తములు ఉపాధ్యాయులేనని ప్రముఖ కవి, పుడమి రత్న అవార్డు గ్రహీత, చేయూత ఫౌండేషన్ చైర్మెన్ వాకిటి రామిరెడ్డి అన్నారు. నగరంలోని బోడుప్పల్ పరిధి యస్.ఐ యస్.కాలనీకి చెందిన ప్రకృతి ప్రేమికులు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు,పైళ్ల అశోక్ రెడ్డి పదవీ విరమణ వీడ్కోలు ఆదివారం నాడు కాలనీలో అమర నిలయంలో ఘనంగా నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తూ ఇరువై ఎనిమిది సంవత్సరాలుగా వృత్తిధర్మంలో కొనసాగి గత నెల 30 న పదవీ విరమణ పొందిన సందర్భంగా పుణ్య దంపతులైన పైళ్ల అమర అశోక్ రెడ్డిని ఆయన శాలువతో సత్కరించి, మెమెంటో అందజేస్తూ పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భముగా వాకిటి రామ్ రెడ్డి మాట్లడుతూ విధినిర్వహణలో ఒక్కరోజు కూడ సెలవు పెట్టకుండా పాఠశాలకు వెళ్తూ,విద్యార్థుల క్రమశిక్షణలో తనదైన ముద్ర వేసుకుని విద్యాధికారులతో ఎన్నో ప్రశంసలు పొంది చదువును మించిన సంపద లేదని, నిత్యవిద్యార్థి గా కొత్తవిషయాలు తెలుసుకొని ఎందరికొ స్ఫూర్తి దయకంగా నిలిచారన్నారు. ఖాళీ సమయంలో తన భవనంపై వివిధ రకాలైన ఔషధ మొక్కలు, సహజ సిద్ధమైన కూరగాయలకు సంబందించిన మొక్కలను సేంద్రియ పద్ధతితో పెంచుతున్న ప్రకృతి ప్రేమికుడు అని కొనియాడారు. ఇంటిపరిసరాలలో నిరుపయోగముగా ఉన్న చెత్త చెదారం, టీ వడబోసిన వ్యర్థ పదార్థ ములను సేకరించి ఒక డబ్బాలో వేసి, వర్మీ కంపోస్టుగా తయారుచేసి మొక్కలకు ఎరువుగా ఉపయోగిస్తు,ప్రకృతి పట్ల కనుకున్న ప్రేమను చాటుతున్నారు. వారి శేషజీవితం సమాజసేవలో ఆనందముగా గడుపుతూ నిండునూరేళ్ళ వర్ధిల్లాలని కోరారు.ఈ కార్యక్రమములో సహచర ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు కవిత, సుధారాణి, రాధిక, రవిచందర్, రమేష్, శ్రీనివాస్, కిషన్, కుటుంబ సభ్యులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సోమేష్ కుమార్‌ను వెంటనే విచారించాలి



- టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంటు అధ్యక్షులు పి.సాయిబాబా

నవతెలంగాణ-సిటీబ్యూరో

సుమారు వెయ్యి కోట్ల పన్ను ఎగవేత కుంబకోణం ఆరోపణలపై మాజీ సి.ఎస్. సోమేశ్ కుమార్ పై సీసీ ఎస్‌లో కేసు నమోదైనా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని సికింద్రాబాద్ పార్లమెంటు టీడీపీ అధ్యక్షులు పి. సాయిబాబా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దోమలగూడ జిల్లా పార్టీ కార్యాలయంలో సాయిబాబా మాట్లాడుతూ...గతంలో కూడా సోమేశ్ కుమార్ పలు అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. జీహెచ్ఎంసీ కమిషనరుగా పనిచేసిన సమయంలో హైదరాబాద్ నగర కార్పొరేషన్ని అప్పులపాలు చేసిన ఘనత అయనకే దక్కిందని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం సైతం సోమేశ్ కుమార్ పదవీ విరమణ కాల పరిమితి ముగిసిన తరువాత కూడా అదే స్థానంలో కొనసాగించారని గుర్తు చేశారు. సోమేష్‌కుమార్‌ను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన తర్వాత కూడా ఆయనను బదిలీ చేయకుండా ఇక్కడే ఉంచారన్నారు. ఇప్పటికైనా జీహెచ్ఎంసీలో జరిగిన అవక తవకలపై లోతుగా విచారించాలన్నారు. సోమేష్‌ను అదుపులోకి తీసుకొని, ఆయన చేసిన అవినీతి అక్రమాలపై విచారించా లన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం నష్టపోయిన వాటిని తిరిగి రికవరీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్ గౌడ్ ఎస్.ప్రకాష్ శుక్రావేది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బోనాలు



- కాంగ్రెస్ కూకట్‌పల్లి బి.బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి

నవతెలంగాణ-బాలానగర్

ఆషాడ మాసం బోనాల ఉత్సవాలు సంబరాలు కొనసాగు తున్నాయి. మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్‌లో సోమవారం బస్తీ నాయకుల ఆధ్వర్యంలో... అమ్మవారి విగ్రహంతో పాటు పలహారం బండిని ఊరేగించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు వివిధ దేవుళ్ళ వేషధారణలు డీజే సౌండ్స్, మిరు మిట్లు గొలిపే విద్యుత్ దీపాలు, డప్పుల మోతలతో అమ్మవారి జయ జయ ధ్వనులతో బస్తీలు మోతమోగాయి ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ కర్క వేణుగోపాల్ ముఖ్య అతిథులుగా యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం పలహారం బండిని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో సూరజ్ తివారి, ఆకుల నరేందర్, లక్ష్మణ్ రాజు ముదిరాజ్, డిజైన్ అధ్యక్షులు రమేష్, మాధురి రాము, వెంకటేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరాపార్క్ వద్ద ఏఐటీయూసీ ధర్నా



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఏఐటీయూసీ మున్సిపల్ యూనియన్ నాయకత్వంలో చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మున్సిపల్ నాయకులు వి.హరినాథ్ రావు, చర్లపల్లి రాములు సోమవారం గాజుల రామారంలో మున్సిపల్ కార్మికులను కలిసి ఇందిరా పార్క్ వద్ద జరిగే ధర్నాకు కార్మికులందరూ భారీ ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ జరుగుతున్న సందర్భంగా జీహెచ్ఎంసీలో పనిచేసే అన్ని రంగాల కార్మికులు నేడు (30న మంగళవారం రోజున) ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ దగ్గర ధర్నా చేయడం జరుగుతుందని కార్మికులందరూ సమయానికి ఇందిరాపార్కుకు చేరుకోవలని, కార్మికులకు కోరారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్స్‌ను పరిష్కరించుకునే విధంగా ప్రతి ఒక్క కార్మికుడు ఇందిరా పార్కుకు తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

తులసివనం ముందు స్పీడ్ బ్రేకర్‌ల ఏర్పాటుకు పరిశీలన



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ భవ్య తులసి వనం అపార్ట్ మెంట్స్ ఎదురుగా తరచూ జరుగుతున్న ప్రమాదాలని దృష్టిలో పెట్టుకొని, శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శిరీష సత్తూర్ శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్‌కి విన్నవించు కోవడం జరిగింది. జగదీష్ గౌడ్ ఆదేశాల మేరకు.. కూకట్‌పల్లి ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, జీహెచ్ఎంసీ డిపార్ట్‌మెంట్ సిబ్బంది తులసివనం చేరుకొని.. అక్కడి పరిస్థితులను పరిశీలిం చారు. అపార్ట్‌మెంట్ ఎదురుగా వేగంగా వచ్చి పోయే వాహనాలను అరికట్టడానికి గాను, స్పీడ్ బ్రేకర్స్, డివైడ ర్లను ఏర్పాటు చేయాల్సిందిగా శిరీష సత్తూర్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ వెంకటయ్య, సీఐ, ఎస్సై, జీహెచ్ఎంసీ స్టాఫ్, తులసి వనం వాసులు, తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ దొంగలు అరెస్ట్

నవతెలంగాణ-వనస్థలిపురం

సెల్ ఫోన్లు దొంగతనం చేస్తున్న ఐదు గురు నేరస్తులను సోమవారం వనస్థలిపురం పోలీసులు అరెస్టు చేసి వారి దగ్గర నుంచి 30 సెల్ ఫోన్లు, నాలుగు బైకులు రికవరీ చేసి వారిని జైలుకు పంపించినట్టు వనస్థలిపురం ఎస్‌హెచ్‌ఓ వై.అశోక్ రెడ్డి తెలిపారు. ఈ నేరస్తులు గతంలో వనస్థలి పురం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీకృష్ణదేవరాయ నగర్‌లోని సుబ్రహ్మ ణ్యం అనే వ్యక్తి దగ్గర సెల్ ఫోను దొంగతనం చేశారు. గతంలో వీరిపై కేసు నమోదు చేశామని అశోక్ రెడ్డి తెలిపారు. రాచ కొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, ఎల్బీనగర్ డీసీపీ సిహెచ్ ప్రవీణ్ కుమార్, వనస్థలిపురం ఏసీపీ పి.కాశిరెడ్డి సూచనల మేరకు వనస్థలిపురం ఎస్‌హెచ్‌ఓ వై అశోక్ రెడ్డి, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ జె అశోక్ కుమార్, వనస్థలిపురం క్రైమ్ సిబ్బంది పనిచేసి కేసును ఛేధించారు. వారికి ఎల్బీనగర్ జోన్ డీసీపీ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక అభినందనలు తెలియ జేశారు.

IN THE COURT OF THE VI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.86 of 2024

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager (Law)&Authorized Officer,
...Plaintiff
And
Sri.Bandari Devadass
...Defendant

To,
Sri.Bandari Devadass, S/o.Late B.Balaiah, Aged about 65 Yrs, Occ: Employee, R/o.Tirumala nilayam, Flat No.402, IV Floor, Spring Field Colony, Block-10, Old Jeedimetla, Hyderabad-500055.

Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.3,65,517-12ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance on 02-08-2024.

In case of your failure to attend before the Court **on 02-08-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates,
Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYDERABAD-50.

HIGH COURT FOR THE STATE OF TELANGANA, AT: HYDERABAD
F.C.A.No.3 OF 2024

Between:
Tirunagari Santoshi Tayaramma,
...Appellant
AND
Tirunagari Venkateshwarlu,
...Respondent

To,
Thirunagari Venkateshwarlu S/o. T. Venkat Ramana Aged about: 47yrs Occ: Mechanical Engineer R/o. Plot No.s 53 & 54, serial 574, Surya Vamsi Colony, Pedda Amberpet, Hayathnagar, Hyd

The Appellant herein filed FCA No. 3 of 2024 in the Hon'ble High Court for the State of telangana against the Order and Decree passed by the Hon'ble Judge, Family Court, Ranga Reddy District, at L.B. Nagar in FCOP No.2525 of 2018. The FCA stands posted to 23.08.2024 for your appearance personally or through advocate. Take notice accordingly.

(By orders of Hon'ble High Court)
COUNSEL FOR APPELLANT
D.VENKATA PADMAJA
Advocate
A-28, H.No. 2-2-18/32/D, A-Lane, D.D. Colony, Hyderabad-500013.
Ph. 9705602038

మహారాజశ్రీ మంగళగిరి సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు
ఎ.ఎస్.నెం.13/2022

బిట్వీన్
మేకల లేకులమ్మ వగైరా
...అప్పిలెంట్స్
అండ్
మేకల ప్రసాద్ & అదర్స్
...రెస్పాండెట్స్

టు
9. కరాలి విలియం జాన్ బోస్ తండ్రి మైఖేల్
10. కరాలి అజయ్ కుమార్ తండ్రి మైఖేల్
11. కరాలి విజయ్ కుమార్ తండ్రి మైఖేల్
9,10,11 నివాసం డోరు నెం.20-40/38, రోడ్డు నెం.9, పశ్చిమ వెంకటపురం, ఆంజనేయస్వామి టెంపుల్ దగ్గర, సికింద్రాబాద్.

పై నెంబరు అప్పీలులో రెస్పాండెంట్స్ 9 టు 11 అయిన మీకు ఎన్ని పర్యాయములు అప్పీలు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. శ్రీ కోర్టువారి అనుమతితో ఈ పేపరు పబ్లికేషన్ ద్వారా రెస్పాండెంట్సు అప్పీలు నోటీసులు తెలియచేయుటకు ది. 28.08.2024న వాయిదా వేసినారు. కావున మీరు వాయిదా రోజున పై తెలిపిన శ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం గం.10.30ని.లకు స్వయముగా కాని, లేక ప్లీడరు గారి ద్వారా కాని, హాజరయ్యి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. అలా జరగని యెడల పై తెలిపిన శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు అప్పీలును విచారించి తీర్మానించబడునని తెలియపరచడమైనది.
వాయిదా తేది:28.08. 2024

మంగళగిరి
తేది:26.07.2024

ఇట్లు
పుయ్యూరు బాపిరెడ్డి
ఈమని అశోక్ రెడ్డి, లేళ్ళ నాగమణి
అడ్వకేట్స్, మంగళగిరి
సెల్.నెం:9849531449

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్, వనపర్తి
E.A.No. 44 of 2023
in
E.P.No. 58 of 2019
in
O.S.No 40 OF 2015

Between:
వెంగన్న శెట్టి **died per L.R'S** బాలమణి
... డిక్రి హోల్డర్స్
మరియు
కె.సుబ్రహ్మణ్యం
...జడ్జిమెంట్ డెట్టర్స్

To
కె.సుబ్రహ్మణ్యం, **S/o** కె.నర్సింహయ్య, వయస్సు: 52 సం.॥,వృత్తి: కాంట్రాక్టర్, నివాసం:ఇ.నెం. 39-109,బందార్ నగర్, వనపర్తి టౌన్ మరియు జిల్లా.

ఇందుమూలముగా తెలియజేయటం ఏమనగా పై తెలిపిన వాదులు తమకు రావలసిన డబ్బుల కొరకుపై తెలిపిన కోర్టు యందు మీపై కేసు వేసిఉన్నారు.ఇందులో **DHR** మరణించగ బాలమణి ని వారసురాలిగా ఈ కేసులో చేర్చటకై **E.A.No44/2023** వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉన్నది.దీనికి గాను మీకు సమన్లు ముట్టనందున కోర్టు వారు పత్రికాముఖముగా నోటీసు జారిచేసినారు.కావున తేది 31.07.2024 నాడుపై తెలిపిన కోర్టునందు ఉదయం గం. 10-30 ని.హాజరై మీ జవాబు తెలుపగలరు లేనిచో మీ పరోక్షంలో **LR's** పిటిసన్ తీర్మానించబడును.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు.
ఇట్లు
పి.శ్రీరాంరావు, పి.మన్మోహన్ రావు, పి.వనజాదేవి, డి.ఆశోక్‌రావు. టి.శిరిష్‌చంద్రప్రసాద్, ఎస్.రమేష్, పి.రఘువంశీ,ఎ.భరత్ కుమార్
న్యాయవాదులు,వనపర్తి
సెల్ :9440465174,9396800343.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT : JANGAON
O.S.NO. 298 OF 2019

Between:
Kontham Ramchandra Murthy
...Petitioner/Plaintiff
And
Vemula Swarupa & Others
...Respondents /Defendants

NOTICE

To
D-2. Seesa Savithri W/o Mallesh, Aged: 55 Years, Occ: Housewife, R/o H.No. 9-7/1, Opp: N.T.R. Statue, Hanuman Nagar, Boduppal, Medipally Mandal, Medchal-Malkajgiri District.
D-5. Bommena Sumathi W/o Late Laxmaiah, Aged: 78 Years, Occ: Housewife, R/o H.No. 7-134/8/1, Sri Saikrishna Colony, Opp: Balaji Function Hall, Malkajgiri, Medchal-Malkajgiri District.
D-6. Bommena Raju S/o Late Laxmaiah, Aged: 55 Years, Occ: Private Job, R/o H.No. 7-134/8/1, Sri Saikrishna Colony, Opp: Balaji Function Hall, Malkajgiri, Medchal-Malkajgiri District.
D-7. Bommena @ Radishettla Baby Rani, W/o Srinivas, Aged: 53 Years, Occ: Housewife, R/o H.No. 8-61, Venkateshwara Nagar, Old Malkajgiri, Medchal-Malkajgiri District.
D-8. Bommena @ Palle Nagalaxmi, D/o. Late Bommena Laxmaiah, Aged: 49 Years, Occ: Private Job, R/o. H.No. 7-134/8/1, Sri Saikrishna Colony, Opp: Balaji Function Hall, Malkajgiri, Medchal-Malkajgiri District.
D-9. Bommena@ Radishetti Supriya DR) Late Bommena Laxmaiah, Aged: 47 Years, Occ: Housewife, R/o. H.No. 8-61, Venkateshwara Nagar, Old Malkajgiri, Medchal-Malkajgiri District.

Please take notice that the petitioner/plaintiff filed above suit against you for the relief of Partition and Separate Possession and also filed a Petition vide I.A.No. 475/2019 for not alienate the property. The above suit and I.A., are posted to 13-08-2024 for your appearance before the above court at 10-30A.M., If you fails to appear either in person or through an advocate, the matter will be decided in your absence.

// BY ORDER OF THE HON'BLE COURT//
K. SRINIVAS REDDY, B.A., LL.B.,
P. ASHOK REDDY, B.Com., LL.B.,
Jangaon **ADVOCATES,**
Date: 29-07-2024. **JANGAON**

IN THE COURT OF THE HON'BLE I ADDL CHIEF JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD
Ep.No.149 of 2022
IN
ARB REF NO-MGM-I/091/16

Between:
M/s.Kotak Mahindra Bank having its office at First floor Rep.by its authorized signatory ASGINED BY M/s.Magma Fincrop Limited 24 Park Street, Calcutta-700016
...Decree Holder/Claimant
AND
1.Alluminium India
2.Niranjan VyasS/o.Chiranjivi Vyas
3.Suresh Vyas
4.Kartik Vyas
...Judgment Debtors/ Respondents

To,
1.Alluminium India H.No.4-3-41,Hill Street, R.P. Road, Secunderabad-500003
2.Suresh Vyas S/o.Chiranjivi Vyas H.No.61-A, New. 2-2-139/C, Mahatma Gandhi Road, Secunderabad. T.G-500003.

Please take notice that the Decree Holder herein has filed the above-mentioned Execution petition for recovery of the award amount passed in ARB REF NO-MGM-I/091/16.. This is to inform that the above case is posted **on 08-08-2024** for appearance **at 10.30 AM.** You are directed to be present on the said date and time personally or through a duly instructed counsel and in absence of the same the case shall be decided ex-parte.

//BY THE ORDER OF THE COURT//
T.N.Haripriya
Advocate
H.No. 2-17-76/2/46
Raghavendranagar Colony, Opp Sy of India Uppal Road
Hyderabad 500039
Ph: 9848219788

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: AT SANGAREDDY
I.P. No. 10 of 2024

Between:
Mannepally Manna Harshavardhana
...Petitioner
A N D
AXIS Bank, Rep. by its Manager & others
...Respondents

To,
1. AXIS Bank, Rep. by its Manager, Office # 4th Floor, Rashtrapathi Road, Above Pawan Motors, Ranigunj, Hyderabad-500003.
2. AXIS Finance, Rep. by its Manager, Office # 72, Road No.9, Park View Enclave, Jubilee Hills, Hyderabad-500053.
(Respondent No.1 & 2)

Notice

Take notice that, the petitioner filed the Insolvency Petition against respondent No.1 & 2 and others and the same is stands posted to 27-08-2024 at 10.30 a.m., for your appearance before the Hon'ble Senior Civil Judge at Sangareddy, hence you are hereby directed to appear either in person or through an advocate. In default of your appearance on that day the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
T. Satish Kumar,
Advocate,
Sangareddyu.

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మిర్యాలగూడ గారి కోర్టు యందు
ఓ.ఎస్.నెం.241 ఆఫ్ 2019

మధ్యన:
నందికొండ సత్యనారాయణ ...వాది
మరియు
నందికొండ శ్రీనివాస్ మరియు నందికొండ సురేష్ కుమార్ ....ప్రతివాదులు

టు:
1) నందికొండ శ్రీనివాస్ తండ్రి కీ.శే. సాయిలు, వయస్సు: 50 సం॥లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగం, C/o. గోపి స్టీల్, కొత్తకాపు యాదవ రెడ్డి గార్డెన్స్ దగ్గర, సాగర్ రింగ్ రోడ్, కర్మాన్ఘాట్, హైదరాబాద్.
2) నందికొండ సురేష్ కుమార్ తండ్రి కీ.శే.సాయిలు, వయస్సు: 46 సం. లు, వృత్తి: ప్రైవేటు ఉద్యోగం, C/o. చంద్రమౌళి, నేవీ క్వార్టర్స్, నాగార్జున సాగర్, నల్గొండ జిల్లా.

ఇరువురి ప్రస్తుత నివాసం: C/o. లింగరి వెంకటేశ్, ఇం.నెం.11-4-519, గాంధీ గారి విగ్రహం దగ్గర, చిలకలగూడ, సికింద్రాబాద్-500025.

పైన తెలిపిన దావాలో మీ ఇరువురికి కోర్టు వారి ద్వారా మరియు రిజిస్టర్ పోస్ట్ ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపినను మీకు తామీలు కావటం లేదు. కావున, ఈ పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా, ఈ ప్రకటనను సమనుగా భావించి మీరు గాని, మీ తరఫున మీ వకీలు గారు గానీ తేది. 14-08-2024 నాడు పైన తెలిపిన కోర్టు వారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలపగలరు. లేని పక్షం లో మీ పరోక్షం లో సదరు దావా కోర్టు వారిచే తీర్మానించబడును.
(కోర్టు వారి అనుమతితో)

ఇట్లు
పి.రవీంద్రారెడ్డి
అడ్వకేట్,మిర్యాలగూడ.
స్థలం: మిర్యాలగూడ
తేది:29-07-2024.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM –XIV ADDL. METROPOLITAN MAGISTRATE ,R.R.DIST: AT: HAYATHNAGAR
O.S.No.507 of 2024

Between :
1.Pochigari Manga, W/o Late Pochigari Cinna Agaiah Aged about years, Occ:House wife,
2.Pochigari Swathi, D/o.Late Pochigari Cinna Agaiah Aged about 22 yrs,
3.Pochigari Jhansi Rani, D/o Late Pochigari Cinna AgaiahAged about 16 yrs, Occ: Student Both are R/o H.No.2-40, Koheda Village, Abdullapurmet Mandal, Ranga reddy District, Telangana state-501511.
...Plaintiffs
And
1.The Tahsildar, Abdullapurmet Mandal, R.R.Dist.
2. All concerned
...Defendants

Take notice that the plaintiffs herein have filed the above suit for declaration to declare the Plaintiffs as the legal heirs of the deceased Late Pochigari Cinna Agaiah S/o. P.Rangaiah who died on 21-03-2016. The above suit is posted on 07-08-2024. If any person or persons having any objection/interest in respect of the claims made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE OF PROPERTY

All that the piece and parcel of the open land bearing Plot No.31, admeasuring 133 Sq.Yards or its equivalent to 111.20 Sq.Mtrs., in Sy.No.25, situated at Koheda Village, Abdullapurmet Mandal, Rangareddy District, and within the jurisdiction of KOheda Gram Panchayat, Registration Sub-District, Pedda Amberpet and bounded by:-
North : Plot no.30;
South : Plot no.32;
East : Plot no.54;
West : 20' wide road;

//By order of the Hon'ble Court//
K.KRISHNAIAH,
Advocate,
#11-5-563, Sri Venkateswara Colony, Opp. L.B.Nagar Municipal Office, Saroornagar, R.R.Dist-35
Mobile No.8501994951

CHANGE OF NAME

I, **PARVATHI IMANDI** W/o. BANU VENKATA KIRAN KUMAR IMANDI R/o. Flat No. 304, Plot No.2,3,4, Sai Bhaskar Hub, Pragathi Nagar, Bachupally, Hyderabad T.S. - 500090, Hence **PARVATHI IMANDI** would henceforth be known as **PARVATHI PAMPANA** by virtue of our marriage.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: KUSHAIGUDA
I.A.NO.25 OF 2021
IN
O.S.NO.446 OF 2022
(Old OS No.33 OF 2021)

Between :
B.Venkatesham, S/o.Late. B.Venkataiah ...Petitioner/Plaintiff
And
Chawali Sathya Prasad S/o. CH.P.R. Sastry (Died) & Others
...Respondents/Defendants

NOTICE

To,
2.Smt.Bala Tripura Sundari, W/o. Chawali Sathya Prasad Aged about 64yrs, Occ:Not Known, R/o.H.No.12-12-21, Flat No.203, Sri Sai Residency, RavindraNagar, Seethafalmandi, Secunderabad.
3.Smt.Chandrakala, D/o.Chawali Sathya Prasad Aged about 36yrs, Occ:Not Known, R/o.H.No.12-12-21, Flat No.203, Sri Sai Residency Ravindra Nagar, Seethafalmandi, Secunderabad.
4.Smt.Chamundeshwari, D/o. Chawali Sathya PrasadAged about 33yrs, Occ:Not Known, R/o.H.No. 12-12-21, Flat No.203, Sri Sai Residency, Ravindra Nagar, Seethafalmandi, Secunderabad.
5.Devender Kumar, S/o.Chawali Sathya Prasad Aged about 33 yrs, Occ:Not Known, R/o.H.No.12-12-21, Flat No.203, Sri Sai Residency Ravindra Nagar, Seethafalmandi, Secunderabad.

Please take notice that the above named Petitioner has filed interlocutory application I.A.No.25 of 2021 in O.S.No.446 of 2022 (Old O.S.No.33 of 2021) for restraining the respondent from alienating the suit schedule property. The notices ordered to you not being served on you and therefore the Hon'ble Court permitted to publish the notices in Newspaper. The above said case is posted for your appearances on 14.08.2024, the Respondents No.2 to 5 are directed to appear before the court either in person or through his counsel if any at 10.30 am, otherwise the matter will be heard exparte.

Schedule of Property

All that the plot no.2 in Sy.No.94 part admeasuring 200 Sq.yards situated at Boduppal Village and Municipality, Medipally Mandal, Medchal Malkajgiri District and bounded by :
North : Plot No. 1
South : Plot No. 3
East : Rooms Constructed in land in Sy.No. 94(P)
West : 25 ft wide Road.

(By ORDRER OF THE COURT)
K.Sunil Goud
V.Kiran Kumar, Kavadi Naresh
E.Varun Kumar, Advocates
Office :H.No. 5-10-180/1, Hill Fort Road, Naubath Pahad, Hyd-04.
Cont. 9848933581.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT :: KUSHAIGUDA
OS. NO. 446 OF 2022
(Old OS No. 33 OF 2021)

Between :
B.Venkatesham, S/o.Late. B.Venkataiah ...Plaintiff
And
Chawali Sathya Prasad S/o. CH.P.R. Sastry (Died) & Others
...Defendants

SUMMONS

To,
2.Smt.Bala Tripura Sundari, W/o. Chawali Sathya Prasad Aged about 64yrs, Occ:Not Known, R/o. H.No.12-12-21, Flat No.203, Sri Sai Residency, RavindraNagar, Seethafalmandi, Secunderabad.
3.Smt.Chandrakala, D/o.Chawali Sathya Prasad Aged about 36yrs, Occ:Not Known, R/o.H.No.12-12-21, Flat No. 203, Sri Sai Residency, Ravindra Nagar, Seethafalmandi, Secunderabad.
4.Smt.Chamundeshwari, D/o. Chawali Sathya Prasad Aged about 33yrs, Occ:Not Known, R/o. H.No.12-12-21, Flat No.203, Sri Sai Residency, Ravindra Nagar, Seethafalmandi, Secunderabad.
5.Devender Kumar, S/o.Chawali Sathya Prasad Aged about 33yrs, Occ:Not Known, R/o.H.No.12-12-21, Flat No. 203, Sri Sai Residency, Ravindra Nagar, Seethafalmandi, Secunderabad.

Please take summons that the above named Plaintiff has filed the suit O.S.No.446 of 2022 (Old O.S.No.33 of 2021) for Specific Performance of Agreement of Sale dated 15.10.2018 in respect of Suit Schedule Property. The summons ordered to you not being served on you and therefore the Hon'ble Court permitted to publish the summons in Newspaper. The above said case is posted for your appearances **on 14.08.2024,** the Defendants No.2 to 5 are directed to appear before the court either in person or through his counsel if any **at 10.30 am,** otherwise the matter will be heard exparte.

Schedule of Property

All that the plot no.2 in Sy.No.94 part admeasuring 200 Sq.yards situated at Boduppal Village and Municipality, Medipally Mandal, Medchal Malkajgiri District and bounded by : North:Plot No.1
South:Plot No. 3
East:Rooms Constructed in land in Sy.No.94(P)
West:25 ft wide Road.

(By ORDRER OF THE COURT)
K.Sunil Goud
V.Kiran Kumar, Kavadi Naresh
E.Varun Kumar, Advocates
Office :H.No. 5-10-180/1, Hill Fort Road, Naubath Pahad, Hyd - 04.
Cont. 9848933581.




నవతెలంగాణ

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

మంగళవారం | జులై 30, 2024 | www.navatelangana.com





శోభాయమానంగా ఘట్టాల ఊరేగింపు

బోనాల ఉత్సవాలలో భాగంగా సోమవారం హైదరాబాద్‌లో ఘట్టాల ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉమ్మడి దేవాలయాల ఉత్సవ కమిటీలో ఉన్న ప్రముఖ దేవాలయాల నుంచి అన్ని ఘట్టాలు భారీ శకటాలను అలంకరించుకొని కన్నుల పండుగగా సాగాయి. ఏనుగు అంబారిపై అక్కన్న మాదన్న అమ్మవారి ఆలయ ఘట్టం శోభాయమానంగా సాగింది. నవతెలంగాణ-చాంద్రాయణగుట
















ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- టీయూఎఫ్ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాంబాబు ముదిరాజ్

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని టీయూఎఫ్ సికింద్రాబాద్ పార్లమెంట్ కన్వీనర్ రాంబాబు ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఆయన ఆధ్వర్యంలో సోమవారం సీతాఫల్ మండి లోగల అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డికి వినతి పత్రం ఫ్యాక్ ద్వారా పంపారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చడంతో పాటుగా తెలంగాణ అమర వీరుల కుటుంబాలను కూడా ఆదుకోవాలని కోరారు. కాంగ్రెస్ తన ఎన్నిక మ్యానిఫెస్టోలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వామ్యులైన ఉద్యమకారులకు హామీలు ఇచ్చిందన్నారు. ప్రతి ఉద్యమకారునికీ 250 గజముల ఇంటి స్థలం, గౌరవ పెన్షన్, ఉద్యమకారునిగా గుర్తింపు కార్డు ఇస్తామని వాగ్దానం చేసిందన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశంలో స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో దయానంద్, లక్ష్మణ్, నర్సింహాచారి, మల్లారి అనిల్, జగన్, శ్యామావు, జగ్దీష్, జానకిరామ్, ఆర్.కె. భూపాల్, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

అధీకృత వాటా మూలధనం పెంపునకు ఆమోదం తెలపనున్న రెమీడియం లైఫ్‌కేర్

నవతెలంగాణ-బేగంపేట్

ఏపీఐ మధ్యవర్తులు కేఎస్ఎంలు, సీఆర్ఎం, ఏపీఐ ట్రేడింగ్‌కు అవసరమైన అనేక ఇతర ముడి పదార్థాల వ్యాపారంలో నిమగ్నమై ఉన్న రెమీడియం లైఫ్‌కేర్ లిమిటెడ్ సంస్థ తమ బోర్డు, కంపెనీ సభ్యుల ఆమోదానికి లోబడి, అధీకృత వాటా మూలధనాన్ని పెంచడానికి ఆమోదించినట్టు ప్రకటించింది. బేగంపేట్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ గ్లోబల్ ఫుట్‌ప్రింట్‌తో స్పెషాలిటీ కెమికల్స్ విభాగంలో అన్‌లిస్టెడ్ కంపెనీని కొనుగోలు చేయడానికి కంపెనీ బోర్డు ఆగస్టు 8న సమావేశమవుతుందన్నారు. వాల్యుయేషన్ పరిమితులపై ఒప్పందం, లక్ష్య సంస్థ ఆర్థిక, చట్టపరమైన ఫార్మాలిటీలపై తగిన శ్రద్ధను పూర్తి చేసిన తర్వాత కొనుగోలు విలువ దాదాపు రూ. 1000 కోట్లుగా అంచనా వేయనున్నట్టు తెలిపారు. సంస్థ క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ ద్వారా నిధుల సమీకరణకు యాక్టివ్ ఫార్మాస్యూ టికల్ ఇంగ్రిడియంట్స్, ఇంటర్మీడియట్స్ స్పేస్‌లో మంచి మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాక్టీసెస్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి, అలాగే యుఎస్ డ్రగ్ మాస్టర్ ఫైల్ సర్టిఫికేట్‌తో సహా సాంకేతికత, మేధో సంపత్తి స్వాధీనం చేసుకోవడానికి రూ 200 కోట్ల యూరోపియన్ ఫార్మకోపోయియా, టెక్ ప్యాకేజీలు మరియు ఇతర ఆస్తుల మోనోగ్రాఫ్‌లకు అనుకూలత ఉందన్నారు.



ఫలహార బండ్ల ఊరేగింపులో మాజీ మేయర్

నవతెలంగాణ-ఓయూ

బోనాల వేడుకల్లో భాగంగా రెండో రోజు సోమవారం ఫలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలు జోరుగా జరిగాయి. తార్నాక లంబడిబస్తీలో నిర్వహిం చిన ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమంలో మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాల తో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పోతురాజుల విన్యాసాలు, యువత నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బీజేపీ రాష్ట్ర నాయకులు బండ చంద్రారెడ్డి , జిల్లా నాయకులు వీరన్న, నిర్వాహకులు శ్రీనివాస్ నాయక్, గోపాల్ నాయక్, నరసింహ నాయక్, మోహన్ నాయక్ ,స్థానికులు పాల్గొన్నారు.



మహంకాళి ఆలయాన్ని సందర్శించిన ప్రతాప్

నవతెలంగాణ-కంటోన్మెంట్

కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ సోమవారం మూడో వార్డు సిఖ్ విలేజ్‌లోని మహంకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు జంపన ప్రతాప్‌ను శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గిరి, కృష్ణ, రాజు, వెంకటేష్, రాజెల్లీ, సురేష్, రమేష్, పాల్గొన్నారు. అదేవిధంగా ఒకటో వార్డు న్యూ బోయిన్పల్లి చిన్న తోకట్ట సంజీవయ్య నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, బాపూజీనగర్ నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫలహారం బండ్లకు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి పూజలు చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి బోనాల జాతర నిదర్శనమని అన్నారు. అమ్మవార్లను భక్తి శ్రద్ధలతో పూజిస్తే చల్లంగా చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అజిత్, కళ్యాణ్, పవన్, ప్రేమ్ ముదిరాజ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..



కాంగ్రెస్ నాయకులు మాజీ మంత్రి ఎం ముఖేష్ గౌడ్ 5వ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గం ఇన్‌చార్జ్ డాక్టర్ కోట నీలిమ పాల్గొన్నారు. ముఖేష్ గౌడ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తూ పుష్పాంజలి ఘటించారు. నగరంలో కాంగ్రెస్ పార్టీపై తనదైన ముద్ర వేసిన ముఖేష్ గౌడ్ లేని లోటు ఎవరూ తీర్చలేనిదని కోట నీలిమ అన్నారు. నవతెలంగాణ-బేగంపేట

బీజేపీ, మందకృష్ణ మాదిగ మౌనం వీడాలి

- హక్కుల సాధనకు ఆగస్టు 8,9 న చలో ఢిల్లీ
- మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఎస్సీ వర్గీకరణపై మందకృష్ణ మాదిగ, కేంద్ర ప్రభుత్వం మాట్లాడాలని ఈ పార్లమెంటు సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి డిమాండ్ చేశారు. సోమవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికల సమయంలో మాదిగలకు ఇచ్చిన హామీని ప్రధాని మోడీ నిలబెట్టుకోవాలని, ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ దేశంలోనే అతిపెద్ద కులమైన మాదిగల సమస్యకు పరిష్కారం చూపని ప్రధాని మోడీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోడీ, బీజేపీ కేవలం మాదిగ జాతి ఓటు బ్యాంకును వాడుకోవడానికి మాత్రమే ఎన్నికల సమయంలో బూటకపు హామీలు ఇస్తున్నాయని అన్నారు. వర్గీకరణపై ఇప్పటికైనా ప్రధాని మోడీ, మందకృష్ణ మాదిగ మౌనం వీడి వర్గీకరణపై ప్రకటన చేయాలన్నారు. బీజేపీ ఎన్నికల సమయంలో వర్గీకరణ పై స్పష్టమైన హామీ ఇస్తుంది కానీ గెలిచిన తర్వాత మాదిగ జాతిని వర్గీకరణ అంశాన్ని పక్కదోవ పట్టిస్తున్నదని.. ఎందుకు మాదిగ జాతిని మోసం చేస్తుందో రానున్న రోజుల్లో పల్లె పల్లెకి వెళ్లి బీజేపీ కుటిల రాజకీయాన్ని ప్రజలకు అర్థమయ్యే విధంగా చెబుతామని తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని మాదిగ సంఘాల ఐకాస ఆధ్వర్యంలో వచ్చేనెల 8, 9 తేదీలలో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఐక్య సంఘాలు వెల్లడించాయి. ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను ఆహ్వానిస్తామని ఐక్య సంఘాల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ రాజకీయ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఒక్కలగడ్డ చంద్రశేఖర్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బుధాల బాబురావు,మాదిగ రాజకీయ పోరాట సమితి జాతీయ అధ్యక్షుల బిఎస్ రమేష్, మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి సురేందర్ సన్నీ మాదిగ,మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డ యాదయ్య, తెలంగాణ దళిత దండు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మొగుల య్యా,బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ జేసి యూత్ రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, విజయలక్ష్మి, సముద్రాల ప్రశాంత్, దేవరకొండ నరేష్, జోగు గణేష్, లింగంపల్లి మధుకర్, బాబురావు, కృష్ణలు పాల్గొన్నారు.



బోనాల వేడుకలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..

నవతెలంగాణ-ఓయూ

మహంకాళి అమ్మ బోనాల సందర్భంగా చిలకలగూడ రైల్వే క్వార్టర్స్ లోని శ్రీ శ్రీ శ్రీ మావురాల రేణుక ఎల్లమ్మ దేవస్థానంలో ఆలయ చైర్మెన్ శోభ , బాబు ,దేవాలయ ప్రధాన కార్యదర్శి ఎ. ఆదర్శ్ ఆధ్వర్యంలో జరిగిన బోనాల ఉత్సవానికి ముఖ్యఅతిథిగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, కావ్య కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు బూర్గుల శ్యాంసుందర్, అధికార ప్రతినిధి, శారదా మల్లేష్ , రవి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

'సివిల్స్ అభ్యర్థుల మృతికి రావూస్ కోచింగ్ సెంటర్ బాధ్యత వహించాలి'



నవతెలంగాణ-ఓయూ

ఐఏఎస్,ఐపీఎస్ సాధించాలనే లక్ష్యంతో దేశ రాజధాని ఢిల్లీ బాటపట్టిన ముగ్గురు విద్యార్థులు సెల్లార్ నీటి గుంతలు చిక్కుకొని మృతిచెందించడ చాలా బాధాకరమని.. వారికి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్టు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రావుస్ కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో పార్కింగ్,స్టోర్ రూమ్‌కు ఉపయోగించవలసిన స్థలాన్ని నిబంధనలకు విరుద్ధంగా లైబ్రరీ చేయడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని అన్నారు. చనిపోయిన కుటుంబాలను రావుస్ కోచింగ్ సెంటర్ అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాల్లో .కేంద్ర ప్రభుత్వం ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు.

ఆగస్టు 6న ఢిల్లీలో దీక్ష

- దీక్ష కరపత్రాలు ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని, ఎస్సీ వర్గీకరణ బిల్లుని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ చేపట్టిన నిరాహార దీక్ష కార్యక్రమాన్ని విజయవం తం చేయాలని సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు, రీసెర్చ్ స్కాలర్ యల్.నాగరాజు ఆధ్వర్యంలో దీక్ష కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరి వెంకట్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ వరిగడ్డి చందు పాల్గొని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజు నుంచి నేటి వరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ, అవకాశాలలో మాదిగలకు న్యాయం జరగలేదని తెలిపారు. ఎంతోమంది నాయకుల జీవితాలను త్యాగం చేసి, ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీర త్వం పొందిన మాదిగ అమరవీరుల సాక్షిగా 30 సంవత్సరాలుగా రాజ్యాంగబద్ధంగా ఎస్సీ వర్గీకరణ కోసం సుదీర్ఘంగా ఉద్యమాలు నిర్వహిస్తు న్నామ న్నారు. అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం కేంద్రం లో అధికారంలో ఉన్న బీజేపీ మాదిగలపై సవితి తల్లి ప్రేమ చూపిస్తు న్నాయ ని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు తిరుమలేశు, ధర్మారపు శ్రీకాంత్, నేతలు కార్తీక్, మని, పనేంద్ర, నగేష్ , పాల్గొన్నారు.

గోయింగ్ రూట్స్‌లో బోనాల ఉత్సవాలు





నవతెలంగాణ-బంజారాహిల్స్

గోయింగ్ రూట్స్ స్కూల్స్‌లో సోమవారం బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ మాట్లాడుతూ.. సాంప్రదాయ సంస్కతులను రాబోయే తరానికి తెలియజేసే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యతో పాటు ఇతర యాక్టివిటీస్ తమ పాఠశాలలో నిర్వహించడం ఆనవా యితీ అని.. ప్రతి విద్యార్థికి వారు ఏ విధమైన విధానాలు పాటించాలి.. ఏ రకమైన రూట్‌లో వెళ్లాలో పాఠశాల నుంచి నేర్పడం ప్రతి ఉపాధ్యా యుని బాధ్య త అన్నారు. అలాగే ఇది సఫలీకృతం చేయడానికి విద్యార్థుల తల్లిదం డ్రుల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంప్రదాయ నత్యాలతో బోనాల కలశాలు ఎత్తుకొని ప్రత్యేక కార్యక్రమాలు చేశారు. ఉపాధ్యాయులు తదితరులు ఈ బోనాలు ఉత్సవాల్లో భాగస్వాములయ్యారు.



మహేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-కంటోన్మెంట్

బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి బోనాల సందర్భంగా శ్రీమాతా రేణుక ఎల్లమ్మ ఎర్ర పోచమ్మ శ్రీదేవి నల్ల పోచమ్మ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం పోతరాజు ఉత్సవాలను ప్రారంభించారు.



యూనివర్సిటీలకు వీసీలను నియమించాలి

- టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని ఓయూ జేఏసీ చైర్మెన్ ఆధ్వర్యంలో వినతిపత్రం

నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలో అన్ని యూనివర్సిటీలకు వీసీలను నియమించాలని, యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న బోధనేతర ఉద్యోగాలు భర్తీ చేయాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహకు సోమవారం ఓయూ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. యూనివర్సిటీలలో ఇన్‌చార్జి ఐఏఎస్ ల పాలన వలన అకడమిక్, పరిశోధన పరమైన అభివృద్ధి కుంటుపడుతున్నదని, పాలనాపరమైన ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. ఐఏఎస్ లు అందుబాటులో ఉండకపోవడంతో విద్యార్థుల సమస్యలను పరిష్కారించే వారు కరువయ్యారన్నారు. అన్ని ప్రభుత్వ యూనివర్సిటీలకు వీసీ లను నియమించాలని కోరారు. యూనివర్సిటీ లో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు, ఎస్సీ, ఎస్టీల బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పులిగంటి సురేష్, పులిగంటి వేణు కాంగ్రెస్ నాయకులు, శివశంకర్, రాజు, రవి, శ్రీనివాస్, కుమార్, చందు, బాలు, వేణు, సూరి, అజయ్, ప్రశాంత్, మహేష్, సంతోష్, ప్రవీణ్, ఆంజనేయులు , పాల్గొన్నారు.

సోలార్ ప్రాజెక్ట్‌లలో బిడ్డర్‌గా నిలిచిన జెన్సోల్ ఇంజినీరింగ్ లిమిటెడ్

నవతెలంగాణ-బేగంపేట్

జెన్సోల్ ఇంజినీరింగ్ లిమిటెడ్ సోలార్ పవర్ ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ సేవలతో పాటు ఎలక్ట్రిక్ మొబిలిటీ సెక్టార్‌లో అగ్రగామిగా ఉందని నిర్వాహకులు తెలిపారు. బేగంపేట్‌లో జరిగిన కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఇదే నేపథ్యంలో సుమారుగా 116 ఎండబ్ల్యూ, 150 ఎండబ్ల్యూపి సోలార్ ప్రాజెక్ట్‌లకు బిడ్డర్‌గా నిలిచిందన్నారు. ఈ ప్రాజెక్ట్‌లు 27 విభిన్న ప్రదేశాలలో పంపిణీ చేయబడతాయన్నారు. వ్యవసాయ ఫీడర్‌ల సౌరీకరణ ఇప్పటికే వేరు చేయబడిన లేదా ప్రధానంగా వ్యవసాయ లోడ్‌లను అందించడం ద్వారా వారి వార్షిక విద్యుత్ అవసరాలను తీర్చడానికి గ్రిడ్ కనెక్ట్ చేయబడిన సోలార్ ప్రాజెక్ట్‌లను వ్యవస్థాపించడం ద్వారా ఫీడర్ స్థాయిలో, డిస్ట్రిబ్యూషన్ సబ్ స్టేషన్ నుండి సింగిల్ లేదా బహుళ వ్యవసాయ ఫీడర్ల విద్యుత్ అవసరాలను తీర్చడానికి సౌర విద్యుత్ ప్రాజెక్టులను అమలు చేయవచ్చన్నారు.

ప్రతిపాదిత కేటాయింపులను ఆమోదించిన అపోలో మైక్రో సిస్టమ్స్

నవతెలంగాణ-బేగంపేట్

కస్టమ్ బిల్ట్ ఎలక్ట్రానిక్స్,ఎలక్ట్రో మెకానికల్ సొల్యూషన్స్ డిజైన్, డెవలప్‌మెంట్, అసెంబ్లీలో అగ్రగామిగా ఉన్న అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ ప్రతిపాదిత కేటాయింపులను ఆమోదించిందని సంస్థ ప్రతినిధులు అన్నారు. సోమవారం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ కేటాయింపులలో ఎఫ్‌పీఐలు ఎమినెన్స్ గ్లోబల్ ఫండ్, నార్త్ స్టార్ ఆపర్చునిటీస్ ఫండ్, ఏజీ డైనమిక్ ఫండ్‌లు ఉన్నాయన్నారు. ఇటీవల, కంపెనీ ఇండియన్ ఆర్మీ నుంచి ఒక ప్రాజెక్ట్ అందుకున్నట్టు తెలిపారు. అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ సామర్థ్యాన్ని దృష్టిలో ఉంచుకుని షార్ట్‌లిస్ట్ చేయడం జరిగిందని, ఇండియన్ ఆర్మీచే మేక్ ప్రాజెక్ట్‌ను పొందిందని అన్నారు. అంతకుముందు, కంపెనీ తన ఆదాయాలను మార్చి 31, 2024తో ముగిసిన త్రైమాసికం, సంవత్సరానికి నివేదించిందని తెలిపారు. గణనీయమైన ఆర్థిక వద్ధిని కూడా సాధించిందని అన్నారు. కార్యకలాపాలు, ఖర్చు సమర్థవంతమైన అమలు పెరగడం దీనికి కారణముగా చెప్పవచ్చని అన్నారు.

అనుబంధ ఉపకరణాల బ్రాండ్ జ్యూస్‌ను ఆవిష్కరించిన ఆన్‌సైట్ గో

నవతెలంగాణ-బేగంపేట్

భారతదేశ పరికరాల సంరక్షణ నిపుణ సంస్థ అయిన ఆన్ సైట్ గో తన పరికరాల అనుబంధ ఉపకరణాల బ్రాండ్ జ్యూస్‌ను దేశవ్యాప్తంగా ఆవిష్కరించినట్టు పేర్కొంది. బేగంపేట్‌లో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు మాట్లాడుతూ స్టైలిష్ పవర్ బ్యాంక్‌లు, కేస్ కవర్ల నుండి ఫంక్షనల్ అడాప్టర్‌ల వరకు, జ్యూస్ బై ఆన్ సైట్ గో మొబైల్ యాక్సె సరీస్ మార్కెట్‌లో పనితీరు, సుస్థిరత్వం కోసం ప్రమాణాలను పునర్నిర్వచించేలా రూపుదిద్దుకున్నాయన్నారు. జ్యూస్ యాక్సెసరీలు అత్యధిక నాణ్యత ప్రమాణాలతో రూపొందించబడ్డాయని, ప్రీమియం మెటీరియల్‌ని ఉపయోగిస్తాయన్నారు. ఉపకరణాల మార్కెట్‌లో ప్రీమియం సెగ్మెంట్‌లో అనువైన ధరలతో సముచిత స్థానాన్ని ఏర్పరచు కోవడాన్ని జ్యూస్ తన లక్ష్యం గా పెట్టుకుందన్నారు. త్వరలో మొబైల్ ఫోన్ ఉపకరణాలతో ప్రారంభిస్తున్నామని, ఏవీ, గేమింగ్ ఉపకరణాలను కూడా పరిచయం చేయడానికి ప్రణాళికలు చేస్తున్నాం అని అన్నారు.

రోజూ ఇలా చేస్తే..

పీసీఓఎస్ (పాలీసిస్టిక్ ఓవరీ సింగ్రోమ్).. మహిళల పాలిట శాపంగా మారింది. ప్రస్తుత జీవన శైలి కారణంగా.. దేశంలో ప్రతి నలుగురు మహిళల్లో ఒకరు ఈ సమస్యతో బాధపడుతున్నట్టు నిపుణులు చెబుతున్నారు. కొంత మందికి తమకు ఈ సమస్య ఉందని కూడా తెలియదు. ఇక వీరు నెలసరి క్రమం తప్పడం, సంతానలేమి, మూడ్ స్వింగ్స్, ఊబకాయం, చర్మపు ట్యాగ్‌లు, చర్మం నల్లబడటం, కంటి నొప్పి, జుట్టు రాలడం, మొటిమలు.. వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. పీసీఓఎస్ ఉన్న మహిళలందరికీ ఒకే లక్షణాలు ఉండవు. వారి వయసు, శరీరతత్వం ప్రకారం లక్షణాలు మారతాయి. నిపుణుల అభిప్రాయం ప్రకారం... పీసీఓఎస్‌తో బాధపడే స్త్రీలకు గుండె జబ్బులు, మధుమేహం, ఎండోమెట్రియల్ క్యాన్సర్‌కు గురయ్యే



ప్రమాదముంది. పీసీఓఎస్ సమస్య ఉన్న మహిళలు..చక్కటి లైఫ్‌స్టైల్‌తో దాన్ని అదుపులో ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని నిపుణులు అంటున్నారు.

కరెక్ట్‌గా తినండి..

మీరు ఏది తింటున్నారనేదే కాదు.. ఎప్పుడు తింటున్నారనేది మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. రోజూ సమయానికి ఆహారం తీసుకునేలా ప్లాన్ చేసుకోండి. మీ శరీరంలోని టాక్సిన్స్ తొలగించడానికి ఆరోగ్యకరమైన, నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాన్ని మీ డైట్‌లో చేర్చుకోవాలి. ఇంట్లో వండిన ఆహారానికే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వండి. ఫైబర్, ప్రొటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు అధికంగా లభించే గుడ్లు, బాదంపప్పులు, ఓట్స్, పాలు, పాల పదార్థాలు, చికెన్.. వంటివి రోజువారీ మెనూలో భాగం చేసుకోవాలి. అలాగే శీతల పానీయాలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉండే బంగాళాదుంపలు, వైట్ బ్రెడ్.. వంటి పదార్థాలకు దూరంగా ఉండాలి.

వ్యాయామం, యోగా

రోజూ మీరు వ్యాయామం, యోగా చేస్తే మీరు యాక్టివ్‌గా ఉంటారు. మీరు క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. మీ శరీరంలో కొవ్వు కరుగుతుంది. మీ మానసిక స్థితి మెరుగుపరచడానికి, హార్మోన్లను సమతుల్యం చేయడానికి సహాయపడుతుంది. శరీరం యాక్టివ్‌గా ఉండాలంటే వారానికి ఐదు సార్లు గంట వ్యాయామం తప్పనిసరని ఫిట్‌నెస్ నిపుణులు అంటున్నారు. మహిళలు హెల్తీ లైఫ్ స్టైల్ కోసం రోజులో.. ఎనిమిది గంటలు కదులుతూనే ఉండాలని నిపుణులు చెబుతున్నారు. క్రింది విధంగా ట్రై చేయండి.. మీ రోజూ వారి పనులతోనే మీరు యాక్టివ్‌గా ఉంటారు. ■

గురి చూసి పేల్చింది తొలి పతకం పట్టింది

మను భాకర్.. ప్రస్తుతం దేశవ్యాప్తంగా మారుమోగుతున్న పేరు. ఎవరిని కదిలించినా.. ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌ను చూసినా ఆమె గురించే చర్చ. దేశ ప్రధాని నుంచి సామన్య పౌరుడి వరకు ఆమెకు సలాం చేస్తున్నవారే. పారిస్ ఒలింపిక్స్ 2024లో భారత్‌కు తొలి పతకం అందించిన అథ్లెట్‌గా... షూటింగ్ ఈవెంట్‌లో మెడల్ సాధించిన తొలి భారత షూటర్‌గా చరిత్ర సృష్టించి 130 కోట్ల మంది గర్వపడేలా చేసింది. 20 ఏండ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టోల్ ఈవెంట్‌లో ఫైనల్ చేరి అందరి దృష్టిని ఆకర్షించింది. విశ్వవేదికపై మువ్వన్నెల జెండాను రెపరెపలాడించింది. ఫైనల్లో మూడో స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని అందుకుంది. ఈ విజయంతో ఆమె టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారిన ఆ యంగ్ బుల్లెట్ పరిచయం...



మను భాకర్ హరియాణాలో 2002లో ఫిబ్రవరి 18న జన్మించింది. ఆమె తండ్రి రామ్‌కిషన్ భాకర్. వాణిజ్య నౌకలో చీఫ్ ఇంజనీర్‌గా చేస్తున్నారు. తల్లి ప్రిన్సిపాల్‌గా పని చేస్తున్నారు. పాఠశాలలో చదివే సమయంలోనే టెన్నిస్, స్కేటింగ్, బాక్సింగ్‌లో ప్రతిభ కనబరిచింది. మార్షల్ ఆర్ట్స్‌లో ప్రావీణ్యం పొందింది. ఆయా విభాగాల్లో ఎన్నో పతకాలు సాధించింది.

తొలిసారి అంతర్జాతీయ పోటీల్లో

14 ఏండ్ల వయసులో అనుకోకుండా షూటింగ్‌ను తన కెరీర్‌గా ఎంచుకుంది. 2016లో రియో ఒలింపిక్స్ ముగిసిన కొన్ని రోజులకే ఈ నిర్ణయం తీసుకుంది. తండ్రికి చెప్పి షూటింగ్ పిస్టల్ కావాలని కోరింది. ఆయన వెంటనే అంగీకరించారు. తండ్రి ప్రోత్సాహంతో జస్పాల్ రాణా పర్యవేక్షణలో షూటింగ్‌లో ఓనమాలు నేర్చుకుంది. 2017 ఆసియా జూనియర్ ఛాంపియన్‌షిప్స్‌లో రజతం సాధించి తొలిసారి అంతర్జాతీయ పోటీల్లో పతకం అందుకుంది. ఇప్పటికీ అతని కోచింగ్‌లోనే ఆడుతోంది. టోక్యో ఒలింపిక్స్‌లో మాత్రం వేరే కోచ్‌తో బరిలోకి దిగిన ఆమె తిరిగి ఆయన్నే కోచ్‌గా ఎంచుకుంది.

పతకాల వర్షం

2017లో కేరళలో జరిగిన నేషనల్ ఛాంపియన్‌షిప్‌లో తొమ్మిది బంగారు పతకాలు సాధించి అందరి దృష్టిని ఆకర్షించింది. 2018 మెక్సికోలో అంతర్జాతీయ స్పోర్ట్ షూటింగ్ ఫెడరేషన్ ప్రపంచ కప్‌లో అరంగేట్రం చేసింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్‌లోకి ప్రవేశించేందుకు ఉద్దేశించిన అర్హత రౌండ్లలో జూనియర్ ప్రపంచ రికార్డును బద్దలు కొట్టింది. 16 ఏండ్ల వయసులోనే 2018 కామన్వెల్త్ గేమ్‌లో గోల్డ్ మెడల్ సాధించిన అతి పిన్న వయస్కురాలిగా నిలిచింది. 2018 యూత్ ఒలింపిక్స్‌లోనూ బంగారు పతకం సాధించిన ఆమె 10 మీటర్ల మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించింది. 2019లో జరిగిన మూడు ఐఎస్‌ఎస్‌ఎఫ్ ప్రపంచ కప్‌లలో మిక్స్‌డ్ టీమ్ విభాగంలో బంగారు పతకాలను గెలుచుకుంది. చైనాలో జరిగిన వరల్డ్ కప్‌లో వ్యక్తిగతంగా, మిక్స్‌డ్ టీమ్ విభాగంలోనూ స్వర్ణం సాధించింది. 2019 మ్యూనిక్ ఐఎస్‌ఎస్‌ఎఫ్ ప్రపంచ కప్‌లో నాల్గో స్థానంలో నిలిచి టోక్యో ఒలింపిక్స్‌లో చోటుదక్కించుకుంది. 2021 ఢిల్లీ ఐఎస్‌ఎస్‌ఎఫ్ ప్రపంచ కప్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో బంగారు, రజత పతకాలు, 25 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో కాంస్యం సాధించింది.

టోక్యోలో కన్నీరు పెట్టుకొన్నా..

2021లో తన 19 ఏండ్ల వయసులోనే భారీ అంచనాలతో టోక్యో ఒలింపిక్స్ బరిలో నిలిచిన మను తీవ్రంగా నిరాశపరిచింది. 10 మీటర్ల ఎయిర్ పిస్టల క్వాలిఫికేషన్ మధ్యలో ఆమె పిస్టోల్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య ఫైనల్‌కు చేరుకుండా చేసింది. పోటీ నుండి బయటకు రావాల్సి వచ్చింది. పిస్టల్‌ను రిపేర్ చేసే సరికి ఆమె 6 నిమిషాల సమయాన్ని కోల్పోయింది. అప్పటికే ఇతర అథ్లెట్లు ముందుకు దూసుకుపోగా.. మను రెండు పాయింట్ల తేడాతో ఓడి కన్నీటి పర్యంతమైంది. టోక్యో ఒలింపిక్స్‌లో ఏ ఈవెంట్‌లో కూడా మను ఫైనల్‌కు అర్హత సాధించలేదు. ఈ ఓటమితో గుణపాఠం నేర్చుకున్న ఆమె 2021 లిమాలో ఐఎస్‌ఎస్‌ఎఫ్ జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట పండించింది. నాలుగు స్వర్ణాలు, ఒక కాంస్యం సాధించింది. ఇలా ప్రతి ఏడాది పతకాలతో మెరుస్తూనే ఉంది. ఆమె ప్రతిభను గుర్తించిన భారత ప్రభుత్వం



అర్జున అవార్డుతో ఆమెను సత్కరించింది.

తొలి మహిళా షూటర్‌గా...

పారిస్ ఒలింపిక్స్‌కు అన్ని విధాల సిద్ధమై బరిలోకి దిగింది. ఆడిన తొలి ఈవెంట్‌లోనే పతకంతో మెరిసింది. షూటింగ్ విభాగంలో భారత్‌కు ఇది ఐదో ఒలింపిక్ మెడల్. తొలి మహిళా షూటర్‌గా మను చరిత్రకెక్కింది. 2004 అథెన్స్ ఒలింపిక్స్‌లో రాజ్యవర్ధన్ సింగ్ రాథోడ్ సిల్వర్ మెడల్ సాధించగా.. 2008 బీజింగ్ ఒలింపిక్స్‌లో అభినవ్ బింద్రా బంగారు పతకం సాధించాడు. 2012 రియో ఒలింపిక్స్‌లో విజయ్ కుమార్ సిల్వర్, గగన్ నారంగ్ బ్రాంజ్ మెడల్ సాధించారు. టోక్యో ఒలింపిక్స్‌లో భారత్‌కు ఒక్క మెడల్ కూడా రాలేదు. తాజా పారిస్ ఒలింపిక్స్‌లో మను కాంస్యంతో మెరిసింది.
ఈ ఒలింపిక్స్‌లో మను మహిళల 25మీటర్ల పిస్టల్ ఈవెంట్‌తో పాటు, 10మీటర్ల ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్, 10మీటర్ల ఎయిర్ పిస్టల్ వ్యక్తిగత ఈవెంట్‌లలో పోటీపడుతోంది. టింగ్ ఈవెంట్‌లో మెడల్ సాధించిన తొలి భారత షూటర్‌గా నిలిచిన మను 130 కోట్ల మంది గర్వపడేలా చేసింది. ■

అక్రమంగా బేస్‌మెంట్‌లో కోచింగ్

- పెద్ద ప్రమాదం జరిగే అవకాశమున్నది : మరణాలకు' నెల ముందే.. ఎంసీడీకి యూపీఎస్సీ అభ్యర్థి ఫిర్యాదు
- ఆ తర్వాత మరో రెండు సార్లు రిమైండర్లు కూడా..
- అయినా పట్టించుకోని ఢిల్లీ మున్సిపల్ అధికారులు



న్యూఢిల్లీ : ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్(ఎంసీడీ) నిర్లక్ష్యం ముగ్గురు విద్యార్థుల నిండు ప్రాణాలు బలి కావటానికి కారణమైంది. ఓల్డ్ రాజిందర్ నగర్‌లోని రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో వరదతో గ్రౌండ్ ఫ్లోర్ నిండిపోవటం, అందులో చిక్కి ముగ్గురు విద్యార్థులు మరణించిన విషయం విదితమే. అయితే, ఈ ప్రమాదానికి దాదాపు నెల రోజుల ముందే యూపీఎస్సీ అభ్యర్థి ఒకరు ఎంసీడీని అప్రమత్తం చేశారు. బేస్‌మెంట్‌ను అక్రమంగా ఉపయోగించటంపై ఫిర్యాదు చేశాడు.

సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడైన కిషోర్ సింగ్ కుష్వా.. గతనెల 26న కోచింగ్ సెంటర్‌పై ఫిర్యాదు చేశాడు. ఈనెల 15, 22 తేదీలలో పౌర సంస్థకు రిమైండర్లు అందాయి. "అనుమతి లేనప్పటికీ..వారు (కోచింగ్ సెంటర్) ఎన్‌ఓసీ లేకుండా బేస్‌మెంట్‌లో తరగతి గదిని నడుపుతున్నారు. పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇది విద్యార్థులు, సిబ్బంది జీవితాలను ప్రభావితం చేస్తుంది. పెద్ద ప్రమాదం జరిగే అవకాశమున్నది. పెద్ద యూపీఎస్సీ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు చట్టవిరుద్ధమైన ప్రదేశాల్లో విద్యార్థుల ప్రాణాలను పణంగా పెట్టి తరగతులు నిర్వహిస్తున్నాయి" అని కుష్వా తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.

ఈనెల 15న రిమైండర్‌లో "సార్, ఇది చాలా ముఖ్యమైన, అత్యవసర సమస్య. కఠిన చర్యలు తీసుకోండి" అని రాశారు. విద్యార్థులు వరదలో మునిగి చనిపోవటానికి ఐదు రోజుల ముందు తన రెండో రిమైండర్‌లో కుష్వా.. అధికార యంత్రాంగం జోక్యాన్ని కోరాడు. "సార్ దయచేసి చర్య తీసుకోండి. ఇది విద్యార్థుల భద్రతకు సంబంధించిన సమస్య" అని వివరించాడు. అయితే ఆ తర్వాత రోజుల్లో ఆయన ఫిర్యాదుపై అధికారులు ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. కాగా, ఆన్‌లైన్‌లో ఆయన ఫిర్యాదు ప్రస్తుత స్థితి 'ప్రాసెస్‌లో ఉన్నది' అని కనిపించటం గమనార్హం. కాగా, కుష్వా ఫిర్యాదుపై ఢిల్లీ మున్సిపల్ అధికారులు స్పందించి ఉంటే ముగ్గురు విద్యార్థుల విలువైన ప్రాణాలు పోయేవి కావని సామాజిక కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కోచింగ్ సెంటర్లపై అధికారుల చర్యలు

విషాదం జరిగిన ఒక రోజు తర్వాత కోచింగ్ సెంటర్లపై అధికారులు చర్యలు తీసుకోవటం ప్రారంభించారు. నిబంధనలను ఉల్లంఘించినందుకు గానూ ఆదివారం నాడు రాజిందర్ నగర్, సమీప ప్రాంతాల్లోని 13 కోచింగ్ సెంటర్‌ల బేస్‌మెంట్‌లను ఎంసీడీ మూసివేసింది.

ఐదుగురి అరెస్ట్.. అధికారిని విధుల నుంచి తొలగించిన ఎంసీడీ

'రౌస్ స్టడీ సర్కిల్' ప్రమాద ఘటనకు సంబంధించి పోలీసులు ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారిని కోర్టు ముందు హాజరుపర్చారు. అలాగే, కరోల్ బాఘ్ జోన్ కార్య నిర్వాహక ఇంజినీర్ కార్యాలయంలో జూనియర్ ఇంజినీర్‌గా ఉన్న వినయ్ మిట్టల్‌పై ఎంసీడీ చర్యలు తీసుకున్నది. ప్రమాద ఘటనకు సంబంధించి నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న కారణంతో ఎంసీడీ ఆయనను విధుల నుంచి తొలగించింది. కాగా, ఈ ప్రమాద ఘటన విషయంలో బీజేపీ ఆందోళన చేపట్టింది. అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వం రాజీనామా చేయాలని డిమాండ్ చేసింది.

నరకంలో జీవిస్తున్నాం..

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సివిల్స్ విద్యార్థి లేఖ

వరదల కారణంగా ఢిల్లీ లో ముగ్గురు సివిల్స్ విద్యార్థుల మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సివిల్స్ విద్యార్థి ఒకరు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్‌కి లేఖ రాశారు.సివిల్స్ విద్యార్థి అవినాశ్ దూబే ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఎఎస్ స్టడీ సెంటర్‌లో ఉన్న లోపాలను లేఖలో వివరించాడు. "ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతూ విద్యనభ్యసించడమనేది మా ప్రాథమిక హక్కు. నీటి ఎద్దడి, వరదల కారణంగా విద్యార్థుల భద్రతకు ముప్పు వాటిల్లుతోంది. మాకు సురక్షితమైన వాతావరణం అవసరం. అప్పుడే నిర్భయంగా చదువుపై దృష్టి సారించగలం. దేశ అభివృద్ధిలో భాగమవ్వగలం" అని పేర్కొన్నారు.తమతో పాటు పరిసర ప్రాంతాల్లో ఉన్న పేలవమైన మౌలిక సదుపాయాల గురించి వెల్లడించాడు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా వర్షాలు పడినప్పుడల్లా నగరవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నాడు. నిబంధనలను ఉల్లంఘించి బేస్‌మెంట్‌లను లైబ్రరీలుగా మార్చారని.. వారి నిర్లక్ష్యం వల్లే ఆ ముగ్గురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించాడు. తామంతా నరకంలో జీవిస్తున్నట్టు లేఖలో ఆవేదన వ్యక్తం చేశాడు. విద్యార్థుల మరణాలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు.

ఇందులో రౌస్ ఐఏఎస్ స్టడీ సర్కిల్ కూడా ఉన్నది. బేస్‌మెంట్లలో ఏవైనా వాణిజ్య కార్యకలాపాలు చట్టవిరుద్ధమనీ, స్టోరింగ్, పార్కింగ్‌కు మాత్రమే అనుమతించబడతాయని ఎంసీడీ అధికారులు తెలిపారు. రౌస్ స్టడీ సర్కిల్ నడుస్తున్న భవనానికి సంబంధించిన ఆగస్ట్ 9, 2021 నాటి పూర్తి ప్రమాణ పత్రం ప్రకారం.. బేస్‌మెంట్‌లో రెండు మెట్లు, రెండు లిఫ్టులు, రెండు లిఫ్ట్ లాబీలు, పార్కింగ్ బే, కార్ లిఫ్ట్, గృహ నిల్వకు మాత్రమే అనుమతున్నదని పేర్కొన్నది. కాగా, బేస్‌మెంట్‌లో వాణిజ్య కార్యకలాపాలు నిర్వహిస్తున్న కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని మేయర్ షెల్లీ ఒబెరాయ్ ఆదివారం ఆదేశించారు.అధికారిక ఆప్ ఎంసీడీ ఇన్‌చార్జి, రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే దుర్గేశ్ పాఠక్ సైతం బేస్‌మెంట్లలో కూడా వాణిజ్య కార్యకలాపాలను ఎందుకు అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. ఆప్‌లో చేరటానికి ముందు ఢిల్లీలో సివిల్ సర్వీసెస్ పరీక్షకు దుర్గేశ్ పాఠక్ సిద్ధమయ్యారు. "కేవలం రాజిందర్ నగర్‌లోనే కాదు... ఢిల్లీలోని అనేక ఇతర ప్రాంతాలలో, కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లు వాణిజ్య కార్యకలాపాల కోసం బేస్‌మెంట్లను ఉపయోగిస్తున్నాయి. పిల్లలు బేస్‌మెంట్లలో ఎందుకు చదువుతున్నారు? ఇవి నేరపూరిత చర్యలు. దీనికి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని దుర్గేశ్ పాఠక్ అన్నారు. ఇలాంటి కార్యకలాపాలను గుర్తించకపోతే ఢిల్లీ మొత్తం నాశనమవుతుందని చెప్పారు.కాగా, ఢిల్లీలో 1,000కి పైగా కోచింగ్ సెంటర్లున్నాయని అంచనా. వందలాది ఇన్‌స్టిట్యూట్‌లకు నిలయంగా ఉన్న ముఖర్జీ నగర్‌లోని ఒక కేంద్రంలో గతేడాది భారీ అగ్నిప్రమాదం సంభవించిన తర్వాత ఎంసీడీ కోచింగ్ సెంటర్ల సర్వే నిర్వహించింది.

ఢిల్లీ సివిల్స్ కోచింగ్ సెంటర్ ఘటనపై
పార్లమెంటు దిగ్భ్రాంతి

- శిక్షణ వ్యాపారమైపోయింది : రాజ్యసభ చైర్మెన్

న్యూఢిల్లీ : ఢిల్లీలోని రావూస్ సివిల్స్ కోచింగ్ సెంటర్‌లోకి వచ్చిన వరదతో ముగ్గురు అభ్యర్థులు మరణించిన ఘటనపై పార్లమెంటు దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. సోమవారం రాజ్యసభలో ఈ ఘటనపై చర్చ జరగ్గా, లోక్‌సభలో వివిధ పార్టీల సభ్యులు ఇదే అంశంపై మాట్లాడారు. లోక్‌సభలో ఈ అంశంపై చర్చకు ప్రతిపక్షాలు వాయిదా తీర్మాన నోటీసులు ఇవ్వగా, వాటిని స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. లోక్‌సభలో ఎస్పీ నేత అఖిలేశ్ యాదవ్ కేంద్ర ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోచింగ్ సెంటర్ సెల్లార్‌లో నీళ్ల నిండి ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం చాలా బాధాకరమైన విషయమని అన్నారు. 'సరైన ప్లానింగ్ లేని ఇలాంటి భవనాలకు నో అబ్జక్షన్ సర్టిఫికెట్ ఇవ్వడం కచ్చితంగా సంబంధిత అధికారుల బాధ్యతారాహిత్యం.



ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎవరిపై ఉంది..? ప్రభుత్వంపై లేదా..? మరి బాధ్యులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది..? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఏం చేస్తుంది..?' అని అఖిలేశ్ యాదవ్ ప్రశ్నించారు. ఇది కేవలం ఒక అక్రమ కట్టడానికి సంబంధించిన సమస్య కాదని, ఇలాంటి అక్రమ కట్టడాలు ఢిల్లీలో ఎన్నో ఉన్నాయని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో అక్రమ కట్టడాల పేరుతో బీజేపీ సర్కారు ఎన్నో బిల్డింగులను బుల్డోజర్‌లు పెట్టి కూల్చివేయించిందని, మరి ఢిల్లీలో కూడా అక్రమ కట్టడాలను కూల్చివేసేందుకు కేంద్ర సర్కారు బుల్డోజర్‌లను వినియోగిస్తుందా? లేదా..?' అని అఖిలేశ్ యాదవ్ నిలదీశారు.

బీజేపీ ఎంపీ బన్సూరీ స్వరాజ్ మాట్లాడుతూ.. దశాబ్దకాలంగా ఢిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సివిల్స్ విద్యార్థులు మరణించారని ఆరోపించారు. ఈ విషయంపై దర్యాప్తు చేపట్టేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయాలని హోంమంత్రిత్వ శాఖను కోరారు. కాంగ్రెస్ నేత శశిథరూర్ మాట్లాడుతూ ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపాలని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ

ఘటనపై రాజ్యసభలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభ చైర్మెన్ జగదీప్ ధన్కర్ మాట్లాడుతూ.. దేశంలో యువ జనాభా భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. విద్యార్థులకు శిక్షణ ఒక వ్యాపారంగా మారిపోయిందన్నారు. వార్తా పత్రికలు చదివినప్పుడు ఒకటి లేదా రెండు పేజీల్లో ఈ శిక్షణ సంస్థలకు సంబంధించిన ప్రకటనలే కనిపిస్తాయని అన్నారు. ఈ ఘటనపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజ్యసభలో మాట్లాడారు. కోచింగ్ సెంటర్‌లో జరిగిన ఘటనలో ముగ్గురు సివిల్స్ అభ్యర్థులు ప్రాణాలు కోల్పోవడం విచారకరమని అన్నారు. ఈ ఘటనలో అధికారుల నిర్లక్ష్యం ఉందని, జవాబుదారీతనం నెలకొనేలా చూస్తే ఇలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడటం తమ బాధ్యత అని అన్నారు. వైసిపి ఎంపి వి.విజయసాయి రెడ్డి, బిఆర్‌ఎస్ ఎంపి వద్దిరాజు రవిచంద్ర తదితరులు మాట్లాడారు.




హోంమంత్రి అమిత్ షా సమాధానం చెప్పాలి : జాన్ బ్రిట్టాస్

ఢిల్లీలో గందరగోళం, విషాదాలకు బీజేపీ, కేంద్ర ప్రభుత్వాలే ప్రధాన కారణమని సీపీఐ(ఎం) జాన్ బ్రిట్టాస్ అన్నారు. ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీతో సహా అన్ని ఏజెన్సీలు కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయని అన్నారు. వందలాది శిక్షణ కేంద్రాల్లో కేవలం 67 కేంద్రాలకు మాత్రమే ఎన్‌ఒసి ఉందని, ఢిల్లీకి నిజమైన 'అధికారం' హోంమంత్రి అమిత్ షాదేనని పేర్కొన్నారు. బిల్లు ద్వారా ఢిల్లీ ప్రభుత్వ అధికారాలను కేంద్రం లాక్కుందని విమర్శించారు. జవాబుదారీతనం లేకుండా కేంద్రం అధికారాన్ని లాక్కుంటోందని పేర్కొన్నారు. ఢిల్లీ దుర్ఘటనపై అమిత్ షా సమాధానం చెప్పాలన్నారు. దేశంలోని శిక్షణా కేంద్రాలు కోట్ల రూపాయల వ్యాపారం చేస్తున్నాయని అన్నారు. ఎలక్టోరల్ బాండ్లను కొనుగోలు చేసి , బీజేపీకి అధిక మొత్తంలో ఇస్తున్నాయని విమర్శించారు. విద్య వ్యాపారీకరణ, కేంద్రీకరణ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తుందని అన్నారు. రాష్ట్ర సబ్జెక్టుగా ఉన్న విద్యను అత్యవసర పరిస్థితిలో ఉమ్మడి జాబితాలో చేర్చారని, ఎమర్జెన్సీకి బిజెపి వ్యతిరేకమైతే,విద్యపై పూర్తి అధికారాన్ని రాష్ట్రాలకు తిరిగి ఇవ్వాలని బ్రిట్టాస్ చెప్పారు

నేడు రెండో విడత రైతు రుణమాఫీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్



రైతులు ఎంతో ఆతృతంగా ఎదురు చూస్తున్న రెండో విడత రుణమాఫీ నిధులను విడుదల చేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి అసెంబ్లీ ఆవరణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రెండో విడతలో సుమారు 7 లక్షల మంది రైతులకు దాదాపు రూ.7 వేల కోట్ల రుణాలను మాఫీ చేయనున్నారు. మొత్తం మూడు విడతల్లో రుణమాఫీని పూర్తి చేస్తామని సీఎం ప్రకటించిన సంగతి విదితమే. ఈ క్రమంలో ఈనెల 18న మొదటి విడతలో 10,84,050 రైతు కుటుంబాలకు చెందిన 11,50,193 రుణ ఖాతాల్లో రూ.6,098.93 కోట్లను జమ చేశారు. మూడో విడతలో రూ. లక్షన్నర నుంచి రూ.2 లక్షల వరకు ఉన్న రుణాలను ఆగస్టు 15లోగా మాఫీ చేయా లని ప్రభుత్వం భావిస్తోంది.

పాస్‌బుక్ ప్రాతిపదికన రుణమాఫీ

రుణమాఫీకి రేషన్ కార్డ్ ప్రాతిపదిక కాదనీ, పాస్‌బుక్ నే కొలబద్దగా తీసుకొని అప్పులు మాఫీ చేశామని సర్కార్ తెలియజేసింది. ప్రభుత్వం రూపొందించిన నిబంధనల ప్రకారం మొదటి విడత సందర్భంగా రుణాలను మాఫీ చేసినప్పటికీ, ఆధార్ నెంబర్, ఇతర వివరాలు సరిగా లేకపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 17 వేల మందికి పైగా అర్హులకు డబ్బులు జమ కాలేదని సమాచారం. ఈ నేపథ్యంలో రుణమాఫీ ప్రక్రియలో సమస్యలు తలెత్తి డబ్బులు జమకాని రైతులనుంచి వ్యవసాయ శాఖ సంబంధిత ఫిర్యాదులు స్వీకరిస్తోంది.

గురి తప్పింది.. కల చెదిరింది!

- తృటిలో పతకం చేజార్చుకున్న అర్జున్
- నాల్గో స్థానానికి పరిమితమైన భారత షూటర్

పారిస్ 2024 ఒలింపిక్స్



ఒలింపిక్ పతకం. ప్రతి క్రీడాకారుడు జీవిత కాలంలో ఒక్కసారైనా సాధించాలని తపిస్తాడు. ఆ మెడల్ కోసం ఏండ్లకు ఏండ్లు కష్టపడతాడు. పతక వేటలో ఉత్తమ ప్రదర్శన చేసినా.. ఒత్తిడి, ఆందోళనలో గురి తప్పిన ఒక్క షాట్ ఒలింపిక్ మెడల్‌ను దూరం చేస్తే ఆ వేదన వర్ణించలేనిది. 2016 రియో ఒలింపిక్స్‌లో జిమ్నాస్ట్ దీప కర్మాకర్.. 2024 పారిస్ ఒలింపిక్స్‌లో షూటర్ అర్జున్ బబుత ఒలింపిక్ పతకానికి అడుగు దూరంలో ఆగిపోయారు. మెన్స్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో అర్జున్ బబుత నాల్గో స్థానంలో నిలిచి.. కాంస్య పతకం చేజార్చుకున్నాడు. పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ ఇప్పటివరకు ఓ కాంస్య పతకం సొంతం చేసుకుంది.

నవతెలంగాణ-పారిస్

2024 ఒలింపిక్స్‌లో భారత యువ షూటర్ అర్జున్ బబుత కల చెదిరింది!. పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగంలో సత్తా చాటి ఫైనల్‌కు చేరుకున్న అర్జున్.. పతక పోరులో ఆద్యంతం ఆకట్టుకున్నాడు. టాప్-3లో కొనసాగుతూ పతకంపై ఆశలు రేపాడు. కానీ కీలక తరుణంలో గురి తప్పిన అర్జున్ టాప్-3 నుంచి నిష్క్రమించాడు. నాల్గో స్థానంలో నిలిచి కాంస్య పతకానికి దూరమయ్యాడు. 0.1 పాయింట్ వ్యత్యాసంతో మను బాకర్ సిల్వర్ మెడల్ చేజార్చుకోగా.. 1.4 పాయింట్ వ్యత్యాసంతో నేడు అర్జున్ బబుత కాంస్య పతకానికి దూరమయ్యాడు. పారిస్ ఒలింపిక్స్‌లో ఆదివారం మను బాకర్ కాంస్య పతకంతో భారత్‌కు పతక బోణీ కొట్టగా.. సోమవారం సైతం మరో మెడల్ ఖాతాలో పడినట్టే అనిపించింది. సోమవారం మూడు పతక ఈవెంట్లలో పోటీపడిన టీమ్ ఇండియా.. ఒక్క మెడల్‌ను సైతం దక్కించుకోలేదు.

ఆశలు ఆవిరి

పురుషుల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ విభాగం అర్హత రౌండ్‌లో మెప్పించిన అర్జున్ బబుత.. పతక పోరులోనూ అదే జోరు కొనసాగించాడు. మెడల్ రేసులో టాప్-8 షూటర్లు పోటీపడినా.. ఆఖరు వరకు పోటీపడ్డాడు. తొలి దశ సిరీస్1లో 10.7, 10.2, 10.5, 10.4, 10.6 స్కోరు చేశాడు. సిరీస్2లో 10.7, 10.5, 10.4, 10.4, 10.6, 10.4తో రాణించాడు. తొలి దశలో అద్భుతంగా గురి ఎక్కుపెట్టిన అర్జున్.. రెండో దశ సింగిల్ షాట్స్‌లో కాస్త లెక్క తప్పాడు. 13వ షాట్ 9.9 స్కోరు చేయగా.. 18వ షాట్ 10.1 స్కోరు, 20వ షాట్ 9.5 స్కోరు చేశాడు. ఈ మూడు షాట్లలో స్వల్ప స్కోర్లు అర్జున్ కాంస్య పతక అవకాశాలను దారుణంగా దెబ్బతీశాయి. ఓవరాల్‌గా 208.4తో అర్జున్ నాల్గో స్థానంలో నిలువగా.. క్రోయేషియా షూటర్ మిరాన్ 230.0 పాయింట్లతో కాంస్య పతకం సాధించాడు. స్వీడన్ షూటర్ 251.4 స్కోరుతో సిల్వర్ మెడల్ దక్కించుకున్నాడు. 252.2 స్కోరు ఒలింపిక్ రికార్డుతో చైనా షూటర్ షెంగ్ లియాహెూ బంగారు పతకం కైవసం చేసుకున్నాడు.

ఆర్చరీలో అదే వ్యథ

ఆర్చరీ జట్టు విభాగంలో మహిళల టీమ్ బాటలోనే పురుషుల జట్టు నడిచింది. పతక అవకాశాలు మెండుగా ఉన్నప్పటికీ సిసలైన సమయంలో గురి తప్పింది. మెన్స్ జట్టు విభాగం క్వార్టర్‌ఫైనల్లో టర్కీ చేతిలో 2-6తో పరాజయం పాలైంది. బొమ్మదేవర ధీరజ్, ప్రవీణ్ జాదవ్, తరుణ్‌దీప్ రాయ్ త్రయం నిరాశపరిచారు. 53-57, 52-55, 54-58తో వెనుకంజ వేశారు. . నాల్గో సెట్‌లో మాత్రమే 55-54తో పైచేయి సాధించారు. దక్షిణ కొరియా స్వర్ణం సాధించగా, ఆతిథ్య ఫ్రాన్స్ సిల్వర్ మెడల్ సొంతం చేసుకుంది. కాంస్య పతక పోరులో చైనాపై టర్కీ 6-2తో పైచేయి సాధించి బ్రాంజ్ మెడల్‌ను ఖాతాలో వేసుకుంది.

క్లీన్‌స్వీప్‌పై కన్నేసి..!

- భారత్, శ్రీలంక మూడో టీ20 నేడు

రాత్రి 7 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..



నవతెలంగాణ-పల్లెకెలె

సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ, గౌతం గంభీర్ చీఫ్ కోచ్‌గా తొలి సిరీస్‌లోనే టీమ్ ఇండియా క్లీన్‌స్వీప్ విజయంపై కన్నేసింది. వరుస రోజుల్లో తొలి రెండు మ్యాచుల్లో విజయం సాధించిన సూర్యకుమార్ యాదవ్ సేన.. 2-0తో ఇప్పటికే సిరీస్‌ను సొంతం చేసుకుంది. నేడు జరుగనున్న నామమాత్రపు మూడో టీ20లోనూ విజయం సాధించి 3-0తో పరిపూర్ణ విజయం సాధించాలని చూస్తుంది. సిరీస్ విజయం దక్కటంతో మూడో మ్యాచ్‌లో రిజర్వ్ ప్లేయర్లకు అవకాశం కల్పించేందుకు చూస్తున్నారు. ఓవైపు మహిళల జట్టు ఆసియాకప్ విజేతగా నిలువగా.. మెన్స్ జట్టు సైతం ఓ విజయంతో ఊరట దక్కించుకోవాలని ఆతిథ్య శ్రీలంక ఎదురుచూస్తుంది.

రిజర్వ్‌కు చాన్స్ : 2026 టీ20 ప్రపంచకప్ దిశగా అడుగులు వేస్తున్న సూర్యకుమార్ యాదవ్ సేన పొట్టి ఫార్మాట్‌లో ప్రయోగాలకు తెరలేపనుంది. ఇటీవల ముగిసిన ప్రపంచకప్ విజయంలో కీలక సభ్యులు ఇప్పుడూ జట్టులో ఉన్నారు. ప్రపంచకప్ జట్టులో లేని ఆటగాళ్లకు అధికంగా అవకాశాలు కల్పించాలని గౌతం గంభీర్ భావిస్తున్నాడు. రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రింకూ సింగ్ సహా ఖలీల్ అహ్మద్, రవి బిష్ణోయ్ వంటి ఆటగాళ్లకు తుది జట్టులో ఎక్కువగా చోటు ఇవ్వనున్నారు. మిడిల్ ఆర్డర్‌లో రియాన్ పరాగ్, లోయర్ మిడిల్ ఆర్డర్‌లో రింకూ సింగ్‌ను సానపట్టాలని గౌతం గంభీర్ ఆలోచన. వికెట్ కీపర్ బ్యాటర్ సంజు శాంసన్‌ను సైతం ప్రత్యామ్నాయ వికెట్ కీపర్ బ్యాటర్‌గా తీర్చి దిద్దనున్నారు. నేటి మూడో మ్యాచ్‌లో యశస్వి జైస్వాల్‌తో సంజు శాంసన్ ఓపెనర్‌గా రానున్నాడు. సూర్యకుమార్ యాదవ్, రిషబ్ పంత్‌లు మంచి ఫామ్‌లో ఉన్నారు.

ఊరట దక్కేనా? : తొలి టీ20లో ఛేదనలో విజయం దిశగా దూసుకెళ్లిన లంకేయులు.. ఆ తర్వాత ఆఖర్లో తడబడ్డారు. రెండో టీ20లో వర్షం అంతరాయం కలగటంతో ఆతిథ్య జట్టు విజయంపై ఆశలు పెట్టుకుంది. రెండు మ్యాచుల్లోనూ సూర్యకుమార్ సేన గొప్ప ప్రదర్శనతో విజయాలు అందుకుంది. మూడో మ్యాచ్‌లోనైనా విజయం సాధించి ఊరటతో పాటు వన్డే సిరీస్ ముందు విలువైన ఆత్మవిశ్వాసం సాధించాలని శ్రీలంక భావిస్తుంది. నిశాంక, కుశాల్ మెండిస్, కుశాల్ పెరీరా సహా చరిత్ అసలంక ఆతిథ్య జట్టుకు కీలకం కానున్నారు. వానిందు హసరంగ, రోమేశ్ మెండిస్, మహీశ్ తీక్షణ, మతీశ పతిరణలు బంతితో మాయ చేసేందుకు ఎదురు చూస్తున్నారు. భారత్, శ్రీలంక మూడో టీ20 మ్యాచ్‌కు కొత్త పిచ్‌ను సిద్ధం చేశారు. తొలి రెండు మ్యాచులను ఒకే పిచ్‌పై ఆడించగా.. నేడు కొత్త పిచ్‌పై ఆడనున్నారు. అయినా, పిచ్ నుంచి కొత్తగా ఆశించటానికి అవకాశం లేదు. మిడిల్ ఓవర్లలో పిచ్ నుంచి స్పిన్‌కు సహకరించనుంది. ఆరంభ ఓవర్లలో పరుగుల వేట సులభతరంగా ఉండనుండగా.. మ్యాచ్ కొనసాగుతున్న కొద్ది బౌలర్లకు అనుకూలించనుంది. టాస్ నెగ్గిన జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం మెండుగా ఉంది.

అర్జున్ 'ఫైటర్'



నవతెలంగాణ క్రీడావిభాగం

పారిస్ ఒలింపిక్స్‌లో యువ షూటర్ అర్జున్ బబుత హృదయం ముక్కలైంది!. విశ్వ క్రీడల్లో పతకం కోసం విశ్రాంతి లేకుండా కష్టపడిన అర్జున్ బబుత.. ఒక్క చెత్త షాట్‌తో పతకం చేజార్చుకున్నాడు. చిన్న వయసులోనే ఒలింపిక్స్‌లో పోటీపడే అవకాశం దక్కించుకున్న అర్జున్‌కు నిజానికి పారిస్‌లో పోటీపడటమే పెద్ద విజయం. పారిస్‌లో పతకం కోసం ఆఖరు వరకు పోరాడిన అర్జున్ బబుత.. నిజ జీవితంలోనూ పోరాట యోధుడు. 2019లో చెన్నైలోని గన్ ఫర్ గ్లోరీ అకాడమీలో సాధన చేస్తుండగా.. ఉన్నట్టుండి అర్జున్ కుప్పకూలిపోయాడు. శారీరక శ్రమను ఏమాత్రం లెక్క చేయకుండా విరామం లేని సాధనతో అర్జున్ తీవ్ర అనారోగ్య సమస్యలకు గురయ్యాడు. దేశవ్యాప్తంగా వైద్య నిపుణులను సంప్రదించినా.. మళ్లీ గన్ పట్టుకోవటం అసాధ్యమని తేల్చారు. కానీ గన్‌తో దేశం గర్వపడే ప్రదర్శన చేయటమే లక్ష్యంగా పెట్టుకున్న అర్జున్.. అనారోగ్య సమస్యలను అధిగమించేందుకు రెట్టించిన మానసిక స్థైర్యంతో ముందుకు సాగాడు. 25 ఏండ్ల అర్జున్.. ఆరేండ్ల క్రితం భారత షూటింగ్‌లో ఓ ముగిసిన అధ్యాయం. కానీ ఇప్పుడు భారత షూటింగ్‌కు భవిష్యత్‌గా కనిపిస్తున్న యోధుడు!.

'2019 నుంచి పలు అనారోగ్య సమస్యలు ఎదుర్కొన్నాను. దేశవ్యాప్తంగా ఎంతో మంది వైద్యులను సంప్రదించాను. నేను గన్ పట్టుకుని షూట్ చేసినప్పుడు నా శరీరం కుప్పకూలిపోయింది. 2018లో భారత జాతీయ జట్టులోకి ఎంపికైనప్పుడు నా వయసు 19 ఏండ్లు. సాధనపై ఫోకస్ చేసిన నేను.. విశ్రాంతి తీసుకోవటం విస్మరించాను. సరైన మార్గదర్శనం లేకపోవటం వల్ల ఇది జరిగింది. ఇప్పుడు అనారోగ్యం సమస్యల నుంచి బయటపడ్డాను. కెరీర్‌లో ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్తున్నాను' అని అర్జున్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. పారిస్ ఒలింపిక్స్‌లో పతకం చేజార్చుకోవటం మరువలేని గాయం. కానీ వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తగిలినా.. బలంగా పుంజుకున్న అర్జున్ బబుత పారిస్ ఒలింపిక్స్ పతకం విషయంలోనూ అదే చేస్తాడని చెప్పవచ్చు.



హాకీ జట్టుకు డ్రా!

భారత్ 1- 1 న్యూజిలాండ్

పారిస్ : టోక్యో ఒలింపిక్స్‌లో పతకం సాధించి స్వర్ణ యుగం దిశగా ఓ అడుగు ముందుకేసిన హాకీ ఇండియా.. పారిస్ ఒలింపిక్స్ గ్రూప్ దశలో న్యూజిలాండ్‌పై విజయం సాధించింది. కానీ రెండో మ్యాచ్‌ను డ్రా చేసుకుని డ్రెస్సింగ్‌రూమ్‌లో ఆందోళనకు తెరతీసింది. పూల్-బిలో భారత్, అర్జెంటీనా మ్యాచ్ డ్రాగా ముగిసింది. 1-1తో భారత్ కీలక మ్యాచ్‌ను డ్రా చేసుకుంది. తొలి క్వార్టర్‌లో 0-0తో ఉన్న స్కోరు.. రెండో క్వార్టర్‌లో 0-1కు చేరుకుంది. మూడో క్వార్టర్ ముగిసినా అర్జెంటీనా 1-0తో ఆధిక్యంలో నిలిచింది. పరాజయ ఘంటికలు మోగుతున్న తరుణంలో హర్మన్‌ప్రీత్ సింగ్ మెరిశాడు. మరో నిమిషంలో మ్యాచ్ ముగుస్తుందనగా హర్మన్‌ప్రీత్ సింగ్ పెనాల్టీ కార్నర్‌ను గోల్‌గా మలిచి స్కోరు సమం చేశాడు. దీంతో 1-1తో మ్యాచ్ సమమైంది.

ఘనంగా దర్శక సంజీవని మహోత్సవం



తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ తమ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని దర్శక సంజీవని మహోత్సవం పేరుతో ఘనంగా నిర్వహించింది.

ఈ కార్యక్రమంలో హీరో విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా పాల్గొనగా, దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్, ఉపాధ్యక్షులు సాయి రాజేశ్, నిర్మాత టీజీ విశ్వప్రసాద్, రచయిత పరుచూరి గోపాలకృష్ణ, దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజతో పాటు దర్శకుల సంఘం సభ్యులు, చిత్ర పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ హెల్త్ కార్డులను దర్శకరత్న దాసరి నారాయణరావు పేరు మీద దాసరి హెల్త్ కార్డుగా సభ్యులకు అతిథుల చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ, 'అసోసియేషన్ మూలధనం ముట్టుకోకుండా ఫండ్స్ సేకరించి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లే ఓరియెంటల్ ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా ఉచిత హెల్త్ కార్డ్స్ అందిస్తుండటం సంతోషంగా ఉంది' అని అన్నారు.

'ఈ అసోసియేషన్ తమ సభ్యులకు ఏదో మంచి చేయాలనే తపన కనిపించింది. మధ్యాహ్నం భోజనం పెట్టడం అలాగే ఉచిత హెల్త్ కార్డ్స్ ఇవ్వడం మంచి ఆలోచన. ఈ ప్రయత్నంలో భాగమైన ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నా. ఈ అసోసియేషన్‌కు నా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుంది' అని హీరో విజయ్ దేవరకొండ చెప్పారు.


అందమైన ప్రేమకథ


విజయ్ భాస్కర్, సాయి దుర్గ తేజ్, శ్రీకమల్

కె.విజయ్‌భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. 'ఉషా పరిణయం' అనే టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. కె.విజయ్ భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో శ్రీకమల్, తాన్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్య తారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. ఈ వేడుకకు హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'తన్వీ ఆకాంక్షకు అన్నయ్యగా ఈ ఫంక్షన్‌కు వచ్చాను. విజయ్‌భాస్కర్ దర్శకత్వంలో నేను 'ప్రేమకావాలి' అనే సినిమా చేయాల్సింది. అది మిస్ అయ్యింది. కమల్ నాకు జిమ్‌లో పరిచయం మంచి హార్డ్‌వర్కర్. తను హీరోగా చేయడం హ్యాపీగా ఉంది. ఆర్.ఆర్.ధ్రువన్ సంగీతం చాలా బాగుంటుంది. కొత్తవాళ్లతో చేస్తున్న ఈ సినిమాని థియేటర్‌కు వెళ్లి

శివం భజే సెన్సార్ పూర్తి


అశ్విన్ బాబు

గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రూపొందిన 'శివం భజే' చిత్రం 2 గంటల 6 నిమిషాల నిడివితో సోమవారం సెన్సార్ పూర్తి చేసుకుని యు/ఎ సర్టిఫికెట్ అందుకుంది. పాటలు, ట్రైలర్, ఇతర వాణిజ్య అంశాల వల్ల మార్కెట్‌లో మంచి బజ్ రావడంతో ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 1న గ్రాండ్ రిలీజ్‌కి సిద్ధం చేస్తున్నారు నిర్మాత మహేశ్వర రెడ్డి మూలి. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో మైత్రి మూవీ మేకర్స్ విడుదల చేయబోతున్నారు.

న్యూ ఏజ్ కథ-కథనాలతో ఆద్యంతం ఆసక్తికరంగా ఉండబోయే ఈ చిత్రంలో వికాస్ బడిస నేపథ్య సంగీతం, శివేంద్ర విజువల్స్, హీరో అశ్విన్ నటన, గంగా ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణ విలువలు హైలైట్ అవ్వనున్నాయి.

ఈ చిత్రానికి ఎడిటర్ : ఛోటా కె ప్రసాద్, ప్రొడక్షన్ డిజైనర్ : సాహి సురేష్, ఫైట్ మాస్టర్: పృథ్వి, రామకృష్ణ, డీ ఓ పి: దాశరథి శివేంద్ర, దర్శకత్వం : అప్సర్, నిర్మాత : మహేశ్వర రెడ్డి మూలి.

నవచిత్రం

రాజా సాబ్‌గా ప్రభాస్


ప్రభాస్

ప్రభాస్ హీరోగా డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ 'రాజా సాబ్'. ఈ చిత్ర గ్లింప్స్‌ను సోమవారం రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్ అందరినీ థ్రిల్ చేస్తోంది. ప్రభాస్ వింటేజ్ లుక్‌లో ఛార్మింగ్‌గా కనిపించారు.

పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ దీన్ని నిర్మిస్తున్నారు. వివేక్ కూఛిబొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హర్రర్ జోనర్‌లో ఈ సినిమాను దర్శకుడు మారుతి తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్ 10న తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో విడుదల చేయబోతున్నట్లు ప్యాన్ ఇండియా గ్లింప్స్ ద్వారా మేకర్స్ అనౌన్స్ చేశారు.

అల్లరి పిల్లగా నటించా..


మోక్ష

కృష్ణ వంశీ, మోక్ష లీడ్ రోల్స్‌లో నటించిన లవ్ ఎంటర్‌టైనర్ 'అలనాటి రామచంద్రుడు'. చిలుకూరి ఆకాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని హైనివా క్రియేషన్స్ బ్యానర్ పై హైమావతి, శ్రీరామ్ జడపోలు నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఆగస్ట్ 2న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ మోక్ష సోమవారం మీడియాతో ముచ్చటించింది.

'తెలుగులో నా మొదటి సినిమా 'లక్కీ లక్ష్మణ్'. ఇది నా రెండో సినిమా. ఇందులో నా క్యారెక్టర్ పేరు ధరణి. ఇదొక కమర్షియల్ పొయిటిక్ మూవీ. నా క్యారెక్టర్ చాలా హైపర్, అల్లరిగా ఉంటుంది. చాలా బ్యూటీఫుల్ క్యారెక్టరైజేషన్, ప్రతి అమ్మాయి రిలేట్ చేసుకునేలా ఉంటుంది. ఈ సినిమాలో నాకు చాలా మంచి డైలాగులు ఉన్నాయి. హీరో కృష్ణ వంశీ పెర్ఫార్మెన్స్ చాలా నేచురల్‌గా ఉంటుంది. ఇందులో తనది స్వార్థం లేని ప్రేమ. ప్రజెంట్ జనరేషన్‌లో శ్రీరాముని క్యారెక్టర్‌తో హీరో క్యారెక్టర్‌ని కోరిలేట్ చేసుకునేలా ఉంటుంది. ఇదొక క్లాసిక్ యూనివర్సల్ లవ్ స్టోరీ. ప్రస్తుతం 'రామం రాఘవం'తో తెలుగు సినిమాతోపాటు ఒక మలయాళం సినిమా విడుదలకు రెడీ అవుతుంది'.

వీరనారి తెగువకు ప్రతీక


మధుబాల

హీరో విష్ణు మంచు నటిస్తూ, నిర్మిస్తున్న 'కన్నప్ప'లో మోహన్ బాబు, మోహన్ లాల్, శరత్ కుమార్, ప్రభాస్, బ్రహ్మానందం, మధుబాల తదితరులతోపాటు బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ఈ సినిమాలో భాగమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి మధుబాల లుక్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. చెంచుల వీరత్వాన్ని తెలిపేలా ఉన్న ఈ లుక్ అందర్నీ ఆకట్టుకుంటోంది. ఈ మేరకు పోస్టర్ పై రాసిన పదాలు వీరనారి తెగువను తెలుపుతున్నాయి. తాజాగా రిలీజ్ చేసిన ఈ పోస్టర్ సినిమాపై ఉన్న ఆసక్తిని రెట్టింపు చేసింది. ధైర్యవంతుడైన యోధుడు, శివుని భక్తుడైన కన్నప్ప కథను అద్భుతంగా చెప్పబోతున్నారు. మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకుంది.

ఓటీటీలోనూ విశేష ఆదరణ


చాందిని చౌదరి, తమ్మారెడ్డి భరద్వాజ, అజయ్ ఘోష్

అజయ్ ఘోష్, చాందినీ చౌదరి ప్రముఖ పాత్రల్లో నటించిన 'మ్యూజిక్ షాప్ మూర్తి' చిత్రానికి మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రం ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. అమెజాన్ ప్రైమ్, ఈటీవీ విన్‌లో ఈ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది.

ఈ నేపథ్యంలో నిర్వహించిన సక్సెస్ మీట్‌లో అజయ్ ఘోష్ మాట్లాడుతూ, "ప్రతి మనిషి జీవితంలో జరిగే కథే ఇది. సక్సెస్ అయిన వారెవరైనా ఎన్నో కష్టాలు దాటుకొని వచ్చి ఉంటారు. ఈ సినిమాను ఆదరిస్తున్న ప్రేక్షకులకు పేరు పేరునా కృతజ్ఞతలు. నన్ను తెలుగు తెరపై చూపించిన మొదటి దర్శకుడు తమ్మారెడ్డి భరద్వాజ ఈ సినిమా చూసి, ఫోన్ చేసి అభినందించారు. ఫ్యామిలీ ఎమోషన్స్ బాగున్నాయని చెప్పారు. ఈ సినిమా కథను నమ్మి డబ్బు పెట్టిన నిర్మాతలకు సెల్యూట్. శివ సినిమాను బాగా రూపొందించారు' అని తెలిపారు.

'ఈ కథ విన్నప్పుడే దీనిపై నమ్మకం ఉంది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీలోనూ మంచి రెస్పాన్స్ అందుకుంటోంది. బాగా ట్రెండ్ అవుతోంది. ఆడియన్స్ అందరికీ థ్యాంక్స్' అని హీరోయిన్ చాందినీ చౌదరి చెప్పారు. ముఖ్య అతిథిగా వచ్చిన దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ మాట్లాడుతూ,'ఈ సినిమాను చాలా డిఫరెంట్‌గా రూపొందించారు. కష్టాలు, కన్నీళ్లు కాదు మంచితనంతో కొట్టారు' అని అన్నారు.

భయపెట్టే భవనమ్



సూపర్ గుడ్ ఫిలిమ్స్ మరో క్రేజీ ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు వస్తోంది. సప్తగిరి, ధనరాజ్, షకలక శంకర్, అజయ్, మాళవిక సతీషన్, స్నేహ ఉల్లాల్ ప్రధాన పాత్రలలో బాలాచారి కూరెళ్ల దర్శకత్వంలో రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ 'భవనమ్'.

సూపర్ గుడ్ ఫిల్మ్స్ సమర్పణలో ఆర్‌బి.చౌదరి, వాకాడ అంజన్ కుమార్, వీరేంద్ర సీర్వి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆగస్ట్ 9న ఈ చిత్రం వరల్డ్ వైడ్ గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించింది. హీరో సప్తగిరి మాట్లాడుతూ, 'సూపర్ గుడ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మాణంలో హర్రర్ కామెడీ సినిమా చేయటం ఆనందంగా ఉంది. ఈ సినిమాతో సూపర్ గుడ్ ఫిల్మ్స్‌లో పని చేయాలనే కోరిక నెరవేరింది' అని అన్నారు.

'దర్శకుడు బాలాచారి కూరెళ్ల అద్భుతంగా తీశారు. ఇందులో కామెడీ, యాక్షన్, సాంగ్స్ అన్నీ ఉన్నాయి. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న హర్రర్ కామెడీ ఇది. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు' అని హీరో షకలక శంకర్ చెప్పారు.

డైరెక్టర్ బాలాచారి కూరెళ్ల మాట్లాడుతూ, 'ఆర్ బి చౌదరి నాకు 'విద్యార్థి' అనే సినిమా ఇచ్చారు. ఇప్పుడు ఈ సినిమా ఇచ్చారు. సినిమా చాలా బావుంటుంది. అందరినీ ఎంటర్‌టైన్ చేస్తుంది' అని తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్


తయారీలో చైనాతో పోటీ సవాలే..!

- భారత్ కంటే ఆరు రెట్లు పెద్దది
- ఇన్ఫోసిస్ నారాయణ మూర్తి వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : తయారీ రంగంలో చైనాతో పోటీ పడటం పెద్ద సవాలేనని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి అన్నారు. ఇఎల్‌సిఐఎ టెక్ సమ్మిట్ 2024లో నారాయణ మూర్తి మాట్లాడుతూ.. తయారీలో మనకంటే చైనా ఆరు రెట్లు ముందంజలో ఉందన్నారు. భారత్ ఆ స్థాయికి చేరాలనే కల సాహసోపేతమేనన్నారు. గ్లోబల్ సూపర్ పవర్, అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా అవతరించాలని భారత్ ఆశయంగా ఉందన్నారు. అయితే.. గ్లోబల్ తయారీ హబ్‌గా మారే రేసులో చైనా చాలా ముందుందని పేర్కొన్నారు. "చైనా ఇప్పటికే ప్రపంచంలోనే అతిపెద్ద కర్మాగారంగా మారింది. ఇతర దేశాల్లోని సూపర్ మార్కెట్లలోని వస్తువులు దాదాపు 90 శాతం చైనాలోనే తయారవుతాయి. అవి భారతదేశ జిడిపికి ఆరు రెట్లతో సమానం." అని అన్నారు. "భారత్ కంటే చైనా ఆర్థిక వ్యవస్థ చాలా పెద్దది. చైనా జిడిపి 17 లక్షల కోట్ల డాలర్ల విలువ చేస్తుంది. భారత జిడిపి 3 లక్షల కోట్ల డాలర్లు మాత్రమే. దీంతో పోల్చితే స్పష్టమైన వ్యత్యాసం కనబడుతుంది. ఆర్థిక అంతరాన్ని పరిశీలించవచ్చు. తయారీలో వృద్ధిని సాధించడంలో ప్రభుత్వ మద్దతు, ప్రజా పాలన కీలక పాత్రను పోశిస్తుంది. భారతదేశం వంటి దేశంలో ఇప్పటికీ ప్రతిస్పందన సమయం, పారదర్శకత, జవాబుదారీతనం, వేగం, ప్రభుత్వ పాలన మెరుగుపడాల్సిన అవసరం ఉంది. ఉత్పత్తి పెరుగుదలకు ప్రభుత్వం, పరిశ్రమల మధ్య తత్సంబంధాలు అవసరం." అని మూర్తి అన్నారు. ఐటి రంగ ఎగుమతుల్లో భారత్ వృద్ధి సాధిస్తుండగా.. తయారీ రంగం మాత్రం దేశీయ సహకారం, ప్రభుత్వ మద్దతు వంటి వాటి మీద ఆధారపడి ఉంది. కాబట్టి ఇక్కడ లక్ష్యాలను చేరుకోవాలంటే.. ప్రభుత్వాల పాత్ర చాలా కీలకమని నారాయణ మూర్తి అన్నారు. ఇది మెరుగుపడాలంటే ప్రభుత్వం, పరిశ్రమల మధ్య సమాచారం లోపాలను తగ్గించాలని ఆయన అభిప్రాయపడ్డారు. వ్యాపారవేత్తలు మార్కెట్ పరిస్థితులను మెరుగ్గా అంచనా వేయాలని, అప్పుడే తయారీ రంగం అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి, రాబోయే అవకాశాలను ఉపయోగించుకోవడానికి రోడ్‌మ్యాప్‌ను రూపొందించుకోవాలన్నారు.

భారీ విస్తరణపై యూనిటీ బ్యాంక్ దృష్టి



హైదరాబాద్ : యూనిటీ బ్యాంక్ భారీ విస్తరణపై దృష్టి కేంద్రీకరించింది. సోమవారం హైదరాబాద్‌లో కొత్తగా ఐదు శాఖలను యూనిటీ బ్యాంక్ సిఇఒ, ఎండి ఇందర్‌జీత్ కమోత్ర, ప్రెసిడెంట్ రంజన్ ఘోష్ లాంచనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రస్తుతం 9 రాష్ట్రాల్లో 182 శాఖలను కలిగి ఉన్నామన్నారు. వచ్చే 18 నెలల్లో వీటిని 300 శాఖలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తమ వ్యాపారంలో తెలుగు రాష్ట్రాల వాటా 30 శాతం వరకు ఉందన్నారు. త్వరలో విజయవాడ, విశాఖపట్నంలో కొత్తగా రెండు శాఖలను అందుబాటులోకి తేనున్నామన్నారు. మైక్రోఫైనాన్స్ రుణాల్లోకి అడుగుపెట్టనున్నామని తెలిపారు. అదే విధంగా వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డు విభాగాలను ప్రవేశిస్తామన్నారు. వచ్చే సెప్టెంబర్‌లోనే బ్యాంక్ యాప్‌ను అందుబాటులోకి తేనున్నామన్నారు.

ఓలా ఎలక్ట్రిక్ ఇష్యూ ధరల శ్రేణీ వెల్లడి

బెంగళూరు : ఓలా ఎలక్ట్రిక్ ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు సంబంధించి ధరల శ్రేణీని ప్రకటించింది. ఒక్కో షేరు ధరను రూ.72-76గా నిర్ణయించింది. ఈ ఇష్యూ ఆగస్టు 2న తెరుబడి 6న ముగియనుందని తెలిపింది. యాంకర్ మదుపర్లు ఆగస్టు 1న బిడ్లు దాఖలు చేసుకునే వీలుంది. ఈ ఇష్యూలో రూ.5,500 కోట్ల వరకు కొత్త షేర్లను, ఆఫర్ ఫర్ సేల్‌లో 8.49 కోట్ల షేర్లను ప్రమోటర్లు, పెట్టుబడిదార్లు విక్రయించనున్నారు. మదుపర్లు గరిష్ఠ ధర వద్ద రూ.14,820తో కనీసం 195 షేర్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఐపిఒలో సమీకరించిన నిధుల్లో రూ.1,600 కోట్లు ఆర్‌అండ్‌డికి ఉపయోగిస్తామని..మరో రూ.800 కోట్లను రుణాల కింద చెల్లిస్తామని తెలిపింది. మిగిలిన నిధులను కార్పొరేట్ అవసరాలు, ఇతర కంపెనీ కొనుగోళ్లు, విలీనాలకు ఉపయోగించనున్నట్లు పేర్కొంది.

13.5 మెగావాట్ సోలార్ సామర్థ్యం లక్ష్యం : హైటెక్ పైప్స్

న్యూఢిల్లీ : పునరుత్పాదన ఇంధన విభాగంలో 13.5 మెగావాట్ సామర్థ్యానికి చేరాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హైటెక్ పైప్స్ వెల్లడించింది. ఈ సామర్థ్యాన్ని డిసెంబర్ 2024 నాటికే చేరాలని నిర్దేశించుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం 8.5మెగావాట్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నామని.. దశల వారిగా మరో 5మెగావాట్‌ను జోడించనున్నట్లు తెలిపింది. ఒక్కో మెగావాట్‌కు రూ.5-7 కోట్ల వ్యయం అవుతుందని పరిశ్రమ వర్గాల అంచనా.

ఎంఐసి ఎలక్ట్రానిక్స్ అమ్మకాల్లో వృద్ధి

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం(క్యూ1)లో ఎంఐసి ఎలక్ట్రానిక్స్ నికర అమ్మకాలు 52.93 శాతం పెరిగి రూ.10.71 కోట్లకు చేరాయి. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.7.02 కోట్ల అమ్మకాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.1.24 కోట్లుగా ఉన్న నికర లాభాలు.. గడిచిన క్యూ1లో 58.48 శాతం పెరిగి రూ.1.97 కోట్లకు చేరాయి. గడిచిన ఆరు మాసాల్లో ఈ కంపెనీ షేర్ 137 శాతం మేర పెరిగింది.

ఒప్పో నుంచి కె12ఎక్స్ 5జి విడుదల

న్యూఢిల్లీ : ఒప్పో మొబైల్స్ కొత్తగా బడ్జెట్ ధరలో కొత్త ఒప్పో కె12ఎక్స్ 5జిను సోమవారం విడుదల చేసింది. 6జి ర్యామ్, 128జిబి స్టోరేజీ వేరియంట్ ధరను రూ.12,999గా నిర్ణయించింది. 8జిబి, 256 వేరియంట్ ధరను రూ.15,999గా ప్రకటించింది. ఆగస్టు 2వ తేది నుంచి ఆన్‌లైన్‌లో ఈ మొబైల్ ఫోన్ లభ్యమవుతుందని తెలిపింది. 32ఎంపి పిక్సెల్ సెన్సార్ మెయిన్ కెమెరా, 2ఎంపి సెకండరీ కెమెరా, సెల్ఫీ కోసం 8 ఎంపి కెమెరాతో దీన్ని అందుబాటులోకి తెస్తోంది.

సూరత్ ఎంపీ ఏకగ్రీవంపై గుజరాత్ హైకోర్టు సమన్లు



అహ్మదాబాద్ : గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ స్థానం నుంచి ఏకగ్రీవంగా ఎన్నికైన బిజెపి ఎంపి ముకేష్ దలాల్‌కు గుజరాత్ హైకోర్టు సమన్లు జారీ చేసింది. ఆయన ఏకగ్రీవ ఎన్నికను సవాల్ చేస్తూ దాఖలైన రెండు పిటీషన్లపై ఆగస్టు 9లోగా స్పందించాలని సమన్లలో ఆదేశించింది. ఈ విషయాన్ని పిటీషనర్ల తరుపు న్యాయవాది పిఎస్ చంపనేరి మీడియాకు తెలిపారు. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో సూరత్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నిలేష్ కుంబాని నామినేషన్‌ను అధికారులు తిరస్కరించడం, ఇతర అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకోవడం వంటి పరిణామాల తరువాత దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఏప్రిల్ 22న ప్రకటించారు. కాంగ్రెస్ అభ్యర్థి కుంబాని నామినేషన్‌ను తిరస్కరిస్తూ సూరత్ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి తీసుకున్న నిర్ణయం చట్టబద్ధతను పిటిషనర్లు ప్రశ్నించారు. కుంబాని నామినేషన్ పత్రాలపై ప్రతిపాదకుల సంతకాల్లో తేడాలు ఉన్నాయని నామినేషన్‌ను తిరస్కరించడాన్ని పిటీషన్‌దారులు తప్పుపట్టారు. సంతకాల ధ్రువీకరణ కలెక్టర్ పనికాదని, కాంగ్రెస్ అభ్యర్థికి నియోజకవర్గంలో ప్రతిపాదకుల కొరత లేదని తెలిపారు.

ఉక్రెయిన్, గాజాల్లో హింసకు ముగింపు

క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల పిలుపు



టోక్యో : ఉక్రెయిన్, గాజా, మయన్మార్‌లలో హింసకు త్వరగా ముగింపు పలకాలని క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రులు పిలుపునిచ్చారు. జపాన్‌లోని టోక్యోలో సోమవారం క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో పాటు, అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్, జపాన్ విదేశాంగ మంత్రి యోకో కమికావా, ఆస్ట్రేలియా విదేశాం మంత్రి పెన్నీ వాంగ్ పాల్గొన్నారు. హిందూ మహా సముద్రంలో కార్యకలాపాల విస్తరణపై, ఇండో-పసిఫిక్ ప్రాంతం కోసం క్వాడ్ నిబద్ధతను ఈ సమావేశం పునరుద్ఘాటించింది. ఈ సమావేశంలో ప్రపంచం లో వివిధ ప్రాంతాల్లో చెలరేగుతున్న భౌగోళిక, రాజకీయ పరిణామాలపై క్వాడ్ విదేశాంగ మంత్రులు చర్చించారు.

క్వాడ్ సహకారంతోనే ఇండో-పసిఫిక్‌లో సుస్థిరత, స్వేచ్ఛ : ఎస్ జైశంకర్

క్వాడ్ దేశాల సహకారంతోనే ఇండో-పసిఫిక్ ప్రాంతంలో స్వేచ్ఛ, సుస్థిరత సాధ్యపడుతుందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. సమావేశంలో జై శంకర్ మాట్లాడుతూ క్వాడ్ సహకారం మాత్రమే ఇండో- పసిఫిక్ స్వేచ్ఛగా, స్థిరంగా, సురక్షితంగా, సుసంపన్నంగా ఉండేలా చేస్తుందని అన్నారు. ప్రపంచానికి మేలు చేయాలనే నిబద్ధత ఈ ప్రాంతమంతా ప్రతిధ్వనిం చాలని అన్నారు. మన రాజకీయ అవగాహనాలు బలపడాలని, మన ఆర్థిక భాగస్వామ్యాలు వృద్ధి చెందాలని, మన సాంకేతిక సహకారాలు విస్తరించాలని, మన ప్రజల సౌకర్యాలు మెరుగుపడాలని జైశంకర్ తెలిపారు. సమావేశానికి ముందు జపాన్ ప్రధానమంత్రి ఫుమియో కిషిదాతో జైశంకర్ సమావేశమయ్యారు. క్వాడ్‌కు సంబంధించిన విషయాలతో పాటు, భారత్-జపాన్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు.

మదనపల్లె ఘటనలో అధికారుల సస్పెన్షన్

- పూర్వ, ప్రస్తుత ఆర్‌డిఒలపై వేటు





మదనపల్లె అర్బన్ : మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ రికార్డుల దహనం కేసులో అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. పూర్వ ఆర్‌డిఒ మురళి, ప్రస్తుత ఆర్‌డిఒ హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌ను సస్పెండ్ చేసింది. ఈ మేరకు రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోదియా ఉత్తర్వులు జారీ చేశారు.

అక్రమాలు గుర్తించాం : ఆర్‌పి సిసోదియా

మదనపల్లె ఘటన కుట్రకోణంలోనే జరిగిందని.. సబ్ కలెక్టరేట్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్‌పి సిసోదియా చెప్పారు. అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "దస్త్రాల దహనం ఘటనపై వాచ్‌మెన్‌ను విచారించాం. ఘటన జరిగిన 15 నిమిషాల్లోనే అగ్నిమాపక సిబ్బంది వచ్చారు. అప్పటికే సబ్ కలెక్టరేట్‌లో కిటికీలు, అద్దాలు పగిలిపోయాయి. రసాయనం వాడకుండా భారీగా మంటలు వచ్చే అవకాశం లేదు. కార్యాలయంలోకి మోటార్ ఆయిల్ తెచ్చి ఉంటారు. కార్యాలయంలో కొన్ని తప్పుడు పత్రాలు ఉన్నట్లు తెలిసింది. తహసీల్దార్ నివేదికలు, సంతకం ఫోర్జరీ చేసినట్లు తేలింది. చుక్కల భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు గుర్తించాం. చుక్కల భూముల్లో 14 వేల ఎకరాలు ఒకేసారి ఫ్రీహోల్డ్ అయ్యాయి. ఈ భూములన్నీ ప్రైవేటు వ్యక్తులకే కట్టబెట్టారు" అని తెలిపారు.

సబ్ కలెక్టరేట్‌కు క్యూకట్టిన భూ బాధితులు

సెటిల్‌మెంట్ భూములు లాక్కున్నారని, డికెటి భూములను ఆక్రమించుకున్నారని, తమ భూముల్లో ప్రభుత్వం రోడ్లు, కాలువలు నిర్మించి పరిహారం ఇవ్వలేదని, ఇంటి స్థలాలను కబ్జా చేశారని భూ బాధితులు సబ్ కలెక్టర్‌కు మొరపెట్టుకున్నారు. అన్యాయంగా భూములు కోల్పోయిన బాధితులు సబ్‌కలెక్టర్ కార్యాలయానికి సోమవారం పోటెత్తారు. సుమారు 200 మంది భూ బాధితులుసబ్ కలెక్టర్ మేఘ స్వరూప్‌కు అర్జీలు ఇచ్చారు. గురు, శుక్ర, శనివారాలలో సుమారు 500కు పైగా బాధితులు అర్జీలు సమర్పించారు. అర్జీల పరిశీలన అనంతరం బాధితులకు న్యాయం చేస్తామని అధికారులు తెలిపారు.

అండగా ఉంటాం : నారాయణ

రాష్ట్రంలో జరుగుతున్న దౌర్జన్య కాండ విధానాన్ని భూస్థాపితం చేయాలని, ఇందుకోసం ప్రజల్లో చైతన్యం రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ అన్నారు. సిపిఐ నాయకులతో కలిసి సబ్ కలెక్టర్ కార్యాలయ సందర్శనకు వచ్చిన వారిని పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో బయటి నుంచి కార్యాలయాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో నారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారుతున్నా ప్రజల కష్టాలు పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ప్రభుత్వం వచ్చినా భూ భకాసురుల ఆగడాలు మాత్రం ఆగడం లేదని చెప్పారు. మదనపల్లె రెవెన్యూ డివిజన్‌లో పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరిగాయి కాబట్టే ప్రభుత్వం మారిన వెంటనే భూ రికార్డులను భద్రపరిచే గదిని ప్రణాళికా ప్రకారం కాల్చివేసినట్లు స్పష్టంగా తెలుస్తోందన్నారు. బాధితులకు అండగా ఉంటామని తెలిపారు.

2029 నాటికి పేదలందరికీ ఇండ్లు

- పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు : గృహనిర్మాణ శాఖ సమీక్షలో ఏపీ సీఎం చంద్రబాబు



అమరావతి : అర్హులైన పేదలందరికీ 2029 నాటికి సొంత ఇళ్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. గృహ నిర్మాణశాఖపై ఆ శాఖ మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి సోమవారం ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన చెప్పారు. దీనికి తగ్గట్లుగా చర్యలు తీసుకోవాలని అధికారుకు దిశా నిర్దేశం చేశారు. గత ప్రభుత్వం ఇళ్ల పట్టాల కోసం భూ సేకరణ జరిపి లే అవుట్లు వేయని స్థలాల్లోనూ పేదలకు 3 సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని అన్నారు. రానున్న 100రోజుల్లో 1.25లక్షల గృహాలు, ఏడాదిలో 8.25లక్షల గృహ నిర్మాణాలు పూర్తి చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.

గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలిచ్చి , మౌలిక సదుపాయాలను కల్పించ లేదని, అటువంటి లే అవుట్లలో కూడా మౌలిక స దుపాయాలు కల్పించాలని సిఎం ఆదేశించారు. 2014-19 , 2019-24 మధ్య పోల్చితే గృహనిర్మాణ పథకంలో గత ప్రభుత్వ హయాంలో 9నుంచి 10వేల కోట్ల వరకు పేదలకు అన్యాయం జరిగిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఎలాంటి అదనపు లబ్ధిలేకుండా చేశారన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.4లక్షల యూనిట్ కాస్ట్‌తో వచ్చే ఏడాది మార్చి నుంచి మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి పార్థసారధి హైదరాబాద్ సంజీవరెడ్డినగర్, కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో కేంద్ర పథకాల ఆసరాతో మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి వర్గాలకు, జర్నలిస్టులకు సరసమైన ధరలకే ఇళ్లను నిర్మించాలని సిఎం ఆదేశించారని చెప్పారు. పోలవరం ఆర్ అండ్ ఆర్ కింద ఇళ్ల నిర్మాణాన్ని గృహనిర్మాణశాఖకు అప్పగించే అంశంపై సిఎం సానుకూలంగా స్పందించారన్నారు.

గృహ నిర్మాణశాఖ, పిఎంఎవై పథకం ఆసరాతో చేపట్టిన గృహాల్లో ఇంకా 8లక్షల గృహాలు ప్రగతిలో ఉన్నాయని, వాటినికూడా తమ ప్రభుత్వం పూర్తి చేయనున్నట్లు మంత్రి పార్థసారధి తెలిపారు. కోర్టు కేసుల్లో ఉండి ఇళ్ల నిర్మించుకోవడానికి అవకాశం లేనిచోట సంబంధిత లబ్ధిదారులకు ఇళ్ల ఇచ్చే అవకాశం కొత్త పథకంలో ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు.

వారు సిగరెట్లు, మందు తాగుతారు

- రాముడు, సీత పాత్రలు చేసేవారిపై ఇంద్రదేవ్ మహారాజ్ వివాదాస్పద వ్యాఖ్యలు
- దైవదూషణ అంటూ హిందూ సంఘాల ఆగ్రహం : ఎఫ్ఐఆర్ నమోదుకు డిమాండ్



న్యూఢిల్లీ : యూపీలోని బృందావన్‌కు చెందిన కథకుడు మహామండలేశ్వర్ ఇంద్రదేవ్ మహారాజ్.. సీత స్వరూపం విషయంలో నటులపై చేసిన అసభ్యకరమైన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని సృష్టించాయి. బృందావన్‌లోని పరిక్రమ మార్గ్‌లో ఉన్న శ్రీ రాధా కిషోరి ధామ్ నివాసి మహామండలేశ్వర్ ఇంద్రదేవ్ మహారాజ్.. రామ్లీలాలో తల్లి సీత, రాముడు పాత్రలు పోషిస్తున్న నటులపై తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఇది దైవదూషణ అనీ, చాలా మంది భావాలను, మతపరమైన మనోభావాలను తీవ్రంగా గాయపరిచిందని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి.మహామండలేశ్వర్ ఇంద్రదేవ్ తన కథ సందర్భంగా రామలీలాలో రాముడు, సీత తల్లి పాత్రలు చేసేవారు సిగరెట్ తాగటం, మద్యం సేవించటం చేస్తారని చెప్పాడు. ఇంద్రదేవ్ ఇక్కడితో ఆగకుండా.. "మనమంతా చూశాం. వెళ్లి వారి బ్లౌజులు తీసి చూడండి. ఇది సీత కాదు.. పూర్తిగా కుంభకర్ణ" అని చెప్పాడు. దేవతల గురించి ఆయన అసభ్యకరమైన వ్యాఖ్యలు పెద్ద గందరగోళాన్ని సృష్టించాయి. కాగా, దీని తర్వాత మహామండలేశ్వర్ ఇంద్రదేవ్ క్షమాపణలు చెప్పాడు.

ఇంద్రదేవ్ కథకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ కావటంతో కలకలం రేగింది. ఇంద్రదేవ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇంద్రదేవ్ మహారాజ్ తన వాదనకు క్షమాపణలు చెప్పాడు. తన చిన్నతనంలో చూసిన వాటిని వ్యాస పీఠం నుంచి ప్రజలకు చెబుతున్నాననీ, పవిత్రమైన దేవతలను అవమానించటం, ఎవరి మనోభావాలను దెబ్బతీయాలని తాను అనుకోలేదని చెప్పాడు. అయితే, ఇంద్రదేవ్ మహారాజ్ క్షమాపణతో అనేక మత సంస్థల వారు సంతృప్తి చెందలేదు. ఆయనపై ఎఫ్ఐఆర్‌కు డిమాండ్ చేశారు.

హేమంత్ సోరెన్ బెయిల్‌పై జోక్యానికి సుప్రీం నిరాకరణ



న్యూఢిల్లీ : ఒక భూకుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు మంజూరైన బెయిల్‌పై జోక్యం చేసుకోవడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. బెయిల్ మంజూరు చేస్తూ జార్ఖండ్ హైకోర్టు ఇచ్చిన తీర్పు సహేతుకమైనదేనని జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. హైకోర్టు తీర్పులోని పరిశీలనలు ట్రయల్ కోర్టు విచారణను ప్రభావితం చేయలేవని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. హేమంత్ సోరెన్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టును ఇడి ఆశ్రయించింది. ఇడి తరుపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపించారు. సోరెన్‌కు వ్యతిరేకంగా ఇడి సమర్పించిన సాక్ష్యాలను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోలేదని తెలిపారు. కేసు విచారణను అడ్డుకునేందుకు ఇడి అధికారులపై ఎస్‌సి,ఎస్‌టి వేధింపుల నిరోధక చట్టం కింద సోరెన్ తప్పుడు కేసులు పెట్టారని కూడా వాదించారు. సోరెన్ బయట ఉంటే ఆధారాలను తారుమారు చేసి, సాక్ష్యులను ప్రభావితం చేస్తాడని కూడా వాదించారు. అయితే ఈ వాదనలను సుప్రీంకోర్టు తిరస్కరించింది. హేమంత్ సోరెన్ తరుపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు.

మనీష్ సిసోడియా బెయిల్‌పై 5న విచారణ



న్యూఢిల్లీ : మద్యం పాలసీ కేసులో ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా దాఖలు చేసుకున్న బెయిల్ పిటీషన్‌ను ఆగస్టు 5న విచారించడానికి సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. సోమవారం విచారణలో సిబిఐ, ఇడి తరుపున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్‌వి రాజు వాదనలు వినిపించారు. కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసేందుకు మరింత వ్యవధి కావాలని ఇడి తరుపున ఎస్‌వి రాజు చేసిన అభ్యర్థనను జస్టిస్ బిఆర్ గవాయ్, జస్టిస్ కెవి విశ్వనాథన్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించింది. ఈ కేసులో సిబిఐ ఇప్పటికే కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేసిందని ఎస్‌వి రాజు గుర్తు చేశారు. సిసోడియా పదేపదే బెయిల్ కోసం పిటీషన్లు వేస్తున్నారని ఆరోపించారు. సిసోడియా తరుపున సీనియర్ న్యాయవాది ఎఎం సింఘ్వీ వాదనలు వినిపించారు. బెయిల్ విచారణను జాప్యం చేసేందుకు కేంద్ర విచారణ సంస్థలు ఉద్దేశపూర్వకంగానే సింఘ్వీ విమర్శించారు. గురువారం లోగా ఇడి కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో అవినీతి, మనీ లాండరింగ్ ఆరోపణలను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో గత ఏడాది ఫిబ్రవరి 26న సిసోడియాను సిబిఐ అరెస్టు చేసింది. గత ఏడాది మార్చి 9న ఇడి అరెస్టు చేసింది. సిసోడియా బెయిల్ పీటషన్‌ను ఢిల్లీ హైకోర్టు మే 21న తిరస్కరించింది. సుప్రీంకోర్టు కూడా జూన్ 4న సిసోడియాకు బెయిల్‌ను నిరాకరించింది. అయితే బెయిల్ కోసం చేసిన అభ్యర్థనను పునరుద్ధరించే స్వేచ్ఛను ఇచ్చింది.

న్యూయార్క్ పార్క్‌లో కాల్పులు

- ఒకరి మృతి, ఆరుగురికి గాయాలు



వాషింగ్టన్ : అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని ఒక పార్క్‌లో జరిగిన కాల్పుల ఘటనలో ఒకరు మృతి చెందగా, మరో ఆరుగురు గాయపడ్డారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మాపుల్‌వుడ్ పార్క్‌లో ఆదివారం సాయంత్రం ఈ ఘటన జరిగింది. కాల్పులు జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో పార్టీ జరుగుతున్నట్లు రోచెస్టర్ పోలీసులు తెలిపారు. ఎంత మంది వ్యక్తులు ఈ కాల్పులకు తెగబడ్డారో అనే విషయం మాకు ఇంకా తెలియలేదని పోలీసులు చెప్పారు. విచారణ సాగుతున్నట్లు చెప్పారు. ఇంకా ఎవ్వరినీ అరెస్టు చేయలేదని చెప్పారు. కాల్పుల ఘటన సమాచారం తెలిసిన వెంటనే పార్క్‌కు చేరుకున్నామని, అప్పటికే అక్కడ కొంత మంది గాయాలతో కింద పడిపోయి ఉన్నారని తెలిపారు. సుమారు 20 ఏళ్ల వ్యక్తి మృతి చెందాడని, అతని కుటుంబ సభ్యుల వివారాలు ఇంకా గుర్తించలేదని చెప్పారు.

మణిపూర్ వెళ్లాల్సినవసరం లేదని ప్రధాని భావిస్తున్నారు

- మోడీ తీరుపై ఎన్సీపీ చీఫ్ శరద్ పవార్ ఆగ్రహం



న్యూఢిల్లీ : మణిపూర్‌లో జరిగిన హింసాకాండపై నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) అధినేత శరద్ పవార్ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. హింసతో అట్టుడుకుతున్న మణిపూర్ వాసులను ఓదార్చేందుకు వెళ్లకపోవడంపై ప్రధాని మోడీ తీరును ఆయన తప్పుబట్టారు. రెండు సామాజిక వర్గాల మధ్య గతేడాది మేలో చెలరేగిన ఘర్షణ తీవ్ర హింసకు దారి తీసి దేశవ్యాప్తంగా చర్చకు కారణమైన విషయం విదితమే. మణిపూర్‌లో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించటంలో కేంద్రం ఎలాంటి చర్యలూ తీసుకోకపోవటంపై శరద్ పవార్ ఉద్ఘాటించారు. "ఒక రాష్ట్రానికి (మణిపూర్) సంభవించిన ఇంత పెద్ద సంక్షోభం తర్వాత.. దానిని దీటుగా ఎదుర్కోవటం, అక్కడి ప్రజలకు భరోసా ఇవ్వటం, సమాజంలో ఐక్యతను తీసుకురావటానికి, శాంతిభద్రతలను రక్షించటానికి ప్రయత్నించటం దానిని పాలించేవారి బాధ్యత. కానీ నేటి మణిపూర్‌లో ఇంత జరిగినా, అక్కడికి వెళ్లి ప్రజలను ఓదార్చాల్సిన అవసరమున్నదని దేశ ప్రధాని భావించటం లేదు" అని శరద్ పవార్ ప్రసంగించారు. మణిపూర్‌లో తెగల మధ్య సామరస్యానికి తీవ్ర విఘాతం కలుగుతున్నదనీ, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న శాంతియుత సహజీవనం ఇప్పుడు ఛిద్రమైందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. "కొద్ది రోజుల క్రితం మణిపూర్ గురించి దేశ పార్లమెంట్‌లో చర్చనీయాంశమైంది. మణిపూర్‌లోని వివిధ మతాలు, కులాలు, భాషలకు చెందిన వారు మమ్మల్ని కలవటానికి ఢిల్లీకి వచ్చి కలిసి జీవించిన ఈ చిన్న రాష్ట్రం గురించి చెప్పారు. ఇప్పుడు సామరస్యం చెదిరిపోయిందనీ, మనుషుల మధ్య విభేదాలు పెరిగాయనీ, వ్యవసాయం నాశనమైందనీ, ఒకప్పుడు ఒకరితో ఒకరు సామరస్యంగా జీవించిన వారు కూడా వారితో మాట్లాడటానికి సిద్ధంగా లేరనీ తెలిపారు" అని శరద్ పవార్ వివరించారు.